సత్యమేవ జయతే
సాక్షి
'జాతికి జల సౌభాగ్యం కల్పించిన రోజే నాకు అసలైన పండుగ రోజు'
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 220
శనివారం 1-11-2025
SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఖజానా జ్యువలరీ

ఆగ్రాలో దీప్తిశర్మ ఇల్లు ఉన్న వీధికి ఏర్పాటు చేసిన 'అర్జున అవార్డీ క్రికెటర్ దీప్తిశర్మ మార్గ్' బోర్డ్

'ఫైబర్‌మాక్సింగ్' అనేది సోషల్ మీడియాలో వైరల్ ట్రెండ్‌గా మారింది. ఒక ప్రణాళిక ప్రకారం, మనం తీసుకునే ఆహారంలో తప్పనిసరిగా అధిక ఫైబర్ ఉండేలా చూసుకోవడమే...ఫైబర్‌మాక్సింగ్. 'ఫైబర్ అనేది ప్రయోజనకరమైన బాక్టీరియాను పోషిస్తుంది. దీనిని గట్ మైక్రోబయోమ్ అంటారు' అని చెబుతున్నారు నిపుణులు.

దీప్తి శర్మ

ఎవరికైనా ఇంటి అడ్రస్ చెప్పడానికి చుట్టుపక్కల ఉన్న ల్యాండ్ మార్క్ చెబుతాం తేలిగ్గా కనుక్కోవడానికి! కానీ ఇల్లే అలా ల్యాండ్‌మార్క్ అయిన అబ్బురం గురించి విన్నారా? ఆ ఘనత క్రికెటర్ దీప్తి శర్మకు దక్కుతుంది. ఆమె ఇంటి ముందు 'అర్జున అవార్డీ క్రికెటర్ దీప్తి శర్మ మార్గ్:సర్వజన్ వికాస్ సమితి అవధ్‌పురి మీకు హృదయపూర్వక స్వాగతం పలుకుతోంది' అనే ఆర్చ్ కనపడుతుంది. ఇప్పుడు ఎందుకీ ప్రస్తావన అంటే మహిళా క్రికెట్ వరల్డ్ కప్ పోటీలే! ఆల్ రౌండర్‌గా అందులో ఆమె చూపిస్తున్న ప్రతిభనే సందర్భంగా దీప్తి పరిచయం..

'జీవితంలో.. ఆటలో ఎక్కడైనా ఒడిదొడుకులు ఉంటాయి. వాటిని సమర్థవంతంగా ఎదుర్కోవడమే విజయం. ఆ చాలెంజెసే మనల్ని అద్భుతమైన ప్లేయర్‌గా తీర్చి దిద్దుతాయి ఆటలో అయినా.. జీవితంలో అయినా!

– దీప్తి శర్మ

ఆమె ఇల్లే ఓ ల్యాండ్ మార్క్!

ఆగ్రాలోని షాగంజ్, అవధ్‌పురి కాలనీలో పుట్టి పెరిగారు దీప్తి. చిన్నప్పటి నుంచీ క్రికెట్ అంటే ప్రాణం. క్రికెట్ బ్యాట్‌తో ఆగ్రా వీధులను చుట్టారు. తన స్పిన్ బౌలింగ్‌తో ఆ ఊరి దారులను సుపరిచితం చేసుకున్నారు. క్రికెటర్ కావాలన్న ఆ దీక్షే ఆమెను ఈ రోజు స్టేడియంలో నిలబెట్టింది. వరల్డ్ కప్ టీమ్‌లో భాగస్వామిని చేసింది.

అన్నయ్యే తొలి గురువుగా..

దీప్తికి క్రికెట్ మీద ఆసక్తి ఏర్పడింది అన్నయ్య సుమిత్ శర్మ క్రికెట్ ఆడటాన్ని చూసే. అన్నయ్యను అనుకరిస్తూ ఆమె క్రికెట్ ఆడేవారు. అది అన్నయ్య దృష్టిలో పడింది. క్రికెట్ అంటే దీప్తికున్న మక్కువనూ, ఆ ఆటలో ఆమె ప్రతిభనూ గమనించాడు. అంతే! చెల్లికి తొలి కోచ్‌గా మారాడు. 'ఆడపిల్లకు క్రికెట్ ఏంటీ?' అన్న బంధువుల మాటలకు తలొగ్గిన తల్లి .. చెల్లిని క్రికెట్ ఆడనీయకుండా ప్రయత్నించేది. కానీ అమ్మకు తెలియకుండా చెల్లిని గ్రౌండ్‌కి తీసుకెళ్లి క్రికెట్‌లోని మెలకువలను నేర్పించాడు అన్నయ్య. ఆట పట్ల ఆ పిల్లలకున్న నిబద్ధతను చూసి తల్లిదండ్రులూ ప్రోత్సహించడం మొదలుపెట్టారు. బంధువుల మాటను బేఖాతరు చేసి. చదువునూ సీరియస్‌గా తీసుకోవాలనే షరతు పెట్టారు. అలా ఆ ఇంటి పెద్దలు రెండిటి మధ్య సమన్వయం పాటించినట్లే దీప్తి కూడా చదువు, క్రికెట్ రెండిటినీ సమన్వయం చేసుకుంది.

ప్రొఫెషనల్ క్రికెటర్‌గా..

గ్రౌండ్‌లో అన్నాచెల్లెళ్ల క్రికెట్ కమిట్‌మెంట్ చూసిన స్థానిక కోచ్‌లు దీప్తికి తదుపరి శిక్షణనివ్వడానికి ముందుకు వచ్చారు. ఆ శిక్షణ ఆమె బ్యాటింగ్‌ను, బౌలింగ్ స్కిల్స్‌ను మెరుగుపరచాయి. దానికి తోడు గ్రౌండ్‌లో గంటల కొద్దీ ప్రాక్టీస్.. ఆమెను ఆల్‌రౌండర్‌గా మలిచింది. ఆ ప్రత్యేకతే నేషనల్ సెలెక్టర్‌లను ఆకట్టుకుంది. పదిహేడేళ్ల వయసులోనే ఆమెకు ఇండియన్ విమెన్స్ క్రికెట్ జట్టులో స్థానం కల్పించేలా చేసింది. ఆమె ప్రతిభ యూపీ వారియర్స్ (ఐపీఎల్)కి కెప్టెన్‌ను చేసింది. తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌కూ చేర్చింది.

సవాళ్లు.. విజయాలు

గెలుపు దారి అంత సులువుగా ఉండదు. ఇందుకు దీప్తి క్రికెట్ ప్రయాణం మినహాయింపు కాదు. ఆడపిల్ల క్రికెట్ ఆడటం ఏంటీ అని పెదవి విరవడాల దగ్గర్నుంచి క్రికెట్‌లో లింగవివక్ష లాంటి సుదురు చిట్లింపుల వరకు ప్రతి చిన్నా పెద్దా సవాళ్లకు ఎదురొడ్డింది దీప్తి. అన్నిటినీ బౌల్డ్ చేసింది.. మూస ఆలోచనలను బౌండరీకి ఆవల నెట్టేసింది. ఒక్కమాటలో క్రికెట్‌లో ఆమె ప్రకంపనలు సృష్టించిందని చెప్పవచ్చు. వన్ డే ఇంటర్నేషనల్స్‌లో డబుల్ సెంచరీ చేసిన తొలి భారతీయ మహిళా క్రికెటర్‌గా రికార్డ్ క్రియేట్ చేయడమే కాదు క్రికెట్‌లో ఉన్న పురుషాధిపత్యాన్నీ బ్రేక్ చేసింది. ఇలా ఆటలోని ఆమె శైలి, వ్యూహం, స్థిరత్వం అన్నీ మన దేశ మహిళా క్రికెట్‌ను ఉన్నత స్థితికి చేర్చాయి. అందుకే మన మహిళా క్రికెట్‌లో ఆమెను ఒక అద్భుతంగా అభివర్ణిస్తారు క్రికెట్ విశ్లేషకులు. చిన్న పట్టణం నుంచి పెద్ద కలతో విశాలమైన మైదానంలోకి అడుగుపెట్టి ఆ కలను ఆమె సాకారం చేసుకున్న తీరు అమ్మాయిలకే కాదు అబ్బాయిలకూ స్ఫూర్తే!

అందుకే దీప్తి శర్మ అర్జున అవార్డ్ అందుకున్న వెంటనే ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్.. ఆమె ఇంటిముందున్న రోడ్లను సువిశాలం చేసి.. ఆమె ఉంటున్న వీధికి మౌలిక సదుపాయాలను కల్పించారట. ఆ గౌరవంతోనే అవధ్‌పురి వాసులు తమ వీధి ముందు 'అర్జున అవార్డీ క్రికెటర్ దీప్తిశర్మ మార్గ్ : సర్వజన్ వికాస్ సమితి అవధ్‌పురి మీకు హృదయపూర్వక స్వాగతం పలుకుతోంది' అనే ఆర్చ్‌ను ఏర్పాటు చేశారు.

శతమారథానుడు

– ఓ తండ్రి కథ

మంగళూరుకు చెందిన మాధవ్ సరిపెల్ల ఆటోరిక్షా డ్రైవర్. 68 సంవత్సరాల మాధవ్ ఇప్పటికీ మారథాన్‌లలో ఉత్సాహంగా పాల్గొంటున్నాడు. ఇప్పటి వరకు 100 మారథాన్‌లు పూర్తి చేసి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. మాధవ్ కుమారుడు ధనరాజ్ ప్రతిభావంతుడైన స్కేటర్. ఎన్నో పతకాలు గెల్చుకున్నాడు. చైనాలో జరిగిన పోటీలో పాల్గొన్న మాధవ్ తీవ్రంగా గాయపడి ఆటలకు దూరం అయ్యాడు.

'నాన్నా, నేను ఆటలకు దూరం అయ్యాను. నువ్వు దగ్గర కావాలి' అని ధనరాజ్ అడిగాడో లేదో కానీ కేవలం కుమారుడి కళ్లలో వెలుగు చూడడానికే మారథాన్‌లలో పాల్గొనేవాడు మాధవ్.

తండ్రి పతకం గెల్చుకున్నప్పుడల్లా తానే గెలిచినంతగా సంతోషించేవాడు కుమారుడు.

తాజా విషయానికి వస్తే...

ఈ నెల 9న జరిగే 'మంగళూరు మారథాన్ 2025' కోసం సాధన చేస్తున్నాడు మాధవ్.

'ఆటో నడపడం తప్పనిసరి కాబట్టి ప్రాక్టీసింగ్‌కు నాకు పెద్దగా సమయం దొరకదు. అయినప్పటికీ వారానికి మూడు రోజులు ప్రాక్టీస్ చేస్తున్నాను. 2.45 గంటల్లో 20 కిలోమీటర్లకు పైగా పరుగెత్తాను' అంటున్నాడు మాధవ్.

మాధవ్ బతుకు బండి భారంగానే కదులుతోంది. కుమార్తె నందిని దివ్యాంగురాలు. తన ఇంట్లో కొంత భాగం కూలిపోయింది... కష్టాల సంగతి ఎలా ఉన్నా మారథాన్‌లో పాల్గొనడం అంటే తనకు ఇష్టం. ఎందుకంటే తనను పోటీల్లో చూడడం, విజేతగా చూడడం కుమారుడికి ఇంకా ఇంకా ఇష్టం కాబట్టి!

వంటిల్లు

శీతాకాలంలో ఉసిరి చెట్టు గాలి కూడా ఆరోగ్యానికి మంచిది. ఉసిరికాయలో ఉండే పోషకాలు మనలోని రోగనిరోధక శక్తికి, చర్మం, జుట్టు, కీళ్ల ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. పులుపు, తీపి, వగరు కలిసిన ఉసిరితో టేస్టీ టేస్టీ వంటకాలు చేసుకోవచ్చు. హెల్తీ డ్రింక్స్‌తో మార్నింగ్‌ను మొదలుపెట్టవచ్చు. ఉసిరితో చేసుకోదగిన ఉత్తమ వంటకాలు...

వంట టేస్ట్... వంటికి బెస్ట్

ఉసిరి హనీ డ్రింక్

కావల్సినవి: ఉసిరి రసం – 2 టేబుల్ స్పూన్లు; తేనె – టేబుల్ స్పూన్; మిరియాల పొడి – చిటికెడు; అల్లం రసం – పావు టీ స్పూన్.

తయారీ: ● అన్నింటినీ కలిపి ఉదయాన్నే ఖాళీ కడుపుతో తాగాలి ● ఇమ్యూనిటీ పెరుగుతుంది, చర్మం నిగనిగలాడుతుంది, జీర్ణక్రియ బాగుంటుంది.

పులిహోర

కావల్సినవి: వండి, చల్లార్చిన అన్నం – 2 కప్పులు; ఉసిరి పేస్ట్ – అర కప్పు; పచ్చి మిర్చి – 3; ఎండు మిర్చి – రెండు; ఆవాలు – అర టీ స్పూన్; జీలకర్ర – అర టీ స్పూన్; కరివేపాకు – 2 రెమ్మలు; నూనె – 2 టేబుల్ స్పూన్లు; పసుపు – పావు టీ స్పూన్; ఉప్పు – తగినంత; పల్లీలు – టేబుల్ స్పూన్; శనగపప్పు – టీ స్పూన్, జీడిపప్పు– టేబుల్ స్పూన్

తయారీ: ● ఉసిరికాయలోని గింజ తీసేసి, పచ్చిమిర్చి, ఉప్పు కలిపి మెత్తగా రుబ్బుకోవాలి ● బాణలిలో నూనె పోసి, వేడి చేయాలి. దాంట్లో శనగపప్పు, జీడిపప్పు, పల్లీలు, ఆవాలు, జీలకర్ర, ఎండుమిర్చి, కరివేపాకు, పసుపు వేసి, వేయించాలి ●పోపు దినుసులు వేగాక ఉసిరి పేస్ట్ వేసి, కలపాలి ● పై మిశ్రమాన్ని అన్నంలో వేసి, కలపాలి.



లడ్డు

కావల్సినవి: ఉసిరి తురుము – అర కప్పు; బెల్లం పొడి – పావు కప్పు; నీళ్లు – పావు కప్పు; నెయ్యి – 2 టీ స్పూన్లు; ఏలకుల పొడి – చిటికెడు; డ్రై ఫ్రూట్స్ (బాదంపప్పు, జీడిపప్పు)– తరిగినవి.

తయారీ: ● ఉసిరి తురుమును నెయ్యిలో కొద్దిగా వేయించుకోవాలి ● బెల్లం సిరప్ (పావు కప్పు నీళ్లలో బెల్లం తురుము వేసి, పాకం తయారు చేయాలి) తయారు చేసి, అందులో వేయించిన ఉసిరి, డ్రై ఫ్రూట్స్ వేసి కలపాలి ● మిశ్రమం చల్లారాక చిన్న చిన్న లడ్డూలు చేయాలి ● రోజుకు ఒకటి తిన్నా ఇమ్యూనిటీకి బూస్ట్‌లా ఈ లడ్డూ ఉపయోగపడుతుంది.

జామ్

కావల్సినవి: ఉసిరి – 250 గ్రా.లు; బెల్లం – 200 గ్రా.లు; నీళ్లు – అర కప్పు; ఏలకులు – 2.

తయారీ: ● ఉసిరిని ఉడికించి, గింజ తీసేసి, మెత్తగా పేస్ట్ చేయాలి ● మరొక పాత్రలో నీళ్లు, బెల్లం వేసి మరిగించాలి. దీంట్లో ఉసిరి పేస్ట్ వేసి, ఉడికించాలి ● మిశ్రమం ఉడుకుతుండగా, ఏలకుల పొడి వేసి కలపాలి ● మిశ్రమ గట్టిగా అయ్యేంతవరకు ఉడికించి, దించాలి. చల్లారాక బ్రెడ్ లేదా చపాతీతో సర్వ్ చేయాలి.

నేడు 'వరల్డ్ వీగన్స్ డే'

వీగన్స్ హెల్త్ టార్గెట్

శాకాహారం తీసుకునే వారిలో రకరకాల వారుంటారు. కొందరు మాంసాహారాన్ని ఏమాత్రం తీసుకోకపోయినా గుడ్డు వంటి వాటిని శాకాహారంగా ఎంచి అంత వరకు తీసుకుంటూ ఉంటారు. కొందరు జంతువుల నుంచి వచ్చే పాలు, పెరుగు వంటి వాటినీ తీసుకుంటారు గానీ జంతుమాంసానికి దూరంగా ఉంటారు. వీళ్లనే వెజిటేరియన్స్‌గా చెబుతారు. అయితే శాకాహార నియమాలను చాలా కఠినంగా పాటించే వారిలో మరికొందరు మాంసాన్ని ఎలాగూ తినరు సరే... జంతువుల నుంచి వచ్చే ఉత్పాదనలైన పాలు, పెరుగు వంటి వాటికి సైతం దూరంగా ఉంటారు. ఇలాంటి వారినే 'వీగన్స్' అని, వారు ఆచరించే శాకాహార వీగనిజమ్ అంటారు. ఈరోజు (నవంబరు మొదటి తేదీ) 'వరల్డ్ వీగన్స్ డే' సందర్భంగా శాకాహారంతో కలిగే అనేక ప్రయోజనాలనూ అలాగే వీగనిజమ్‌తో ఉన్న కొన్ని ప్రతికూలతలనూ, శాకాహారంతోనే వాటిని అధిగమించే మార్గాలను తెలుసుకుందాం.

శాకాహారం దేహానికి మేలు చేస్తుందని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు. మాంసాహారం తీసుకోవడం వల్ల మన శరీరంలోకి కొన్ని సూక్ష్మజీవులు చేరే అవకాశం లేకపోలేదు. వాటివల్ల కొన్ని వ్యాధులూ దరిచేరవచ్చు. కానీ శాకాహారంతో అలాంటి ప్రమాదాలకు అవకాశాలు చాలా తక్కువ.

● **ఆకుకూరలతో త్వరగా కడుపెందుకు నిండుతుందంటే:** భోజనంలోకి మటన్, చికెన్ వంటి మాంసాహారం ఉన్నప్పుడు నాలుగు ముద్దలు ఎక్కువగా తినడం కూడా కద్దు. ఇలా ఎందుకు జరుగుతుందంటే... ఆకుకూరలలో పీచు పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. జీవక్రియలకు ఏ మేరకు ఆహారం కావాలో మెదడుకు తెలుసు. అందుకే ఎంత తినాలనుకుంటే అంతా తినలేం. సరిపోయినంత తినేశాక... మెదడు కడుపునకు ఓ సంకేతం పంపిస్తుంది. దాంతో సంతృప్త భావన కలుగుతుంది. దీన్నే 'సేషియేషన్' అంటారు. అదే పీచు పదార్థాలు లేని మాంసం తింటున్నప్పుడు దేహానికి అవసరమైన ఫైబర్ సమకూరకపోవడంతో కడుపునిండా ఆహారం ఉన్నప్పటికీ 'ఇంకాస్త కావాలి, మరికాస్త తినాలి' అనిపిస్తుంది. మెదడు నుంచి అందాల్సిన సంతృప్త సంకేతం అందకపోవడంతో ఇలా జరుగుతుంది. ఇది స్థూలకాయానికీ, తద్వారా అనారోగ్యాలకూ... ఇలా ఓ వలయం కొనసాగుతుంది.

● మరికాస్త తినాలనిపించే మాంసాహారం కంటే తగినన్ని పీచుపదార్థాల శాకాహారంతో త్వరగా కడుపునిండటమే ఆరోగ్యానికి అన్నివిధాలా మంచిది. ఎందుకంటే అవసరానికంటే ఎక్కువగా ఆహారం తీసుకున్నప్పటికీ... అందులో ఫైబర్ తగినంతగా లేకపోవడంతో జీర్ణవ్యవస్థలోని చిన్నపేగు, పెద్దపేగు క్యాన్సర్లకు అవకాశాలు ఎక్కువ. అదే నిత్యం కూరగాయలు, ఆకు కూరలతో ఆహారం తీసుకునేవారిలో పేగు క్యాన్సర్లు వచ్చే అవకాశాలు చాలా తక్కువ. పైగా మాంసాహారంతో త్వరగా సంతృప్త భావన కలగక అదేపనిగా తింటూ ఉండటం వల్ల ఆ ఆహారం కొవ్వు రూపంలో శరీరంలో పేరుకోవడం, దాంతో అనేక ఆరోగ్య అనర్థాలు కలగడం మామూలే. ఈ ప్రమాదాన్ని నివారించడానికి మాంసాహార ప్రియులు తమ జిహ్వ సంతృప్తి కోసం మాంసాహారాన్ని తీసుకుంటూ దానికి సమానంగా వెజిటబుల్ సలాడ్స్ తీసుకుంటూ ఉండాలి. దాంతో స్థూలకాయం, క్యాన్సర్ల ముప్పు తప్పుతుందని నిపుణుల మాట.

***

ఆరోగ్యానికి ఆకుకూరలు చేసే మేలు...

వెజిటబుల్స్‌గా పరిగణించే వాటిల్లో... కాయగూరలతోపాటు ఆకుకూరలూ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఇందులోని పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్ గుణాల వల్ల గుండెజబ్బుల నియంత్రణ, బరువు, బీపీ అదుపులో ఉండటం వంటి ప్రయోజనాలు చేకూరుతాయి. ఆకుకూరలు, పండ్లలో కాపర్, మెగ్నీషియమ్ వంటి ఖనిజాలు, లవణాలు, ఫ్లేవనాయిడ్స్ లభిస్తాయి.

శాకాహారం నుంచి దొరికే కొవ్వుల్లో ఒమెగా 3, మ్యూఫా, ప్యూఫా వంటి ఆరోగ్యవంతమైన కొవ్వులుంటాయి. జంతువుల నుంచి లభ్యమయ్యే కొవ్వులలో చెడు కొలెస్ట్రాల్ మోతాదులు ఎక్కువగా ఉండటంతో... అవి అంత ఆరోగ్యకరం కాకపోగా, హృద్రోగాల వంటి జబ్బులకు దారి తీస్తాయి. ఫలితంగా మాంసాహారం తినేవారితో పోలిస్తే శాకాహారం తినేవాళ్లలో టైప్–2 డయాబెటిస్ (మధుమేహం) అవకాశాలు తక్కువ. అదే మాంసాహారం ఎక్కువ తినేవారిలో స్థూలకాయం వస్తుంది. ఈ స్థూలకాయం మళ్లీ మధుమేహం, రక్తపోటు వంటి అనేక సమస్యలకు ఒక రిస్క్ ఫ్యాక్టర్. ఆకుకూరలు తినేవాళ్లలో యాంటీ ఆక్సిడెంట్స్ వల్ల చర్మానికి ఎప్పటికప్పుడు మంచి పోషణ లభిస్తుంది కాబట్టి వాళ్లలో మేని మెరుపు బాగుంటుంది. ఏజింగ్ ఆలస్యం కావడం వల్ల చాలాకాలం పాటు యంగ్‌గా కనిపిస్తారు.

***

శాకాహారం పరిమితులు: అనేక ప్రయోజనాలు ఉన్న శాకాహారం వల్ల అన్నీ లాభాలేనా, కొన్నైనా పరిమితులు లేవా అంటే... ఉన్నమాట వాస్తవమే. అయితే పూర్తిస్థాయి శాకాహారాన్ని పాటించేవారిలో దీనివల్ల కలిగే నష్టాలను భర్తీ చేసుకునే మార్గాలు తెలుసుకుందాం.

ప్రొటీన్ల లభ్యత: శాకాహారంతో పోలిస్తే మాంసాహారంలోనే ప్రొటీన్ల లభ్యత ఎక్కువ. మాంసాహార ప్రొటీన్లతో పోలిస్తే శాకాహార ప్రొటీన్లు 50 – 70 శాతమే జీర్ణమవుతాయి. అయితే శాకాహారంతోనే కావలసినన్ని ప్రొటీన్లు లభ్యం కావాలంటే పప్పులు, చిక్కుళ్లు, సోయా ఉత్పాదనలైన... సోయా బీన్స్, సోయా చీజ్, సోయా మిల్క్, టోఫూ వంటి ఆహార పదార్థాలను తీసుకోవాలి.

ఐరన్: రక్తహీనత (అనీమియా) నివారణకు ఐరన్ చాలా అవసరం. ఇది మాంసాహారంలో తక్షణం లభిస్తుంది. మాంసాహారం వల్ల దొరికే హీమ్ ఐరన్ తక్షణం రక్తంలో కలిసిపోతుంది. అయితే శాకాహారం నుంచి కూడా ఐరన్ లభ్యమవుతుంది గానీ... వాటినుంచి వచ్చే నాన్–హీమ్ ఐరన్... కొంత ప్రాసెస్ జరిగాకే రక్తంలోకి చేరుతుంది. అందువల్ల శాకాహారంతో దొరికే ఐరన్ కొంత ఆలస్యంగా రక్తంలోకి ఇంకుతుంది.

అందువల్ల వీగన్స్ ముదురు ఆకుపచ్చరంగులో ఉండే ఆకుకూరలు (పాలకూర, బ్రకోలీ), డ్రైఫ్రూట్స్, గుమ్మడి గింజలు, నువ్వులు, సోయాబీన్ నట్స్ వంటివి పుష్కలంగా తీసుకోవాలి. విటమిన్–సి ఎక్కువగా ఉండే నిమ్మజాతి పండ్లు, టమాటాలు తినడం వల్ల కూడా ఐరన్ తేలిగ్గా శరీరంలోకి ఇంకుతుంది.

విటమిన్ బి12 : ఇది కూడా మాంసాహారంలోనే పుష్కలంగా లభిస్తుంది. ఆ తర్వాత పాలలో అధికంగా ఉంటుంది. ఇక శాకాహారం నుంచే దీన్ని తీసుకోవాలంటే సోయామిల్ వంటి వాటిపై ఆధారపడాలి. కొన్ని సందర్భాల్లో శాకాహారుల్లో విటమిన్–బి12 తగ్గడం వల్ల మెదడు నుంచి అవయవాలకు ఆదేశాలందడంలో ఆటంకాలు, దాంతో స్పృహతప్పడం (సింకోప్) వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.

ఎండకు ఎక్స్‌పోజ్ కాకుండా ఇన్‌డోర్స్‌లోనే ఉంటూ, శాకాహారాన్ని మాత్రమే తీసుకునే వారిలో విటమిన్–డి, విటమిన్–బి12 లోపంతో వచ్చే నరాల సమస్యలు ఇటీవల ఎక్కువగా కనిపిస్తున్నాయి. అందుకే వెజిటేరియన్ ఆహారంపైనే ఆధారపడే వీగన్స్... విటమిన్–డి, విటమిన్–బి 12, ఐరన్ వంటి కీలకమైన పోషకాల కోసం ప్రత్యామ్నాయాలపై మరింత ఎక్కువ దృష్టిపెట్టాలి.

విటమిన్ డి: మన శరీరంలోకి క్యాల్షియమ్ ఇంకిపోవాలంటే విటమిన్–డి అవసరం. మాంసాహారం నుంచి కాకుండా వెజిటేరియన్ ఉత్పాదనల ద్వారానే అది లభ్యం కావాలంటే సోయా వంటి ఉత్పాదనలపై ఆధారపడాలి.

క్యాల్షియం కోసం: స్ట్రిక్ట్ వీగనిజమ్ పేరిట పాలూ, పాల పదార్థాలకు దూరంగా ఉండేవారిలో క్యాల్షియమ్ లోపం కనిపించే అవకాశాలున్నాయి. అందుకే వీగన్స్ అందరూ తమ దేహాలకు, ఎముకలకు తగినంత క్యాల్షియం అందడం కోసం పాలకూర, బ్రాకలీ, పొద్దుతిరుగుడు గింజలు, సోయా ఉత్పాదనల వంటివి తీసుకోవాలి.

శాకాహారం తీసుకునేవారిలో ఎముకలో బోన్ మాస్ తగ్గడం, దాంతో కండరాలు, ఎముకల (మస్కులో స్కెలిటల్) సమస్యలు వచ్చే అవకాశం ఉన్నందున కౌమార వయసులో ఉన్న (ఎడాలసెంట్) బాలలు, గర్భిణుల వంటి వారు అన్ని పోషకాలు అందేలా, సమతులాహారం సమకూరేలా మరింత జాగ్రత్తగా పోషకాహారాన్ని తీసుకోవాలి.

శాకాహారంతో ప్రయోజనాలివే...

ఇటీవల వెల్లడవుతున్న పరిశోధనలు శాకాహారం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు ఇలా వివరిస్తున్నాయి.

● అనేక రకాల క్యాన్సర్లు ప్రధానంగా పెద్ద పేగు (కొలోన్ క్యాన్సర్) ముప్పు తగ్గుదల; ఫ్యాటీలివర్ రిస్క్ తగ్గే అవకాశం.

● మాంసాహారం వల్ల దేహంలో కొవ్వులు ఎక్కువగా పేరుకుపోవడంతో కొలెస్ట్రాల్ మోతాదులు పెరిగి గుండెజబ్బులు, పక్షవాతం, కంటి జబ్బులు, హైబీపీ వంటి వాటికి ఆస్కారమిస్తాయంటూ అనేక పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఇక మాంసాహారం అరగడానికి పట్టే సమయం ఎక్కువ కాబట్టి అది తిన్నప్పుడు చాలాసేపు మనిషి మందకొడిగా మారతాడని, చురుగ్గా ఉండటం జరగదనేది కొందరు నిపుణుల మాట.

● శాకాహారం వల్ల దేహంలో పేరుకుపోయే విష పదార్థాలు స్వాభావికంగానే తొలగిపోతాయని కొన్ని పరిశోధనల్లో తేలింది. దాంతో శాకాహార పదార్థాలను నేచురల్ డీ–టాక్సిఫైయింగ్ ఏజెంట్స్‌గా చెబుతారు.

● **రంగురంగుల శాకాహారాలతో ఆరోగ్యం :** మాంసాహారం సాధారణంగా ఒకే రకమైన రంగుతో కంటికి అంత ఇంపుగా కనిపించకపోవచ్చు. కానీ శాకాహారంలోని రకరకాల వెజిటెబుల్స్ అనేక రకాల రంగులీనుతూ ఆకర్షణీయంగా ఉంటాయి. ఉదాహరణకు క్యారట్, బీట్‌రూట్‌లతో పాటు ఎరుపు, ఆకుపచ్చ, పసుపు రంగుల్లో లభ్యమయ్యే కాప్సికం (బెల్‌పెప్పర్) వంటివి.

● **తేలికగా జీర్ణం:** శాకాహారంలో పీచు ఎక్కువ కాబట్టి జీర్ణం కావడం కూడా చాలా తేలిక. ఆహారంలో పీచు ఎక్కువగా ఉండటం వల్ల మొలలు, స్థూలకాయం, డయాబెటిస్, మలబద్ధకం, హయటస్ హెర్నియా, డైవర్టిక్యులైటిస్, ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్, పిప్పి పళ్లు (డెంటల్ కేరిస్), పిత్తాశయంలో రాళ్లు వంటి అనేక వ్యాధుల నివారణ జరుగుతుంది.

డాక్టర్ కె. శివరాజు
సీనియర్ ఫిజిషియన్

– యాసీన్

బులియన్
(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
అక్టోబర్ 31న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,21,910	1,24,250	1,23,280	1,24,250	1,20,080	1,23,270
బంగారం (22 క్యారెట్లు)	1,11,210	1,12,450	1,13,000	1,15,820	1,11,140	1,13,000
వెండి	1,54,000	1,52,800	1,65,000	1,52,800	1,53,500	1,65,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 16 వెల: ₹ 6.50

సంపుటి: 18
సంచిక: 220

శనివారం 1-11-2025

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'జల ప్రాజెక్టులపై జనం ఎన్నెన్నో ఆశలు పెట్టుకున్నారు. వాళ్ల నమ్మకం వమ్ము కాకుండా పనిచేయాలి'

భారత్ పరాజయం

రెండో టి20లో 4 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు - 13లో

బంగారం అప్.. వెండి డౌన్

10 గ్రాముల పసిడి ధర రూ.2,200 జంప్.. రూ.1,25,600కు చేరిక -13లో



జమ్మూకశ్మీర్ పాపం కాంగ్రెస్‌దే

జమ్మూకశ్మీర్ సమస్యకు కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన తప్పిదాలే కారణమని ప్రధాని నరేంద్ర మోదీ ధ్వజమెత్తారు.

వివరాలు 6లో ▸



దృష్టి లోపం ఉన్న వారికి 'స్క్రీన్ రీడర్'

తాము నిర్వహించే పరీక్షలకు హాజరయ్యే దృష్టి లోపం కలిగిన అభ్యర్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని యూపీఎస్సీ సంకల్పించింది.

వివరాలు 6లో ▸

నవంబర్‌లో చలి ఎక్కువే..!

దేశంలోని పలు ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.

వివరాలు 6లో ▸

కోర్టు ఉత్తర్వులంటే గౌరవం లేదు

వీధి కుక్కల బెడద నివారణ చర్యలు చెప్పాలన్న ఆదేశాలను చీఫ్ సెక్రటరీలు పట్టించుకోకపోవడంపై సుప్రీంకోర్టు మండిపడింది.

వివరాలు 6లో ▸

పార్వతీపురం మన్యం జిల్లా తంపటాపల్లిలో పూర్తిగా నీట మునిగిన వరి చేనులో రైతులు

చేలో నీళ్లు.. రైతుకు కన్నీళ్లు

రాష్ట్ర వ్యాప్తంగా పంటలపై విరుచుకుపడిన మోంథా తుపాను

వరికి అపార నష్టం.. సగానికి సగం తుడిచి పెట్టుకుపోయిన పంట

కళ్లముందే సర్వం ముంచేసిందని రైతులు కన్నీటిపర్యంతం

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

పత్తి, మిర్చి, అరటి, మొక్కజొన్న, పూలు, కూరగాయలు, బొప్పాయి పంటలకూ నష్టం

లక్షలాది ఎకరాల్లో ఇంకా బయటకెళ్లని నీరు.. పొట్ట, పాలు పోసుకునే దశల్లో కుళ్లిపోతున్న వరి

తాలుగా మారి ఎండిపోతున్న వరికంకులు

వాలిన వరిని నిలబెట్టేందుకు రైతుల కష్టాలు

పెట్టుబడులు రావని వాపోతున్న రైతులు

పంటనష్ట పరిశీలన పైపైనే

సాగుతోందని రైతుల ఆందోళన..

నిబంధనల సాకుతో పరిహారం ఎగ్గొట్టేందుకు సర్కారు యత్నాలు

తీర ప్రాంత గ్రామాల్లో మత్స్యకారులకు భారీ నష్టం.. అప్పుచేసి పంటలు సాగు చేసిన రైతన్నకు నష్టాన్నే మిగిల్చిన విపత్తు

తుపాను ప్రభావం కంటే సర్కారు నిర్లక్ష్యంతోనే తీవ్ర నష్టమని ఆగ్రహం

క్షేత్ర స్థాయిలో 'సాక్షి' పరిశీలన

2లో

కొత యంత్రాల ఖర్చు వచ్చేలా లేదు

"నేను 10 ఎకరాల పొలం కౌలుకు తీసుకుని వరి పంట సాగు చేశాను. వర్షాలకు పంట మొత్తం పడిపోయింది. రూ.లక్షలు పెట్టుబడి పెట్టి పండించిన పంటను పొలాల్లో వదిలేయ లేను. అలాగని కోత కోపిద్దామనుకుంటే యంత్రాల ఖర్చు కూడా వచ్చేటట్లు లేదు.

– ముద్దలూరు వెంకటేశ్వర్లు, ముస్తాపురం, అనంతసాగరం మండలం, నెల్లూరు జిల్లా

'ఉపాధి'లో భారీ కోత.. పేదలకు వాత

రాష్ట్రంలో ఈ ఏడాది 13.6% మేర తగ్గిన పనుల కల్పన

గత ఏడాది.. అంతకు ముందు ఏడాది కన్నా తక్కువ

ఉపాధి పొందిన కుటుంబాల సంఖ్యలోనూ ఐదు శాతం తగ్గుదల

ఎస్సీల ఉపాధి 18.7%, ఎస్టీల ఉపాధి 17%, ఇతరుల ఉపాధి 11.3% కోత

నెల్లూరు, విశాఖ మినహా అన్ని జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి

'ఉపాధి'పై లిబ్‌టెక్ సంస్థ తాజా నివేదికలో వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన తగ్గడం ద్వారా పేదలు వందల కోట్ల రూపాయలు నష్టపోయారని లిబ్‌టెక్ స్వచ్ఛంద సంస్థ తేల్చింది. కొన్నేళ్లుగా దేశంలో ఈ పథకం అమలు తీరుపై ఈ సంస్థ ఏటా రెండు విడతల్లో నివేదికలు విడుదల చేస్తుంది. ఈ క్రమంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో తొలి అర్ధ భాగం ఏప్రిల్–సెప్టెంబర్ మధ్య దేశ స్థాయిలో, రాష్ట్రంలో ఈ పథకం అమలు తీరుపై శుక్రవారం నివేదికను విడుదల చేసింది. కూలీలకు అందజేసే రోజువారీ వేతనాన్ని కేంద్రం పెంచినప్పటికీ.. రాష్ట్రంలో గత ఏడాదితో పోల్చితే తక్కువ పనుల కల్పన కారణంగా రూ.435.14 కోట్ల మేర పేదలు

మిగతా 11వ పేజీలో ▶

బాబు సర్కారు మళ్లీ రూ.3,000 కోట్లు అప్పు

సాక్షి, అమరావతి: చంద్రబాబు ప్రభుత్వం వచ్చే మంగళవారం మళ్లీ మరో రూ.3వేల కోట్లు అప్పు చేయనుంది. ఏపీ ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా రూ.3వేల కోట్లు అప్పు చేయనున్నట్లు భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) శుక్రవారం నోటిఫై చేసింది. ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా రూ.3వేల కోట్లను ఆర్‌బీఐ సమీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వనుంది.

అందని సాయంపై ఆగ్రహజ్వాల

విజయనగరం జిల్లా నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం మాధవిని నిలదీస్తున్న బాధితులు

కూటమి ప్రభుత్వ తీరుపై తుపాను బాధితుల నిరసనగళం

ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల నిలదీత.. విశాఖ మాధవధార వాంబేకాలనీలో జవాబివ్వలేక జారుకున్న బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు

నెల్లిమర్లలో జనసేన ఎమ్మెల్యే మాధవికి చేదు అనుభవం

కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీకీ నిరసన సెగ

10లో

మా రాయితీలు ఇవ్వకుంటే తిరుగుబాటే!

సచివాలయాన్ని ముట్టడించిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు

తక్షణం 100 శాతం ఇవ్వకపోతే విశాఖ పెట్టుబడుల సమావేశంలో ధర్నా చేస్తాం

ప్రభుత్వాన్ని హెచ్చరించిన దళిత, గిరిజన పారిశ్రామికవేత్తలు

మా చేతిలో ఏం లేదు.. సీఎంవో జాబితా ప్రకారమే ఇస్తున్నాం: అధికారులు

10లో

మంగళగిరిలోని ఏపీఐఐసీ భవనం వద్ద ధర్నా చేస్తున్న ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు

బిహార్‌కు 'కోటి' వరాలు

యువతకు కోటి ఉద్యోగాలు.. కోటి మంది లఖ్‌పతి దీదీలు

పేదలకు 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్

అన్ని పంటలకు కనీస మద్దతు ధర గ్యారంటీ

'సంకల్ప పత్రం' విడుదల చేసిన ఎన్డీయే

6లో

నేటి గ్రుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గ్రుడ్ల రిటైల్ ధర ₹78

ఫారం దగ్గర లైవ్ బర్డ్ 124 కిలో

రిటైల్ లైవ్ బర్డ్ 151 కిలో

డ్రెస్సుడ్ స్కిన్‌తో 219 కిలో

స్కిన్ లెస్ 249 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇంకుంటూత్

మోదీ ఫోన్ సార్! తుపాన్‌ను పాకిస్తాన్‌కు మళ్లించి పుణ్యం కట్టుకోండని అడుగుతున్నార్సార్!!

బాలికపై జనసేన నేత లైంగిక దాడి

- మరికొందరు బాలికలపైనా అకృత్యాలకు ఒడిగట్టాడంటున్న పోలీసులు.. కేసు రాజీకి కూటమి నేతల ఒత్తిళ్లు
- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వైఎస్సార్‌సీపీ నేతలు
- అండగా ఉంటామని భరోసా

- వివరాలు 10లో

నిందితుడు, జనసేన నేత సత్యవెంకటకృష్ణ

చిన్నారిపై లైంగిక దాడికి యత్నం



గూడూరు ఏరియా ఆస్పత్రిలో ఘటన

తిరుపతి జిల్లా గూడూరు ఏరియా ఆస్పత్రిలో నిద్రిస్తున్న 8 ఏళ్ల బాలికపై 45 ఏళ్ల వ్యక్తి లైంగిక దాడికి ప్రయత్నించాడు. చిన్నారి కేకలు వేయడంతో ఆస్పత్రి భద్రతా సిబ్బంది నిందితుడిని పట్టుకొని.. దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని ఎస్పీ చెప్పారు.

10లో

కఠారి దంపతుల హత్య కేసులో... ఐదుగురికి ఉరిశిక్ష

చిత్తూరు మాజీ మేయర్ కఠారి అనూరాధ, ఆమె భర్త మోహన్ హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. మోహన్ మేనల్లుడు శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ, వెంకటాచలపతి, జయప్రకాష్‌రెడ్డి, మంజునాథ్, వెంకటేశ్‌కు చిత్తూరు 6వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఉరిశిక్ష విధించింది.

11లో

మరో పదేళ్లు రక్షణ ఒప్పందం

రక్షణ రంగంలో సహకారాన్ని పొడిగించుకునేందుకు భారత్–అమెరికా కొత్త రక్షణ ఒప్పందం కుదుర్చుకున్నాయి. దీనిపై భారత్, అమెరికా రక్షణ మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, పీట్ హెగ్‌సేథ్ సంతకాలు చేశారు.

6లో



ఇక.. ఆలయ భూముల వంతు!

పట్టణాల్లో ఖాళీగా ఉన్న దేవుడి భూములు దీర్ఘకాలిక లీజుకు

మార్గదర్శకాల రూపకల్పనకు అధికారుల కమిటీ

- అస్మదీయులకు ఆలయ భూముల పందేరానికి కూటమి ప్రభుత్వం మరో జీవో జారీ
- రాష్ట్రంలో 4,67,283 ఎకరాల ఆలయ భూములు
- వీటిలో పట్టణ ప్రాంతాల్లో 2.05 కోట్ల చదరపు గజాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో విలువైన భూముల్ని ఏదో ఒకరకంగా అస్మదీయులకు అప్పగిస్తున్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం దృష్టి ఇప్పుడు ఆలయ భూములపై పడింది. ఆ భూములను కావాల్సిన వారికి కట్టబెట్టేందుకు శుక్రవారం మరో జీవో జారీ చేసింది. దేవదాయ శాఖకు సంబంధించి పట్టణ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న స్థలాలను దీర్ఘకాలిక లీజుకు ఇవ్వాలన్న అంశంపై సమీక్షించడంతో పాటు అందుకు మార్గదర్శకాల రూపకల్పనకు నలుగురు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. దేవదాయ శాఖ కార్యదర్శి, కమిషనర్, చీఫ్ ఇంజినీరు, ఆయా భూములకు సంబంధించిన ఆలయ ఈవో లేదా దేవదాయశాఖ ప్రాంతీయ జాయింట్ కమిషనర్

మిగతా 3వ పేజీలో ▶

శుక్రవారం ఇదీ పొలాల్లో పరిస్థితి

ప్రకాశం జిల్లా కురిచేడు మండలం గంగదొనకొండలో నీటమునిగి దెబ్బతిన్న నల్ల బర్లీ పొగాకు తోట

పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం గణపవరంలో పాడైన పత్తి పంట

విజయనగరం జిల్లా సోమలింగాపురం గ్రామంలో నేలకొరిగిన బొబ్బాయి చెట్లు

చేలో నీళ్లు.. రైతుకు కన్నీళ్లు

ఇంకా నీటిలోనే నానుతున్న పంట పొలాలు

దిక్కుతోచక దీనస్థితిలో కర్షకులు

విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం పేరిపి గ్రామంలో వర్షానికి తడిసి కుళ్లిన మొక్కజొన్న

సాక్షి నెట్‌వర్క్: మోంథా తుపాను రాష్ట్రంలో రైతులను నిలువునా ముంచేసింది. వరి, మొక్కజొన్న, అరటి, పత్తి, తదితర పంటలకు, ఉద్యాన తోటలకు తీరని నష్టం వాటిల్లింది. ఎక్కడ చూసినా పడిపోయిన అరటి తోటలు, నేలకొరిగిన వరి పనలే దర్శనమిస్తున్నాయి. కూరగాయల పంటలు పూర్తి స్థాయిలో తుడిచి పెట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వర్ణనాతీతంగా మారింది. చేలను ముంచెత్తిన నీళ్లు ఇంకా బయటకు వెళ్లలేదు. ఫలితంగా పంట ఇంకా నీటిలోనే మురిగిపోతోంది. నీట మునిగిన, నేలకొరిగిన పంటలను కాపాడుకునేందుకు రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. అధికారులు మెజారిటీ శాతం మునిగిన పంటను పూర్తిగా పరిశీలించిన పాపానపోలేదు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర వ్యాప్తంగా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో 'సాక్షి' బృందం క్షేత్ర స్థాయిలో పంటల పరిస్థితిని పరిశీలించింది. తమకు జరిగిన నష్టంపై ప్రతి చోటా రైతులు ఏకరువు పెట్టారు. నేలకొరిగిన పంటను కాపాడుకోవడంలో భాగంగా పొలంలో ఉండిపోయిన నీటిని బయటకు పంపేందుకు శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తూ రైతులు పలు చోట్ల కనిపించారు. పడిపోయిన వరి పంటను కట్టలు కట్టుకుంటున్నారు. అధికారులు వస్తే జరిగిన నష్టాన్ని చూపాలని ఆత్రంగా ఎదురు చూస్తూ కనిపించారు. కాగా, తుపాను ప్రభావం కంటే సర్కారు నిర్లక్ష్యంతోనే ఎక్కువ నష్టపోతున్నామని అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

ఉత్తరాంధ్ర రైతాంగంలో ఆందోళన

- శ్రీకాకుళం జిల్లాలో మోంథా తుపాను 23 మండలాలపై ప్రభావం చూపింది. 82 గ్రామాల్లో పంటలకు నష్టం వాటిల్లింది. ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, నరసన్నపేట, పాతపట్నం నియోజకవర్గాల్లో ఎక్కువగా నష్టం జరగ్గా, మిగతా నియోజకవర్గాల్లో ఓ మాదిరి నష్టం సంభవించింది. ఇచ్ఛాపురం మండలంలోని రత్తకన్న, తులిగాం, ఇన్నేషుపేట, కోటబొమ్మాళి మండలంలోని గుంజిలోవ తదితర గ్రామాల్లో రైతులు తమ పొలాల్లో చేరిన నీటిని బయటికి పంపించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు.
- విశాఖ జిల్లాలో భీమిలి నియోజకవర్గంలోని భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలతోపాటు పెందుర్తి మండలంలోనూ తుపాను బీభత్సం సృష్టించింది. వరి మొదళ్లు కుళ్లిపోయాయి. మళ్లీ.. పంటని నిలబెట్టుకోవాలంటే.. నీరు మొత్తం ఇంకిపోయిన తర్వాతే సాధ్యమవుతుందని రైతులు చెబుతున్నారు. అయితే.. వరద నీరు మొత్తం పోయేందుకు మరో 15 రోజుల సమయం పడుతుందని ఈలోగా.. పంట మొత్తం కుళ్లిపోతుందని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.
- పార్వతీపురం మన్యం జిల్లాలో పార్వతీపురం, సాలూరు రూరల్, పాచిపెంట, మక్కువ, బలిజిపేట, సీతానగరం, పాలకొండ, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, భామిని తదితర మండలాల్లో వరి, పత్తి, ఇతర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పాచిపెంట, కురుపాం, సాలూరు, కొమరాడ తదితర మండలాల్లో పత్తి పంట తడిసి ముద్దయ్యింది.
- అనకాపల్లి జిల్లావ్యాప్తంగా 15,800 ఎకరాల్లో పంటలు నష్టపోతే... అధికారులు మాత్రం 2వేల ఎకరాలే చూపిస్తున్నారు. 13,800 ఎకరాల్లో వరి, 2వేల ఎకరాల్లో చెరకు, వెయ్యి ఎకరాల్లో బొప్పాయి, అపరాలు, కూరగాయలు, కొబ్బరి, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి.

60వేల ఎకరాల భవిష్యత్తు ప్రశ్నార్థకం!

కాకినాడ జిల్లాలో ఏలేరు పొంగి ప్రవహిస్తూండటంతో సుమారు 60 వేల ఎకరాల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. ప్రధానంగా వరి, మిర్చి, పత్తి, దొండ తదితర పంటలు దెబ్బతిన్నాయి. పిఠాపురం, గొల్లప్రోలు, గోకవరం, పెద్దాపురం, సామర్లకోట, కరప, తాళ్లరేవు తదితర మండలాల పరిధిలోని పెనుగుదురు, నడకుదురు, వేములవాడ, వేలంగి, కొవ్వూరు, చెందుర్తి, చేబ్రోలు, పవర, పనసపాడు, సర్పవరంలో వరి పంట వెన్నుల వరకు నీట మునిగింది. పొలాల్లోని ముంపునీరు బయటకు వెళ్లే దారి లేక పంటను కాపాడుకునేందుకు కొన్నిచోట్ల రైతులు వరి దుబ్బులను కట్టలుగా కట్టి రోడ్డుపైకి తెచ్చి మాసూలు చేసుకుంటున్నారు.

పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ మండలంలో నీటిలో నానిపోయి కుళ్లిన వరి పైపు

పరిహారం పరిహాసం!

మోంథా తుపాను వల్ల కలిగిన నష్టంకన్నా, అధికారులు.. ప్రభుత్వం కలిసి రైతులకు పెడుతున్న కష్టమే వారిని ఎక్కువగా బాధపెడుతోంది. కళ్ల ముందు పంట నష్టపోయి పొలం గట్టున నీళ్ల నిండిన కళ్లతో నిలబడి తమను ప్రభుత్వం ఆదుకోకపోతుందా అనే ఆశతో రైతులు చూస్తుంటే.. అధికారులు అలా వచ్చి పైపైన చూసి.. అబ్బే ఇది పరిహారం చెల్లించాల్సిన నష్టం కాదు.. దీనికి ఏమాత్రం పరిహారం రాదన్నట్లు చులకనగా చూసి వెళ్లిపోతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెయ్యెత్తులో ఉన్న చెరుకు పంట నిలువునా నీట మునిగినా, అబ్బే ఇదొక నష్టమే కాదన్నట్లుగా అధికారులు చూస్తున్నారని వాపోతున్నారు. తుపాను పంట నష్టాన్ని లెక్కించే క్రమంలో అధికారులు ఒక ప్రామాణికతను నిర్ధారించారు. రైతు వేసిన మొత్తం పంటలో 30 శాతం నష్టం జరిగితేనే దానికి పరిహారం ఇవ్వదగిందిగా లెక్కలోకి వేస్తున్నారు. అంతకన్నా తక్కువ నష్టం జరిగితే పైసా కూడా పరిహారం రాదు. ఈ మేరకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేసినట్లు తెలిసింది. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంబంధించి పంటల బీమా ప్రీమియం చెల్లించే బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకోవడంతో బీమా సంస్థల నుంచి ఏమాత్రం పరిహారం వచ్చే అవకాశం లేదు. దీంతో ప్రభుత్వం దయతలచి ఇచ్చే సాయం తప్ప, దర్జాగా రైతులకు దక్కే బీమా పరిహారం ఇప్పుడు దక్కకుండా పోయింది. గతంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతుల తరఫున పంటల బీమా ప్రీమియం చెల్లించేది. దీంతో ఏదైనా విపత్తుల్లో పంటలకు నష్టం వస్తే సదరు బీమా సంస్థలు ఇన్సూరెన్స్ కింద పరిహారం చెల్లించేవి. ఈ క్రమంలో గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలోని మొత్తం 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802 కోట్లు బీమా రూపంలో వచ్చింది. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం బీమా చెల్లించకపోవడంతో కేవలం పంట రుణాలు తీసుకున్న రైతులకు మాత్రమే సదరు బ్యాంకులు బీమా ప్రీమియం చెల్లించడంతో కేవలం 19 లక్షల మందికి మాత్రమే అరకొరగా పరిహారం దక్కే అవకాశం ఉంది. ఈ లెక్కన మిగతా వారు పూర్తిగా నష్టపోయినట్లే అని అధికారులే స్పష్టంచేస్తున్నారు.

కేంద్రాలకు వచ్చిన వారికే పరిహారమట!

డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ప్రాథమిక అంచనా ప్రకారం 76,709 ఎకరాల్లో వరి పంట దెబ్బతింది. ఉద్యాన పంటలు 3,935 ఎకరాల్లో దెబ్బ తిన్నాయి. కేవలం సహాయ పునరావాస కేంద్రాలకు వచ్చిన వారికి మాత్రమే నగదు పరిహారం అందిస్తామని చెప్పడంతో వీరంతా ఆందోళన చెందుతున్నారు.

గోదారి జిల్లాల్లో గుండెకోత

- తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కడ చూసినా పడిపోయిన అరటి తోటలు, నేలకొరిగిన వరి పనలే దర్శనమిస్తున్నాయి. కూరగాయల పంటలు పూర్తి స్థాయిలో తుడిచిపెట్టుకుపోవడంతో రైతులు ఆవేదన వర్ణనాతీతంగా మారింది. జిల్లాలో తుపాను ప్రభావం 209 గ్రామాల్లో కినిపించింది.
- పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం రూరల్, వీరవాసరం, నరసాపురం రూరల్ పరిధిలోని తాడేరు, బేతపూడి, తుందుర్రు, కంశాల బేతపూడి, మత్స్యపురిలో వరి పంట వెన్నుల వరకు నీట మునిగిపోయి ఉంది. ముంపునీరు లాగక పొట్టలు కుళ్లిపోయి ధాన్యం తాలుగా మారిపోతూ, వెన్నులు ఎండిపోతున్న పరిస్థితులు కనిపించాయి. ఈ ప్రాంతంలోని తొక్కోడి డ్రెయిన్‌లోని పూడిక ముంపు నీటి ప్రవాహానికి ఆటంకంగా ఉండటంతో పొలాల్లోకి నీరు ఎగదన్నుతోంది. కొన్నిచోట్ల రైతులు ఇంజన్లు పెట్టి నీటిని తోడుకుంటున్నారు. కోతకు పనికి రాదన్న భావనతో తాడేరులో పశువుల కోసం పంటను కోసేస్తున్న పరిస్థితి కనిపించింది.
- ఏలూరు జిల్లాలో మోంథా తుపాను అన్నదాతకు కోలుకోలేని నష్టాన్ని మిగిల్చింది. వాస్తవానికి తుపాను నేపథ్యంలో జిల్లాలో వర్షపాతం తక్కువగా నమోదైనప్పటికీ బలమైన ఈదురుగాలుల ప్రభావంతో వరి కంకులు నేలకొరిగాయి. మరోవైపు రోజుల తరబడి పంట చేల్లో నీళ్లు నిలిచిపోవడంతో కొన్నిచోట్ల పంట కుళ్లిన పరిస్థితి. 'సరిగ్గా ఇంకో 15 రోజులు ఆగితే కోతలు పూర్తయ్యేవి. కనీసం పెట్టుబడులైనా దక్కేవి. కోతలకు ముందు తుపాను విరుచుకుపడటంతో వరి కంకులు నేలకొరిగాయి. పర్యవసానంగా మళ్లీ ఎకరానికి రూ.20 వేలు పెట్టుబడి అనివార్యంగా మారిన పరిస్థితి' అని రైతులు వాపోతున్నారు.

కృష్ణ కృష్ణా.. ఆదుకునే వారేరీ?

ఉమ్మడి కృష్ణా జిల్లాలో పంటలు నీటి పాలవ్వడంతో అరకొర పంటనైనా రక్షించుకుందామనే తాపత్రయంలో అన్నదాతలు ఉన్నారు. కంకిపాడు, పునాదిపాడు, ఉప్పలూరు, మంతెన గ్రామాల్లో రైతులు నేలవాలిన వరిపైరును దుబ్బులుగా కడుతూ మిగిలిన పంటను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. నేల వాలిన వరి పైరును నిలగట్టేందుకు కూలీల కోసం చేతిలో చిల్లిగవ్వ లేక పలువురు రైతులు పంట చేను వైపు దీనంగా చూస్తున్న పరిస్థితులు కనిపించాయి. పొలాల్లో నిలిచిన నీరు పంట బోదెల్లోకి సైతం మళ్లక పోవటంతో పొలాల్లో ఉన్న వరి దుబ్బులను నిలగట్టి పంట నష్టాన్ని నివారించుకునే పనిలో నిమగ్నమయ్యారు. ఇందుకు కూలీల ఖర్చు అదనపు భారంగా మారింది. ఒక్కొక్కరికి రూ 330 చొప్పున కూలీ చెల్లిస్తూ వరి దుబ్బులను నిలగడుతున్నారు. ప్రభుత్వం ఆదుకుంటుందన్న నమ్మకం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కదిలిస్తే కన్నీరై పారుతోంది

- గుంటూరు జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తి, మిర్చి, అరటి, పసుపు, కూరగాయలు, పూలు, బొప్పాయి పంటలు దెబ్బతిన్నాయి. క్షేత్ర స్థాయిలో పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. బురదమయమైన పొలాలు, ఇంకా నీట నానుతున్న పంటలు, పంటను కాపాడుకునేందుకు రైతులు పడుతున్న పాట్లు, ఇప్పటికే తెచ్చిన అప్పులకు తోడు పంటను కాపాడుకునేందుకు కొత్త అప్పుల కోసం పడే తిప్పలు, ఎరువుల కోసం అరువు కోసం దీనంగా వెతికే చూపులు.. ఇలాంటి దృశ్యాలు ఊరూరా కనిపిస్తున్నాయి.
- భారీ వర్షాలకు బాపట్ల జిల్లా అతలాకుతలమైంది. వరి, పత్తి, మినుము, సోయాబీన్, మొక్కజొన్న, అరటి, బొప్పాయి, కూరగాయలు, ఆకుకూరల పంటలు నీటి పాలయ్యాయి. పర్చూరు వాగు, రొంపేరులు పొంగి పొర్లడంతో పర్చూరు, కారంచేడు, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లో శుక్రవారం నాటికి 50 వేల ఎకరాల్లో వరి పంట నీటిలోనే ఉండిపోయింది. నల్లమడ డ్రైన్, ఈపూరుపాలెం స్ట్రైట్ కట్, పేరలి డ్రైన్లు పొంగి పొర్లడంతో బాపట్ల పరిసర ప్రాంతాల్లో వేలాది ఎకరాలు నీట మునిగాయి. ప్రజలు ఇప్పటికీ నీటిలో ఉన్న పొలాలను చూపించారు.
- ప్రకాశం జిల్లాలో ఏ రైతును పలకరించినా కన్నీరు పెట్టుకుని, గద్గత స్వరంతో దీనగాథను వినిపిస్తున్నాడు. ప్రధానంగా నష్టపోయిన పంటల్లో సింహభాగం పత్తిదే. కొన్ని ప్రాంతాల్లో ఒక తీత పత్తిని తీయగా జిల్లా వ్యాప్తంగా 90 శాతం మంది రైతులు ఒక తీత కూడా తీయలేదు. తీద్దామని సన్నద్ధమయ్యేలోపు వరుసబెట్టి కురిసిన వర్షాలు, ఆపై మోంథా తుపాను అన్నదాత నెత్తిన పిడుగులా పడింది. వరి, పొగాకు, సజ్జ, మొక్కజొన్న, మినుము పంటలకు కూడా నష్టం వాటిల్లింది. నాగులుప్పలపాడు మండలం తిమ్మసముద్రం గ్రామానికి చెందిన గోపతోటి శ్యామ్యూల్ 50 ఎకరాల్లో వరి పంట సాగు చేశాడు. అంతా నీటిలో మునిగి పోయిందని, నాలుగు రోజులైనా పంట ఇంకా నీటిలోనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కురిచేడు మండలం గంగ దొనకొండ గ్రామానికి చెందిన కసిబిసి వెంకటేశ్వర్లదీ ఇదే పరిస్థితి. అయితే ఇతను 20 ఎకరాల్లో బ్లాక్ బర్లీ పొగాకు సాగు చేయగా, పంట నీట మునిగింది.
- శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో వరి, మినుము, జొన్న, వేరుశనగ, తమలపాకు, అరటి, బొప్పాయి, పసుపు తదితర పంటలకు తీవ్ర స్థాయిలో నష్టం వాటిల్లింది. ఆయా శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో ఇంత వరకు ఎన్యూమరేషన్ చేపట్టలేదని రైతులు చెబుతున్నారు. వరి పంట కోత దశ సమయంలో పూర్తిగా నీట మునిగి మొలకలెత్తాయి. గింజ ధాన్యం కూడా తీసుకునే పరిస్థితి లేకుండా పోయిందని కర్షకులు కంటతడి పెడుతున్నారు.
- నంద్యాల జిల్లాను తుపాను అతలాకుతలం చేసింది. వరి, మొక్కజొన్న పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. సగానికి సగం పంట తుడిచి పెట్టుకుపోయింది. ఉమ్మడి చిత్తూరు, వైఎస్సార్ కడప, అనంతపురం జిల్లాల్లో వరి, వేరుశనగ, ఉద్యాన పంటలకు అపార నష్టం వాటిల్లింది.

పెట్టుబడీ రాదు

ఈ చిత్రంలో ఉన్న రైతు పేరు మద్దిపాటి హరే రామకృష్ణ. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామంలో 7 ఎకరాల్లో వరి సాగు చేశారు. తుపాను ప్రభావంతో వీచిన భారీ ఈదురుగాలులు, వర్షాలకు వరి పంట తుడిచిపెట్టుకు పోయింది. 7 ఎకరాల్లో పంట నేల కొరిగింది. ఇప్పటికే పంట సాగుకు ఎకరానికి రూ.30 వేలు చొప్పున రూ.2.50 లక్షలకు పైగా పెట్టుబడి పెట్టారు. వరి గింజ గట్టిపడే దశకు వచ్చింది. మరికొన్ని రోజుల్లో కోతలకు సిద్ధమవుతుండగా ప్రకృతి కన్నెర్ర చేసింది. తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు పంట మొత్తం నేలకొరిగింది. ప్రస్తుతం ఆ వరి పనలు కట్టేందుకు ఎకరానికి మరో రూ.10 వేలు వెచ్చించాల్సి వస్తోంది. మరో రూ.70 వేలు అదనపు భారం పడుతోంది. దీంతో పాటు ఎకరానికి 40 బస్తాల ధాన్యం దిగుబడి అందుతుందని భావిస్తే.. ప్రస్తుతం 20 నుంచి 25 బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చే అవకాశం ఉన్నట్లు రైతు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ప్రతి రోజూ 20 మంది కూలీలకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున కూలి ఇచ్చి పనలు కట్టిస్తున్నారు.

మొక్క బతుకుతుందో లేదో..

ఈ రైతు పేరు చాగంరెడ్డి రామకోటి రెడ్డి. గుంటూరు జిల్లా ప్రత్తిపాడు గ్రామానికి చెందిన ఈ రైతు ఈ ఏడాది తొమ్మిది ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశాడు. మొక్క ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. ఈ దశలో తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పైరు నీట మునిగింది. ఒక రోజంతా కష్టపడి ఇంజిన్లతో పొలంలో నిలిచిన నీటిని బయటకు పంపాడు. రెండవ రోజు నేలవాలిన మొక్కలను పైకి లేపుతున్నారు. మూడవ రోజు బలం మందులు పిచికారీ చేశాడు. ఇప్పటి వరకు ఈ రైతుకు ఎకరాకు సుమారు రూ. 60 నుంచి రూ. 70 వేల వరకు ఖర్చు అయ్యింది. కౌలు అదనం. ఇప్పుడు ఆయిల్ ఇంజిన్లు, ఎరువుల ఖర్చు అదనం. ఇంతా చేసినా మొక్క బతుకుతుందో లేదో అర్థం కాని పరిస్థితిలో ఉన్నాడు.

పడిపోయిన చేను కోసేస్తున్నాడు

ఈ రైతు పేరు చప్పగడ్డి నాగేశ్వరరావు. అనకాపల్లి జిల్లా చోడవరం మండలం ఖండేపల్లి గ్రామం. 1.20 ఎకరాల్లో వరి పంట వేశాడు. ఆర్ఆర్ వరి రకం వేయడంతో త్వరగా పండేసింది. మరో పది రోజుల్లో కోత కోయాలనుకునేలోపే తుపాన్ దెబ్బతో పంట మొత్తం మునిగిపోయి నేలకొరిగింది. నిన్న అగ్రికల్చర్ అసిస్టెంట్ వచ్చి చూసి ఫొటో తీసుకుని వెళ్ళిపోయింది. పరిహారం ఇస్తారో లేదో ఎవరూ చెప్పడం లేదు. నేలకొరిగిన పొలాన్ని కోసేస్తున్నాడు. కోసి ఎండ పెడితే ఏదో కొద్దిగానైనా ధాన్యం చేతికొస్తుందనే ఆశతో ఇలా చేస్తున్నాడు. పెట్టుబడి కూడా చేతికి రాదని, పొలాన్ని చూస్తే ఏడుపు వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ఆశలన్నీ వరదపాలు

ఈ రైతు పేరు మేర్నిడి గంగరాజు. కాకినాడ రూరల్ కొవ్వూరు గ్రామం. 8వ ఏట నుంచే వ్యవసాయం పనుల్లో ఉన్నాడు. రెండు ఎకరాలు సొంత పొలంతో పాటు మరో మూడు ఎకరాలు కౌలుకు సాగు చేస్తున్నాడు. వాతావరణం అనుకూలించడంతో వరిచేలు ఈనిక పూర్తయి గింజ తోడుకునే దశకు చేరుకుంది. ఈ సమయంలో మోంథా తుపాను నట్టేట ముంచేసింది. మొత్తం ఐదు ఎకరాల్లో పంట నేలనంటేసింది. గింజ పాలు తోడుకునే దశలో ఉండడంతో పువ్వారం రాలిపోయింది. ఎకరాకు 45 నుంచి 50 బస్తాల వరకు దిగుబడి వస్తుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నాడు. ఇప్పుడు ఆ ఆశలన్నీ వరదలో కొట్టుకుపోయాయని చెబుతున్నాడు. అంచనాలో సగం దిగుబడి కూడా రాదని వాపోతున్నాడు.

బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా నగరంలో ఇదీ వరి రైతుల దుస్థితి

ఆళ్లగడ్డ మండలం పి.చింతకుంట్ల దగ్గర నీటిలో ఉన్న మొక్కజొన్న పంట

పరిహారం వస్తుందో రాదో...

మొక్కజొన్న పొత్తులు కోసి నూర్పిడికి సిద్ధంగా ఉంచాం. ఈలోగా వర్షం వచ్చి మొత్తం పొత్తులను తడిపేసింది. రంగుమారిపోయి నాణ్యత తగ్గిపోయాయి. వీటిని కొనుగోలు చేస్తారో లేదో తెలియడం లేదు. ఇప్పటివరకు జిల్లాలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదు. పంట నష్టానికి పరిహారం వస్తుందో రాదో తెలియదు. అంతా దైవాధీనం. వేసిన పంటలు చేతికి వచ్చేవరకు నమ్మకంలేకపోతోంది. ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయం అంటేనే భయంగా ఉంది.

– చందక నారాయణమ్మ, పేరిపి గ్రామం, చీపురుపల్లి మండలం, విజయనగరం జిల్లా

పశువుల మేతగా అయినా పనికొస్తుందని..

ఏడు ఎకరాలు కౌలుకు చేస్తున్నాను. ప్రస్తుతం పంట పొట్ట దశకు చేరింది. విత్తనం నుంచి దమ్ము, నాట్లు, ఎరువులు, పురుగు మందుల కోసం ఇప్పటికే ఎకరానికి రూ.20 వేలు వరకు ఖర్చయ్యింది. అంతా బాగానే ఉందనుకుంటున్న సమయంలో మాయదారి తుపాను వచ్చింది. వర్షాల వలన రోజుల తరబడి పొట్టల పైవరకు నీరు నిలిచిపోయింది. వరి వెన్నులు కుళ్లిపోతుండటంతో నీరు లాగగానే పైరు పడిపోతుంది. కంకులు తాలుగా మారిపోతాయి. పశువులకు మేతగా అయినా పనికొస్తుందని ఇప్పుడే కోసేస్తున్నాం

– పెంటపాటి త్రిమూర్తులు, తాడేరు, భీమవరం రూరల్, ప.గోదావరి జిల్లా

వ్యవసాయం అంటేనే వణుకు పుడుతోంది

ఒకవైపు ప్రభుత్వం, మరోవైపు ప్రకృతి రైతులను ఇబ్బంది పెడుతూ ఉంటే వ్యవసాయం చేయాలంటేనే వణుకు పుడుతోంది. పంట పండించే వరకు ఎరువుల కోసం పాట్లు పడవలసి వచ్చింది. చేలో వేద్దామంటే యూరియా కూడా దొరకలేదు. అదేదో గట్టెక్కామనుకుంటుంటే పంట వచ్చిన సమయంలో పొలాన్ని ముంపు నీరు ముంచేసింది. సొంత పొలం రెండు ఎకరాలు, తొమ్మిది ఎకరాలు కౌలుకు తీసుకొని వరి సాగు చేశాను. గింజ గట్టిపడుతున్న సమయంలో ముంపునకు గురై, నీటిలో నిండిపోయింది. రూ.10 వేలు అయినా చేతికొస్తుందో లేదో.

– ఇంటి వెంకట్రావు, రైతు, వీకే రాయపురం, సామర్లకోట మండలం

కౌలు రైతుకు ఏమీ లేవు

దేవుడు మాన్యం రెండు ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేసుకుంటున్నా. స్వర్ణ రకం సాగు చేశాను. ఇంకో 20 రోజుల్లో పంట చేతికివచ్చే తరుణంలో తుపాను ప్రభావంతో వీచిన ఈదురుగాలులకు అంతా తారుమారైంది. కౌలురైతు కావడంతో ఎలాంటి సాయం దక్కదని ఆందోళనగా ఉంది. ఏ అధికారీ ఇప్పటి వరకు పొలం వైపు రాలేదు.

– సీమల జానరాజు, చిన్న రైతు, పెదపాడు, ఏలూరు జిల్లా

రైతు పరిస్థితి దయనీయం

నాకు సెంటు పొలం లేదు. స్వర్ణపురం రెవెన్యూ పరిధిలోని 10 ఎకరాల పొలాన్ని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేశాను. ఎకరాకు రూ.10 వేల చొప్పున ముందే రూ.లక్ష చెల్లించాను. ఇప్పటికీ పైర్లు నాట్లువేసి 70 రోజులు అయ్యింది. ఒక్కో ఎకరాకు రూ. 30 వేల చొప్పున ఖర్చుచేశాను. 10 ఎకరాలకు రూ.3 లక్షలు పెట్టుబడి పెట్టాను. నా పొలం మొత్తం నీటిలో మునిగింది. నాలాంటి రైతుల పరిస్థితి దయనీయం.

– కుంచాల లక్ష్మారెడ్డి, బేతపూడి, బాపట్ల జిల్లా

క్లుప్తంగా...

సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు వైఎస్ జగన్ నివాళి

సాక్షి, అమరావతి: ఆధునిక భారతదేశ రూపశిల్పి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కొనియాడారు. వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయనకు వైఎస్ జగన్ శుక్రవారం నివాళులర్పించారు. స్వతంత్ర భారతదేశంలో సంస్థానాల విలీనానికి ఆయన చూపిన అచంచలమైన నిబద్ధత.. బలమైన భారతదేశానికి పునాది వేసిందని వైఎస్ జగన్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

మెడికల్ పీజీ ఇన్-సర్వీస్ కోటాలో మార్పులు

సాక్షి, అమరావతి: పీహెచ్‌సీ వైద్యుల సుదీర్ఘ ఆందోళనలతో దిగొచ్చిన కూటమి ప్రభుత్వం మెడికల్ పీజీ ఇన్–సర్వీస్ కోటాలో మార్పులు చేసింది. కోటాను కుదిస్తూ ఈ ఏడాది ఆగస్టులో ఇచ్చిన ఉత్తర్వులను సవరించింది. క్లినికల్ కోర్సుల్లో 20 శాతం, నాన్ క్లినికల్ కోర్సుల్లో 30 శాతం చొప్పున 2025–26 విద్యా సంవత్సరానికి ఇన్–సర్వీస్ కోటా వర్తింపజేస్తున్నట్టు స్పష్టం చేసింది. ఈ మేరకు శుక్రవారం వైద్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ ఉత్తర్వులు ఇచ్చారు.

వెన్నుపూస సమస్యతో బాధపడుతున్న చెవిరెడ్డి!

- చికిత్సకు అనుమతించాలంటూ పిటిషన్
- కౌంటర్‌కు ఆదేశించిన ఏసీబీ కోర్టు

విజయవాడలీగల్: మద్యం అక్రమ కేసులో రిమాండ్‌లో ఉన్న మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కరరెడ్డి వైద్యం చేయించుకునేందుకు అనుమతివ్వాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాది యం.వాణిరెడ్డి ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చెవిరెడ్డి వెన్నుపూస సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని, మంతెన సత్యనారాయణ ప్రకృతి వైద్యశాలలో చికిత్స చేయించుకునేందుకు అనుమతించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ప్రాసిక్యూషన్‌ను ఆదేశిస్తూ, విచారణను కోర్టు సోమవారానికి వాయిదావేసింది. కాగా, ఇదే కేసులో చెవిరెడ్డి, బాలాజీ కుమార్ యాదవ్, నవీన్‌కృష్ణ తాజాగా శుక్రవారం బెయిల్ పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై కౌంటర్‌కు ఆదేశిస్తూ విచారణను నవంబరు 4వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. మరో నిందితుడు బూనేటి చాణక్య జైలులో మంచం, కుర్చీ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై కౌంటర్‌కు ఆదేశిస్తూ విచారణను కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. కాగా, ఈ అక్రమ కేసులో నిందితులుగా ఉన్న 16 మంది ఆస్తుల వివరాలు ఇవ్వాలని తమిళనాడు రిజిస్ట్రేషన్ శాఖ ఐజీని ఆదేశిస్తూ కోర్టు ఉత్తర్వులిచ్చింది. సిట్ దాఖలు చేసిన ఒక పిటిషన్‌పై కోర్టు ఈ ఆదేశాలు ఇచ్చింది. ఇదే కేసులో 11 మంది నిందితుల ఆస్తుల జప్తునకు అనుమతించాలని సిట్ అధికారులు దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులిచ్చింది.

బెయిల్ షరతులు సడలింపు కోరుతూ వంశీ పిటిషన్

సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేశారనే అక్రమ కేసులో బెయిల్‌పై ఉన్న మాజీ శాసనసభ్యులు వల్లభనేని వంశీమోహన్ తన బెయిల్ షరతులను సడలించాలని పిటిషన్ దాఖలు చేశారు. నెలలో ప్రతి 2, 4 శనివారాలు పోలీసు స్టేషన్‌లో హాజరుకావాలన్న నిబంధనను సడలించాలని పిటిషన్‌లో కోరారు. దీనిపై విచారణను నవంబరు 3వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

సంజయ్ రిమాండ్ పొడిగింపు

మరోవైపు అగ్నిమాపక శాఖ ఐజీగా పనిచేసే సమయంలో నిధుల దుర్వినియోగం చేశారనే ఆరోపణలపై నమోదైన కేసులో ఐపీఎస్ అధికారి సంజయ్ రిమాండ్ శుక్రవారంతో ముగిసింది. దీనితో నవంబరు 14 వరకు రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఆదేశాలిచ్చింది.

ఓటీఎస్‌కు ఒప్పుకుంటేనే!

- రాష్ట్రంలో కొత్త సంస్కృతికి తెరతీసిన చంద్రబాబు ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ప్రజారోగ్య పరిరక్షణలో అత్యంత కీలకమైన ఆరోగ్యశ్రీ పథకం కింద బిల్లులు చెల్లించకుండా సీఎం చంద్రబాబు నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. సెప్టెంబర్ 15వ తేదీ నుంచి నెట్‌వర్క్ ఆస్పత్రులు సమ్మెబాట పట్టడంతో వీరి బకాయిలను వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటీఎస్) చేయడం కోసం బ్యాంకు రుణం తెస్తామని ప్రభుత్వం శుక్రవారం ప్రకటించింది. తెచ్చిన రుణానికి వడ్డీని ఏడాది పాటు ఆస్పత్రుల యజమానులే చెల్లించాలని షరతు పెట్టింది. ప్రభుత్వం నుంచి ఏదో ఒకరకంగా బకాయిలు రాబట్టుకోవాలనే యోచనలో ఉన్న ఏపీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆశ) ప్రభుత్వ ప్రతిపాదనకు తలొగ్గిందని సమాచారం.

అసోసియేషన్ల మధ్య చీలిక

ప్రతిపాదనతో నెట్‌వర్క్ ఆస్పత్రులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిల్లో 10 శాతం మేర కోతపడే అవకాశం ఉంది. దీనికి ఆశ ప్రతినిధులు అనుమతి తెలపడం పట్ల ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రుల యజమానులు, అసోసియేషన్లలో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఓటీఎస్ పేరిట మాకొచ్చే డబ్బులో కోతలు పెట్టడమేంటి?..' అని పలువురు యజమానులు మండిపడుతున్నారు. కాగా సచివాలయంలో శుక్రవారం ఆశ ప్రతినిధులతో మంత్రి సత్యకుమార్ చర్చించారు. ఓటీఎస్ కింద బకాయిలు చెల్లిస్తామని ప్రకటించారు. ఓటీఎస్ చెల్లింపు విధానం అమల్లోకొచ్చేలోగా రూ.250 కోట్లు చెల్లిస్తామన్నారు. చర్చల అనంతరం సమ్మె విరమిస్తున్నట్టు ఆశ ప్రకటించింది. .

దేశానికి పెళ్లి కళ

ఈ ఏడాది ఆఖరు రెండు నెలల్లో దేశవ్యాప్తంగా జరగనున్న 46 లక్షల వివాహాల ద్వారా రూ.6.5 లక్షల కోట్ల వ్యాపారం జరగొచ్చని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సి.ఎ.ఐ.టి.) అంచనా వేస్తోంది. దాని ప్రకారం ఒక్క ఢిల్లీలోనే 4.8 లక్షల వివాహాల ద్వారా రూ.1.8 లక్షల కోట్ల బిజినెస్ జరగనుంది. ఈసారి స్వదేశీ 'డెస్టినేషన్'లు దేశానికి సరికొత్త పెళ్లి కళ తేబోతున్నాయి. - సాక్షి, స్పెషల్ డెస్క్

గత ఏడాదికీ, ఈ ఏడాదికీ పెళ్లిళ్ల సంఖ్యలో పెద్ద తేడా లేనప్పటికీ, పెళ్లి వేడుకలకు అయ్యే ఖర్చు మాత్రం ఈసారి గణనీయంగా పెరగవచ్చని సి.ఎ.ఐ.టి. చెబుతోంది. ఆదాయాల్లో పెరుగుదల; ఆర్థిక రంగం పరుగులు తీయడం, పండుగ సీజన్‌లో రికార్డు స్థాయి కొనుగోళ్లు.. తదితర అంశాలన్నీ కలిసి భారీగా పెళ్లిళ్ల బిజినెస్‌కు దోహదం కావచ్చునని సి.ఎ.ఐ.టి. భావిస్తోంది.

ప్రధాని పిలుపునకు స్పందన

సంపన్న భారతీయులు తమ వివాహాలను దేశంలోనే, దేశవాళీ ఉత్పత్తులతోనే నిర్వహించుకోవాలని గతేడాది ప్రధాని నరేంద్ర మోదీ 'వెడ్ ఇన్ ఇండియా' పేరిట పిలుపు ఇచ్చారు. ఆ నేపథ్యంలో కూడా దేశవాళీ పెళ్లిళ్ల బిజినెస్‌లో భారీ పెరుగుదల కనిపించనుందని దేశంలోని 75 ప్రధాన నగరాల్లో సి.ఎ.ఐ.టి. నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. దేశంలోని సంపన్నుల్లో (కనీసం రూ. 5 కోట్ల పెట్టుబడి పెట్టదగిన ఆస్తులు ఉన్నవారు) 80–85 శాతం మంది ఈసారీ స్వదేశీ డెస్టినేషన్‌ల వైపు మొగ్గు చూపుతున్నారట. వాటిల్లో రాజస్థాన్ ప్యాలెస్‌లు, గోవాలోని రిసార్ట్‌లతో పాటు.. కొత్తగా వయనాడ్, కూర్గ్, రిషికేష్, సోలన్, షిల్లాంగ్‌ల వంటి కొత్త ప్రాంతాలు ఉన్నాయని ప్రముఖ ట్రావెల్ సంస్థ థామస్ కుక్ (ఇండియా) పేర్కొంది.

'లోకల్' క్రేజ్

వివాహ వేడుకల కొనుగోళ్లలో రానున్న రెండు నెలల్లో 70 శాతం వరకు దేశీయ ఉత్పత్తులు ఉంటాయని సి.ఎ.ఐ.టి. అంచనా వేస్తోంది. సంప్రదాయ కళాకారులు, ఆభరణాల వ్యాపారులు, దుస్తుల తయారీ యూనిట్లు కూడా ఈ పెళ్లిళ్ల సీజన్‌లో రికార్డు స్థాయిలో ఆర్డర్లు పొందుతున్నట్లు పేర్కొంది.

రాజస్థాన్‌కు సూపర్ డిమాండ్

రాజస్థాన్‌లో సాంస్కృతిక వారసత్వ వైభవం కలిగిన వేదికలు వివాహాలకు అత్యధిక డిమాండ్‌లో ఉన్నాయి. అక్కడి చాలా హోటళ్లు ముందే బుక్ అయిపోయాయి కూడా. ఈ హోటళ్లు ఈసారి 20–30 శాతం ఎక్కువగా ఆదాయాన్ని చూడబోతున్నాయి. లగ్జరీ రైలు 'ప్యాలెస్ ఆన్ వీల్స్' కూడా గత ఏడాది నుండి అందుబాటులోకి రావటంతో 'డెస్టినేషన్' పెళ్లిళ్లకు రాజస్థాన్ మరింత ఆకర్షణీయంగా మారింది.

తెలుగు రాష్ట్రాల్లో..

తెలుగు పంచాంగాల ప్రకారం సుమారుగా నవంబరు ఆఖరి వారంలో శుక్ర మూఢమి ప్రారంభమై దాదాపు 80 రోజులకుపైగా ఉంటుంది. ఈ సమయంలో వివాహాలు చేయకూడదన్నమాట. అందువల్ల తెలుగు రాష్ట్రాల్లోనూ నవంబరులో భారీగా వివాహాలు జరుగుతాయని జ్యోతిష పండితులు చెబుతున్నారు.

ఏటా పెరుగుతున్న వ్యయం

సి.ఎ.ఐ.టి. డేటా ప్రకారం.. వివాహాలకు భారతీయులు చేస్తున్న ఖర్చు భారీగా పెరుగుతోంది. 2022లో 32 లక్షల వివాహాలకు రూ.3.75 లక్షల కోట్లు ఖర్చు అయితే.. 2023లో 38 లక్షల వివాహాలకు రూ.4.74 లక్షల కోట్లు ఖర్చయ్యాయి. 2024లో 48 లక్షల వివాహాలకు రూ.5.9 లక్షల కోట్లు వెచ్చించారు.

- నవంబర్, డిసెంబర్‌లలో 46 లక్షల పెళ్లిళ్లు
- పెళ్లి సందడి ఖర్చు రూ. 6.5 లక్షల కోట్లు
- ఈసారి స్వదేశమే సంపన్నుల 'డెస్టినేషన్'
- కొత్త వేదికల్లో వయనాడ్, కూర్గ్, షిల్లాంగ్

పొలాల్లో నీటిని తొలగించండి

- ఆస్తి నష్టంపై కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించండి
- అధికారులకు సీఎం ఆదేశం

సాక్షి, అమరావతి: మొంథా తుపాను కారణంగా పొలాల్లో చేరిన నీటిని యుద్ధప్రాతిపదికన తొలగించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. తుపాను తదనంతర చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఎక్కడెక్కడ పొలాలు నీట మునిగాయో గుర్తించి 24 గంటల్లో మొత్తం నీటిని మళ్లించాలన్నారు. శాస్త్రవేత్తల సూచనలు తీసుకుని.. పంటలు నీట మునగడం వల్ల దిగుబడి తగ్గకుండా చర్యలు చేపట్టాలన్నారు. బాపట్ల జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాల్లో నీరు ఎక్కువ నిలిచిందని అధికారులు సీఎంకు తెలిపారు. బాపట్ల జిల్లాలో మాత్రం ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని చెప్పారు. తుపాను నష్టంపై కేంద్రానికి వెంటనే ప్రాథమిక నివేదిక అందించాలని చంద్రబాబు ఆదేశించారు. తుది నివేదిక సమర్పించేలోగా తక్షణ సాయం అందించేలా కేంద్రాన్ని కోరాలని అధికారులకుసూచించారు. ఈ విషయమై తాను ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడతానని చెప్పారు. తుపాను రక్షణ చర్యల్లో అత్యుత్తమ సేవలందించిన 100 మందిని శనివారం సన్మానించాలన్నారు.

రాజధాని నిర్మాణ పనుల వేగం పెంచండి

రాజధాని నిర్మాణ పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో సీఎం సమీక్షించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. గనుల శాఖతో సమన్వయం చేసుకొని రాజధాని భవనాల నిర్మాణాలకు గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ పక్కాగా చేపట్టాలన్నారు. రాజధానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ విషయంలో ఇబ్బందులు రానివ్వొద్దని సీఎం కోరారు. ఇంకా 2,471 మంది రైతులకు రిటర్నబుల్ ప్లాట్లు రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని అధికారులు వివరించారు. సమావేశంలో మున్సిపల్ మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వేలో ఉద్యోగాల జాతర

మీ విజయానికి మా సాక్షి ఎడ్యుకేషన్ సహకారం!

సాక్షి ఎడ్యుకేషన్: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది నిరుద్యోగులకు శుభవార్త. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) నుంచి భారీ సంఖ్యలో వివిధ పోస్టుల భర్తీకి వరుస నోటిఫికేషన్లు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇందులో నాన్–టెక్నికల్ పాపులర్ కేటగిరీస్ (ఎన్‌టీపీసీ) కింద మొత్తం 8,868 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేశారు. అలాగే 2,569 జూనియర్ ఇంజనీర్, డిపో మెటీరియల్ సూపరింటెండెంట్, కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్ పోస్టులకు నోటిఫికేషన్ వచ్చింది. ఈ నేపథ్యంలో సాక్షి ఎడ్యుకేషన్.కామ్ ప్రత్యేకంగా ఈ అన్ని ఆర్ఆర్‌బీ ఉద్యోగాలకు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు.. పరీక్షా సిలబస్, స్టడీ మెటీరియల్స్, బిట్ బ్యాంక్స్, గత ప్రశ్నపత్రాల విశ్లేషణ, కరెంట్ అఫైర్స్, ప్రిపరేషన్ గైడెన్స్, ఈ పరీక్షలకు సంబంధించి వీడియోలు.. ఇలా సమగ్ర సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి www.sakshieducation.com చూడొచ్చు. ఇంకెందుకు ఆలస్యం ఇప్పుడే ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి... పైన తెలిపిన పూర్తి వివరాలను నేరుగా సాక్షి ఎడ్యుకేషన్.కామ్‌లో చూడొచ్చు.

- డైట్ అధ్యాపక పోస్టుల దరఖాస్తుల గడువును పాఠశాల విద్యాశాఖ పెంచింది. డిప్యుటేషన్ ప్రాతిపదికన ఈ కళాశాలల్లో పనిచేసేందుకు ఇటీవల దరఖాస్తులు ఆహ్వానించారు. ఇందుకు అక్టోబరు 29తో గడువు ముగిసింది. తాజాగా.. ఈ గడువును నవంబరు 3 వరకూ పొడిగించారు.

మొంథా నష్టం రూ.5,244 కోట్లు

- 1.38 లక్షల హెక్టార్లలో దెబ్బతిన్న పంటలు
- కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రాథమిక నివేదిక
- తక్షణ సాయం చేయాల్సిందిగా వినతి
- ప్రభావిత ప్రాంతాల పరిశీలనకు బృందాలను పంపండి
- కేంద్ర హోంశాఖ కార్యదర్శికి నివేదన

సాక్షి, అమరావతి: మొంథా తుపాను నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ప్రాథమిక నివేదిక సమర్పించింది. 17 శాఖలు, రంగాలలో రూ.5,244 కోట్లు నష్టం వాటిల్లిందని పేర్కొంది. పూర్తిస్థాయిలో వివరాలు వస్తే ఈ మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ శుక్రవారం కేంద్ర హోం శాఖ కార్యదర్శికి ఈ నివేదిక పంపారు. తక్షణ ఆర్థిక సాయం చేయాలని కోరారు. ప్రకాశం, నెల్లూరు, బాపట్ల, నంద్యాల జిల్లాల్లో తుపాను ప్రభావం ఎక్కువగా ఉందని, 1.38 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలోని 2.96 లక్షల టన్నుల పంట ఉత్పత్తులు దెబ్బతిన్నాయని, 1.74 లక్షల మంది రైతులు రూ.829 కోట్ల వరకు నష్టపోయినట్లు వివరించారు. 249 మండలాల్లోని 1,434 గ్రామాలు, 48 పట్టణాలపై ప్రభావం ఉందని, 161 మండలాల్లో అత్యధిక వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనకు కేంద్ర బృందాలను పంపాలని కోరారు. 12,215 హెక్టార్లలో రూ.40 కోట్ల విలువైన ఉద్యాన పంటలు దెబ్బతినగా 23,979 మంది రైతులకు నష్టం వాటిల్లిందని, ఆక్వారంగంలో 32 వేల ఎకరాల్లోని రూ.514 కోట్ల విలువైన పంటను రైతులు కోల్పోయారని తెలిపారు. 2,261 పశువులు మృతి చెందాయన్నారు. 2,817 విద్యుత్ స్తంభాలు నేలకొరగ్గా, 429 కి.మీ. మేర తీగలు తెగిపడ్డాయి. ఈ శాఖకు రూ.19 కోట్ల నష్టం జరిగింది. నీటిపారుదల శాఖకు రూ.234 కోట్ల మేర నష్టం కలిగింది. 23 జిల్లాలలోని 3,045 ఇళ్లు ధ్వంసమయ్యాయి. అంగన్వాడీలు, పాఠశాలలు, సీహెచ్‌సీలు, పీహెచ్‌సీలు, చేనేత మగ్గాలు అన్నీ కలిపి రూ.122 కోట్ల నష్టం వాటిల్లింది.

బాగా దెబ్బతిన్న రోడ్లు.. మృతులు ముగ్గురు

రోడ్లు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో నష్టం ఎక్కువగా ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. తుపానుతో ముగ్గురు చనిపోయారని వెల్లడించారు. 4,794 కి.మీ. మేర ఆర్అండ్‌బీ రోడ్లు, 311 కల్వర్టులు, బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని, రూ.2,774 కోట్ల నష్టం వాటిల్లిందని వివరించారు. 18 జిల్లాల్లోని 862 కి.మీ. మేర పంచాయతీరాజ్ రోడ్లు, కల్వర్టులు, బ్రిడ్జిలు పాడవడంతో రూ.454 కోట్ల నష్టం జరిగిందని, 48 పట్టణాల్లోని రోడ్లు, భవనాలు, మౌలిక వసతులు ధ్వంసమయ్యాయని, వీటి పునరుద్ధరణకు రూ.109 కోట్లు కావాలని నివేదికలో వివరించారు.

ఇక.. ఆలయ భూముల వంతు!

మొదటి పేజీ తరువాయి

ఈ కమిటీలో ఉంటారని జీవోలో పేర్కొంది. రాష్ట్రంలో దేవదాయశాఖ పరిధిలో ఆలయాలు, సత్రాలు, మఠాల పేరిట 4,67,283 ఎకరాల భూములున్నాయి. వీటిలో 4,244 ఎకరాలకుపైగా అత్యంత విలువైన భూములు పట్టణాల్లో ఉన్నాయి. ఇవి 1.55 కోట్ల చదరపు గజాల ఖాళీ భూములుగాను, 50 వేల చదరపు గజాల కట్టడాలుగాను ఉన్నాయి. అంటే మొత్తం 2.05 కోట్ల చదరపు గజాలు.

ఈ ఏడాది మే నెలలో ఇలాంటిదే ఒక జీవో

దేవదాయశాఖ నిబంధనల ప్రకారం ఆలయ భూములను లీజుకివ్వాలంటే.. వేలం పాట నిర్వహించి, హెచ్చుపాటదారుకి నిర్ణీత మొత్తానికి ఇవ్వాలి. లీజు గడువు ముగియగానే మళ్లీ వేలం నిర్వహించాలి. దీనికి తూట్లు పొడుస్తూ 20 సంవత్సరాల పాటు లాభాపేక్ష లేకుండా సేవాకార్యక్రమాలు నిర్వహించే సంస్థలకు వ్యవసాయేతర ఆలయ భూములను బహిరంగ వేలంతో సంబంధం లేకుండానే లీజు రూపంలో ఇవ్వడం లేదా పొడిగించడానికి వీలుగా దేవదాయశాఖ నిబంధనల్లో మార్పులు చేస్తూ కూటమి ప్రభుత్వం ఈ ఏడాది మే 2వ తేదీన ప్రాథమిక నోటిఫికేషన్ జారీచేసింది. ఈ నోటిఫికేషన్‌పై 30 రోజుల పాటు ప్రజల అభ్యంతరాలు స్వీకరించనున్నట్టు పేర్కొంది. ఆ నోటిఫికేషన్‌పై రాష్ట్ర మాజీ ప్రభుత్వ కార్యదర్శి సహా భక్తుల నుంచి పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 'దీన్ని గట్టిగా వ్యతిరేకించాల్సిన అవసరం ఉంది. వేలం విధానం లేకుండా తమకు కావాల్సినవాళ్లకు ఆలయ భూములు కట్టబెట్టడానికి ఈ ఉత్తర్వులు పనికొస్తాయి. న్యాయపరంగా కూడా నిలువరించాల్సిన అవసరం ఉంది..' అని అప్పట్లో ఆయా భక్తసంఘాలు సోషల్ మీడియా వేదికలపై పేర్కొన్నాయి. ఈ అంశంపై అప్పట్లో సాక్షి ప్రత్యేక కథనాలు ప్రచురించింది. ఈ ప్రాథమిక నోటిఫికేషన్.. ప్రజల నుంచి అభ్యంతరాలు, పూర్తిస్థాయి నోటిఫికేషన్‌పై పరిశీలన ప్రక్రియలోనే ఆగిపోయింది. తాజాగా పట్టణ ప్రాంతాల్లో ఆలయభూములను కూడా లీజుకిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం జీవో జారీచేయడాన్ని భక్త సమాజం తప్పుపడుతోంది. ఇలాంటి జీవోలు ప్రభుత్వం అనుకున్న వారికి నామమాత్రం ధరకు కావాల్సినంత కాలం లీజుకు ఇవ్వడానికి ఉపయోగపడతాయని, తద్వారా ఆలయాల మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఖరీఫ్‌లో కరువు బారిన 37 మండలాలు

- శ్రీ సత్యసాయి జిల్లాలోనే 25 మండలాలు
- నోటిఫికేషన్ జారీ చేసిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలోని 37 మండలాలు కరువు బారిన పడినట్టు ప్రభుత్వం ప్రకటించింది. కరువు ప్రభావిత మండలాలను గుర్తిస్తూ శుక్రవారం నోటిఫికేషన్ ఇచ్చింది. శ్రీ సత్యసాయి జిల్లాలో 25 కరువు మండలాలను గుర్తించగా.. అందులో 12 తీవ్ర కరువు, 13 మధ్యస్థ కరువు మండలాలుగా తేల్చారు. ఆగళి, అమడగూరు, గాండ్లపెంట, హిందూపురం, మడకశిర, ముదిగుబ్బ, నంబులపులకుంట, ఒబులదేవరచెరువు, రామగిరి, రొళ్ల, తలుపుల, తనకల్ మండలాలను తీవ్ర కరువు మండలాలుగా.. అమరాపురం, బతలపల్లి, బుక్కపట్నం, ధర్మవరం, గుడిబండ, కదిరి, కనగనిపల్లి, కోతచెరువు, లేపాక్షి, నల్లచెరువు, నల్లమడ, పుట్టపర్తి, సోమందేపల్లి మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రభుత్వం గుర్తించింది. ప్రకాశం జిల్లాలో కొండెపి, జరుగుమల్లి, పొన్నలూరు మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా గుర్తించింది. అన్నమయ్య జిల్లాలో గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, రామాపురం, వీరబల్లి, వాల్మీకిపురం, కురబలకోట, మదనపల్లె, నిమ్మనపల్లె, రామసముద్రం మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా గుర్తించింది. జిల్లా కలెక్టర్లు పంపిన నివేదికలను కరువు కమిటీ పరిశీలించి.. వర్షాభావం, నేలలో తేమస్థాయి తగ్గడం, పంటల నష్టం, భూగర్భ జలాలు పడిపోవడం వంటి అంశాల ఆధారంగా ఈ మండలాల్లో కరువు పరిస్థితిని అంచనా వేసినట్టు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, జల వనరుల శాఖ ఈ మండలాల్లో తక్షణమే కరువు నివారణ చర్యలను ప్రారంభించాలని ప్రభుత్వం సూచించింది.



నీ కోరిక ఎలా ఉంటుందో నీ సంకల్పం అలాగే ఉంటుంది.
నీ చిత్తము ఎలా ఉంటుందో నీ కర్మ కూడా అలాగే ఉంటుంది.
నీ కర్మ ఎలా ఉంటుందో నీ విధి కూడా అలాగే ఉంటుంది.
– బృహదారణ్యకోపనిషత్

సాక్షి
శనివారం, 1 నవంబర్ 2025

‘తాత్కాలిక సంధి’ కాలం!

ఎట్టకేలకు అమెరికా–చైనాల మధ్య తాత్కాలిక సంధి కుదిరింది. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌లు దక్షిణ కొరియాలోని బూసాన్‌లో గురువారం చర్చించాక ఇరు దేశాల మధ్యా తాత్కాలిక సంధి కుదిరింది. వాణిజ్య కీచులాటలకు రెండు దేశాలూ ఏడాది పాటు విరామం ప్రకటించాయి. చైనా దిగుమతులపై విధించిన సుంకాల్లో 10 శాతం తగ్గించాలని అమెరికా నిర్ణయించింది. అలాగే అపురూప ఖనిజాల ఎగుమతులపై ఉన్న నిషేధాన్ని ఎత్తేయాలని చైనా నిర్ణయం తీసుకుంది. దాంతోపాటు అమెరికా నుంచి సోయాబీన్స్ కొనుగోళ్లను పునరుద్ధరించటానికి అంగీకరించింది. రెండు దేశాల దోబూచులాట ట్రంప్ ఆగమనంతో మాత్రమే మొదలుకాలేదు. ఆ రెండింటి మధ్యా అంతకుముందే ఉన్న వాణిజ్య ఆధిపత్య పోటీ జో బైడెన్ హయాంలో తీవ్రతరమైంది. దాన్ని ట్రంప్ మరింత ఎగదోశారు. మొన్న ఏప్రిల్‌లో చైనాపై 145 శాతం సుంకాలు విధించారు. ఈ బ్లాక్‌మెయిల్‌కు తలొగ్గబోమనీ, తుదివరకూ పోరాడతామనీ చైనా జవాబిచ్చింది. ఈ పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుందో తెలియక ప్రపంచ దేశాలన్నీ సతమతమయ్యాయి. కానీ తాజా చర్చల వల్ల తాత్కాలికంగానైనా అవి సద్దుమణగటం మంచి పరిణామం. ఈ చర్చలు మరిన్ని చర్చలకు దారితీసి వాణిజ్య సంధికి దారితీయొచ్చన్న ఆశాభావం కూడా అందరిలో వ్యక్తమవుతోంది.

ఇద్దరు దేశాధినేతలు కలుసుకున్నప్పుడు చిరునవ్వులు రువ్వుకోవడం, ఎక్కువసేపు కరచాలనాలతో ఫొటోలకు పోజులివ్వటం రివాజే. ట్రంప్, జిన్‌పింగ్‌లిద్దర్నీ అంచనా వేయటం అంత సులభం కూడా కాదు. అందులోనూ ట్రంప్ 24 గంటలు తిరగకుండా మాట మార్చటంలో సిద్ధహస్తుడు. అందువల్ల బూసాన్ సమావేశంపై పెద్దగా ఆశలు పెట్టుకోవాల్సిన అవసరం లేదు. పైగా చర్చల అనంతరం ట్రంప్ ప్రకటించినంత స్పష్టంగా చైనా వైపు నుంచి వివరణ లేదు. ‘కీలక ఆర్థిక, వాణిజ్య అంశాలపై అధినేతలు పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు. ఇరు దేశాల మధ్య దృఢమైన పునాది కోసం ట్రంప్‌తో కలిసి పనిచేయటానికి షి సంసిద్ధత చూపారు’ అని చైనా ప్రకటన చెబుతోంది. అపురూప ఖనిజాల సంగతేమీ అందులో లేదు. కాకపోతే చైనా వాణిజ్య శాఖ ప్రకటన ‘అక్టోబర్ 9 నాటి ఎగుమతుల నియంత్రణలను’ తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు తెలిపింది. అందులో అపురూప ఖనిజాలు కూడా ఉన్నాయి. కార్లు, సెమీ కండక్టర్లే కాక సైనిక ప్రయోజనాలకు వినియోగిస్తున్నట్టు తేలినందువల్లే నియంత్రణ విధించామని చైనా లోగడ తెలిపింది.

ట్రంప్ తగ్గించామంటున్న సుంకాల విషయంలోనూ తకరారు ఉంది. మాదక ద్రవ్యాల తయారీకి తోడ్పడే ఫెంటానిల్ రసాయనాన్ని చైనా ఎగుమతి చేస్తోందని ఆరోపిస్తూ చైనా సరుకులపై ట్రంప్ 20 శాతం సుంకాలు విధించారు. ఇప్పుడు 10 శాతం తగ్గించటమంటే దాన్ని పూర్తిగా ఉపసంహరించుకోలేదని అర్థం. తాము కూడా సుంకాలు సవరిస్తామని చైనా అంటున్నది. తమ ఎన్‌విడియా కంపెనీ చిప్‌లను చైనా కొనుగోలు చేయొచ్చని ట్రంప్ అన్నప్పటికీ బ్లాక్‌వెల్ చిప్‌ల విషయం చర్చకు రాలేదంటున్నారు. అంటే ఈ సంధిలోనూ అపరిష్కృత సమస్యలు దాగున్నాయి.

రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలూ అగ్రభాగాన ఉన్నాయన్న మాటేగానీ మాంద్యంతో యాతన పడుతున్నాయి. ట్రంప్ సుంకాల యుద్ధంతో సోయాబీన్స్‌ను బ్రెజిల్ నుంచి చైనా కొనుగోలు చేయటం మొదలెట్టింది. దాంతో అమెరికా రైతులు దివాలా స్థితికి చేరారు. అది ట్రంప్‌ను ఊపిరాడకుండా చేస్తోంది. అందుకే జిన్‌పింగ్‌తో చర్చల్లో తైవాన్ సమస్య జోలికి పోలేదు. అటు చైనా 2021 నాటి స్థిరాస్తి మార్కెట్ సంక్షోభం నుంచి బయటపడలేదు. దేశంలో కొనుగోలు శక్తి పడిపోవటంతో సరుకు అమ్ముడు కాక మార్కెట్లు నేలచూపు చూస్తున్నాయి. 2035 నాటికి ఏఐలో అగ్రగామిగా మారి తిరిగి పుంజుకోవాలనుకుంటున్నా అమెరికా నియంత్రణలు అడ్డంకిగా మారాయి. విద్య, నైపుణ్యాల్లో భారీగా వ్యయం చేయాలనుకుంటున్న చైనా అందుకవసరమైన పెట్టుబడుల కోసం చూస్తోంది. అపురూప ఖనిజాల నియంత్రణ ద్వారా ఇప్పటికైతే అమెరికాను దారికి తెచ్చుకుంది. వచ్చే ఏప్రిల్‌లో బీజింగ్ సందర్శిస్తానని ట్రంప్ అంటున్నారు గనుక ఆ లోగా ఈ ‘తాత్కాలిక సంధి’ సామరస్యానికి దారి తీస్తుందా లేదా అన్నది చూడాల్సి ఉంది.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు కార్తిక మాసం, **తిథి:** శు.ఏకాదశి రా.2.50 వరకు, తదుపరి ద్వాదశి, **నక్షత్రం:** శతభిషం ప.2.28 వరకు, తదుపరి పూర్వాభాద్ర, **వర్జ్యం:** రా.8.44 నుండి 10.18 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.5.58 నుండి 7.38 వరకు, **అమృత ఘడియలు:** ఉ.7.17 నుండి 8.54 వరకు, **సర్వ ఏకాదశి.**

సూర్యోదయం : 6.02
సూర్యాస్తమయం: 5.27
రాహుకాలం : ఉ.9.00 నుండి 10.30 వరకు
యమగండం : ప.1.30 నుండి 3.00 వరకు

సోషల్ టాక్

ముందు రోజు



టోర్నమెంట్‌కు సిద్ధం అవుతున్నప్పుడు దినచర్య ముఖ్యం. ముందు రోజు రాత్రి నేను కనీసం ఎనిమిది గంటలు నిద్ర పోతాను. నా శరీరానికి ఇంధనంగా పనికొచ్చే ఆహారాన్ని తీసుకుంటాను. ఆటకు ముందు రోజు మనసు ప్రశాంతంగా ఉండటానికి ఇష్టమైన సంగీతాన్ని వింటాను.

– షానన్ ట్యాన్, గోల్ఫర్

మన పక్కన



నేను ఆర్థో సర్జన్‌ని, అథ్లెట్‌ని. రెండూ నాకు ప్రాణప్రదమైనవి. కొన్నిసార్లు రెండిటినీ బ్యాలెన్స్ చేసుకోలేక తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యేవాడిని. అలాంటప్పుడు మన పక్కన ధైర్యం చెప్పేవారొకరు ఉండాలి. నాకు మా నాన్న ఉన్నారు. తన మాటలతో నాలో శక్తిని నింపుతుంటారు.

– డాక్టర్ కార్తీక్ కర్కేర, మారథాన్ అథ్లెట్

తక్షణ చర్యలు



నిరంతరం చర్చలు, సమీక్షలు చేయటం వల్ల ఆచరణకు సమయం మించిపోతుంది. భూతాపాన్ని తగ్గించే విషయంలో ఎంతసేపూ మనం చర్చిస్తున్నామే తప్ప తక్షణ చర్యలలోకి దిగటం లేదు. దేశాలన్నీ స్వార్థం మాని, త్యాగం చేయవలసిన వాతావరణ సంక్షోభ తరుణమిది.

– భూపేందర్ యాదవ్, పర్యావరణ మంత్రి

మూడు విషయాలు



నిర్మాతగా మూడు విషయాలు గుర్తు పెట్టుకోవాలి. ఒకటి: నచ్చేలా సినిమా తియ్యటం. రెండు: ఆత్మను అమ్ముకోకుండా నచ్చేలా సినిమా తియ్యటం. మూడు: నువ్వు తీస్తున్నదే ఆఖరిది అనుకుని నచ్చేలా సినిమా తియ్యటం.

– విధు వినోద్ చోప్రా, నిర్మాత, దర్శకుడు

పనే సత్తువ

వయసు పెరిగే కొద్దీ, చేయవలసిన అతి ముఖ్యమైన పని ఏమిటంటే శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవటం. పని చేసే ఓపిక ఉండటం లేదని చాలామంది తమ జీవనోపాధిని వదిలేసుకుంటారు. ఇది చాలా దారుణం. పనే మనిషికి సత్తువ అని మరిచిపోకండి.

– జేన్ ఫాండా, సామాజిక కార్యకర్త

ఆయుధాలు

పోరాట స్ఫూర్తి, సంకల్ప బలం ఎటువంటి గడ్డు పరిస్థితినైనా గట్టెక్కిస్తాయి. ఇందుకు వర్తమాన నిదర్శనం ఉక్రెయిన్. ఆ దేశ అధ్యక్షుడి దృఢచిత్తం, సాయుధ దళాల క్రమశిక్షణ, వారు పొందిన మెరుగైన శిక్షణే వారికి నిజమైన ఆయుధాలు.

– అనితా ఆనంద్, కెనడా విదేశీ వ్యవహారాల మంత్రి

కొనడం కన్నా మానడం మేలు

విశ్లేషణ

హ్యాపీమాన్ జాకబ్

రష్యాకు చెందిన ‘రోస్‌నెఫ్ట్’, ‘ల్యూక్ ఆయిల్’ కంపెనీలను బ్లాక్ లిస్ట్‌లో పెడుతూ అక్టోబరు 22న అమెరికా తీసుకున్న నిర్ణయం రష్యానూ, రష్యా చమురు కొంటున్న దేశాలనూ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. రష్యా ముడిచమురు ఆదాయంలో 57 శాతం ఈ రెండు దిగ్గజ సంస్థల ద్వారానే సమకూరుతుంది. ఇతర చిన్నాచితకా కంపెనీల ద్వారా మిగిలిన 43 శాతం లభిస్తోంది. చిన్న కంపెనీల మీద ఎలాంటి ఆంక్షలు విధించనప్పటికీ, ఇండియా వంటి ప్రధాన చమురు దిగుమతి దేశాల మీద అమెరికా చర్య ప్రభావం గణనీయంగా ఉంటుంది. బ్లాక్ లిస్టెడ్ కంపెనీల నుంచి కొనుగోళ్లు చేయబోమని ఇండియా చమురు కంపెనీలు ఇప్పటికే ప్రకటించాయి.

రష్యా నుంచి ఇండియా ఆయిల్ దిగుమతులు ఒకప్పుడు కేవలం1 శాతం ఉండేవి అలాంటిది ఉక్రెయిన్ యుద్ధం తర్వాత అవి 38 శాతం గరిష్ఠ స్థాయికి పెరిగాయి. ఇండియా ఇలా రష్యా ముడిచమురు కొంటూ పుతిన్ యుద్ధానికి పరోక్షంగా మద్దతు ఇస్తోందని ట్రంప్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. చౌకగా లభిస్తున్నందువల్లే దేశ ప్రయోజనాల దృష్టిలో తాము రష్యా చమురు కొంటున్నామని భారత ప్రభుత్వం ఈ ఆరోపణను కొట్టివేసింది.

ఇండియా సందిగ్ధం

అమెరికా తాజా నిర్ణయంతో ఇండియా సందిగ్ధంలో పడింది. ఏదో ఒక విధంగా రష్యా చమురు కొనుగోళ్లను కొనసాగించడమా, లేదంటే రష్యా చమురుకు పూర్తిగా దూరం కావటమా అన్నది తేల్చుకోవాల్సిన సమయం వచ్చింది. నిజానికి రెండు సర్వసత్తాక దేశాల నడుమ ద్వైపాక్షిక వాణిజ్యం ఎలా జరగాలో శాసించే హక్కు అమెరికాకు లేదు. తమ కంపెనీలు రెండిటిని అమెరికా బ్లాక్ లిస్టులో పెట్టినప్పటికీ, చమురు ఎగుమతులు నిలిపివేయాలని రష్యా భావించడం లేదు. కానీ బ్లాక్ లిస్టెడ్ కంపెనీలతో వ్యాపారం చేసే దేశాల మీద అమెరికా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే అవకాశం ఉన్నందున, అంత రిస్కు తీసుకుని రష్యా చమురు కొనాలా వద్దా అనేది ఇండియా, చైనా వంటి దిగుమతిదారులు తమకు తాముగా తీసుకోవలసిన నిర్ణయం.

ఇప్పుడు ఇండియా ముందు రెండు మార్గాలు ఉన్నాయి. అమెరికా ఆంక్షలు విధించినా సరే రష్యా చమురును ఇకమీదటా కొనడం వాటిలో ఒకటి. అమెరికా ఆంక్షలు వర్తించకుండా దళారుల ద్వారా సమకూర్చుకునే వీలుంది. రష్యా రహస్యంగా నడుపుతున్న రహస్య (షాడో) ట్యాంకర్ల ద్వారానూ తెప్పించుకోవచ్చు. ఏదో విధంగా చౌక ధరలకు రష్యా చమురు తెప్పించుకోవడం సాధ్యమే. అయితే ఈ చర్యలు ట్రంప్‌కు ఆగ్రహం కలిగిస్తాయి. చపల చిత్తుడైన ట్రంప్ ఆంక్షలను ధిక్కరించడం తెలివైన పని అనిపించుకోదు. ట్రంప్‌తో ఢీకొనడం అంటే, తలను రాతి గోడకేసి కొట్టుకోవడమే. అమెరికాతో తలపడటంలో మన కంటే గట్టిదైన చైనా సైతం ఆ రెండు రష్యా కంపెనీల నుంచి కొనుగోళ్లు నిలిపి వేస్తామని సూచనప్రాయంగా వెల్లడించింది.

◆ ట్రంప్ ఏకపక్ష ఆంక్షలను తోసిరాజన్నట్లయితే, దేశ గౌరవం ఇనుమడిస్తుంది. కానీ దానివల్ల ఒనగూరే ప్రయోజనాలు పరిమితం, రిస్కులు ఎక్కువ. కాబట్టి, అమెరికా విధానంలో మార్పు కోసం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసే ఆలోచన చేయాలి.

వాణిజ్య ఒప్పందమే ఆచరణీయం

ట్రంప్‌తో తల గోక్కోవడం కంటే, ఆచరణీయ వైఖరి అవలంబించాలి. విస్తృత వ్యూహాత్మక లక్ష్యాలకు ముప్పు వాటిల్లని రీతిలో, దౌత్య ఇంధన ఆర్థిక ప్రయోజనాలను సమతుల్యం చేసేట్లు ఈ వైఖరి ఉండాలి. ఇది రెండో మార్గం. మన చేతిలో ఉన్న ముక్కలతోనే మనం ఆడాలి. సమకాలీన భౌగోళిక రాజకీయాల్లో ఆచరణవాదమే నడుస్తోంది. ఇండియా భిన్నంగా వ్యవహరించలేదు. అమెరికా ఒత్తిడికి లొంగిపోతున్నామా అన్నది ముఖ్యం కాదు. దేశానికి గరిష్ఠ ప్రయోజనం దేనివల్ల సిద్ధిస్తుందో ఆ మార్గాన్ని ఎంచుకోవాలి. **ఒకటి:** ఆంక్షలకు గురికాని రష్యా ఇంధన కంపెనీల నుంచి కొనుగోళ్లు చేసే అవకాశం ఇప్పటికీ ఉంది. రోస్‌నెఫ్ట్, ల్యూక్‌ఆయిల్ నుంచి కాకుండా మిగిలిన రష్యా కంపెనీల నుంచి కొంటే అమెరికా సెకండరీ ఆంక్షలు వర్తించవు. ఆంక్షలు ఆ రెండు కంపెనీల మీదే కానీ రష్యా ఆయిలు మీద కాదు. అయినా సరే ఇది అనుకున్నంత సులభం కాదు. **రెండు:** అమెరికా ఆంక్షలను ఇండియా తోసిరాజనగలదా, ఆ సాహసం ఫలితమిస్తుందా, అమెరికాతో ముడిపడి ఉండే విస్తృత వ్యూహాత్మక ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం పడుతుంది. వీటన్నిటినీ పరిగణనలోకి తీసుకుని మాత్రమే రష్యా చమురు కొనుగోళ్ల కొనసాగింపుపై ఒక నిర్ణయానికి రావలసి ఉంటుంది.

ఇండియా వస్తువుల మీద ట్రంప్ తొలుత విధించిన 25 శాతం సుంకాలను వీలైనంత తగ్గించేలా అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలి. అదే సమయంలో రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసినట్లయితే, తరువాత మోపిన 25 శాతం అదనపు సుంకాలను కూడా తగ్గించడానికి లేదా రద్దు చేయడానికి వీలు ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, అమెరికాతో సానుకూల వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోడానికి అనువుగా రష్యా చమురుకు స్వస్తి పలికే అంశాన్ని పరిశీలించాలి.

ప్రతిష్ఠ స్థానే ప్రయోజనాలు

ట్రంప్ ఏకపక్ష ఆంక్షలను తోసిరాజన్నట్లయితే, దేశ గౌరవం ఇనుమడిస్తుంది. కానీ దానివల్ల ఒనగూరే ప్రయోజనాలు పరిమితమైనవి. వాటి కంటే మనం ఎదుర్కొనే రిస్కులు ఎక్కువ. కాబట్టి, అమెరికా విధానంలో మార్పు కోసం రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేసే ఆలోచన చేయాలి. తద్వారా, దక్షిణాసియాలో ఇండియాకు వ్యతిరేకంగా ట్రంప్ అవలంబిస్తున్న ప్రతికూల భౌగోళిక రాజకీయ వైఖరికి తెరపడుతుంది. ఇండో పసిఫిక్ ప్రాంతంలో ప్రాంతీయ బలాబలాల సమతౌల్యాన్ని సానుకూల రీతిలో పునరుద్ధరించుకునేందుకు అమెరికా సహకారం తీసుకుని తీరాలి. ప్రాంతీయంగా వారి వ్యూహాత్మక ప్రయోజనాలకూ ఢోకా ఉండదన్న భరోసా ఇవ్వాలి.

స్పష్టంగా చెప్పాలంటే, రష్యా చమురు కంపెనీల మీద అమెరికా ఆంక్షలు ధిక్కరించడానికి ఇండియాకు ఉన్న అవకాశాలు పరిమితం. ఈ తప్పనిసరి పరిస్థితి నుంచి ఎంతో కొంత లబ్ధి పొందే ప్రయత్నం చేయాలి. కీలకమైన తన వ్యూహాత్మక ప్రయోజనాలు పరిరక్షించేట్లయితే, రష్యాపై ఆంక్షల పట్ల అభ్యంతరం లేదని ఇండియా ప్రతిపాదించాలి. జాతి గౌరవం, దేశ ప్రతిష్ఠ అంటూ అతిశయాలకు పోతే ప్రయోజనం ఉండదు.

వ్యాసకర్త ‘కౌన్సిల్ ఫర్ స్ట్రేటజిక్ డిఫెన్స్ అండ్ రిసెర్చ్’ వ్యవస్థాపక డైరెక్టర్
(‘ద హిందుస్థాన్ టైమ్స్’ సౌజన్యంతో)

ముంచేస్తున్న అరెస్ట్‌ల బాగోతం

సింపుల్‌గా....

మనిషి నకిలీ... మాట నకిలీ... అరెస్టు నకిలీ... డబ్బులు కొట్టేయడానికి డిజిటల్ ఆసరాగా అంతా నకిలీ! తప్పుడు పత్రాలను చూపిస్తూ, తమను తాము పోలీసులుగా, న్యాయమూర్తులుగా చెప్పుకుంటూ, ‘డిజిటల్ అరెస్టు’ పేరిట అమాయకులను ఫోన్‌లో భయపెట్టి డబ్బులు స్వాహా చేస్తున్న సైబర్ నేరగాళ్ల ముప్పు దేశవ్యాప్తంగా పెచ్చరిల్లుతోంది. అందుకే, ఈ బాధితుల అంశాన్ని తాజాగా సుప్రీమ్ కోర్ట్ స్వచ్ఛందంగా విచారణకు తీసుకుంది. వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న ఇలాంటి కేసుల వివరాలను కోరింది. అన్నింటిపై ఏకరీతిగా దర్యాప్తు సాగేలా సీబీఐకి వాటిని అప్పగించాలని కోర్ట్ భావిస్తోంది. ఇంతకీ ఏమిటీ డిజిటల్ అరెస్ట్? ఈ నకిలీల బారిన పడకుండా ఉండేదెట్లా?

ఇప్పుడేం జరిగింది?

పెరుగుతున్న సాంకేతికతతో నిఘాలో మార్పులొచ్చినప్పటికీ ‘డిజిటల్ అరెస్ట్’ల పేరిట సామాన్య పౌరులను మోసపుచ్చడం ఎక్కువవడం విచిత్రమే. బ్యాంకు ఖాతాలను స్తంభింపజేశామనీ, అరెస్ట్ చేస్తామనీ మాయమాటలు చెబుతూ అధికారుల వేషం కట్టి, డబ్బులు గుంజుతున్న మాయగాళ్ళ బెడద మరీ ఎక్కువైందని సాక్షాత్తూ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సైతం అక్టోబర్ ఆఖరి వారంలో ప్రస్తావించారు. అదే సమయంలో సర్వోన్నత న్యాయస్థానం సైతం ఈ మోసాలపై దృష్టి పెట్టి, నవంబర్ 3 లోగా సదరు కేసుల వివరాలు ఇవ్వాల్సిందిగా రాష్ట్రాలను కోరింది.

ఏమిటీ నకిలీ నిర్బంధం?

‘డిజిటల్ అరెస్ట్’ అనే మాటే లేదు. అసలు అది వాస్తవం కానే కాదు. వట్టి స్కామ్. తాము రాష్ట్ర పోలీసులమనీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సీబీఐ, నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ) అధికారులమనీ, కొన్ని కేసుల్లో అయితే ఏకంగా న్యాయమూర్తులమనీ అంటూ రకరకాలుగా నమ్మింపజూడటం సైబర్ నేరగాళ్ళ పద్ధతి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, మనీ లాండరింగ్‌లకు పాల్పడ్డారంటూ నోటికొచ్చిన మాయ మాటలు చెప్పి, అమాయకుల్ని భయపెట్టి, బెదిరించి వారి నుంచి డబ్బు తమ ఖాతాల్లోకి బదిలీ చేయించుకోవడం వారి వ్యవహార

శైలి. ముందుగా ఫోన్ కాల్స్ చేసి, ఆ తరువాత వీడియో కాల్ చేసి, బాధితులకు అచ్చం అధికారిక పత్రాల్లా అనిపించే నకిలీ అరెస్ట్ వారెంట్లు, లీగల్ నోటీసులు చూపించి నమ్మిస్తారు. సాధారణంగా బ్యాంకు ఖాతాల్లో పుష్కలంగా డబ్బున్న వృద్ధులు, రిటైరైన ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, సీనియర్ ప్రభుత్వాధికారులను లక్ష్యంగా చేసుకొని, ఈ కేటుగాళ్ళు తమ పబ్బం గడుపుకొంటూ ఉంటారు.

ఎంత కష్టం? ఎంత నష్టం?

ఇలాంటి మోసాలపై జాగ్రత్త వహించాల్సిందిగా ప్రధాని సైతం గతంలో అప్రమత్తం చేశారు. సైబర్ భద్రతా ఏజెన్సీ ‘కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా’ (సీఈఆర్‌టీ–ఇన్) కూడా ఈ సోకాల్డ్ ‘డిజిటల్ అరెస్ట్’ సహా రకరకాల ఆన్‌లైన్ మోసాలు జరిగే విధానాల జాబితా ఇచ్చింది. అయినా, ఈ ఏడాదిలోనే ఇప్పటి వరకు 17,718 డిజిటల్ అరెస్ట్ స్కామ్‌లు, సంబంధిత సైబర్ నేరాలు జరిగినట్టు ప్రభుత్వ డేటా. దీనివల్ల రూ. 210.21 కోట్ల మేర నష్టపోవాల్సి వచ్చింది. నిరుడు 1.23 లక్షల కేసుల్లో రూ. 1935.51 కోట్లు సైబర్ నేరగాళ్ళ పాలయ్యాయి. అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియాలతో పోలిస్తే ఇతర దేశాల్లో పోయిన డబ్బు వెనక్కి వస్తున్నది కూడా తక్కువే. నిరుడు జరిగిన ఓ అంతర్జాతీయ సర్వే ప్రకారం... ఆర్థిక మోసాల బాధితుల్లో 28 శాతమే ఫిర్యాదు చేస్తున్నారు. ప్రతి అయిదుగురిలో ఒకరు తమ డబ్బు కోసం తిరిగి ప్రయత్నించడం వృథా అని ఊరకుంటున్నారు. పీడిస్తున్న నిరుద్యోగం, పెరుగుతున్న అంతరాలు ఈ రకం మోసాలకు పాల్పడేలా చేస్తున్నాయని విశ్లేషణ.

మోసపోకుండా ఏం చేయాలి?

దర్యాప్తు అధికారులెప్పుడూ చట్టపరమైన ప్రక్రియలను పాటిస్తూ, విచారణ చేస్తారే తప్ప బెదిరింపు ఫోన్లు, ఆన్‌లైన్‌లో భయపెట్టడం లాంటివి చేయరని గుర్తించాలి. ఇలాంటి మోసానికి గురైతే, తక్షణమే నేషనల్ సైబర్ హెల్ప్ లైన్ 1930కు ఫోన్ చేయాలి. లేదా పోలీసులకు ఫిర్యాదు చేయాలి. రోజుకో రూపంలో జరుగుతున్న ఈ సైబర్ నేరాల గురించి తెలుసుకోవడానికి ‘సైబర్ దోస్త్’ లాంటి అధికారిక సోషల్ మీడియా ఖాతాలను అనుసరించడం మంచిది. అవగాహన, చైతన్యం పెరిగితే... ఇలాంటి మోసాలను నివారించవచ్చు. లేదంటే ఇప్పటికే జాతీయ భద్రతా సమస్యగా మారిన ఈ డిజిటల్ మోసం... కొత్తగా వస్తున్న ఏఐ, క్రిప్టో కరెన్సీలతో పరిస్థితిని మరింత దిగజార్చే ప్రమాదం ఉంది. ❑

ఇదొక జీవన విధానం!

ఇన్ బాక్స్

జీవ జాతి మనుగడకు ఆహారం అత్యవసరం. ఈ ఆహార నాణ్యత, పరిమాణం, వైవిధ్యం వివిధ ప్రాంతాలను బట్టి మారుతూ ఉంటుంది. ముఖ్యంగా వివిధ దేశాల వారు ఆ యా ప్రాంతాల్లో లభించే ఆహారంపైనే సాధారణంగా ఆధారపడతూ ఉంటారు. కొన్ని సమాజాల సంస్కృతిలో భాగంగా ఆహారపు అలవాట్లు ఉంటాయనేదీ తెలిసిన సంగతే. సాధారణంగా శాకాహారులు, మాంసాహారులుగా వారు తినే ఆహారాన్ని బట్టి వ్యవహరిస్తూ ఉంటారు. అయితే కాలక్రమంలో వెలుగు చూస్తున్న పరిశోధనా ఫలితాలు, తత్త్వాల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా జనం తమ ఆహారపు అలవాట్లను మార్చుకుంటూ ఉన్నారు. ‘వీగనిజం’ అనే ఒక శాకాహార జీవన విధానం ఇలా ప్రచారంలోకి వచ్చిందే. నవంబర్ 1న ‘ప్రపంచ వీగన్ దినోత్సవం’ జరుపుకోవడం చూస్తే ఇదెంతగా ప్రచారంలోకి వచ్చిందో అర్థమవుతుంది.

వీగనిజం ప్రకారం... జంతువుల నుండి వచ్చే ఏ ఉత్పత్తులనూ– అంటే మాంసం, చేపలు, పాలు, గుడ్లు, తేనె, చీజ్ వంటి వాటిని తీసుకోకూడదు. ఇది కేవలం మొక్కల ఆధారిత పదార్థాలను మాత్రమే తినే ఒక జీవన శైలి. ఈ పద్ధతిని అనుసరించేవారిని ‘వీగన్లు’ అంటారు. సాధారణంగా శాకాహారులు అంటే మాంసం, చేపలు, గుడ్లు వంటివి తినని వారుగా భావిస్తాం (గుడ్డు శాకా హారమే అని కొందరంటుంటారు). కానీ వీగన్లు వీటిని తినకపోవడంతో పాటు తోలు వస్తువులను, జంతు ఉత్పత్తులతో తయారయే సౌందర్య సాధనాలను (కాస్మెటిక్స్) కూడా వాడరు.



1944లో యూకే (యునైటెడ్ కింగ్‌డమ్)లో డోనాల్డ్ వాట్సన్ ‘వీగన్ సొసైటీ’ని స్థాపించాడు. దీని లక్ష్యం – జంతువుల పట్ల హింస లేకుండా, ప్రకృతికి మేలు చేసే జీవన విధానాన్ని ప్రోత్సహించడం. ఈ జీవన విధానం చాలా చోట్ల ఇప్పుడు ఉనికిలో ఉంది. మొక్కల ఆధారిత ఆహారం తీసుకోవడం వలన గుండె జబ్బులు, మధుమేహం, స్థూలకాయం వంటి ప్రమాదకరమైన అనారోగ్య సమస్యలను చాలా వరకు తగ్గించుకొనే అవకాశం ఉంటుంది. పప్పులు, ధాన్యాలు, ఆకుకూరలు, సోయా ఉత్పత్తుల వంటి ఆహారాలు పోషక విలువలతో కూడినవి కనుక ఇవి మాంసాహార పదార్థాలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాలు. కాకపోతే మొక్కల నుంచి మనకు విటమిన్లు, అవసరమైన ఖనిజాలు సరైన పాళ్ళలో లభించవు కనుక, వీగన్లు తప్పనిసరిగా విటమిన్ మాత్రలు, సప్లిమెంట్స్‌ను డాక్టర్‌ను సంప్రదించి సేవించవలసి ఉంటుంది.

– దేవసేన వేపకొమ్మ । విశ్రాంత అధ్యాపకురాలు
(నేడు ప్రపంచ వీగన్ దినోత్సవం)

డేటా పాయింట్

స్మార్ట్‌ఫోన్ల అమ్మకాల జోరు

దేశంలో ఏటా అమ్ముడవుతున్న స్మార్ట్‌ఫోన్ల సంఖ్య, రెవెన్యూ గణనీయంగా పెరుగుతున్నాయి. ఆసక్తికరమైన అంశం ఏంటంటే... 2021లో స్మార్ట్‌ఫోన్ల అమ్మకాల రికార్డు ఇప్పటివరకూ బ్రేక్ అవ్వలేదు.



సంవత్సరాల వారీగా...

	అమ్ముడైన స్మార్ట్‌ఫోన్లు (కోట్లలో)	వార్షిక రెవెన్యూ (బిలియన్ డాలర్లలో)
2021	16.1	31.5
2022	14.4	32.2
2023	14.6	37.2
2024	15.1	39.1
2025 (అంచనా)	15.5	42.6

ఆధారం: ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ (ఐడీసీ) ఇండియా

దైవ సన్నిధి

మనిషి ఎప్పటికైనా చనిపోతాడని తెలిసినప్పటికీ ఇంకా జీవించాలని తపన పడతాడు. జీవిస్తానని ఆశపడతాడు. అందుకే దేవుడ్ని పదే పదే కోరుకుంటాడు. తనకంటే ముందున్నవారు చనిపోయారని తెలుసు. అయినా మనిషి ఆశాజీవి. తన కళ్ళెదుటే చనిపోయినవారు కూడా దేవుడ్ని చూడాలని వారి సముద్ధరణకు ప్రార్థన చేస్తాడు. తన ప్రార్థన ఒక వాహనమై దేవుని సన్నిధికి చేరుస్తుందనేది కతోలిక క్రైస్తవ నమ్మకం. ఇదే ‘సకల ఆత్మల పండుగ’లోని అంతరార్థం.

మనిషి మట్టి నుంచి సృష్టింపబడ్డాడు. మళ్ళీ తిరిగి ఆ మట్టి లోకే వెళ్ళిపోతాడు. ఇది ఒప్పుకోడానికి కాస్త ఇబ్బందే అయినా, వాస్తవంగా జరిగే పరిణామ ప్రక్రియ ఇదే. పుట్టిన జీవి గిట్టక తప్పదని గీత ప్రబోధిస్తుంది. ‘నా జీవన మార్గం అంతా నల్లటి మేఘాలతో ఆవరింప బడింది. మరణ చిహ్నామైన శూన్యాన్నైపోయా. మృత్యు సంకేతంగా అదృశ్యుడనై పోయాన’ంటాడు బైబిల్లో భక్తుడు తోబి (తోబి 2:4). మనిషి తన జీవిత కాలంలో మనిషిలా బతకాలి. దేవుడు ఏవేవి చెప్పాడో వాటినే తు.చ. తప్పక ఆచరించడం, ముఖ్యంగా తన తోటి మనిషిని ఎటువంటి అరమరికల్లేకుండా ప్రేమించడం వంటి పనుల ద్వారా ఇక్కడ శాశ్వత స్థానం సంపాదించుకోవాలని బైబిలు చెబుతోంది.

మంచి చేస్తే స్వర్గానికి, చెడు చేస్తే నరకానికి ఈ ఆత్మలు పయనం సాగిస్తాయనడం మామూలే. కానీ మధ్యలో అటూ ఇటూ కాకుండా ఒకటుంది. అదే ఇత్థరించు స్థలం. చిన్న తప్పులు చేసే ఆత్మలు ఇక్కడ ఆగిపోతాయి. దేవుని అనుగ్రహం కలిగేంత వరకూ, వీరికోసం భూలోకంలో ఉన్న ఆత్మీయులు ప్రార్థన చేసే వరకూ ఇక్కడే ఉంటాయనేది వీరి నమ్మిక. చనిపోయిన తమ సంబంధీకుల్ని తమ తమ ప్రార్థనలతో దేవుని చెంతకు చేర్చగలమనే విశ్వాసంతో క్రైస్తవ్య కుటుంబాలు సకల ఆత్మల పండుగ ఘడియల్ని ఆచరిస్తాయి.

– డా॥ సోహినీ బెర్నార్డ్ (రేపు సకల ఆత్మల పండుగ)

సాగర్‌లో కొనసాగుతున్న నీటి విడుదల

ప్రకాశం బ్యారేజ్ వద్ద కొనసాగుతున్న రెండో ప్రమాద హెచ్చరిక

విజయపురిసౌత్, గాంధీనగర్ (విజయవాడసెంట్రల్): నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరద పెరగటంతో శుక్రవారం ఎనిమిది క్రస్ట్‌గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్‌కు 95,389 క్యూసెక్కులు వచ్చి చేరటంతో ఇక్కడ నుంచి అంతేమొత్తంలో వదులుతున్నారు. అందులో కుడికాలువకు 2,053 ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 28,704 క్యూసెక్కుల వరద చేరుతోంది. ప్రస్తుతం సాగర్ జలాశయంలో 311.4474 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

ప్రకాశం బ్యారేజ్‌కు వరద పోటు..
ఎగువన కురిసిన వర్షాలతో ప్రకాశం బ్యారేజ్‌కు వరద పోటెత్తింది. దీంతో గురువారం జారీ చేసిన రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. శుక్రవారం రాత్రి సమయానికి బ్యారేజ్‌కు 4,43,808 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ప్రస్తుతం బ్యారేజ్ వద్ద నీటి మట్టం 13 అడుగులుగా ఉంది. అధికారులు డెల్టాలోని కాల్వలకు నీటి విడుదల నిలిపివేసి, వచ్చిన వరద వచ్చినట్లు సముద్రంలోకి వదిలివేస్తున్నారు.

బెల్టు షాపులు ఎత్తేస్తారా.. లేదా?

ఆత్మకూరు: 'మాఊరిలో మద్యం బెల్టు షాపులు ఎత్తేస్తారా.. లేదా?' అంటూ శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం బోయలచిరివెళ్ల గ్రామానికి చెందిన మహిళలు, పురుషులు శుక్రవారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. కేవలం 2 వేల మంది జనాభా ఉన్న గ్రామంలో 11 బెల్టు షాపులున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రోత్సాహంతోనే విచ్చలవిడి మద్యం విక్రయాలంటూ విమర్శించారు. కొందరికి మద్యం అప్పుగా అందిస్తూ, 1వ తేదీ ఇంట్లో వారికి వచ్చే పింఛన్ డబ్బులను జమ చేసుకుంటున్నారని ఆరోపించారు. కాగా, బెల్టు షాపుల సమస్యపై ఎక్సైజ్ సీఐ సమాధానంతో గ్రామస్తులు కంగుతిన్నారు. గ్రామస్తులు ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తుండగా 'సీఐ వెంకట రమణమ్మ అందుబాటులో లేరని' అక్కడి సిబ్బంది తెలిపారు. ఆమెకు ఫోన్ చేసి గ్రామస్తులతో మాట్లాడించారు. గ్రామంలో ఎవరెవరు మద్యం అమ్ముతున్నారో చెప్పాలని సీఐ కోరగా 'ఎవరు బెల్టు దుకాణాలు నిర్వహిస్తున్నారో మీకు తెలియదా?' అంటూ మహిళలు ప్రశ్నించారు. వెంటనే బెల్టు దుకాణాలు తొలగించాలని లేకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. 'బెల్టుషాపుల విషయంలో మీ ఊరి పెద్దలతో కలిసి మాట్లాడుకుని తీర్మానం చేస్తే మేము ఏమైనా చేయగలం' అని అంటూ సీఐ ఫోన్ పెట్టేశారు. ప్రభుత్వ ప్రోత్సాహంతోనే తమ గ్రామంలో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న తమ విమర్శలకు సీఐ సమాధానం బలం చేకూర్చుతోందని పలువురు గ్రామస్తులు పేర్కొన్నారు. 'టీడీపీకి ఓట్లు వేసి తప్పుచేశాం. మా చెప్పుతో మేమే కొట్టుకొనేలా ఈ ప్రభుత్వ పాలన ఉంది'' అని ధ్వజమెత్తారు.

ఆత్మకూరు ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

రేపే ఎల్‌వీఎం3-ఎం5 ప్రయోగం

నేటి సాయంత్రం నుంచి కౌంట్‌డౌన్ ప్రారంభం

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో ప్రయోగవేదిక నుంచి ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు ఎల్‌వీఎం3–ఎం5 రాకెట్ ద్వారా సీఎంఎస్–03 సమాచార ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు రంగం సిద్ధమైంది. దీనికి సంబంధించి మిషన్ డైరెక్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం షార్‌లోని బ్రహ్మప్రకాష్ హాలులో మిషన్ రెడీనెస్ రివ్యూ (ఎంఆర్ఆర్) సమావేశాన్ని నిర్వహించారు. అంటే రాకెట్‌ను అంతా సిద్ధం చేసి పరీక్షలు చేసిన అనంతరం ఎంఆర్ఆర్ సమావేశం నిర్వహించి ప్రయోగ పనులను లాంచ్ ఆథరైజేషన్ బోర్డు (లాబ్) చైర్మన్ ఈఎస్ పద్మకుమార్ బృందానికి అప్పగించారు. ఆయన ఆధ్వర్యంలో లాంచ్ రిహార్సల్స్ నిర్వహించి శనివారం సాయంత్రం 3.26 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించి ఆదివారం సాయంత్రం 5.26 గంటలకు ప్రయోగాన్ని నిర్వహిస్తామని అధికారికంగా ప్రకటించారు. అంటే 25.30 గంటల కౌంట్‌డౌన్ కొనసాగిన అనంతరం 4,400 కిలోల బరువు కలిగిన సీఎంఎస్–03 కమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని మోసుకుని నింగివైపునకు దూసుకెళుతుంది. ప్రయోగం ప్రారంభమైన అనంతరం 16.09 నిమిషాల్లో పూర్తిచేసి ఉపగ్రహాన్ని నిర్దేశించిన కక్ష్యలోకి ప్రవేశపెడతారు.

ప్రయోగం ఇలా..

43.5 మీటర్ల పొడవు కలిగిన ఎల్‌వీఎం–3 రాకెట్ ప్రయోగం ప్రారంభ సమయంలో 642 టన్నుల బరువుతో నింగికి పయనమవుతుంది. ఎల్‌వీఎం3–ఎం5 రాకెట్ ప్రయోగానికి కౌంట్‌డౌన్ సమయం ముగిసే సరికి రాకెట్‌కు రెండువైపులా వున్న ఎస్–200 స్ట్రాపాన్ బూస్టర్ల మండే 642 టన్నుల బరువు కలిగిన రాకెట్‌ను భూమి నుంచి నింగివైపునకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంది. అందులో 400 టన్నుల ఘన ఇంధనాన్ని మండించి 105 సెకన్లలో మొదటి దశను పూర్తి చేస్తారు. 198.86 సెకన్లకు రాకెట్ శిఖరభాగాన అమర్చిన శాటిలైట్‌కు రెండు వైపులా వున్న షీట్‌షీల్డ్‌లు విడిపోతాయి. ఆ తరువాత ఎల్–110 దశతో అంటే 110 టన్నుల ద్రవ ఇంధనాన్ని 106.94 సెకన్లకు మండించి 304.70 సెకన్లకు రెండోదశను పూర్తి చేస్తారు. అనంతరం 25 టన్నుల క్రయోజనిక్ దశను 307.10 సెకన్లకు మండించి 950.54 సెకన్లకు మూడోదశను పూర్తి చేస్తారు. ఈ దశలోనే 965.94 సెకన్లకు (16.09 నిమిషాల్లో) సీఎంఎస్–03 ఉపగ్రహాన్ని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టేందుకు అంతా సిద్ధం చేశారు.

సిద్ధంగా ఉన్న ఎల్‌వీఎం3-ఎం5 ఉపగ్రహ వాహకనౌక

విశ్రాంత ఐఏఎస్ అధికారి కన్నుమూత

హైదరాబాద్: విశ్రాంత ఐఏఎస్ అధికారి గోవిందు నరేంద్రనాథ్ (76) గుండెపోటుతో మృతి చెందారు. 1983 బ్యాచ్‌కు చెందిన నరేంద్రనాథ్ జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్–76లోని తన నివాసంలో గురువారం గుండెపోటుకు గురికాగా వెంటనే ఆయనను కుటుంబ సభ్యులు అపోలో ఆస్పత్రిలో చేర్చారు. అక్కడే ఆయన కన్నుమూశారు. ఉమ్మడి రాష్ట్రంలో 2009లో ప్రిన్సిపల్ సెక్రటరీగా పనిచేస్తూ పదవీ విరమణ చేశారు. నెల్లూరు జిల్లా కావలికి చెందిన నరేంద్రనాథ్ కడప, అనంతపురం జిల్లాల జాయింట్ కలెక్టర్‌గా, నల్లగొండ జిల్లా కలెక్టర్‌గా, మైనర్ ఇరిగేషన్ శాఖ ఎండీగా పనిచేశారు. ఆయనకు భార్య రాజేశ్వరి, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన అంత్యక్రియలు శనివారం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

వైఎస్సార్‌సీపీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా బుట్టా రేణుక

ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్తగా కడిమెట్ల రాజీవ్‌రెడ్డి

సాక్షి, అమరావతి: వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్తగా బుట్టా రేణుక నియమితులయ్యారు. అలాగే, ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్తగా కడిమెట్ల రాజీవ్ రెడ్డి(మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి మనవడు)కి బాధ్యతలు అప్పగించినట్టు శుక్రవారం పార్టీ కేంద్ర కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది.

7న పోలవరం ప్రాజెక్టు అథారిటీ సమావేశం

సాక్షి, హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) 17వ సమావేశం ఈనెల 7న హైదరాబాద్‌లో పీపీఏ కార్యాలయంలో సీఈవో అతుల్ జైన్ అధ్యక్షతన జరగనుంది. ఇందులో ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొని, ప్రాజెక్టు పనుల పురోగతిపై సమీక్షించనున్నారు. బ్యాక్ వాటర్ ప్రభావం వల్ల తెలంగాణలో ఉత్పన్నమయ్యే ముంపు సమస్యపై చర్చించనున్నారు.

ఇండియా మారిటైమ్ వీక్‌లో షిప్‌యార్డు కీలక ఒప్పందాలు

సాక్షి, విశాఖపట్నం: ముంబైలో జరుగుతున్న ఇండియా మారిటైమ్ వీక్–2025లో హిందుస్థాన్ షిప్‌యార్డ్ కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. ఎగ్జిబిటర్‌గా చురుగ్గా పాల్గొన్న షిప్‌యార్డ్ తన శక్తి సామర్థ్యాల్ని మరోసారి చాటిచెప్పింది. నౌకా నిర్మాణం, నౌకల మరమ్మతులు, జలాంతర్గామి పునర్నిర్మాణం, గ్రీన్ ప్రొపల్షన్స్ మొదలైన అంశాల్ని ప్రధానంగా ప్రస్తావిస్తూ హెచ్ఎస్ఎల్ ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శనపై మంచి స్పందన లభించిందని సీఎండీ గిరిదీప్ సింగ్ తెలిపారు. దేశంలో నౌకానిర్మాణం, నిర్మాణ సామర్థ్యాల అభివృద్ధి, గ్రీన్ టెక్నాలజీని ప్రోత్సహించడం, రక్షణ, వాణిజ్య నౌకా నిర్మాణం మొదలైన అంశాల్లో స్వావలంబన బలోపేతం చేయడంపై దృష్టిసారించేలా ప్యానెల్ చర్చలు, సాంకేతిక సెషన్లలో షిప్‌యార్డు సత్తా చాటుతోందని వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రీన్ టెక్నాలజీ, నౌకా మరమ్మతు, డిజైన్ భాగస్వామ్యం, నౌకానిర్మాణం తదితర రంగాల్లో సహకారాన్ని పెంపొందించడానికి దేశీయ, అంతర్జాతీయ సంస్థలతో అనేక అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నామని సీఎండీ వివరించారు. భారత ప్రభుత్వ గ్రీన్ టగ్ ట్రాన్సిషన్ ప్రోగ్రామ్ (జీటీటీపీ) భాగస్వామ్యంతో హైడ్రోజన్ టగ్‌ల అభివృద్ధికి ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్(ఐపీఏ)తోనూ, నౌకల డాకింగ్, మరమ్మతు కోసం డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌తోనూ, కొరియా మొదలైన దేశాలతో వివిధ విభాగాల్లో వ్యూహాత్మక సహకార ఒప్పందాల్ని కుదుర్చుకున్నట్లు సీఎండీ గిరిదీప్‌సింగ్ వెల్లడించారు.

ఒప్పంద పత్రాల్ని ప్రదర్శిస్తున్న షిప్‌యార్డు అధికారులు

శ్రీవారి మెట్ల మార్గంలో చిరుత కలకలం

150వ మెట్టు వద్ద రోడ్డు దాటుతూ భక్తుల కంటపడిన చిరుత

చంద్రగిరి: తిరుమల శ్రీవారి మెట్ల మార్గంలో చిరుతపులి కనిపించడం కలకలం సృష్టించింది. శుక్రవారం ఉదయం తిరుమల వెళ్తున్న భక్తులకు 150 మెట్టు వద్ద రోడ్డు దాటుతూ చిరుత పులి కనిపించింది. భయాందోళనతో భక్తులు కేకలు వేస్తూ పరుగులు తీశారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న సులభ్ కార్మికులు విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో అధికారులు 150వ మెట్టు వద్దకు చేరుకున్నారు. అటవీ అధికారులతో కలసి చిరుతపులి సంచరించిన ప్రాంతాన్ని పరిశీలించారు. మెట్ల మార్గం పక్కన మట్టిలో చిరుతపులి పాదముద్రలను గుర్తించారు. అనంతరం అటవీ, విజిలెన్స్ అధికారులు కాసేపు నడక మార్గంలో వెళ్తున్న భక్తులను నిలుపుదల చేశారు. ఆపై భక్తులను గుంపులు గుంపులుగా పంపుతూ వారికి అవగాహన కల్పించారు. చిరుతను పట్టుకోవడానికి అటవీ అధికారులు చర్యలు చేపట్టారు.

ఇంజినీరింగ్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ల్యాబ్ రికార్డు విషయంలో అధ్యాపకుల దురుసు ప్రవర్తన?
మనస్తాపంతో కళాశాల భవనంపై నుంచి దూకిన విద్యార్థిని

చిత్తూరు కలెక్టరేట్/కాణిపాకం: ల్యాబ్ రికార్డుల విషయంలో అధ్యాపకులు దురుసుగా వ్యవహరించడంతో మనస్తాపానికి గురైన ఓ ఇంజినీరింగ్ విద్యార్థి కళాశాల భవనంపై నుంచి దూకి ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఆమెకు తీవ్ర గాయాలయ్యాయి. చిత్తూరు నగరానికి సమీపంలోని మురకంబట్టు వద్ద ఉన్న సీతమ్స్ ఇంజినీరింగ్ కాలేజీలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. గంగాధర నెల్లూరు మండలం ననివిరెడ్డిపల్లికి చెందిన ఎన్.నందిని(19) సీతమ్స్ ఇంజినీరింగ్ కాలేజీలో బీ.టెక్ (సీఈసీ బ్రాంచ్) మూడో సంవత్సరం చదువుతోంది. 'నందిని ల్యాబ్ రికార్డులను అధ్యాపకులు తీసుకోకుండా వ్యక్తిగతంగా దూషించి ల్యాబ్ రూమ్ బయట నిలబెట్టారు. అందువల్లే తీవ్ర మనస్తాపానికి గురైన నందిని కళాశాలలో తరగతులు జరుగుతుండగానే ఉదయం 11.20 గంటల సమయంలో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ మూడో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది' అని సహచర విద్యార్థులు చెబుతున్నారు. తీవ్రంగా గాయపడిన నందినిని వెంటనే అంబులెన్స్‌లో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరిశీలించి మెరుగైన వైద్యం కోసం వెల్లూరులోని ఓ కార్పొరేట్ ఆస్పత్రికి పంపించారు. ఈ ఘటనపై సీతమ్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డీన్ శరవణన్‌ను 'సాక్షి' సంప్రదించగా, ఒక్కొక్క విద్యార్థి ఒక్కో విధంగా చెబుతున్నారన్నారు. ఆత్మహత్య చేసుకుంటానని ముందుగానే నందిని తన సెల్‌ఫోన్ స్టేటస్‌లో పెట్టుకున్నట్లు కొందరు విద్యార్థులు చెప్పారని పోలీసులకు ఫిర్యాదు చేశామని, విచారణ చేస్తున్నారని వెల్లడించారు.

కళాశాల భవనం పైనుంచి దూకిన విద్యార్థిని

అనుమానాస్పద స్థితిలో వైద్య విద్యార్థి మృతి

కుప్పం: చిత్తూరు జిల్లా కుప్పంలోని పీఈఎస్ మెడికల్ కళాశాల హాస్టల్‌లో పీజీ విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. గుడుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... డోన్ నియోజకవర్గానికి చెందిన హర్షవర్ధన్(25) కుప్పం పీఈఎస్ మెడికల్ కళాశాలలో పీజీ(అనస్తీషియా) మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కళాశాల ప్రాంగణంలోని హాస్టల్‌లో ఉంటున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం హాస్టల్‌లోని గదిలో అపస్మారక స్థితిలో పడివున్న హర్షవర్ధన్‌ను తోటి విద్యార్థులు గమనించి ఆస్పత్రికి తీసుకొచ్చారు. ప్రథమ చికిత్స చేస్తుండగానే అతను మృతిచెందాడు. హర్షవర్ధన్ మృతిపై పలు అనుమానాలు ఉన్నాయని సహచర విద్యార్థులు చెబుతున్నారు. అతని బంధువులను విచారిస్తే నిజాలు బయటికి వస్తాయని అభిప్రాయపడుతున్నారు. హర్షవర్ధన్ తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.

హర్షవర్ధన్ (ఫైల్)

రాత్రికి రాత్రే జేసీబీలతో దురాక్రమణ

తిరుపతిలో రూ.కోటి విలువైన 40 అంకణాల మున్సిపల్ స్థలం కబ్జా
తక్షణం స్థలం స్వాధీనం చేసుకోవాలంటూ వైఎస్సార్‌సీపీ నేతల ధర్నా

తిరుపతి తుడా: తిరుపతిలో భూకబ్జాలకు అంతులేకుండా పోతోంది. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నగరంలో ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా 'ఇది మనదే' అంటూ కబ్జా గ్యాంగ్‌లు అక్కడ వాలిపోతున్నాయి. నగరంలో జనసేన నేతలమంటూ.. తిరుపతి ఎమ్మెల్యే అనుచరులమంటూ ఎక్కడ కనబడితే అక్కడ కబ్జాలకు పాల్పడుతూ ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతూ, రౌడీయిజం చేస్తూ చెలరేగిపోతున్నారు. ఇందులో భాగంగా.. స్థానిక 36వ డివిజన్‌లో సుమారు రూ.కోటి విలువచేసే 40 అంకణాలు (సుమారు మూడున్నర సెంట్లు) మున్సిపల్ స్థలాన్ని ఎమ్మెల్యే అనుచరులు కబ్జాచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. రాత్రికి రాత్రే జేసీబీలతో ఆ స్థలాన్ని ఆక్రమించుకుంటున్నారు. అధికారుల ఆదేశాలను సైతం పట్టించుకోవడం లేదు. నిజానికి.. ఈ స్థలాన్ని మున్సిపల్ వార్డు సచివాలయం నిర్మాణానికి గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కేటాయించింది. కానీ, నేడు కూటమి నేతలు ఆ స్థలాన్ని కబ్జాచేస్తూ ప్రశ్నించిన స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

కబ్జాకు గురైన స్థలం వద్ద వైఎస్సార్‌సీపీ నేతల నిరసన

కబ్జాకోరుల నుంచి స్థలాన్ని కాపాడండి
కబ్జాకు గురైన మున్సిపల్ స్థలం వద్ద శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున నిరసనకు దిగారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ తిరుపతి నగర అధ్యక్షుడు మల్లం రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారులు కార్పొరేషన్ స్థలాన్ని కబ్జాకోరుల నుంచి కాపాడాలని డిమాండ్ చేశారు. కూటమి నేతలు ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ పాగా వేస్తూ బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు. కబ్జాకోరులు ప్రభుత్వ స్థలాన్ని బహిరంగంగా ఆక్రమించుకుంటున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. తక్షణం ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకుని సచివాలయ భవన నిర్మాణం చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

టీడీపీ నేతల బెదిరింపు.. వైఎస్సార్‌సీపీ కార్యకర్త ఆత్మహత్యాయత్నం

పరిస్థితి విషమం
నంద్యాల జిల్లాలో ఘటన

సాక్షి టాస్క్‌ఫోర్స్: టీడీపీ నేతల ఆగడాలు మితిమీరుతున్నాయి. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలంలోని కోటపాడులో టీడీపీ నాయకులు బెదిరింపులకు పాల్పడటంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్త నరేంద్ర పురుగు మందు తాగాడు. వారం రోజుల క్రితం అదే గ్రామానికి చెందిన ఓ రైతు పొలంలో పనులకు వెళ్లాడు. ట్రాక్టర్‌ను ఇంటి దగ్గర పెట్టమని రైతు చెప్పడంతో నరేంద్ర బయలుదేరాడు. గ్రామంలోకి చేరుకోగానే టీడీపీ నాయకులు వెంకట్రాముడు ఇంటి వద్ద బైక్ అడ్డుగా ఉండటంతో పక్కకు తీశాడు. ఈలోగా టీడీపీ నాయకులు అక్కడికి చేరుకొని 'బైక్ పక్కకు తీస్తావా' అంటూ దాడికి పాల్పడ్డారు. ఈ విషయంపై వారం క్రితమే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. శుక్రవారం పని నిమిత్తం అదే వీధిలో నడుచుకుంటూ వెళుతున్న సమయంలో మరోసారి టీడీపీ నేతలు రెచ్చిపోయారు. 'మా ఇంటి ముందు నుంచి నడుచుకుంటూ వెళతావా' అంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. దీంతో బాధితుడు మనస్తాపానికి గురై పురుగుమందు తాగి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. కొద్దిసేపటికి కుటుంబ సభ్యులు గమనించి వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో అక్కడే ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

చికిత్స పొందుతున్న నరేంద్ర

శ్రీవారి కల్యాణకట్టలో ఆకతాయికి దేహశుద్ధి

- మహిళల స్నానాల గదిలోకి చూస్తుండగా పట్టుకున్న సిబ్బంది
- దేహశుద్ధి చేసి పోలీస్‌స్టేషన్‌లో అప్పగింత

ద్వారకాతిరుమల: ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల శ్రీవారి దేవస్థానం కల్యాణకట్ట (కేశఖండన శాల)లోని స్నానపు గదుల్లో మహిళలు స్నానం చేస్తుండగా చూస్తున్న ఓ ఆకతాయిని కల్యాణకట్ట, సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం పట్టుకుని, దేహశుద్ధి చేసి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు. స్వామివారి కల్యాణకట్టలో మొక్కుబడులు తీర్చుకున్న తరువాత మహిళలు ప్రత్యేకంగా ఉన్న గదుల్లో స్నానాలు చేసి, వస్త్రాలు మార్చుకుంటారు. గతనెల 25న ఓ భక్తురాలు స్నానం చేస్తుండగా బాత్‌రూం వెంటిలేటర్ (ఎగ్జాస్ట్) ఫ్యాన్ రంధ్రాల్లోంచి ఎవరో చూస్తున్నారని అక్కడి సిబ్బందికి చెప్పారు. పరిశీలించిన సిబ్బందికి ఎవరూ కనిపించలేదు. అలాగే గతనెల 27న మరో భక్తురాలు ఇదే తరహాలో ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు నిఘా పెట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఓ యువకుడు కల్యాణకట్ట వెనుక భాగంలో తచ్చాడుతూ కనిపించాడు. వెంటనే దేవస్థానం, సెక్యూరిటీ సిబ్బంది ఆకతాయిని పట్టుకుని, దేహశుద్ధి చేశారు. ఫొటోలు, వీడియోలు తీశాడేమోనన్న అనుమానంతో అతడి సెల్‌ఫోన్‌ను పరిశీలించగా, అందులో ఏమీ లేవు.

నిందితుడు పైడిరాజు

రెండు చోరీ కేసుల్లో నిందితుడు..
ఆకతాయి విజయనగరం జిల్లా తెర్ల మండలంలోని పెరుమాళ్ల గ్రామానికి చెందిన మైలపల్లి పైడిరాజుగా పోలీసులు గుర్తించారు. అతడిపై ఇప్పటికే రెండు చోరీ కేసులు ఉన్నట్టు నిర్ధారించారు. కల్యాణకట్ట వద్ద జరిగిన ఘటనపై దేవస్థానం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ జీవీఎస్ పైడేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై టి.సుధీర్ తెలిపారు. కాగా, ఈ ఘటన జరిగిన వెంటనే అధికారులు బాత్‌రూమ్‌లలోని ఎగ్జాస్ట్ ఫ్యాన్లు తొలగించి, వాటి రంధ్రాలు, దుస్తులు మార్చుకునే గదుల్లో కిటికీలను సైతం మూసివేశారు. కల్యాణకట్ట వెనుక నుంచి ఎవరూ లోపలికి వచ్చేందుకు వీలు లేకుండా చర్యలు చేపడుతున్నట్టు అధికారులు తెలిపారు.

రోడ్డెక్కిన తుపాను బాధిత రైతులు

- పత్తి మొక్కలు, కాయలు రోడ్డుపై పోసి నిరసన
- పంట నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్

దాచేపల్లిలో దెబ్బతిన్న పత్తి పంటను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

దాచేపల్లి: మోంథా తుపాను ప్రభావంతో కురిసిన భారీ వర్షాలకు పాడైన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం రైతులు ఆందోళన చేపట్టారు. పల్నాడు జిల్లా దాచేపల్లికి చెందిన రైతులు ముత్యాలంపాడులో పాడైన పత్తి మొక్కలు, పత్తికాయలు రోడ్డుపై పోసి నిరసన వ్యక్తం చేశారు. దాచేపల్లి నగర పంచాయతీతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో పత్తి, మిరప, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. స్థానిక మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఆధ్వర్యంలో దాచేపల్లిలో దెబ్బతిన్న పంటలను వైఎస్సార్‌సీపీ నాయకులు పరిశీలించారు. పత్తికి ఎకరాకు రూ.50 వేలు, మిర్చికి రూ.లక్ష చొప్పున నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం పంట నష్టం చెల్లించకుంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని బాధిత రైతులు కన్నీరుపెట్టుకున్నారు. సాగు కోసం అప్పులు చేశామని, దిగుబడి రాక పోవడంతో అప్పులు తీర్చే మార్గం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు మునగా శ్రీనివాసరావు, బొమ్మిరెడ్డి నరసింహారావు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

ఉరవకొండ రూరల్: అప్పుల బాధతో అనంతపురం జిల్లాకు చెందిన ఓ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు.. ఉరవకొండ మండలం నెరిమెట్లకు చెందిన మంజునాథరెడ్డి(38) తనకున్న మూడు ఎకరాల పొలంలో మిర్చితో పాటు ఇతర వాణిజ్య పంటలు సాగు చేస్తున్నాడు. రెండేళ్లుగా సరైన దిగుబడి రాక.. వచ్చిన కొంత పంటకు కూడా కూటమి ప్రభుత్వం నిర్వాకం కారణంగా గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోయాడు. బ్యాంకులతో పాటు ప్రైవేటు వ్యక్తుల వద్ద తెచ్చిన అప్పులు రూ.11 లక్షలకు చేరాయి. దీంతో కుటుంబ కలహాలు కూడా మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో తీవ్ర మనోవేదనకు గురైన మంజునాథరెడ్డి గురువారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం కుటుంబసభ్యులు గుర్తించి.. ఉరవకొండ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనాస్థలిని పరిశీలించి.. కేసు నమోదు చేశారు.

మంజునాథ రెడ్డి (ఫైల్)

తూర్పు నౌకాదళాధిపతిగా సంజయ్ భల్లా

బాధ్యతలు చేపట్టిన కొత్త చీఫ్‌కు ఘనంగా స్వాగతం పలికిన నౌకాదళం

సాక్షి, విశాఖపట్నం: తూర్పు నౌకాదళాధిపతిగా వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. విశాఖలోని ఈస్టర్న్ నావల్ కమాండ్ (ఈఎన్‌సీ) ప్రధాన కార్యాలయంలో కొత్త చీఫ్‌కు నౌకాదళ వర్గాలు ఘన స్వాగతం పలికాయి. ఐఎన్ఎస్ సర్కార్ పరేడ్ గ్రౌండ్స్‌లో చేంజ్ ఆఫ్ పరేడ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ అడ్మిరల్ భల్లా.. సెరిమోనియల్ గార్డ్ తనిఖీ చేశారు. అనంతరం ఈఎన్‌సీలోని వివిధ యుద్ధ నౌకలు, జలాంతర్గాములకు ప్రాతినిధ్యం వహిస్తున్న అధికారులు, సిబ్బంది ప్లటూన్లని సమీక్షించి, తూర్పు నౌకాదళంలో విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, నౌకాదళ సిబ్బందితో ముచ్చటించారు. ప్రస్తుత చీఫ్ పెందార్కర్ స్థానంలో రాజేష్ భల్లా బాధ్యతలు స్వీకరించారు.

వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

పెందార్కర్‌కు ఘన వీడ్కోలు
ఇప్పటివరకు ఈఎన్‌సీ చీఫ్‌గా పనిచేసిన వైస్ అడ్మిరల్ రాజేష్ పెందార్కర్‌కు నౌకాదళాధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. 2023 ఆగస్ట్ 1న తూర్పు నౌకాదళాధిపతిగా బాధ్యతలు చేపట్టిన పెందార్కర్ శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఈస్టర్న్ నేవల్ కమాండ్ పెందార్కర్‌కు ఘనంగా వీడ్కోలు పలికింది. ఐఎన్ఎస్ సర్కార్‌లో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో వైస్ అడ్మిరల్ పెందార్కర్ సెరిమోనియల్ గార్డ్‌ని తనిఖీ చేసిన అనంతరం ఫ్లాగ్ ఆఫీసర్స్, నేవల్‌షిప్స్, సబ్‌మెరైన్లు, వివిధ విభాగాల కమాండింగ్ అధికారులు నిర్వహించిన ప్లటూన్‌లని సమీక్షించారు.

వినాయకుని సన్నిధిలో కర్ణాటక హైకోర్టు జడ్జి

కాణిపాకం: శ్రీవరసిద్ధి వినాయక స్వామిని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ముదగల్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వదించగా, అధికారులు స్వామి ప్రసాదం, చిత్ర పటం అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో దంపతుల మృతి

మరో ఐదుగురికి తీవ్ర గాయాలు

కారంచేడు: రోడ్డు ప్రమాదంలో వృద్ధ దంపతులు మృతి చెందగా మరో ఐదుగురికి తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం బాపట్ల జిల్లా కారంచేడులో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. పర్చూరు మండలంలోని పోతుకట్ల నుంచి చీరాలకు బయలుదేరిన ఆటోలో డ్రైవర్‌తో కలిపి ఏడుగురు ప్రయాణిస్తున్నారు. పర్చూరులో రేషన్ బియ్యం లారీ లోడ్‌తో వెళుతోంది. ఈ రెండు వాహనాలు వాడరేవు–పిడుగురాళ్ల జాతీయ రహదారిపై కారంచేడు గ్యాస్ గోదాముల సమీపంలోని మలుపు వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో కొమ్మనబోయిన రాఘవయ్య(75) ఆయన భార్య సింగమ్మ(65) మృతి చెందారు. మరో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని క్షతగాత్రులను చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా తెలిపారు.


మృతి చెందిన రాఘవయ్య, సింగమ్మ

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును
ఇ-టెండరు ప్రకటన నం. GNT/SG/36/358, తేది: 28.10.2025
PUB/1359
దిగువ సంతకందారు దిగువ తెలిపిన పనుల కొరకు 19-11-2025న 15.00 గం|| వరకు. ఇ-టెండర్లు కోరుతున్నారు.
ఐడి నం.: 358, పని పేరు: గుంటూరు డివిజన్‌లోని వివిధ లొకేషన్లు (TEL-VJA, VJA-GNT, TEL-GNT, PGDP-GNT, GNT-NDKD&PGDP-NDKD)
టెండరు విలువ: రూ. 98,09,596.98, బయానా/బిడ్ సెక్యూరిటీ: రూ. 1,96,200.00
www.ireps.gov.in
A1722
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీరు/గుంటూరు
http://www.ireps.gov.in
www.scr.indianrailways.gov.in

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
ఆర్సి నెం. టి.ఓ/15/2025-26, నిట్ నెం.182 నుండి 239 వరకు, తేది: 28.10.2025
కార్యపాలక ఇంజినీరు, పంచాయతీరాజ్ ఇన్‌స్టిట్యూషన్స్, నరసరావుపేట
చిలకలూరిపేట, గురజాల, మాచర్ల, వినుకొండ, సత్తెనపల్లి
58 పనులకు అంచనా విలువ : రూ.1911.00 లక్షలతో
07.11.2025 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in
సం/- కార్యపాలక ఇంజినీరు, పంచాయతీరాజ్ డివిజన్, నరసరావుపేట
DIPR RO No.17912/CL/Advt/1/1/2021-22, Dt: 31.10.2025

ओएनजीसी ONGC
Oil and Natural Gas Corporation Ltd.
రాజమండ్రి అసెట్, రాజమండ్రి (ఆంధ్రప్రదేశ్)
ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వాన నోటీసు (EOI)
'ఆంధ్రప్రదేశ్‌లోని 06 జిల్లాలు- తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణ, ఏలూరు, కాకినాడ & డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ అంతటా ONGC యాజమాన్యంలోని భూమి ఆస్తుల మ్యుటేషన్'
19-11-2025 నాటికి 20-11-2025 17:00 గంటలలోపు
www.ongcindia.com
రాజమండ్రి, 533106

జమ్మూకశ్మీర్ పాపం కాంగ్రెస్‌దే

మొత్తం కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేయాలని సర్దార్ పటేల్ సంకల్పించారు ● అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అందుకు అనుమతించలేదు

- కాంగ్రెస్ తప్పులకు మనం మూల్యం చెల్లించాల్సి వస్తోంది
- చొరబాటుదారులపై ఇక నిర్ణయాత్మక యుద్ధం
- ప్రధానమంత్రి మోదీ స్పష్టీకరణ
- గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్

ఏక్తానగర్: కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్ సమస్యకు ఆ పార్టీ తప్పిదాలే కారణమని మండిపడ్డారు. కాంగ్రెస్ చేసిన తప్పులకు కశ్మీర్‌తోపాటు దేశం మూల్యం చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. ఇతర సంస్థానాల తరహాలోనే మొత్తం జమ్మూకశ్మీర్‌ను భారత్‌లో పూర్తిగా విలీనం చేయాలని ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ సంకల్పించగా, అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అందుకు అనుమతించలేదని విమర్శించారు. శుక్రవారం గుజరాత్‌లోని ఏక్తా నగర్‌లో పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొన్నారు. పటేల్ ఐక్యతా విగ్రహం వద్ద ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రీయ ఏక్తా దివస్ పరేడ్‌లో సైనికుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్ అంశంలో కాంగ్రెస్ దారుణంగా విఫలమైందని అన్నారు. ఆ పార్టీ నిర్వాకం వల్ల జమ్మూకశ్మీర్ ముక్కలైపోయిందని, అక్కడ ప్రత్యేక రాజ్యాంగం, ప్రత్యేక జెండా వచ్చాయని గుర్తుచేశారు. కాంగ్రెస్ పొరపాట్ల కారణంగా మన దేశం దశాబ్దాలుగా బాధలు అనుభవిస్తోందని ఆక్షేపించారు. ప్రధాని మోదీ ఇంకా ఏం మాట్లాడారంటే...

మోదీ ఐక్యతా ప్రతిజ్ఞ

రాష్ట్రీయ ఏక్తా దివస్ వేడుకల్లో ప్రధాని మోదీ ప్రజలతో ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడుకొనేందుకు మనమంతా కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందేశాన్ని అందరికీ చేరవేయాలని సూచించారు. ఈసారి ఏక్తా దివస్ వేడుకలు విభిన్నంగా జరిగాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు నేషనల్ యూనిటీ పరేడ్ నిర్వహించారు. పోలీసులు, పారామిలటరీ సిబ్బంది పాల్గొన్నారు. ఆయా దళాలకు మహిళలే నాయకత్వం వహించడం గమనార్హం. యూనిటీ పరేడ్ రిపబ్లిక్ డే పరేడ్ తరహాలో జరగడం విశేషం. అందంగా అలంకరించిన శకటాలను సైతం ప్రదర్శించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటేలా కార్యక్రమాలు నిర్వహించారు.

ఉగ్రవాదానికి తల వంచుతున్న కాంగ్రెస్

''కొత్త చరిత్ర లిఖించడంలో ఒక్క క్షణం కూడా వృథా చేయొద్దని సర్దార్ పటేల్ బోధించారు. కానీ, మనం కొత్త చరిత్ర సృష్టించడానికి కష్టపడి పని చేయాలి. అసాధ్యం అనుకున్న పనిని పటేల్ సుసాధ్యం చేశారు. 550కుపైగా సంస్థానాలను దేశంలో విలీనం చేశారు. ఆయన పాటించిన విధానాలు, తీసుకున్న నిర్ణయాలు కొత్త చరిత్రను సృష్టించాయి. 'ఒకే ఒక్క ఐక్య భారత్, అద్భుతమైన భారత్' ఆయన స్వప్నం. దేశ సార్వభౌమత్వ పరిరక్షణకు పటేల్ అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన మరణం తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు దేశ సార్వభౌమత్వాన్ని నిర్లక్ష్యం చేశాయి. పటేల్‌తరహాలో శ్రద్ధ చూపించలేదు. ఫలితంగా కశ్మీర్ అంశం పెద్ద సమస్యగా మారింది. ఈశాన్య భారతదేశంలోనూ కొత్త సమస్యలు పుట్టుకొచ్చాయి. నక్సలైట్–మావోయిస్టు ఉగ్రవాదం దేశమంతటా వ్యాప్తి చెందింది. దేశ సమగ్రత, సార్వభౌమత్వానికి ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. పటేల్ విధానాలను కాంగ్రెస్ ప్రభుత్వాలు తుంగలో తొక్కాయి. వెన్నెముక లేనట్లుగా వ్యవహరించాయి. కాంగ్రెస్ బలహీన విధానాల వల్ల కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్తాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించుకుంది. అక్కడ పాక్ ప్రభుత్వ ప్రాయోజిత ఉగ్రవాదం మొదలైంది. దానివల్ల మన దేశం ఇప్పటికీ నష్టపోతూనే ఉంది.

అక్రమ వలసలతో పెనుముప్పు

నక్సలైట్ల హింసాకాండపై గత 11 ఏళ్లుగా పోరాటం చేస్తున్నాం. ఈ సమస్య పూర్తిగా మటుమాయం అయ్యేదాకా పోరాటం కొనసాగుతుంది. 2014 కంటే ముందు 125 జిల్లాల్లో మావోయిస్టుల ప్రభావం ఉండేది. ఇప్పుడు 11 జిల్లాల్లోనే వారి ఉనికి పరిమితమైంది. మరోవైపు అక్రమ వలసలు, చొరబాట్లతో దేశ ఐక్యతకు, అంతర్గత భద్రతకు ముప్పు పొంచి ఉంది. చొరబాటుదారులపై నిర్ణయాత్మక యుద్ధం చేయాలని నిర్ణయించాం.

ఐక్యతా విగ్రహం వద్ద ఏర్పాటైన కార్యక్రమంలో కళాకారుల విన్యాసాలు

వందేమాతర గీతాన్ని ముక్కలు చేశారు

కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ పాలన నుంచి బానిస మనస్తత్వాన్ని వారసత్వంగా తెచ్చిపెట్టింది. వలస పాలన ఆనవాళ్లను ఇప్పుడు వదిలించుకుంటున్నాం. దేశంలో రాజకీయ అస్పృశ్యతను ఒక సంస్కృతిగా మార్చారు. సర్దార్ పటేల్‌కు ఎలాంటి అవమానం జరిగిందో మనకు తెలుసు. బాబాసాహెబ్ అంబేడ్కర్ జీవించి ఉన్నప్పుడు, మరణించిన తర్వాత కూడా ఆయన పట్ల కాంగ్రెస్ వైఖరి ఏమిటో చూశాం. నేతాజీ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ రామ్‌మనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ్‌ను కూడా కాంగ్రెస్ కించపర్చింది. వందేమాతర గీతంలో కొంత భాగాన్ని కాంగ్రెస్ పార్టీ ఓ మతాన్ని దృష్టిలో పెట్టుకొని తొలగించింది. ఇలా చేయడం సమాజాన్ని విభజించడం, బ్రిటిష్ అజెండాను ముందుకు తీసుకెళ్లడం కాదా?

భాషా వివాదాలు దురదృష్టకరం

నేడు కొన్ని రాష్ట్రాల్లో భాష పేరిట వివాదాలు తలెత్తడం దురదృష్టకరం. దేశంలో ప్రతి భాషా జాతీయ భాషనే. ఒకరిపై మరో భాషను రుద్దే ప్రయత్నం ఎంతమాత్రం జరగడం లేదు. దేశ ఐక్యతకు భాష ఒక మూలస్తంభం'' అని ప్రధాని మోదీ అన్నారు.

మరో పదేళ్లు రక్షణ బంధం

- కొత్త రక్షణ ఒప్పందం కుదుర్చుకున్న భారత్– అమెరికా
- కౌలాలంపూర్‌లో రాజ్‌నాథ్, పీట్ హెగ్సెత్ సంతకాలు

న్యూఢిల్లీ: రక్షణ రంగంలో సహకారాన్ని పొడిగించుకునేందుకు భారత్– అమెరికా కొత్త రక్షణ ఒప్పందంపై సంతకాలు చేశాయి. 'యూఎస్– ఇండియా మేజర్ డిఫెన్స్ పార్టనర్‌షిప్'పై కౌలాలంపూర్‌లో ఇరు దేశాల రక్షణ మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, పీట్ హెగ్సెత్ శుక్రవారం సంతకాలు చేశారు. అసోసియేషన్ ఆఫ్ సౌత్ ఈస్ట్ ఏషియా నేషన్స్ (ఏషియాన్) సమావేశాల్లో భాగంగా రాజ్‌నాథ్, హెగ్సెత్ రక్షణ ఒప్పందంపై చర్చలు జరిపారు. రెండు దేశాల మధ్య 2015లో కుదుర్చుకున్న రక్షణ ఒప్పందం ఈ ఏడాదితో ముగుస్తుండటంతో దాని స్థానంలో మరో పదేళ్ల కాలానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ ఒప్పందం ప్రకారం భారత్‌ను అమెరికా తన ప్రధాన రక్షణ భాగస్వామిగా గుర్తిస్తుంది. దీంతో ఆ దేశం నుంచి కీలకమైన రక్షణ సాంకేతికతతోపాటు ఆయుధాల దిగుమతులకు మార్గం సుగమం అవుతుంది. రెండు దేశాల సైన్యాల మధ్య సమాచార మార్పిడి, కీలక నిఘా సమాచారం ఇచ్చిపుచ్చుకుంటాయి.

రక్షణ బంధం ద్విగుణీకృతం

తాజా ఒప్పందంతో భారత్–అమెరికా మధ్య రక్షణ సహకారం మరింత బలపడుతుందని రాజ్‌నాథ్‌సింగ్ సోషల్‌మీడియాలో పేర్కొన్నారు. 'భారత్–అమెరికా రక్షణ సంబంధాలకు ఈ డిఫెన్స్ ఫ్రేమ్‌వర్క్ విధానపరంగా విస్తృతమైన మార్గదర్శనం చేస్తుంది. రెండు దేశాల మధ్య పెరుగుతున్న రక్షణ సహకారానికి ఈ ఒప్పందం ఉదాహరణ. హెగ్సెత్‌తో చర్చలు ఫలవంతం అయ్యాయి. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ సహకారం ప్రధానమైనది'అని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్రాంతీయ స్థిరత్వానికి మూలస్తంభం లాంటిదని హెగ్సెత్ తెలిపారు. సమాచార మార్పిడి, సాంకేతిక సహకారం విషయంలో సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకున్నామని చెప్పారు. ఈ ఒప్పందం భారత్–అమెరికా రక్షణ సంబంధాల్లో కొత్త అధ్యాయమని భారత ప్రభుత్వం ఓ ప్రకటనలో పేర్కొంది. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్), అమెరికాకు చెందిన జీఈ ఏరోస్పేస్ సంయుక్తంగా భారత్‌లో ఎఫ్414 జెట్ ఇంజన్ల ఉత్పత్తి చేసే ప్రతిపాదనలపై కూడా ఈ సందర్భంగా చర్చ జరిగిందని వెల్లడించింది. రక్షణ రంగంలో సహకారంపై ఈ రెండు దేశాల మధ్య ఇప్పటికే పలు ఒప్పందాలు ఉన్నాయి. 2016లో 'లాజిస్టిక్స్ ఎక్స్‌ఛేంజ్ మెమోరాండమ్ ఆఫ్ అగ్రిమెంట్', 2018లో కమ్యూనికేషన్స్ కంపాటిబిలిటీ అండ్ సెక్యూరిటీ అగ్రిమెంట్, 2020లో బేసిక్ ఎక్స్ఛేంజ్ అండ్ కోఆపరేషన్ అగ్రిమెంట్ చేసుకున్నారు.

పీట్ హెగ్సెత్, రాజ్‌నాథ్ సింగ్‌ల కరచాలనం

దృష్టి లోపం వారికి 'స్క్రీన్ రీడర్'

- వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు
- సుప్రీంకోర్టుకు తెలిపిన యూపీఎస్సీ
- సాధ్యాసాధ్యాలపై చర్చిస్తున్నట్లు వెల్లడి

న్యూఢిల్లీ: తాము నిర్వహించే వివిధ పరీక్షలకు హాజరయ్యే దృష్టి లోపం కలిగిన అభ్యర్థులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) సంకల్పించింది. ఈ విషయాన్ని శుక్రవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. దృష్టిలోపమున్న వారు కూడా తాము నిర్వహించే పరీక్షల్లో సులువుగా పాల్గొనేందుకు వీలుగా స్క్రీన్ రీడర్ సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టాలని యోచిస్తున్నామంది. అయితే, ప్రస్తుతం ఇందుకు సంబంధించిన మౌలిక వనరులు తమ వద్ద అందుబాటులో లేవని పేర్కొంది. 'పరీక్షలను సురక్షితమైన పద్ధతిలో నిర్వహించడానికి వివిధ కేంద్రాలలో సాధ్యాసాధ్యాలను గుర్తించాక, సరైన మౌలిక సదుపాయాలు సాఫ్ట్‌వేర్ లభ్యత నిర్ధారణ అయిన వెంటనే ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తాం'అని పేర్కొంది. యూపీఎస్సీ నిర్వహించే పరీక్షలను అంధత్వం/పాక్షిక అంధత్వంతో బాధపడే వారు రాసేందుకు అవకాశం కల్పించాలంటూ దాఖలైన పిటిషన్‌పై ఈ మేరకు అదనపు అఫిడవిట్ వేసింది. 'మిషన్ యాక్సెసబిలిటీ'అనే సంస్థ వేసిన పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం విచారణ చేపట్టింది. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ పరీక్షల కోసం తమకు సొంతంగా ఎలాంటి మౌలిక వనరులు లేవని ఈ సందర్భంగా యూపీఎస్సీ పేర్కొంది. దృష్టి లోపం కలిగిన వారి కోసం ప్రత్యేకంగా స్క్రీన్ రీడర్ సాఫ్ట్‌వేర్‌తో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లు ఉన్న సంస్థల వివరాలు తెలిపాలని రాష్ట్రాలను జూలైలోనే కోరామని, ఇదే విషయమై వివిధ రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలతో ప్రత్యేకంగా వర్చువల్ సమావేశాలు నిర్వహించామని యూపీఎస్సీ తన అఫిడవిట్‌లో వివరించింది. ప్రత్యేకంగా ఏర్పాట్లు చేపట్టేందుకు కనీసం ఏడాది పట్టొచ్చని యూపీఎస్సీ పేర్కొంది. డెహ్రాడూన్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ విజువల్ డిజబిలిటీ(ఎన్ఐఈపీవీడీ)తోనూ సంప్రదింపులు జరుపుతున్నామంది. దేశవ్యాప్తంగా ఉన్న తమ 9 ప్రాంతీయ కార్యాలయాల్లో దృష్టిలోపం కలిగిన వారికి పరీక్షలు నిర్వహించేందుకు ఈ సంస్థ అంగీకారం తెలిపిందని పేర్కొంది.యూపీఎస్సీ అఫిడవిట్‌ను పరిశీలించిన ధర్మాసనం తీర్పును రిజర్వులో ఉంచుతున్నట్లు తెలిపింది.

నవంబర్‌లో చలి ఎక్కువే!

ఐఎండీ అంచనా

న్యూఢిల్లీ: నవంబర్ నెలలో మొత్తమ్మీద దేశవ్యాప్తంగా చలి ఎక్కువగానే ఉండే అవకాశముందని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) తెలిపింది. వాయవ్య, మధ్య, పశ్చిమ భారతం సహా చాలా ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వెల్లడించింది. వాయవ్యంలోని కొన్ని ప్రాంతాలు మినహా చాలా ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది. ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర శుక్రవారం జరిగిన వర్చువల్ మీడియా సమావేశంలో ఈ విషయాలను వెల్లడించారు. భూమధ్యరేఖ, పసిఫిక్ మహాసముద్రంలో నెలకొన్న బలహీనమైన లా నినా పరిస్థితులే ఇందుకు దోహద పడుతున్నాయని మహాపాత్ర వివరించారు. లా నినా పరిస్థితులు 2025 డిసెంబర్ నుంచి 2026 ఫిబ్రవరి వరకు కొనసాగే అవకాశం ఉందన్నారు. అదే సమయంలో, నవంబర్‌లో దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం నుంచి అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. వాయువ్య భారతంలోని కొన్ని ప్రాంతాలు, దక్షిణాదిన సాధారణం కంటే తక్కువగానే వర్షాలుంటాయన్నారు.

సోదరుడి 'ప్రిన్స్' హోదా రద్దు చేసిన కింగ్ చార్లెస్

రాయల్ లాడ్జి మాన్షన్‌ను త్వరలో ఖాళీ చేయనున్న ఆండ్రూ

లండన్: అమెరికాకు చెందిన సెక్స్ నేరగాడు ఎప్‌స్టీన్‌తో సన్నిహిత సంబంధాల ఆరోపణలను ఎదుర్కొంటున్న ప్రిన్స్ ఆండ్రూపై ఆయన సోదరుడు బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్–3 మరిన్ని తీవ్ర చర్యలను ప్రకటించారు. ఆండ్రూకు ఇకపై ప్రిన్స్ హోదా సహా రాచరిక సంబంధమైన ఎలాంటి గౌరవాలు, బిరుదులు, అలంకారాలు ఉండవని ప్రకటించారు. ప్రస్తుతం విండ్సర్ కోట ఎస్టేట్‌లోని రాయల్ లాడ్జి మాన్షన్‌లో అద్దె ప్రాతిపదికన నివాసం ఉంటున్న ఆండ్రూ అక్కడి నుంచి ఖాళీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం బకింగ్‌హమ్ ప్యాలెస్ ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి తీవ్ర ఒత్తిడులు ఎదురవుతున్న నేపథ్యంలోనే కింగ్ చార్లెస్ ఈ చర్యలను ప్రకటించినట్లుగా భావిస్తున్నారు. ప్రిన్స్ ఆండ్రూను ఇకపై ఆండ్రూ మౌంట్‌బాటెన్ విండ్సర్‌గా పిలుస్తారు. ప్రిన్స్, డ్యూక్ ఆఫ్ యార్క్, ఎర్ల్ ఆఫ్ ఇన్వర్‌నెస్, బరోన్ కిలీలియా గౌరవాలు, రాచరిక హోదా హిజ్ రాయల్ హైనెస్(హెచ్ఆర్‌హెచ్) వంటివి ఇకపై ఆండ్రూకు ఉండవు. త్వరలోనే ఆయన రాజకుటుంబం ప్రైవేట్ ఆజమాయిషీలో ఉన్న సాండ్రింగ్‌హమ్ ఎస్టేట్‌కు మారతారని చెబుతున్నారు.

బిహార్‌కు కోటి వరాలు

- యువతకు కోటి ఉద్యోగాలు.. కోటి మంది లఖ్‌పతి దీదీలు
- పేదలకు 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్
- అన్ని పంటలకు కనీస మద్దతు ధరకు గ్యారంటీ
- ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నెలకు రూ.2 వేల సాయం
- 'సంకల్ప పత్రం' విడుదల చేసిన ఎన్డీయే

సాక్షి, న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో తొలి దశ పోలింగ్‌కు వారం రోజుల ముందు అధికార ఎన్డీయే రాష్ట్ర ప్రజలకు 'కోటి' వరాలు ప్రకటించింది. సంకల్ప పత్రం పేరిట తమ ఎన్నికల మేనిఫెస్టోను శుక్రవారం విడుదల చేసింది. వలసలకు పేరుగాంచిన బిహార్‌లో యువతకు కోటి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చింది. మహిళా సాధికారతకు ప్రాధాన్యమిస్తూ కోటి మంది మహిళలను 'లఖ్‌పతి దీదీ'లుగా తీర్చిదిద్దుతామని స్పష్టంచేసింది. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు, ఏడు ఎక్స్‌ప్రెస్‌వేలను నిర్మిస్తామని వెల్లడించింది. ఉచిత రేషన్, పేదలకు 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.5 లక్షల వరకు ఉచిత వైద్యం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇళ్లు, సామాజిక భద్రతా పెన్షన్ అందిస్తామంటూ హామీలు గుప్పించింది. యువత, మహిళలు, రైతులు సహా అన్ని వర్గాల ఓటర్లను ప్రసన్నం చేసుకొనేలా వరాల వర్షం కురిపించింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజధాని పట్నాలో సంకల్ప పత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ జనశక్తి(రామ్‌విలాస్) పార్టీ అధ్యక్షుడు చిరాగ్ పాశ్వాన్, జేడీ(యూ)తోపాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

మేనిఫెస్టో విడుదల చేస్తున్న నితీశ్ కుమార్, నడ్డా

మేనిఫెస్టోలోని ప్రధానాంశాలు

- బిహార్ యువతకు కోటి ప్రభుత్వ ఉద్యో గాలు, ప్రతి జిల్లాలో మెగా నైపుణ్య కేంద్రాల ఏర్పాటు.
- కేజీ టు పీజీ వరకు నాణ్యమైన ఉచిత విద్య
- ఏడాదికి రూ.లక్ష వరకు ఆదాయం పొందేలా కోటి మంది మహిళలను 'లఖ్‌పతి దీదీ'లుగా తీర్చిదిద్దడం.
- మహిళలు వ్యాపారాలు ప్రారంభించేందుకు రూ.2 లక్షల వరకు ఆర్థికసాయం.
- ఆర్థికంగా వెనుకబడిన తరగతులకు(ఈబీసీ) రూ.10 లక్షల వరకు ఆర్థిక ప్రోత్సాహకాలు.
- కర్పూరీ ఠాకూర్ కిసాన్ సమ్మాన్(కేటీకేఎస్) నిధి కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.9 వేల చొప్పున పెట్టుబడి సాయం. ఈ మొత్తం ఏటా మూడు విడతల్లో చెల్లింపు.
- బిహార్‌లో 7ఎక్స్‌ప్రెస్ రహదారుల నిర్మాణం, 4 నగరాల్లో మెట్రో రైలు సేవల ఏర్పాటు.
- ఐదేళ్లలో రూ.50 లక్షల కోట్ల పెట్టుబడులను ఆకర్షించేలా పారిశ్రామిక పార్కుల స్థాపన.
- పేదలకు 50 లక్షల పక్కా ఇళ్ల నిర్మాణం
- రూ.5,000 కోట్లతో పాఠశాలల అభివృద్ధి
- 100 ఎంఎస్ఎంఈ పార్కులు, 50 వేలకుపైగా కాటేజీ పరిశ్రమలు
- ప్రతి డివిజన్‌లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం గురుకుల పాఠశాలలు
- ఉన్నత విద్య అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నెలకు రూ.2,000 చొప్పున సాయం
- అన్ని పంటలకు కనీస మద్దతు ధరకు గ్యారంటీ

కోర్టులంటే గౌరవం లేదు

- రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు స్వయంగా రావాల్సిందే
- వీధి కుక్కల బెడద కేసుపై సుప్రీంకోర్టు స్పష్టీకరణ

న్యూఢిల్లీ: వీధి కుక్కల బెడద నివారణకు ఏం చర్యలు తీసుకున్నదీ తెలపాలంటూ తామిచ్చిన ఉత్తర్వును అత్యధిక రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు పట్టించుకోకపోవడంపై సుప్రీంకోర్టు మరోసారి మండిపడింది. న్యాయస్థానం ఉత్తర్వులంటే గౌరవం లేదంటూ ఆక్షేపించింది. ఈ నెల 3న జరిగే విచారణ చీఫ్ సెక్రటరీలు వివరణతో సహా రావాలనే ఆదేశాల్లో ఎటువంటి మార్పు లేదని పేర్కొంది. తెలంగాణ, పశ్చిమ బెంగాల్ మినహా మిగతా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు స్వయంగా రావాల్సిందేనని శుక్రవారం కుండబద్దలు కొట్టింది. 'ఇది ఆ కుక్కల బెడద అంశం. మా పొరపాటు కారణంగా, గౌరవ న్యాయమూర్తులు ప్రధాన కార్యదర్శులను పిలవాల్సి వచ్చింది. మా అభ్యర్థన ఏమిటంటే, వారు భౌతికంగా కాకుండా, వర్చువల్‌గా హాజరు కావచ్చా?' అని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా చేసిన వినతిపై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. 'మున్సిపల్ కార్పొరేషన్లు, రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించకుండా ఏళ్లుగా నానబెడుతున్న సమస్యలపై ఈ న్యాయస్థానం సమయాన్ని వృథా చేసుకోవాల్సి రావడం ఎంతో దురదృష్టకరం. పార్లమెంట్ స్వయంగా ఏనిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) కోసం రూపొందించిన నిబంధనలున్నాయి. వాటి అమలు పరిస్థితిని తెలుసుకునేందుకు సమన్లు జారీ చేశాం. పట్టించుకోకుండా చీఫ్ సెక్రటరీలు నిద్రపోతున్నారు. న్యాయస్థానం ఆదేశాలంటే లెక్కలేకుండా పోయింది. వాళ్లని రానివ్వండి. ఆ విషయం మేం చూసుకుంటాం' అని ధర్మాసనం స్పష్టం చేసింది. అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్నందున తనకు ప్రత్యక్ష హాజరు నుంచి మినహాయింపు కల్పించాలంటూ బిహార్ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ చేసిన వినతిని సైతం సుప్రీంకోర్టు తిరస్కరించడం తెల్సిందే.

ఎవరి తలరాత మారుస్తారో?

బిహార్‌లో 17శాతానికి పైగా ముస్లిం ఓటర్లు ● 87 నియోజకవర్గాల్లో వీరి ప్రాబల్యం

- 28 మందిని రంగంలోకి దించిన కాంగ్రెస్, ఆర్జేడీ
- కేవలం ఆరుగురితో సరిపెట్టిన ఎన్డీయే
- 'చీలిక'పై కమలం ఆశ.. 'ఏకీకరణ'పై కూటమి భరోసా
- 'పస్మాందా'కార్డుతో కమలం వ్యూహం
- సీమాంచల్‌లో గట్టి పోటీ ఇవ్వనున్న ఎంఐఎం

సోమన్నగారి రాజశేఖర్ రెడ్డి
(బిహార్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి)

ఎన్నికల రణక్షేత్రంలో కులమే కేంద్ర బిందువైన బిహార్‌లో ముస్లిం ఓటర్లు సైతం పార్టీల గెలుపోటముల్లో క్రియాశీలకంగా మారారు. రాష్ట్రంలోని మూడోవంతు నియోజకవర్గాల్లో శాసించే స్థాయిలో ఉన్న వీరే ఫలితాలను తారుమారు చేయగల స్థితిలో ఉన్నారు. ముస్లిం–యాదవ్ ఫార్ములానే నమ్ముకున్న ఇండియా కూటమి వీరంతా తమకే అనుకూలమని భావిస్తోంది. డిప్యూటీ సీఎం పదవిని తమ వర్గానికి ఇవ్వకపోవడంతో వారిలో రగులుతున్న అసంతృప్తి జ్వాలలు ఏమాత్రం అగ్గిని రాజేయనున్నాయో తెలియాల్సి ఉంది. ముస్లిం ఓట్లు చీలకుండా చూసేందుకు తమను మహాగఠ్‌బంధన్‌లో చేర్చుకోవాలని ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ చేసిన విన్నపాన్ని పెడచెవిన పెట్టడం ఇండియా కూటమికి పరీక్షగా మారింది. అదే సమయంలో, ముస్లింలలోని వెనకబడిన కులాల ఓట్లను రాబట్టుకునేందుకు ఎన్డీయే కూటమి చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలిస్తాయో చూడాలి.

మైనారిటీ వంతెన దాటాల్సిందే..

బిహార్‌లోని మొత్తం 10.41 కోట్లు జనాభాలో 1.75 కోట్ల మంది ముస్లింలు అంటే 17.7 శాతం మంది. మొత్తంగా 243 అసెంబ్లీ స్థానాలకు గానూ 87 చోట్ల 20 శాతం కంటే ఎక్కువ ముస్లిం జనాభా ఉంది. మరో 47 స్థానాల్లో 15 నుంచి 20 శాతం మధ్య ముస్లింలున్నారు. ఈ పరిస్థితుల్లో అసెంబ్లీ ఎన్నికల రణరంగంలో పార్టీ ఏదైనా గెలుపు గుర్రం ఎక్కాలంటే మైనారిటీ ఓట్ల వంతెన దాటాల్సి ఉంటుంది. బిహార్ రాజకీయాల్లో మైనారిటీల ప్రభావం గురించి మాట్లాడాలంటే మొదట ప్రస్తావించాల్సింది రాష్ట్ర ఈశాన్య మూలన ఉన్న 'సీమాంచల్'ప్రాంతం గురించే. కిషన్‌గంజ్, అరియా, కతిహార్, పూర్ణియా జిల్లాల పరిధిలోని సుమారు 24 అసెంబ్లీ స్థానాల్లో రాజకీయం మొత్తం వీరి చుట్టూనే తిరుగుతుంది. కిషన్‌గంజ్ జిల్లాలో మైనారిటీల జనాభా ఏకంగా 70శాతం కాగా, అరియా, కతిహార్, పూర్ణియా జిల్లాల్లో 30–45శాతం వరకు ఉంది. అమౌర్, బైసి, జోకిహట్, కోచాధామన్ వంటి నియోజకవర్గాల్లో 50–60శాతం పైగా వీరే ఉన్నారు.

ముస్లింల ప్రాతినిధ్యం ఇలా...

సంవత్సరం	ఎమ్మెల్యేల సంఖ్య
2005	24
2010	19
2015	24
2020	19

(గత ఎన్నికల్లో ఆర్జేడీ- 8, కాంగ్రెస్-4, బీఎస్పీ-1, ఎంఐఎం-5, సీపీఐఎంఎల్-1 ముస్లిం అభ్యర్థులు గెలిచారు)

గత ఎన్నికలే గుణపాఠం

2020 ఎన్నికలు ఇక్కడి సమీకరణాలను పూర్తిగా మార్చేశాయి. అసదుద్దీన్ ఒవైసీ నేతృత్వంలోని ఎంఐఎం పార్టీ మహాగఠ్‌బంధన్ ఓట్లను చీల్చింది. ఏకంగా 5 చోట్ల అమౌర్, బైసి, జోకిహాట్, బహదూర్‌గంజ్, కోచాధామన్‌లలో జెండా ఎగరేసింది. ఈ ఐదు స్థానాల నష్టమే తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రి పీఠానికి కేవలం 12,000 ఓట్ల తేడాతో దూరం చేసిందని రాజకీయ విశ్లేషకులంటున్నారు. ఎన్నికల్లో అత్యంత ప్రాధాన్యమున్న ముస్లిం ఓట్లు చీలకుండా చూసేందుకు మహాగఠ్‌బంధన్‌లో చేర్చుకోవాలని ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ కోరినా ఆర్జేడీ స్పందించలేదు. దీంతో ఆయన తమ అభ్యర్థులను 8 చోట్ల నిలబెట్టారు. దీంతో, తమకున్న సొంత ముస్లిం ఓట్లతో పాటు యాదవ ఓట్లు దూరమవుతాయనే ఆందోళన ఆర్జేడీని వెంటాడుతోంది. ఎంఐఎంను చేర్చుకోవడంపై కాంగ్రెస్‌కు ఉన్న అయిష్టత మరో కారణం.

ఏకీకరణను నమ్ముకున్న ఇండియా కూటమి

సీమాంచల్ వెలుపల, మైనారిటీలు 15– 25 శాతం వరకు ఉండే అనేక 'స్వింగ్'నియోజకవర్గాలు ఉన్నాయి. దర్భంగా, మధుబని (మిథిలాంచల్), సివాన్, గోపాల్‌గంజ్, తూర్పు చంపారన్, భగల్‌పూర్ వంటి ప్రాంతాల్లో వీరు ఒంటరిగా గెలిపించలేరు, కానీ వీరి ఓట్లు ఎవరికి పడితే వారే గెలుస్తారు. ఇక్కడే ఆర్జేడీ అజేయమైన ముస్లిం–యాదవ్ సమీకరణం బలంగా పనిచేస్తోంది. రాష్ట్రంలోని 17.7 శాతం ముస్లింలు, 14 శాతం యాదవులు కలిస్తే, అది దాదాపు 32 శాతం పటిష్టమైన ఓటు బ్యాంకుగా మారుతుంది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమిలోని కాంగ్రెస్, ఆర్జేడీ కలిసి 20 నియోజకవర్గాల్లో ముస్లిం అభ్యర్థులను నిలబెట్టారు. బీజేపీతో కలిసి ఉన్నందున ముస్లింలు తమతో కలిసిరారన్న కారణంతో జేడీయూ గతంలో 10 సీట్ల సంఖ్యను 6కు తగ్గించింది.

చీలికపై నితీశ్ ఆశలు..!

నితీశ్ కుమార్ 'మహాగఠ్‌బంధన్'లో ఉన్నంత వరకు మైనారిటీ ఓటర్లకు అది సురక్షితమైన కూటమి. ఆర్జేడీ ముస్లిం–యాదవ్ ఓటు బ్యాంకుకు, నితీశ్ 'ఈబీసీ'ఓట్లు తోడై అది అజేయమైన కూటమిగా కనిపించింది. కానీ, నితీశ్ ఇప్పుడు బీజేపీ భాగస్వామిగా ఉండడంతో మైనారిటీ ఓటర్లు సందిగ్ధంలో పడ్డారు. నితీశ్ కుమార్, బీజేపీతో ఉన్నప్పటికీ, మైనారిటీలలోని అట్టడుగు వర్గాలైన 'పస్మాందా'(వెనుకబడిన కులాలు) ముస్లింలను ఆకట్టుకునే ప్రయత్నం దశాబ్దాలుగా చేస్తున్నారు. 'ఆర్జేడీ కేవలం అగ్రవర్ణ (అష్రాఫ్) ముస్లింలకే పెద్ద పీట వేసింది, పస్మాందాల అభివృద్ధికి మేమే పాటుపడ్డాం'అనేది నితీశ్, బీజేపీల ఉమ్మడి ప్రచారాస్త్రం. ఈ 'పస్మాందా'కార్డు ద్వారా మైనారిటీ ఓట్లలో 5–10శాతం చీల్చగలిగినా, అది అనేక నియోజకవర్గాల్లో మహాగఠ్‌బంధన్ గెలుపు అవకాశాలను దెబ్బతీస్తుంది

ఎంఐఎం ఆత్మగౌరవ నినాదం

ఒవైసీ పార్టీ 'ఓటు బ్యాంకు'గా ఉండటానికి బదులు, 'సొంత రాజకీయ నాయకత్వం'కోసం పిలుపునిస్తోంది. 'మీరు ఎల్లప్పుడూ బీజేపీని ఓడించడానికే కాదు, మీ హక్కుల కోసం, మీ నాయకత్వం కోసం ఓటేయండి. ఆర్జేడీ, కాంగ్రెస్‌లు మిమ్మల్ని వాడుకున్నాయి'అనే అసదుద్దీన్ ఒవైసీ నినాదం సీమాంచల్‌లోని యువతను ఆకట్టుకుంటోంది. 2020 నాటి ప్రదర్శనను పునరావృతం చేసి, 10–15 శాతం ఓట్లు చీల్చగలిగితే..అది నేరుగా ఎన్డీయేకు లాభం చేకూరుస్తుంది.

సాక్షి
గుంటూరు
శనివారం । 1 । నవంబర్ । 2025

ఆలయాలలో అన్నదానం

మాచర్ల: కార్తిక మాసం సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన పలు ఆలయాలలోను, వెంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.

141 మందికి ఉద్యోగాలు

తాడికొండ: సీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాలో 141 మంది ఉద్యోగాలు పొందినట్లు అధికారులు తెలిపారు. 43 మందిని వివిధ కంపెనీలు షార్ట్‌లిస్ట్ చేశాయని తెలిపారు.

జపమాల మాత ప్రదక్షిణ

రెంటచింతల:కానుకమాతచర్చిలో రె.ఫాదర్ ఏరువ లూర్దుమర్రెడ్డి నేతృత్వంలో పరిశుద్ధ జపమాల మాత స్వరూపంతో చర్చి చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

న్యూస్‌రీల్

7న ఆచార్య ఎన్‌జీ రంగా జయంతి

పొన్నూరు: భారత రైతాంగ నేత, పద్మవిభూషణ్ ఆచార్య ఎన్‌జీ. రంగా 125వ జయంతి వేడుకలు ఈనెల 7వ తేదీన లాంలోని ఎన్‌జీ రంగా యూనివర్సిటీలో నిర్వహించనున్నట్లు రంగా ట్రస్ట్ సభ్యులు తెలిపారు. శుక్రవారం నిడుబ్రోలులోని రంగా నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమాల్లో రంగా జీవిత చరిత్ర ఫొటో ఎగ్జిబిషన్, వ్యవసాయ పరికరాల ప్రదర్శన ఉంటుందన్నారు. సమావేశంలో సభ్యులు రామినేని కిషోర్ బాబు, డాక్టర్ సజ్జా హేమలత, బొద్దులూరి రంగారావు, ఆకుల జానకిబాబు, షేక్ యాసిన్ బాబా, గురుబాలు పాల్గొన్నారు.

పోలేరమ్మ పోతురాజు విగ్రహ ప్రతిష్ట

నూజెండ్ల: కొత్త జడ్డావారిపాలెంలో శ్రీ పోలేరమ్మ పోతురాజు విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ నెల 29వ తేదీ నుంచి ఆలయం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుపుతున్నట్లు కమిటీ పెద్దలు తెలిపారు. గ్రామస్తులు రూ.70 లక్షల విరాళాలతో గుడి నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రతిష్టా కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొని పొంగళ్ళు చేశారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు సతీమణి ఆదిలక్ష్మి, జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, పారా లక్ష్మయ్య తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. కమిటీ సభ్యులు అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

పోలీసుల క్యాండిల్ ర్యాలీ

నరసరావుపేటరూరల్:అమరవీరుల స్మారకోత్సవాలలో భాగంగా పోలీసులు శుక్రవారం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. అక్టోబర్ 21వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న అమరవీరుల స్మారకోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయం నుంచి ఏరియా ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఏఆర్ డీఎస్పీ జి.మహాత్మగాంధీరెడ్డి, అధికారులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, సమాజ శ్రేయస్సుకు అహర్నిశలు పోరాడి అమరులైన పోలీసుల త్యాగానికి జోహార్లు అర్పించారు. దేశ భద్రత, సమాజరక్షణ కోసం అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని తెలిపారు.

విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల తనిఖీలు



గుంటూరురూరల్: దాసరిపాలెం గ్రామంలో జిల్లా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. వడ్డే వెంకటరమణారెడ్డి అనే వ్యక్తికి చెందిన విజయశ్రీ బిల్డింగ్ మెటీరియల్ వాణిజ్య సముదాయంలో తనిఖీలు నిర్వహించారు. గృహ అవసరాల నిమిత్తం వినియోగించే 29 గ్యాస్ సిలిండర్లను చట్ట విరుద్ధంగా చిన్న చిన్న సిలిండర్స్‌లోకి రీఫిల్లింగ్ చేస్తున్నట్లు గుర్తించారు. షాప్‌లో ఉన్న 29 డొమెస్టిక్ సిలిండర్లు, ఒక మోటార్ స్వాధీనం చేసుకున్నారు. కేసును స్థానిక సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ వెంకట్రావుకి అప్పగించారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సీఐ కె.చంద్రశేఖర్, లక్ష్మీమాధవి, మండల సివిల్ సప్లయిస్ డిప్యూటీ తహసీల్దార్ వెంకటరావు పాల్గొన్నారు.

నేడు ఆరవ కోటి దీపోత్సవం

పిడుగురాళ్లరూరల్:కార్తిక మాసం సందర్భంగా బ్రాహ్మణపల్లి గ్రామంలోని శ్రీగంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆరవ కోటి దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బ్రహ్మశ్రీ యద్దనపూడి బ్రహ్మానందచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శనివారం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

స్టాంపు డ్యూటీ చెల్లించండి మహాప్రభో...

పంచాయతీరాజ్, స్థానిక సంస్థలకు విడుదల కాని స్టాంప్ డ్యూటీ నిధులు

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లో స్టాంప్ డ్యూటీ ఆదాయం రూ.18 కోట్లుగా అంచనా
- అర్ధ సంవత్సరానికి రూ.9 కోట్లు రావాల్సి ఉండగా జెడ్పీకి వచ్చింది రూ.41.18 లక్షలు మాత్రమే
- మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం శూన్యం
- గత బకాయిలు మరో రూ.35 కోట్లు కూడా ఇవ్వని కూటమి ప్రభుత్వం
- నిధులు అందక ఉమ్మడి జిల్లాలో ముందుకు సాగని అభివృద్ధి పనులు

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ కార్యాలయం

గుంటూరుఎడ్యుకేషన్: కూటమి ప్రభుత్వ పాలనలో స్థానికసంస్థలు ఆర్థికంగాకొట్టుమిట్టాడుతున్నాయి. పంచాయతీరాజ్, స్థానిక సంస్థలు ఆర్థికంగా బలోపేతం కావడంతోపాటు అభివృద్ధి పనులకు నిధుల కోసం ప్రభుత్వాలపై ఆధారపడాల్సిన పనిలేకుండా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో జరిగే భూములు, ఆస్తుల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ల నుంచి స్టాంప్ డ్యూటీ పేరుతో ఆదాయ వనరులను పొందే విధంగా పంచాయతీరాజ్ చట్టంలో పొందుపర్చారు.

ప్రభుత్వ దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి...

జిల్లాలో ఆస్తులకు సంబంధించి రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే స్టాంప్ డ్యూటీ జిల్లా పరిషత్‌కు జమ చేయాలి. అయితే తమకు ఇష్టం ఉన్నప్పుడు నిధులు విడుదల చేస్తామనే ధోరణిలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోంది. రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి స్థానిక సంస్థలైన జెడ్పీ, మండల పరిషత్, గ్రామ పంచాయతీలకు రావాల్సిన స్టాంప్ డ్యూటీ ఆదాయాన్ని తన గుప్పెట్లో ఉంచుకున్న ప్రభుత్వం దానిని ఇతర కార్యక్రమాలకు మళ్లిస్తోంది.

స్టాంప్ డ్యూటీలో 95 శాతం స్థానిక సంస్థలకే

రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో భూములు, ఆస్తుల క్రయ, విక్రయాల ద్వారా వచ్చే ఆదాయంలో 95 శాతం స్టాంప్ డ్యూటీ స్థానిక సంస్థలకే చెందుతుంది. ఈ విధంగా ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో జరిగే రిజిస్ట్రేషన్లలో స్టాంప్ డ్యూటీ ఆదాయంలో నూటికి రూ.95 స్థానిక సంస్థలకు బదలాయించాలి. ప్రతి రూ.100లో రిజిస్ట్రేషన్ శాఖ రూ.ఐదు మినహాయించుకుని, జెడ్పీకి రూ.19, మండల పరిషత్‌కు రూ.19, గ్రామ పంచాయతీకి రూ.57 బదలాయించాలని చట్టంలో స్పష్టంగా ఉంది. వాస్తవ పరిస్థితుల్లో ఇది ఎక్కడా అమలు కావడం లేదు. స్టాంప్ డ్యూటీ మొత్తం నేరుగా రెవెన్యూ శాఖ ద్వారా ఆర్థిక శాఖకు చేరుతోంది. సీఎఫ్‌ఎంఎస్ ద్వారా తిరిగి స్థానిక సంస్థలకు వాటా ప్రకారం ఇవ్వాల్సిన నిధులు వెనక్కు రావడం లేదు.

అర్ధ సంవత్సరానికి కేవలం రూ.41.18 లక్షలు

ఉమ్మడి జిల్లాలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి స్టాంప్ డ్యూటీ ద్వారా రూ.18 కోట్లు వస్తుందని బడ్జెట్ ప్రణాళికలో అంచనా వేశారు. ఈ విధంగా అర్ధ సంవత్సరానికి రూ.తొమ్మిది కోట్లు జమ కావాల్సి ఉండగా, ఇప్పటివరరూ రూ.41.18 లక్షలు మాత్రమే వచ్చాయి. దీంతోపాటు గత ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి స్టాంప్ డ్యూటీ ద్వారా రూ.35 కోట్లు బకాయిలు రావాల్సి ఉన్నాయి.

మంత్రి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం శూన్యం

స్టాంప్ డ్యూటీ కింద రావాల్సిన నిధులతో పాటు రూ.35 కోట్ల బకాయిలను కూడా విడుదల చేయాలని రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులకు పదే, పదే విజ్ఞప్తులు చేసినా ప్రయోజనం శూన్యం. బకాయిలు చెల్లించడంతో పాటు స్టాంప్ డ్యూటీ నిధులు ఎప్పటికప్పుడు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని జెడ్పీ నుంచి కోరుతున్నప్పటికీ ప్రభుత్వంలో చలనం లేదు. నిధులు అందక గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని జెడ్పీటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు

జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

గుంటూరువెస్ట్: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు చర్యలు చేపడదామని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల నియంత్రణపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని పాఠశాలలు, కళాశాలలలో ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేయాలని, ఒక నోడల్ అధికారిని నియమించాలని సూచించారు. ప్రజల్లో ముఖ్యంగా యువతలో పెద్దఎత్తున అవగాహన కల్పించి మత్తు, మాదక ద్రవ్యాల వలన ఆరోగ్యం పైనా, ఆర్థికంగాను పడే ప్రభావాలు తెలియజేయాలని తెలిపారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నిఘా పెంచుతున్నామన్నారు. 839 ఈగల్ క్లబ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ, డీఆర్వో షేఖ్ ఖాజావలి, అధికారులు పాల్గొన్నారు.

వరకట్న వేధింపులపై అవగాహన పెంచాలి

వరకట్న నిషేధ చట్టంపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో వరకట్న నిషేధ చట్టంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ యువతలో ఎక్కువ అవగాహన కల్పించాలని అన్నారు.

ఘనంగా ఏక్తా దివస్ ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్, ఎమ్మెల్యేలు

గుంటూరు వెస్ట్ : దేశ సమైక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని ప్రజలు ఎన్నటికీ మరువలేరని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కొనియాడారు. మైభారత్ (నెహ్రూ యువ కేంద్ర)ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ నుంచి నిర్వహించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ సమైక్య దినోత్సవం)లో భాగంగా ర్యాలీని మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ప్రభుత్వ మహిళా కళాశాల వరకు సాగింది. అనంతరం అక్కడ జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ దేశ చరిత్రలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరును సువర్ణ అక్షరాలతో లిఖించ వచ్చని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ కేవలం నాయకుడే కాదని, దేశ ఐక్యతకు చిహ్నం అన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, పశ్చిమ, తూర్పు శాసన సభ్యులు గళ్ళా మాధవి, మొహమ్మద్ నసీర్ అహ్మద్, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జీఎంసీ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ కిరణ్మయి దేవిరెడ్డి పాల్గొన్నారు.

అధికారులు విభజించి పాలిస్తున్నారు

- సమాచారం ఇవ్వరు...సమన్వయం చేయరు
- విలేకరుల సమావేశంలో పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గళ్లా మాధవి
- మొంథా తుఫాన్ సహాయ కార్యక్రమాలపై అసంతృప్తి
- సచివాలయాలలో సామాన్యుడికి పనులు కావడం లేదంటూ ఆరోపణలు వస్తున్నాయని వెల్లడి

సాక్షి, టాస్క్‌ఫోర్స్: గుంటూరు పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గళ్లా మాధవి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక పక్క పార్టీ అగ్ర నాయకులను పొగుడుతూనే ప్రభుత్వ అధికారుల వ్యవహార శైలిపై మండిపడ్డారు. పశ్చిమ నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాధవి మాట్లాడారు. ఆ వివరాలు...

- అధికారులు కనీస ప్రొటోకాల్ పాటించకపోగా విభజించు పాలించు సిద్ధాంతాన్ని అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.
- పశ్చిమ నియోజకవర్గంలో తనకు సమాచారం ఇవ్వకుండానే జీఎంసీ కమిషనర్ పులి శ్రీనివాసులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర కార్యక్రమాలు ఏర్పాటు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. అసలు ఈ కార్యక్రమం డిజైన్ చేసిన అధికారి ఎవరో తనకు తెలియాలన్నారు.
- అధికారులు అమాయకత్వంతోనో, అహంకారంతోనో ప్రజాప్రతినిధులను తప్పు దారి పట్టిస్తున్నారన్నారు. మేయర్‌కు మాకు మధ్య విభేదాలు ఉన్నట్లుగా అధికారులు చూపే ప్రయత్నం చేశారని ఆరోపించారు.
- ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు నెరవేరతాయన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఏర్పాటు చేసే ఫ్లెక్సీల్లో ప్రొటోకాల్ పాటించాలనే విషయం తెలియకుండానే అధికారులు విధులు నిర్వహిస్తున్నారా? అని నిలదీశారు.
- ముఖ్యమంత్రి, ప్రధాని ఫొటోలు ఎందుకు ఉండడంలేదో అర్థం కావడం లేదన్నారు.
- సచివాలయ వ్యవస్థపైన ఎమ్మెల్యే విమర్శలు గుప్పించారు. ఇప్పటికే సామాన్యుడికి వార్డు సచివాలయాల్లో పనులు కావడం లేదంటూ పెద్ద ఎత్తున ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే అసంతృప్తి పార్టీ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఇప్పటికే పలువురు టీడీపీ నేతలు ఆమెతో మాట్లాడినట్లు సమాచారం.

సీతారామయ్య సేవలు చరిత్రాత్మకం

విశ్రాంత డీజీపీ మాలకొండయ్య

సీతారామయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ డీజీపీలు మాల కొండయ్య, ద్వారకా తిరుమలరావు, కరస్పాండెంట్ విష్ణువర్ధన్

గుంటూరుఎడ్యుకేషన్: సమాజాభివృద్ధిలో పాటిబండ్ల సీతారామయ్య అందించిన సేవలు చరిత్రాత్మకమైనవని, పేదలకు విద్యను చేరువ చేయాలనే ఆశయంతో పాఠశాలలను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఉమ్మడి రాష్ట్ర విశ్రాంత డీజీపీ డాక్టర్ ఎం.మాలకొండయ్య అన్నారు. శుక్రవారం లక్ష్మీపురంలోని శ్రీ పాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ ఉన్నత పాఠశాలలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు పాటిబండ్ల సీతారామయ్య 143వ జయంత్యుత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాలకొండయ్య మాట్లాడుతూ సమాజంలోని ఉన్నత వర్గాలతోపాటు పేద, బడుగు, బలహీనవర్గాలకు విద్యను చేరువ చేయాలని సంకల్పించిన పాటిబండ్ల సీతారామయ్య ఆశయాలను నెరవేర్చుతూ ఏర్పాటు చేసిన సీతారామయ్య హైస్కూల్లో చదివిన విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, వైద్యులు, ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులతోపాటు పారిశ్రామికవేత్తలుగా ఎదిగారని అన్నారు.

సీటు సాధించడం కష్టతరంగా ఉండేది

మాజీ డీజీపీ, ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ అండ్ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు మాట్లాడుతూ తాను 1974లో ఇదే పాఠశాలలో 6వ తరగతిలో చేరి, టెన్త్ వరకు చదుకున్నానని చెప్పారు. విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారాన్ని, క్రమశిక్షణను అలవర్చిందన్నారు.

సీతారామయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

ప్రముఖ రచయిత, చారిత్రక పరిశోధకుడు ఆచార్య డాక్టర్ ముదిగొండ శివప్రసాద్ మాట్లాడుతూ పాటిబండ్ల సీతారామయ్య జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ ఏర్పాటు వెనుక సీతారామయ్య కృషి దాగి ఉందని, వర్సిటీకి అవసరమైన వందలాది ఎకరాల భూములను ఉచితంగా అందజేశారని చెప్పారు. పాఠశాల కమిటీ అధ్యక్షుడు దేవినేని మల్లికార్జునరావు, ఉపాధ్యక్షుడు డాక్టర్ సూర్యదేవర హనుమంతరావు, కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ మాట్లాడుతూ పాటిబండ్ల సీతారామయ్య ఆశయాలకు అనుగుణంగా స్థాపించిన పాఠశాల ద్వారా లాభాపేక్షకు తావు లేకుండా తక్కువ ఫీజులతో నిర్వహిస్తున్నామని, చదువుతున్న విద్యార్థులు ఇదే పాఠశాల వేడుకలకు ముఖ్య అతిథులుగా వచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వసంత నాగేశ్వరరావు, ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ మద్దినేని గోపాలకృష్ణ, స్వధర్మ సేవాసంస్థ అధ్యక్షుడు లంకా సూర్యనారాయణరావు, విశ్రాంత దేవదాయశాఖ కమిషనర్ నర్రా నరసింహారావు, ఆదర్శ రైతు కొండా వీరారెడ్డి, ప్రగతి కళాపరిషత్ వ్యవస్థాపకుడు చాపరాల సూర్యప్రకాష్, లైబ్రేరియన్ నలజాల సుభాషిణిని సత్కరించారు, పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ సంయుక్త కార్యదర్శి డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, కోశాధికారి చేకూరి రామకోటేశ్వర రావు, సభ్యులు మదమంచి రవీంద్ర, కొడాలి నాగమల్లేశ్వరరావు, బొల్లేపల్లి శ్రీనివాసరావు, గింజుపల్లి వరప్రసాద్ రావు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

వాట్సాప్ గ్రూప్‌ల అడ్మిన్లకు నోటీసులు ఇచ్చిన పోలీసులు

నగరంపాలెం(గుంటూరువెస్ట్):గుంటూరు జిల్లాలోని పది వాట్సాప్ గ్రూప్‌ల అడ్మిన్లకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. స్థానికంగా నివాసం ఉంటున్న అడ్మిన్లకు ఆయా పోలీస్‌స్టేషన్ల నుంచి మొబైల్ ద్వారా కబురు పంపించారు. గడిచిన రెండు రోజులుగా అడ్మిన్లను పోలీస్‌స్టేషన్లకు పిలిపించి నోటీసులు అందిస్తున్నారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలను నిలువరించేందుకు ఈ నోటీసులు జారీ చేస్తున్నారు. ఆయా వాట్సాప్ గ్రూపుల్లో పోలీస్ అధికారులు, సిబ్బందిని సభ్యులుగా చేర్చుకున్నారు. కథనాలు పోస్టుచేస్తూ బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో పోలీస్ శాఖ ఈ చర్యలకు ఉపక్రమించింది. తప్పుడు కథనాలు సృష్టించి, సోషల్ మీడియాలో పోస్ట్ చేసినా, వాటిని ఫార్వర్డ్ చేసినా అందుకు గ్రూపు అడ్మిన్లదే బాధ్యత అని హెచ్చరిస్తున్నారు. తొలిసారిగా 15 వాట్సాప్ గ్రూపులను గుర్తించగా, పది క్రైమ్ గ్రూ పుల అడ్మిన్లకు నోటీసులు జారీచేశారు. యూట్యూబ్ చానళ్ల పేరుతో పోలీసులను, వ్యాపా రులను బ్లాక్‌మెయిల్ చేస్తున్న సంఘటనలపై కూడా దృష్టి సారించారు.

విడుదల కాని బీఈడీ ఫలితాలు

- పీజీ విభాగం మాయాజాలం
- ఆందోళనలో విద్యార్థులు

ఏఎన్‌యూ(పెదకాకాని): పరీక్ష ఫీజు గడువు పూర్తయినా పునఃమూల్యాంకన ఫలితాలు విడుదల చేయకపోవడంతో ఏఎన్‌యూ బీఈడీ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీజీ విభాగం నిర్లక్ష్యపు కారణంగా జూలై నెలలో దరఖాస్తు చేసుకున్న బీఈడీ మూడో విడత (2023– 25 విద్యా సంవత్సరం) పునః మూల్యాంకన ఫలితాలు నేటి వరకు విడుదల కాలేదు. జూన్ నెలలో బీఈడీ మూడో సెమిస్టర్ ఫలితాలను విడుదల చేసి జూలైలో పునఃమూల్యాంకన దరఖాస్తులు తీసుకున్నారు. నిబంధనల ప్రకారం రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకున్న 40 రోజుల లోపు ఫలితాలు విడుదల చేయాలి. మూడున్నర నెలలు గడిచిన ఫలితాలు ఇవ్వలేదు. అక్టోబర్ నెల 30వ తేదీతో బీఈడీ పరీక్ష ఫీజు గడువు పూర్తయింది. దీనితో బీఈడీ విద్యార్థులు దిక్కుతోచక పూర్తి ఫీజు చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. జులై 8 నుంచి 11 వరకు నిర్వహించిన బీఈడీ ద్వితీయ సెమిస్టర్ పరీక్ష ఫలితాలను కూడా ఇప్పటి వరకూ విడుదల చేయలేదు. బీఈడీ మూడో సెమిస్టర్ పరీక్షలు నవంబర్ 18 నుంచి జరగనున్నాయి. పీజీ విభాగం అధికారుల పనితీరు విద్యార్థులకు శాపంగా మారింది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సకాలంలో పరీక్షా ఫలితాలు, రీవాల్యుయేషన్ ఫలితాలు విడుదల చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. జులై మొదటి వారంలో రీవాల్యుయేషన్ పెడితే నేటి వరకు బీఈడీ (2023–25) మూడో సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు వెల్లడించకపోవడం, జులై 8 నుంచి సెకండ్ సెమిస్టర్ ఫలితాలను మూడున్నర నెలలు అయినప్పటికీ ప్రకటించకపోవడం ఏఎన్‌యూలోనూ చర్చనీయాంశంగా మారింది.

సామూహిక అత్యాచారం కేసులో ఇద్దరికి జీవిత ఖైదు

నరసరావుపేటటౌన్: మహిళపై సామూహిక అత్యాచారానికి పాల్పడి హత మార్చినట్లు నేరం రుజువు కావడంతో నిందితులు ఇద్దరికి జీవితఖైదు విధిస్తూ 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎన్.సత్య శ్రీ శుక్రవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వివరాలు.. నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన ఓ మహిళ (45) భర్త చనిపోవడంతో గ్రామంలోని పీర్ల చావిడిలో ఒంటరిగా నివసిస్తుంది. ఆమె నివాస గది పక్కనే గణపవరంలోని ఓ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రం భద్రక్ జిల్లా ఫతేపూర్ మండలం లెంతర గ్రామానికి చెందిన మనోజ్ మాలిక్ నివసిస్తున్నాడు. మాలిక్‌కు గణపవరానికి చెందిన మద్దిబోయిన సాంబశివరావు అలియాస్ సాయి పరిచయమయ్యాడు. వీరు ఇరువురు కలిసి 2024 ఆగస్టు 8వ తేదీ రాత్రి ఆ మహిళ గృహంలోకి అక్రమంగా ప్రవేశించి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డారు. కాళ్లు, చేతులు కట్టేసి గొంతుకు చీరతో గట్టిగా లాగి హత మార్చారు. మృతురాలి కుమార్తె పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టుచేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో అక్రమ ప్రవేశం, లైంగిక దాడి, హత్య నేరాల కింద మూడు జీవిత ఖైదులు విధిస్తూ శిక్షను ఏకకాలంలో అనుభవించేలా తీర్పులో పేర్కొన్నారు.

వల్లకాడుకు వెళ్లలేక..

ప్రత్తిపాడు: వల్లకాడుకు వెళ్లలేక.. వెళ్లే దారి బురదమయం కావడంతో ఇదిగో ఇలా రోడ్డు పక్కనే దహన సంస్కారాలను నిర్వహించిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. మొంథా తుపాను ప్రభావంతో వంగిపురం పొలాలను వరద నీరు ముంచెత్తింది. పొలాలకు సమీపంలోనే ఉన్న శ్మశాన వాటికకు వెళ్లే దారి లేకపోవడంతో గ్రామంలో గురువారం మధ్యాహ్నం అనారోగ్యంతో మరణించిన ఓ వృద్ధురాలిని కుటుంబ సభ్యులు శుక్రవారం శ్మశాన వాటికకు చేరువ వరకు తీసుకువచ్చారు. కొద్ది దూరంలో ఉన్న శ్మశాన వాటికకు వెళ్లే దారి అంతా బురదగా ఉండటంతో వంగిపురం–తిమ్మాపురం వెళ్లే మట్టి రోడ్డు పక్కనే కట్టెలు పేర్చి అక్కడే చితికి నిప్పు అంటించి దహన సంస్కారాలను ముగించారు.

కార్తిక పౌర్ణమి నాడు పోతురాజుకు పడిగెం

కారెంపూడి: పల్నాటి వీరారాధన ఉత్సవాలకు నవంబరు ఐదో తేదీ రాత్రి శ్రీకారం చుట్టనున్నట్లు పల్నాటి వీరాచార పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీరుల గుడి ముఖ మండపంలో ఉన్న పోతురాజు శిలకు పడిగెం కట్టి ఉత్సవ ఏర్పాట్లు ప్రారంభిస్తారు. అంటే పోతురాజు శిలకు 101 నూలు పోగులు చుట్టి పోతురాజుకు ఆనకట్టు కట్టే కార్యక్రమాన్ని వీరుల గుడి నిధి పూజారులు నిర్వహిస్తారు. తర్వాత 19వ తేదీ నుంచి ఐదు రోజులపాటు పల్నాటి వీరారాధన ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. మొదటి రోజు రాచగావు, రెండవ రోజు రాయబారం, 21వ తేదీ మందపోరు, 22న కోడిపోరు, 23న కళ్లిపాడు నిర్వహణతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు.

వాణిజ్యం

నిమ్మకాయల ధరలు

గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్‌యార్డులో శుక్రవారం నిమ్మకాయల క్వింటా ధర

కనిష్ఠం : రూ. 1,100 గరిష్ఠం : రూ. 2,000

మోడల్‌ ధర రూ. 1,400

మిర్చి యార్డు సమాచారం

(శుక్రవారం ధరలు)

వచ్చిన బస్తాలు	29,634
అమ్మకాలు	32,256
నిల్వ	5,059

నాన్‌ ఏసీ కామన్‌ రకం క్వింటా (రూ.)

334	10,000–15,200
నంబరు-5	10,000–14,200
341	10,000–16,000

ఏసీ కామన్‌ రకం క్వింటా (రూ.)

334	10,500–15,000
నంబరు-5	10,000–14,400
341	10,000–16,000

నాన్‌ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000 – 15,000
బాడిగ-355	10,500 – 15,300
దేవనూరు డీలక్స్‌	10,000 – 14,700
ఆర్మూర్‌	10,000 – 12,500
తాలుకాయలు	5,500 – 7,600

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000–15,000
బాడిగ - 355	10,000–15,300
దేవనూరు డీలక్స్‌	10,500–14,500
తాలు	5,300 - 8,000

-కొరిటిపాడు (గుంటూరు)

దేశ సమైక్యతకు పటేల్‌ కృషి స్మరణీయం

నగరంపాలెం (గుంటూరు వెస్ట్‌): దేశ ఐక్యత, సమగ్రత, భద్రత కోసం సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ చేసిన కృషి మరువలేనిదని జిల్లా ఎస్పీ వకుల్‌ జిందాల్‌ అన్నారు. శుక్రవారం పటేల్‌ జయంతి సందర్భంగా నగరంపాలెంలోని పోలీస్‌ పరేడ్‌ మైదానంలో ఐక్యత దినోత్సవం నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి పోలీస్‌ గౌరవ వందనంతో నివాళులర్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఆకాశంలోకి పావురాలు, జాతీయ జెండా రంగుల బెలూన్లను ఎగరవేశారు. ఐక్యత పరుగును జెండా ఊపి ప్రారంభించారు. నగరంపాలెం, కన్నావారితోట, మూడు బొమ్మల కూడలి నుంచి పోలీస్‌ పరేడ్‌ మైదానం వరకు ఇది కొనసాగింది. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఐక్యంగా ఉంటే బలంగా ఉంటామనే సందేశాన్ని అందించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. దేశాన్ని సమగ్రంగా, బలంగా నిర్మించడంలో పటేల్‌ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా ఏఎస్పీ (ఏఆర్‌) హనుమంతు, డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి (మహిళా పీఎస్‌), బెల్లం శ్రీనివాస్‌ (ట్రాఫిక్‌), అబ్దుల్‌అజీజ్‌ (గుంటూరు తూర్పు), అరవింద్‌ (గుంటూరు పశ్చిమ), ఏడుకొండలరెడ్డి (ఏఆర్‌), సీఐలు, ఆర్‌ఐలు, పోలీస్‌ అధికార, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐక్యత పరుగును జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్‌ జిందాల్‌

ప్రతిజ్ఞ చేస్తున్న డీఆర్‌ఎం సుథేష్ట సేన్‌, అధికారులు

డీఆర్‌ఎం కార్యాలయంలో ఐక్యత దినోత్సవం

లక్ష్మీపురం: దేశ ఐక్యతకు సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ అద్భుత నాయకత్వం ఎంతో ఉపయోగపడిందని గుంటూరు రైల్వే డివిజన్‌ డీఆర్‌ ఎం సుథేష్ట సేన్‌ పేర్కొన్నారు. పట్టాభిపురంలోని కార్యాలయంలో శుక్రవారం ఐక్యత దినోత్సవం నిర్వహించారు. ముందుగా డివిజన్‌ అధికారులు, సిబ్బందితో కలిసి డీఆర్‌ఎం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలతో ఐక్యత స్ఫూర్తి మరింత బలపడుతుందని అన్నారు. అనంతరం డీఆర్‌ఎం కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం రమేష్‌ కుమార్‌, డివిజనల్‌ డీపీఓ షహబాజ్‌ హనూర్‌ తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో నాగరాజు ఆదర్శం

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్‌): కస్టమ్స్‌, సెంట్రల్‌ ఎక్సైజ్‌, జీఎస్టీ విభాగాల్లో ఐఆర్‌ఎస్‌ అధికారి ఎం.నాగరాజు అందించిన సేవలు ఆదర్శనీయమని సెంట్రల్‌ జీఎస్టీ కమిషనర్‌ సుజిత్‌ మల్లిక్‌ పేర్కొన్నారు. శుక్రవారం పలకలూరు రోడ్‌లోని గుంటూరు క్లబ్‌లో ఏర్పాటు చేసిన నాగరాజు ఉద్యోగ విరమణ సభలో ఆయన ప్రసంగించారు. రిటైర్డ్‌ జీఎస్టీ చీఫ్‌ కమిషనర్‌ సి.పి.రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుజిత్‌ మల్లిక్‌ మాట్లాడుతూ నాగరాజు శాఖాపరంగా ఎన్నో ప్రభుత్వ అవార్డులు, రివార్డులు పొంది శాఖకు గర్వకారణంగా నిలిచారన్నారు. ఉద్యోగ సంఘం నేతగా ఉద్యోగుల సంక్షేమానికి మెరుగైన సేవలు అందించారని ప్రశంసించారు. రిటైర్డ్‌ చీఫ్‌ కమిషనర్‌ సి.పి.రావు మాట్లాడుతూ విధి నిర్వహణలో దక్షత, సమర్థత, విశ్వసనీయత కలిగిన అధికారి నాగరాజు అని ప్రశంసించారు. నాగరాజుని మాజీ ఎమ్మెల్సీ పాందుల రవీంద్ర బాబు, గెజిటెడ్‌ అధికారుల సంఘం నాయకులు గాదె శ్రీనివాస రెడ్డి, పలువురు అధికారులు సత్కరించారు.

నాగరాజును సత్కరిస్తున్న సెంట్రల్‌ జీఎస్టీ కమిషనర్‌ సుజిత్‌ మల్లిక్‌

కేఎల్‌యూ డైరెక్టర్‌కు శ్రేష్ఠ అవార్డు

తాడేపల్లి రూరల్‌: వడ్డేశ్వరంలోని కేఎల్‌ విశ్వవిద్యాలయం సాక్‌ డైరెక్టర్‌ పి.సాయి విజయ్‌కు శ్రేష్ఠ భారతీయ అవార్డు లభించినట్లు వర్సిటీ వీసీ డాక్టర్‌ పార్థసారథి వర్మ శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చండీగఢ్‌ (గ్రూప్‌ ఆఫ్‌ కాలేజెస్‌ (సీజీసీ యూనివర్సిటీ), మొహాలీ, పెంటోరెక్స్‌ గ్లోబల్‌ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన వెంచర్‌ వార్డు కార్యక్రమంలో ఈ అవార్డును తమ విశ్వవిద్యాలయ విద్యార్థి కార్యకలాప కేంద్రం (సాక్‌) డైరెక్టర్‌ పి.సాయి విజయ్‌ అందుకున్నారని తెలిపారు. ఈ అవార్డు అవిష్కరణ, విద్య, నాయకత్వం, సామాజిక ప్రభావం రంగాల్లో విశేష కృషి చేసిన వ్యక్తులను గుర్తిస్తూ ప్రదానం చేస్తారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సాయి విజయ్‌కు వర్సిటీ ప్రతినిధులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

వ్యక్తి అవయవాలు దానం

పాండు రంగారావు

తాడేపల్లి రూరల్‌: తాడేపల్లి పట్టణ పరిధిలోని మణిపాల్‌ హాస్పిటల్‌లో బ్రెయిన్‌ డెడ్‌ అయిన ఓ వ్యక్తి అవయవాలను కుటుంబసభ్యులు దానం చేశారు. హాస్పిటల్‌ డైరెక్టర్‌ రామాంజనేయ రెడ్డి దీనికి సంబంధించి శుక్ర (ఫైల్‌) వారం మాట్లాడుతూ బ్రెయిన్‌ డెడ్‌ అయిన గుడివాడకు చెందిన పాండురంగారావుకు సంబంధించిన అవయవాలను తండ్రి విజయకుమార్‌, భార్య యోగిప్రియ అంగీకారంతో దానం చేయగా... కాలేయం, కిడ్నీ హాస్పిటల్‌లోని వారికి అమర్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మరో కిడ్నీని విజయవాడ కామినేని హాస్పిటల్‌, కళ్లను ప్రసాద్‌ ఐ హాస్పిటల్‌కు తరలించినట్లు తెలిపారు.

మైనారిటీస్‌ ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ ఈడీగా ఫైజుద్దీన్‌

లక్ష్మీపురం (గుంటూరు వెస్ట్‌): ఆంధ్రప్రదేశ్‌ స్టేట్‌ మైనారిటీస్‌ ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ లిమిటెడ్‌ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌గా షేక్‌ ఫైజుద్దీన్‌ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌ ఎ.తమీమ్‌ అన్సారియాను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లా ప్రజా పరిషత్‌ కార్యాలయంలో పరిపాలన అధికారిగా డిప్యూటేషన్‌పై ఇప్పటి వరకు ఆయన పనిచేశారు.

పరిష్కారాలు అన్వేషించడం విద్యార్థులకు ముఖ్యం

తాడేపల్లి రూరల్‌: సేవాభావం, సహనం, త్యాగనిరతితోపాటు సవాళ్లకు భయపడకుండా ఉండడం, సమస్యలకు నైపుణ్యంతో పరిష్కారాలను అన్వేషించడం విద్యార్థులకు ముఖ్యమని పేర్కొన్నారు. టుబాకో బోర్డు ఎగ్జిక్యూటివ్‌ డైరెక్టర్‌ విశ్వశ్రీ స్పష్టం చేశారు. శుక్రవారం తాడేపల్లి రూరల్‌ పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్‌ విశ్వవిద్యాలయంలో సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ జయంతిని పురస్కరించుకుని ఐక్యత దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా విశ్వశ్రీ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎదురయ్యే ప్రతి సంఘటనను ఒక పాఠంగా తీసుకుని ఫలితం కన్నా లక్ష్యంపై దృష్టి సారిస్తే విజయం సాధ్యమవుతుందన్నారు. అనంతరం విద్యార్థులు స్టడీస్‌ టూర్స్‌, వర్తమాన సమాజ సమస్యలు, మోటివేషన్‌ స్పీచ్‌ వంటి వాటిపై వారు రాసిన వ్యాసాలతో కూడిన డిపార్ట్‌మెంట్‌ ఆఫ్‌ ఆర్ట్స్‌ నిర్వహిస్తున్న అంతర్జాల మాసపత్రిక 'ప్రజ్ఞ'ను ప్రారంభించారు. యూనివర్సిటీ బీపీ విభాగాధిపతి డాక్టర్‌ కె.అనిల్‌ కుమార్‌ మాట్లాడుతూ దేశంలో అత్యున్నత సర్వీస్‌ అయిన సివిల్‌ సర్వీసెస్‌ సాధించాలనే తపన, లక్ష్యం ఉన్న విద్యార్థుల కోసం బీపీ (ఐఏఎస్‌) కోర్సు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విశ్వవిద్యాలయ విద్యార్థి విభాగ ఇన్‌చార్జి డీన్‌ డాక్టర్‌ కెఆర్‌ఎస్‌ ప్రసాద్‌ మాట్లాడుతూ స్వదేశీ సంస్థానాలను భారతదేశంలో ఐక్యం చేసి అఖండ భారతాన్ని ఆవిష్కరించడంలో సర్దార్‌ వల్లభాయ్‌ పటేల్‌ పాత్ర మరువలేనిదన్నారు. అనంతరం రాష్ట్రీయ ఏక్తా దివస్‌ ప్రమాణాన్ని చేయించారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ డాక్టర్‌ పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్‌ ఏవీఎస్‌ ప్రసాద్‌, డాక్టర్‌ ఎన్‌ వెంకట్రామ్‌, డాక్టర్‌ రాజశేఖరరావు, రిజిస్ట్రార్‌ డాక్టర్‌ సుబ్బారావు, ఎంహెచ్‌ఎస్‌ అంతర్జాతీయ సంబంధాల డీన్‌ డాక్టర్‌ కిషోర్‌బాబు, సీఎస్‌టీసీ అధిపతి శ్రీనివాసరావు, ప్రోగ్రాం కన్వీనర్‌ మునీష్‌, స్వాతి, డాక్టర్‌ రాజీవ్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

టుబాకో బోర్డు ఈడీ విశ్వశ్రీని సత్కరిస్తున్న వర్సిటీ డీన్‌ డాక్టర్‌ కెఆర్‌ఎస్‌ ప్రసాద్‌ తదితరులు

ఇరువురు నాయకులకు వైఎస్సార్‌సీపీలో రాష్ట్ర పదవులు

నరసరావుపేట: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి ఆదేశాల మేరకు మాచర్లకు చెందిన కొమ్మిరెడ్డి గురవారెడ్డి (నల్ల గురవారెడ్డి)ని రాష్ట్ర రైతు విభాగ ప్రధాన కార్యదర్శిగా, సత్తెనపల్లికి చెందిన భవనం రవీంద్రరెడ్డిని రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శిగా నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

FLAT FOR SALE

■ గుంటూరు JKC కాలేజీ రోడ్‌ Orein Hotel దగ్గర Saravu అపార్ట్‌మెంట్‌ నందు 2nd ఫ్లోర్‌లో 2BHK Flat 1050 Sft. అమ్మకమునకు కలదు. పడమర ఫేసింగ్‌. సంప్ర: 91609 28861

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్‌ ధర ప్రకారం కొనబడును. (స్పాట్‌ క్యాష్‌) ఫోన్‌ : 81422 92071

WANTED

■ గుంటూరు జిల్లా "వన్‌ లైఫ్‌ - వన్‌ కార్డ్‌" హెల్త్‌ కార్డు కంపెనీలో 1.డేటా ఎంట్రీ, టెలీకాలింగ్‌, 2.హెల్త్‌ కార్డ్‌ ప్రమోషన్‌ కొరకు (కనోపిటెంట్‌/Canopy Tent), 3.సేల్స్‌ ఎగ్జిక్యూటివ్స్‌, 4.ప్రొక్యూర్మెంట్‌ మేనేజర్లు, 5.బ్రాంచ్‌ మేనేజర్‌గా పనిచేయుట కొరకు (స్త్రీలు/ పురుషులు) ఉద్యోగులు కావలెను. అర్హత : 10th/ ఇంటర్‌ / డిగ్రీ. సంప్రదించగలరు : 9030150481, 9989785427

■ రేపల్లె - నజ్జావారిపాలెం భారత్‌ పెట్రోల్‌ బంకులో పనిచేయుటకు 50 సంవత్సరాల వయస్సు వారు కావలెను. మంచి జీతం + వసతి + పని నేర్పించబడును. 9246164672

■ చిల్డ్రన్‌ కేర్‌ టేకర్స్‌ (Home) జీతం: 18వేలు, ఇంటి గార్డెన్‌ వర్క్‌, ఇంటి వంట జీతం: 18వేలు, వార్డెన్‌ అర్హత: డిగ్రీ, పి.జి జీతం 18వేలు. సంప్ర:: 9885466598

■ గుంటూరులో గల ప్రముఖ బార్‌ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు సప్లయర్స్‌ కావలెను. రూమ్‌ + భోజనం ఫ్రీ. సంప్ర:: 7075338338

■ తెనాలి దగ్గర, దుగ్గిరాలలో ప్రముఖ కాఫీ పరిశ్రమకు ASO (Ex. Service Man & Civil), సెక్యూరిటీ గార్డ్స్‌ కావలెను. ✆ 80961 61777, 70939 24466.

■ గుంటూరు ప్రముఖ సంస్థలో పని చేయుటకు అనుభవమున్న కంప్యూటర్‌ ఆపరేటర్‌ కావలెను. అర్హత: డిగ్రీ, కంప్యూటర్‌, M.S Office. 9121181888, 9010042973

■ గుంటూరు ప్రముఖ హోటల్‌ నందు పని చేయుటకు రూమ్‌ బాయ్స్‌, హౌస్‌ కీపింగ్‌ వర్కర్స్‌ కావలెను. సంప్రదించండి. 8247814976, 9010042973

■ కొత్తగా ప్రారంభించిన బార్‌ & రెస్టారెంట్‌ నందు పనిచేయుటకు వెయిటర్స్‌ కావలెను. మంచి జీతం రూమ్‌+ భోజనం ఫ్రీ. గుంటూరు. సంప్ర: 8885557213

సాక్షి క్లాసిఫైడ్స్‌
గుంటూరు ప్యాక్‌ రూ. 475/- మాత్రమే (4 లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ఈ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167663
7075167541

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పోలీసు అమరవీరుల సేవలు ఎనలేనివి

నగరంపాలెం (గుంటూరు వెస్ట్‌): దేశం కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరులను స్మరించుకోవడం అందరి కర్తవ్యమని జిల్లా ఏఎస్పీ (ఏఆర్‌) హనుమంతు అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్‌ జిందాల్‌ ఆదేశాల మేరకు పోలీస్‌ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి జిల్లా పోలీస్‌ కార్యాలయం నుంచి నగరంపాలెం ఎస్‌బీఐ బ్యాంక్‌ ఎదురున్న పోలీస్‌ అమరవీరుల స్థూపం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఏఎస్పీ మాట్లాడుతూ ఈ వారోత్సవాలు పోలీస్‌ శాఖ అంకితభావం, నిబద్ధత, త్యాగాలకు నిదర్శనమని అన్నారు. అమరవీరులు చూపిన ధైర్యం, త్యాగం, సేవలు అందరికీ ప్రేరణగా నిలుస్తాయన్నారు. ఇవి భవిష్యత్‌ తరాలకు ఆదర్శమని అన్నారు. కార్యక్రమంలో డీఎస్పీలు బెల్లం శ్రీనివాస్‌ (ట్రాఫిక్‌), అబ్దుల్‌ అజీజ్‌ (గుంటూరు తూర్పు), అరవింద్‌ (గుంటూరు పశ్చిమ), సీఐలు అలహరి శ్రీనివాస్‌ (ఎస్‌బీ), వీరయ్యచౌదరి (కొత్తపేట పీఎస్‌) సత్యనారాయణ (నగరంపాలెం పీఎస్‌), అశోక్‌ (ట్రాఫిక్‌ తూర్పు), సింగయ్య (ట్రాఫిక్‌ పశ్చిమ), ఆర్‌ఐలు శ్రీహరిరెడ్డి, సురేష్‌, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీలో పోలీస్‌ అధికారులు, సిబ్బంది

పంట పొలాల్లోని నీటిని బయటకు పంపాలి

జిల్లా కలెక్టర్‌ ఎ. తమీమ్‌ అన్సారియా

గుంటూరు వెస్ట్‌: మొంథా తుపాను కారణంగా పంట పొలాల్లో నిలిచిన నీటిని బయటకు పంపాలని జలవనరుల శాఖ ఇంజినీరింగ్‌ అధికారులను జిల్లా కలెక్టర్‌ ఎ.తమీమ్‌ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన అధికారుల సమావేశంలో కలెక్టర్‌ మాట్లాడుతూ పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. అందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి సమస్య భవిష్యత్తులో ఉత్పన్నం కాకుండా శాశ్వత పరిష్కారం కోసం తగిన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. జలవనరుల శాఖ వ్యవసాయ శాఖ సమన్వయంతో పనిచేసి పక్కాగా సమగ్ర ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. జల వనరుల శాఖ ఎస్‌ఈ వెంకట రత్నం మాట్లాడుతూ పెదనందిపాడు వద్ద నల్లమడ వాగుకు పరుచూరు, ఆలేరు వాగుల నుంచి నీరు చేరి 42,335 క్యూసెక్కుల నీరు ప్రవహించిందని చెప్పారు. అందుకే ఆయా ప్రాంతాల్లోని పంట పొలాల్లో బాగా నీరు చేరిందన్నారు. కొమ్మూరు కాలువకు కూడా గండి పడిందన్నారు. కృష్ణా పశ్చిమ డెల్టా కింద 3,746 హెక్టార్లలో పంట నీట మునిగిందన్నారు. ఇందులో కాకుమాను మండలంలో 1,326, పెదకాకాని మండలంలో 460, పెదనందిపాడులో 363, మంగళగిరిలో 265 , తాడేపల్లిలో 92, ప్రత్తిపాడులో 70, చేబ్రోలులో 7 హెక్టార్లు ఉన్నాయన్నారు. సమావేశంలో డీఆర్వో షేఖ్‌ ఖాజా వలి, నీటి వినియోగదారుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌

ఏఎన్‌యూ దూరవిద్య డిగ్రీ పరీక్ష ఫలితాలు విడుదల

ఏఎన్‌యూ (పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య కేంద్రం పరిధిలో ఈ ఏడాది జూలై, ఆగస్టు మాసాలలో జరిగిన డిగ్రీ సప్లమెంటరీ సంవత్సరాంతపు పరీక్షల ఫలితాలను శుక్రవారం దూరవిద్య కేంద్రం డైరెక్టర్‌ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు, పరీక్షల విభాగ కోఆర్డినేటర్‌ ఆచార్య డి. రామచంద్రన్‌లు ప్రకటించారు. ఈ నెల 12వ తేదీలోగా రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ప్రతి పేపర్‌కు రూ.770 చొప్పున ఫీజు చెల్లించాలని వెల్లడించారు. పూర్తి వివరాలను వర్సిటీ వెబ్‌సైట్‌ నుంచి పొందవచ్చన్నారు.

కెనరా బ్యాంక్‌ Canara Bank
ఎ ఆర్‌ ఎమ్‌ బ్రాంచ్‌, సర్కిల్‌ ఆఫీస్‌, డి.నెం.54-15-4బి, క్రింది అంతస్తు, లక్ష్మీ అవెన్యూ, శ్రీనివాస నగర్‌ బ్యాంక్‌ కాలనీ, రింగ్‌ రోడ్డు, విజయవాడ - 520008, ఆంధ్రప్రదేశ్‌. ఫోన్‌ : 8331011695. ఇ-మెయిల్‌ : armvij@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్స్‌, 2002 లోని 8(6) నిబంధనలతో చదువుకుని సెక్యూరిటైజేషన్‌ & రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ అసెట్స్‌ అండ్‌ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ యాక్ట్‌, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

ఇ-వేలం తేది & సమయం: తేది.20.11.2025, ఉ॥ 8.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు (అమ్మకం ముగిసే వరకు ప్రతి 5 నిముషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో) ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది : 20.11.2025, మ॥ 12.00 గం॥ల లోపు రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును మెస్సర్స్‌ పిఎస్‌బి అలియన్స్‌ ప్రైవేట్‌ లిమిటెడ్‌ (baanknet) పోర్టల్‌ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్‌ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములకు ధరావత్తును RTGS/ NEFT ద్వారా తేది: 20.11.2025, మ॥ 12.00 గం.లలోగా పొందుపరచి జమ చేయాలి.

ఋణగ్రహీత / హామీదారులు & బ్రాంచ్‌ వివరములు (అన్ని ఖాతాలు ఎ.ఆర్‌.ఎమ్‌ బ్రాంచ్‌, విజయవాడకు బదిలీ చేయడమైనవి)	ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.లలో)	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
ఎఆర్‌ఎమ్‌ బ్రాంచ్‌, విజయవాడ మెస్సర్స్‌ రవీంద్ర కాటన్‌ ట్రేడర్స్‌, ప్రాతినిధ్యం వహిస్తున్న వారు : 1. ప్రొప్రయిటర్‌ : మానం రవీంద్ర నాథ్‌, 2. హామీదారు : మానం శివ కుమారి, భర్త : రవీంద్ర నాథ్‌, 3. హామీదారు : మానం రవీంద్రనాథ్‌ మరియు సునీత (ఎమ్‌. హైమావతి గారి లీగల్‌ వారసులు). 4. హామీదారు: ఆలపాటి ధనుంజయ [illegible] బకాయి మొత్తం : రూ.13,67,03,801.81 పై + వడ్డీ + ఇతర ఖర్చులు	ఆస్తి నెం.1: గుంటూరు జిల్లా, [illegible] ఎ.2.00 సెంట్ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి. హద్దులు: డీడ్‌ ప్రకారం.	రూ. 131.00 లక్షలు	రూ. 13.10 లక్షలు
	ఆస్తి నెం.2 ఐటమ్‌-1: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్‌ డిస్ట్రిక్ట్‌, [illegible] ఐటమ్‌-2: [illegible] హద్దులు: డీడ్‌ ప్రకారం.	రూ. 150.00 లక్షలు	రూ. 15.00 లక్షలు

ఆస్తి తనిఖీ తేది & సమయం : తేది.18.11.2025, ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్‌ వెబ్‌సైట్‌ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్‌ చేయండి లేదా కెనరా బ్యాంక్‌, ఎ.ఆర్‌.ఎం బ్రాంచ్‌, విజయవాడ అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్‌ :8331011695.

బ్యాంకుకు తెలిసిన / తెలియని బకాయిలు / ట్యాక్సులు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదార్‌ భరించాలి మరియు తుది బిడ్‌ మొత్తంతో పాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ.1,00,000/- గుణింపులో పెంచవలెను. 'ఆన్‌లైన్‌' వేలం ముగిసే లోపు అత్యధిక బిడ్‌ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్‌ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి : మెస్సర్స్‌ పిఎస్‌బి అలియన్స్‌ (baanknet), వెబ్‌పోర్టల్‌ : "https://baanknet.com/eauction-psb" , హెల్ప్‌ డెస్క్‌ : 7046612345/6354910172/8291220220/ 9892219848/8160205051, ఇ-మెయిల్‌ : support.baanknet@psballiance.com

తేది : 28-10-2025, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్‌

SBI స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా
స్ట్రెస్డ్‌ అసెట్స్‌ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫిసి మేడమీద, సూర్యప్రకాష్‌ స్క్వేర్‌, గురునానక్‌ నగర్‌ రోడ్డు, ఎన్‌.టి.ఆర్‌.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్‌. ఫోన్‌ :0866-2546922
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్‌ మేనేజర్‌), మొబైల్‌ నెం. : 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 9291232223

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్స్‌ 2002 యొక్క రూల్‌ 8(6)కు రూల్‌ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్‌ & రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ ఎస్సెట్స్‌ & ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్‌ క్రెడిటార్‌ స్టేట్‌బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా (సెక్యూర్డ్‌ క్రెడిటార్‌) వారికి ఋణగ్రహీతలు: శ్రీ అరి వెంకట సురేష్‌, తండ్రి : సాంబశివరావు, డోర్‌ నెం.3-188, పల్లపాడు, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా - 522017. వేరొక చిరునామా: శ్రీ అరి వెంకట సురేష్‌, తండ్రి: సాంబశివరావు, ఫ్లాట్‌ నెం.403, వి.ఎస్‌. గ్రాండ్‌, చౌడేశ్వరి గుడి ప్రక్కన, తక్కెళ్ళపాడు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు - 522509. శ్రీమతి అరి లలిత దేవి, భర్త : వెంకట సురేష్‌, డోర్‌ నెం.3-188, పల్లపాడు, వట్టిచెరుకూరు మండలం, గుంటూరు జిల్లా - 522017. వేరొక చిరునామా: శ్రీమతి అరి లలిత దేవి, భర్త : వెంకట సురేష్‌, ఫ్లాట్‌ నెం.403, వి.ఎస్‌. గ్రాండ్‌, చౌడేశ్వరి గుడి ప్రక్కన, తక్కెళ్ళపాడు గ్రామం, పెదకాకాని మండలం, గుంటూరు - 522509. వారు డిమాండ్‌ నోటీసు తేది. 30-09-2024 ప్రకారం తేది.30-09-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 22,57,620/- (అక్షరాల ఇరవై రెండు లక్షల యాభై ఏడు వేల ఆరు వందల ఇరవై రూపాయలు మాత్రమే) + తేది.31.09.2024 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్‌ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్‌ క్రెడిటార్‌ అయిన స్టేట్‌బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్‌ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్‌ లేకుండా" పద్ధతిపై తేది:04-12-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు
(రిజిస్టర్డు సేల్‌ డీడ్‌ డాక్యుమెంట్‌ నెం.293/2020, తేది.03.02.2020 ప్రకారం): షెడ్యూలు-ఎ: గుంటూరు జిల్లా, పెదకాకాని సబ్‌ డిస్ట్రిక్ట్‌, తక్కెళ్ళపాడు గ్రామ పంచాయితీ ఏరియా, తక్కెళ్ళపాడు గ్రామ డి.నెం. 141/ఏ లోని 980 చ॥గ॥ల స్థల విస్తీర్ణంలో 846 చ॥గ॥ల స్థలం, దీనిలో 21.14 చ॥గ॥ల స్థలం రోడ్డు కొరకు వదిలి పెట్టిన తరువాత మిగిలిన ఆస్తి విస్తీర్ణం 824.86 చ॥గ॥ల స్థలం మరియు అందు నిర్మించిన "వి.ఎస్‌.గ్రాండ్‌" అను పేరు గల అపార్ట్‌మెంట్‌కు హద్దులు: తూర్పు : మోపర్తి సత్యతేజ గారి ఆస్తి - 81'6", దక్షిణం : మోపర్తి వెంకటేశ్వర్లు గారి ఆస్తి - 87'3", పడమర : మోపర్తి బ్రహ్మయ్య గారి ఆస్తి - 90'0", ఉత్తరం : సర్కార్‌ డొంక (60 అ॥ల వెడల్పు రోడ్డు) - 85'8",
ఈ హద్దులలోని విస్తీర్ణం 824.86 చ॥గ॥లు లేదా 689.66 చ॥మీ॥ల స్థలం, దీనిలో 41.243 చ॥గ॥లు లేదా 34.48 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థలంతో గల "వి.ఎస్‌. గ్రాండ్‌" అపార్ట్‌మెంట్‌ మూడవ అంతస్తు నందు గల ఒక ఫ్లాట్‌ నెం.403నకు హద్దులు: తూర్పు : గ్రౌండ్‌ లోని ఓపెన్‌ ఏరియా, దక్షిణం : గ్రౌండ్‌ లోని ఓపెన్‌ ఏరియా మరియు కామన్‌ లిఫ్ట్‌, పడమర : కామన్‌ కారిడార్‌, ఉత్తరం : గ్రౌండ్‌ లోని ఓపెన్‌ ఏరియా.
ఈ హద్దులలోని ఏరియా 1000 చ॥అ॥లు (కామన్‌ ఏరియా మరియు కార్‌ పార్కింగ్‌ ఏరియాతో సహా) మరియు అన్నీ కామన్‌ మరియు ఈజిమెంట్‌ హక్కులతో గల ఉమ్మడి హక్కులు మరియు సదుపాయాలు మొ॥నవి మరియు స్టిల్ట్‌ ఫ్లోర్‌ నందు ఒక కార్‌ పార్కింగ్‌ సదుపాయంతో కలదు.

రిజర్వు ధర : రూ. 22,12,000/- ధరావత్తు : రూ. 2,21,200/- బిడ్‌ పెంపుదల : రూ. 10,000/-
ఇ-వేలం తేదీ : 04-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:01-11-2025 నుండి 03-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్‌ క్రెడిటార్స్‌ అయిన స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా యొక్క వెబ్‌ సైట్‌ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్‌ చేయండి. రిజిస్ట్రేషన్‌, ఇఎండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్‌ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్‌ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్‌ ఫ్రీ ఫోన్‌ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్‌ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్‌ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్‌ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్‌ ఇ.ఎమ్‌.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్‌ ఇ.ఎమ్‌.డి మొత్తం PSB Alliance బ్యాంక్‌ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్‌"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్‌ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్‌ ఇ.ఎమ్‌.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

తేది: 31-10-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా

SBI స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా
స్ట్రెస్డ్‌ అసెట్స్‌ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫిసి మేడమీద, సూర్యప్రకాష్‌ స్క్వేర్‌, గురునానక్‌ నగర్‌ రోడ్డు, ఎన్‌.టి.ఆర్‌.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్‌. ఫోన్‌ :0866-2546922
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్‌ మేనేజర్‌), మొబైల్‌ నెం. : 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 9291232223

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ (ఎన్‌ఫోర్స్‌మెంట్‌) రూల్స్‌ 2002 యొక్క రూల్‌ 8(6)కు రూల్‌ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్‌ & రీకన్‌స్ట్రక్షన్‌ ఆఫ్‌ ఫైనాన్షియల్‌ ఎస్సెట్స్‌ & ఎన్‌ఫోర్స్‌మెంట్‌ ఆఫ్‌ సెక్యూరిటీ ఇంటరెస్ట్‌ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్‌ క్రెడిటార్‌ స్టేట్‌బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా (సెక్యూర్డ్‌ క్రెడిటార్‌) వారికి ఋణగ్రహీతలు: 1. శ్రీమతి బలిజేపల్లి మల్లేశ్వరి, భర్త : బలిజేపల్లి మధుబాబు, ఫ్లాట్‌ నెం.501, సుశీల ఆర్కేడ్స్‌, మల్లికార్జునపురం కాలనీ, ఇన్నర్‌ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034. వేరొక చిరునామా: డోర్‌ నెం.11-356, పాండురంగ నగర్‌, 4వ లైన్‌, గోరంట్ల, గుంటూరు - 522034. 2. శ్రీ బలిజేపల్లి మధుబాబు, తండ్రి: సత్యనారాయణ (సత్యం), ఫ్లాట్‌ నెం.501, సుశీల ఆర్కేడ్స్‌, మల్లికార్జునపురం కాలనీ, ఇన్నర్‌ రింగ్‌రోడ్డు, గోరంట్ల, గుంటూరు - 522034. వేరొక చిరునామా: డోర్‌ నెం.11-356, పాండురంగ నగర్‌, 4వ లైన్‌, గోరంట్ల, గుంటూరు - 522034 వారు డిమాండ్‌ నోటీసు తేది. 29-01-2025 ప్రకారం తేది. 29-01-2025 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 32,46,198/- (అక్షరాల ముప్పై రెండు లక్షల నలభై ఆరు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది. 30.01.2025 నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్‌ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్‌ క్రెడిటార్‌ అయిన స్టేట్‌బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్‌ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రికోర్స్‌ లేకుండా" పద్ధతిపై" తేది:04-12-2025న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు
శ్రీ బలిజేపల్లి మధుబాబు, తండ్రి : సత్యనారాయణ మరియు శ్రీమతి బలిజేపల్లి మల్లేశ్వరి, భర్త: బలిజేపల్లి మధుబాబు గార్లకు చెందిన ఆస్తి: షెడ్యూల్‌-ఎ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్‌ డిస్ట్రిక్ట్‌, గోరంట్ల గ్రామ పంచాయితీ ఏరియా, ప్రస్తుతం గుంటూరు మున్సిపల్‌ కార్పొరేషన్‌ ఏరియా పరిధి, టౌన్‌ సర్వే కాని గోరంట్ల డి.నెం. 107, 108(పి), 109, 111, 115(పి), 116(పి), 118(పి), 122(పి), 123(పి), 124(పి), 125, 126(పి), 128(పి), 129, 131, 133/3, 134(పి), 135(పి), 138/2, 149(పి) & 159(పి) లోని ఎ.123.63 సెంట్ల భూమి శ్రీ మల్లికార్జునపురం కాలనీ అను పేరుతో ఇంటి ప్లాట్లుగా విభజించబడినది మరియు సదరు లేఅవుట్‌ V.G.T.UDA ద్వారా ఆమోదం పొంది ఎల్‌.పి.నెం.50/89, తేది.09.05.1989గా కలదు. దీనిలో ప్లాట్‌ నెం.547లోని 427.77 చ॥గ॥లు విస్తీర్ణంతో గల స్థలం అందు గల "సుశీల ఆర్కేడ్స్‌" అపార్ట్‌మెంట్‌. (నమూన డోర్‌ నెం.10-175/1) హద్దులు: తూర్పు: ప్లాట్‌ నెం.548కు చెందిన స్థలం - 70'0", దక్షిణం : ప్లాట్‌ నెం.552కు చెందిన స్థలం - 55'0", పడమర : ప్లాట్‌ నెం.546కు చెందిన స్థలం - 70'0", ఉత్తరం : 60 అ॥ల వెడల్పు రోడ్డు - 55'0".
ఈ హద్దులలోని విస్తీర్ణం 427.77 చ॥గ॥లు లేదా 357.66 చ॥మీ॥ల స్థలం, దీనిలో
షెడ్యూల్‌-బి: పైన తెలిపిన 'ఎ' షెడ్యూలు మొత్తంలో 42.777 చ॥గ॥లు లేదా 35.765 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "సుశీల ఆర్కేడ్స్‌" నాల్గవ అంతస్తు నందు 1218 చ॥అ॥లు ప్లింత్‌ ఏరియా (కామన్‌ మరియు పార్కింగ్‌ ఏరియాతో సహా), అన్నీ కామన్‌ మరియు ఈజిమెంట్‌ హక్కులతో కూడిన ఉమ్మడి హక్కులు మరియు సదుపాయాలు మొ॥ వాటితో, కామన్‌ పార్కింగ్‌, పైన తెలిపిన వాటా స్థలమునకు కేటాయించబడిన స్టిల్ట్‌ ఫ్లోర్‌ నందు ఒక కార్‌ పార్కింగ్‌తో గల ఒక ఫ్లాట్‌ నెం.501. హద్దులు: తూర్పు: ఓపెన్‌ టు స్కై, దక్షిణం: ఉమ్మడి మెట్లు, లిఫ్ట్‌ మరియు ఉమ్మడి వరండా, పడమర: ఓపెన్‌ టు స్కై, ఉత్తరం: ఓపెన్‌ టు స్కై. (రిజిస్టర్డు సేల్‌ డీడ్‌ డాక్యుమెంట్‌ నెం.822/2021, తేది.12.02.2021 ప్రకారం)

రిజర్వు ధర : రూ.32,88,000/- ధరావత్తు : రూ.3,28,800/- బిడ్‌ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 04-12-2025, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:01-11-2025 నుండి 03-12-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్‌ క్రెడిటార్స్‌ అయిన స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా యొక్క వెబ్‌ సైట్‌ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్‌ చేయండి. రిజిస్ట్రేషన్‌, ఇఎండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్‌ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్‌ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్‌ ఫ్రీ ఫోన్‌ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్‌ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్‌ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్‌ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్‌ ఇ.ఎమ్‌.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్‌ ఇ.ఎమ్‌.డి మొత్తం PSB Alliance బ్యాంక్‌ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్‌"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్‌ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్‌ ఇ.ఎమ్‌.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్‌ 194-1A యొక్క ప్రొవిజన్స్‌ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 31-10-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా

క్లుప్తంగా

అధికారులు అందుబాటులో ఉండాలి

తాడికొండ: అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని తాడికొండ ఎంపీపీ తాళ్ళ భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో సాధారణ పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను తెలియజేయగా సాదాసీదాగా సమావేశం కొనసాగించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మెహర్ కుమార్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మేడికొండూరు ఉపాధ్యాయునికి పురస్కారం

మేడికొండూరు : మేడికొండూరు ఉర్దూ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ అబ్దుల్ హనీఫ్‌కు ఉర్దూ భాషాభివృద్ధికి, విద్యాబోధనకు ఆయన చేసిన విశేష కృషిని గుర్తిస్తూ భౌమీ ఉర్దూ శిక్ష కర్మచారీ సంఘ్ మరియు గాలిబ్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ అవార్డును అందుకున్నారు.

పాఠశాలలో తనిఖీ

దుగ్గిరాల: దుగ్గిరాల మండలం మోరంపూడి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలను ఎంపీడీఓ శ్రీనివాసరావు శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలపై ఆరా తీశారు. గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ పనులు జరుగుతున్న తీరును ఆయన పరిశీలించారు.

నేడు వీఐటీ ఏపీ 5వ స్నాతకోత్సవం

తాడికొండ: వీఐటీ ఏపీ విశ్వవిద్యాలయం 5వ స్నాతకోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు ఒక ప్రకటనలో ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. ఉదయం 09.15 గంటలకు ప్రారంభం కానున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వీ రమణ, గౌరవ అతిథిగా బెంగళూరుకు చెందిన శ్యాంసంగ్ ఎలక్ట్రానిక్స్ సీనియర్ డైరెక్టర్ రాజీవ్ వర్మలు హాజరు కానున్నారని ఒక ప్రకటనలో తెలిపారు.

పంట నష్టం పరిశీలన

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పంట పొలాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు జొన్న శివశంకరరావు రైతు సంఘం నాయకులతో కలసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను ఆదుకోవాలని కోరారు. నాయకులు బొప్పన గోపాలరావు, పలపాటి సుబ్బారావు, మొక్కపాటి అశోక్, వెంకటరావు, పమిడిశెట్టి రాజా, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యవసాయ కూలి మృతి

మరిపూడి రమేష్ (ఫైల్)

తాడికొండ: పాముకాటుతో వ్యవసాయ కూలి మృతి చెందిన ఘటన తాడికొండ మండలం బండారుపల్లి గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మరిపూడి రమేష్(42) తోటి కూలీలతో కలిసి శుక్రవారం పొలంలో పనులు చేస్తుండగా ఎడమ కాలుపై పాముకాటు వేసింది. గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడి భార్య రమణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె. వాసు తెలిపారు.

గ్యాస్ సిలిండర్ లీక్.. తప్పిన ప్రమాదం

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగిన ఘటన శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. సేకరించిన వివరాల మేరకు .. మంగళగిరి పట్టణ పరిధిలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఉన్న ఓ టిఫిన్ సెంటర్‌లో గ్యాస్ లీక్ అయి మంటలు చెలరేగాయి. సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకుని, ఎలాంటి ప్రాణనష్టం లేకుండా చూశారు. గ్యాస్ సిలెండర్ వాచర్ సరిగా లేనందువల్ల మంటలు వ్యాప్తి చెంది ఉంటాయని సమాచారం.

పేదలకు వైద్య విద్యను దూరం చేసేందుకు కుట్ర

‘కోటి సంతకాల సేకరణ’లో వైఎస్సార్‌సీపీ తాడికొండ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు

మేడికొండూరు (తాడికొండ): పేదలకు వైద్య విద్యను దూరం చేసే కుట్రతోనే మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ కుట్రకు కూటమి ప్రభుత్వం తెరలేపిందని వైఎస్సార్‌సీపీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు) అన్నారు. శుక్రవారం తాడికొండ మండలం నిడుముక్కల, మోతడక గ్రామాలలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇంటింటికీ తిరిగి ప్రజలతో మాట్లాడి సంతకాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడికి వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో నాడు సీఎంగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారని చెప్పారు. అవి అందుబాటులోకి వస్తే సీట్లు సంపాదించి పేదలు వైద్యులుగా ఎదగడంతోపాటు పేదలందరికీ నాణ్యమైన వైద్యం అందుతుందనే అక్కసుతోనే వాటిని నిర్వీర్యం చేసేందుకు కూటమి పాలకులు యత్నిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తాడికొండ మండల పార్టీ అధ్యక్షుడు వంగా పోలారెడ్డి, సర్పంచ్ మాదాసు రత్నకుమారి, ఎంపీటీసీ బోడపాటి సుశీల వలపర్ల కల్పన, గ్రామ పార్టీ అధ్యక్షుడు బందెల సుమన్, వివిధ విభాగాల నాయకులు బాకి వెంకటస్వామి, దాసరి రాజు, నల్లిబోయిన శ్రీనివాసరావు, గుంటి రఘువరన్, చుండు వెంకటరెడ్డి, బోడపాటి ధర్మరాజు, బొంతా శ్రీకాంత్, సలీమ్, లోకేష్ రెడ్డి, దార్ల ఏసుబాబు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిడుముక్కల గ్రామంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వనమా బాల వజ్రబాబు

మంగళగిరి టౌన్: పెదవడ్లపూడిలో కోటి సంతకాల సేకరణలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉద్యమంలా కోటి సంతకాల సేకరణ

మంగళగిరి టౌన్: ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు మంగళగిరి మండలంలో కోటి సంతకాల సేకరణ ఉద్యమంలా కొనసాగుతోంది. ఇందులో భాగంగా మంగళగిరి మండల పరిధిలోని పెదవడ్లపూడి గ్రామంలో నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, మండల అధ్యక్షుడు నాలి వెంకటకృష్ణ సూచనలతో స్థానిక పార్టీ నాయకులు గురువారం రాత్రి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెదవడ్లపూడి, కొత్తపాలెం ప్రాంతాల్లోని జెండా చెట్టు నుంచి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయడం వలన నష్టాలను వివరించారు.

తాడేపల్లి రూరల్: 22వ వార్డులో సంతకాలు సేకరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

విద్యార్థుల నుంచి వృద్ధుల వరకు స్వచ్ఛందంగా వచ్చి సంతకాలు చేసి ప్రభుత్వ నిర్ణయంపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని మెడికల్ కళాశాలలను ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తోందని, దీనిని అడ్డుకుందామన్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పేదలకు ఉచిత వైద్యం, పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అందించాలనే లక్ష్యంగా మెడికల్ కళాశాలలను మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టిందని గుర్తుచేశారు. కళాశాలల నిర్వహణను పీపీపీ విధానం పేరుతో ప్రైవేటు వారికి అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. అన్ని వర్గాల ప్రజలతో కలసి ఈ దుశ్చర్యను అడ్డుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మంగళగిరి మండల ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ నాయక్, పార్టీ నాయకులు ఈపూరి ఆదాం, సుభాకర్, భూక్యా శాలిని, దార్ల లావణ్య, అగస్టీన్, దుర్గా నాయక్, గోపిరెడ్డి, సద్దాం హుస్సేన్, షేక్ బాజీ, భరత్, శేషు, సాంబశివరావు, బాలు, బాబుల్లా, శివ, షేర్‌ఖాన్, సతీష్, నాగుల్ మీరావలి, కల్యాణ్, రాహుల్, సన్ని, సుదర్శన్, విజయ్, సుధీర్, ధన, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

అపూర్వ స్పందన....

కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి మంగళగిరి మండల పరిధిలోని గ్రామాల్లో అపూర్వ స్పందన లభిస్తోందని పలువురు నాయకులు పేర్కొన్నారు. చినకాకాని గ్రామంలోని పలు ప్రాంతాల్లో సంతకాల సేకరణ నిర్వహించారు. నేతలు మాట్లాడుతూ వైద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు మల్లవరపు కాంతారావు, నాయకులు గుత్తికొండ రామకృష్ణారెడ్డి, నూతక్కి జోష్, రామనాథ, హేమకుమార్, గోపాలకృష్ణ, చిన్న, ప్రసాద్, మాధవి, రమేష్, చిన్నోడు, కాటంరాజు, రామ్మోహన్ తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

తాడేపల్లి పరిధిలో...

తాడేపల్లి రూరల్: పట్టణ పరిధిలో 22వ వార్డు అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరెడ్డి , 23 వార్డు అధ్యక్షుడు రాగిపిండి భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పాల్గొన్న రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి చిన్నబోతుల దుర్గారావు మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దూరదృష్టితో పేద, మధ్య తరగతికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉచిత వైద్యాన్ని, వైద్య విద్యను అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టి 5 పూర్తి చేశారన్నారు. మరో మూడు కాలేజీలు నిర్మాణ దశలో ఉన్నాయని చెప్పారు. అలాంటి కాలేజీలను ప్రైవేటీకరణ చేయడానికి కూటమి ప్రభుత్వం జీవో తీసుకొచ్చిందని, దానికి వ్యతిరేకంగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భారీగా పాల్గొని సంతకాలు చేస్తున్నారని ఆయన తెలిపారు.

22వ వార్డు నుంచి జెక్కి సుబ్బయ్య, షేక్ అహ్మద్, సయ్యద్ సలాం, సుబ్బారెడ్డి, పోతినేని శ్రీను, చిన్న వెంకటేశ్వర్లు, తిరుపతయ్య, 23వ వార్డు నుంచి నాగేంద్ర, అక్కిన శ్రవణ్ కుమార్, రాజవరపు గోవర్ధన్, గొల్ల రామయ్య, కొండ రామకృష్ణ, పుల్లగొర్ల తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, బోగాని హరికృష్ణ, వేల్పుల నాగేశ్వరరావు, కొప్పుల తిరుము, వై. శ్రీనివాసరెడ్డి, సానుకొమ్ము శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంఠంరాజుకొండూరు గ్రామంలో...

దుగ్గిరాల: ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుంచి కంఠంరాజు కొండూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. గ్రామ వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు బుజ్జి ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామంలోని ప్రజల నుంచి సంతకాలు సేరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైంది కాదని తెలిపారు. రాష్ట్ర గవర్నర్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లేందుకు సంతకాల సేకరణ చేపట్టినట్లు వివరించారు. పార్టీ అధినేత మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సంతకాలు సేకరిస్తున్నామని తెలిపారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం వైఖరి మార్చుకోవాలని ప్రజలు కోరుతున్నట్లు తెలిపారు.

సీఆర్డీఏ ‘గ్రీవెన్స్ డే’కి 12 ఫిర్యాదులు

తాడికొండ: సీఆర్డీఏ గ్రీవెన్స్ డేకి మొత్తం 12 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. రాజధానిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం తుళ్లూరులోని కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. పలువురు రైతులు, రైతుకూలీలు తమ అర్జీలను నోడల్ అధికారిణి జయశ్రీకి అందజేశారు. అర్జీలను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తామని ఆమె తెలియజేశారు. వివిధ విభాగాల అధికారులు పలు ఫిర్యాదులకు అక్కడికక్కడే పరిష్కారం చూపగా .. మిగిలినవి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆమె సూచించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆమె కోరారు. గ్రీవెన్స్ డేలో మొత్తం 12 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

గౌరవనీయ డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ న్యాయస్థానంలో విశాఖపట్నం వద్ద ఒరిజినల్ అప్లికేషన్ నం. 812/2025

దిగువ వారి మధ్య :
సెంట్ బ్యాంక్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు దాని మేనేజర్, హైస్కూల్ రోడ్, పటమట, విజయవాడ, NTR జిల్లా ...అప్లికెంట్
మరియు
శ్రీ అత్తిపట్ల కృష్ణ తండ్రి జగన్నాధరావు, నివాసం : ఫ్లాట్ నం. 205, లక్ష్మీపురం, AT అగ్రహారం, గుంటూరు-522002. మరియు మరొకరు ...ప్రతివాదులు

కోరబడిన పరిహారాలు ఎందుకు మంజూరు చేయరాదో కారణం తెలుపుట కొరకు పత్రికా ప్రచురణ ద్వారా సమన్సు
1. శ్రీ అత్తిపట్ల కృష్ణ తండ్రి జగన్నాధరావు నివాసం: ఫ్లాట్ నం. 205, లక్ష్మీపురం, AT అగ్రహారం, గుంటూరు-522002
2. శ్రీమతి అత్తిపట్ల మాధవి భర్త కృష్ణ నివాసం: ఫ్లాట్ నం. 205, లక్ష్మీపురం, AT అగ్రహారం, గుంటూరు-522002

1. రికవరీ ఆఫ్ డెట్స్ డ్యూ టు బ్యాంక్స్ అండ్ ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ యాక్ట్, 1993లోని సెక్షన్ 19 క్రింద మీకు వ్యతిరేకంగా ప్రస్తుత మరియు భవిష్యత్ వడ్డీ మరియు ఇతర పరిహారాలతో కలిపి రుణ మొత్తం రాబట్టుకొనుట కొరకు అప్లికెంట్ దరఖాస్తును దాఖలు చేసారు. క్లెయిమ్ కు సమాధానం ఇచ్చుటకు 13-11-2025న ఉ.10.30 గం.కు లేదా ట్రిబ్యునల్ సౌలభ్యం మేరకు ఆ తరువాత వెంటనే అట్టి సమయానికి ఈ ట్రిబ్యునల్ సమక్షంలో హాజరు కావలసిందిగా మరియు వ్రాతపూర్వక స్టేట్‌మెంట్ దాఖలు చేయవలసిందిగా మీకు ఇందుమూలంగా సమన్సు ఇవ్వడమైనది.
2. అప్లికేషన్ యొక్క కాపీ దీనితో జతచేయబడినది. అనుబంధం కాపీలు కూడా జతచేయబడినవి. ట్రిబ్యునల్ సమక్షంలో మీరు హాజరైనపుడు అనుబంధం సేకరించవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది.
3. మీరు ఏవైనా డాక్యుమెంట్లు దాఖలు చేయాలని ఉద్దేశిస్తున్నట్లయితే వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌తో పాటు జాబితాతో వాటిని దాఖలు చేయవలెను.
4. ట్రిబ్యునల్ సమక్షంలో స్వయంగా లేదా తగువిధంగా సూచించబడిన ప్లీడర్ / అడ్వకేట్ ద్వారా హాజరై నపుడు మీరు మీ నమోదిత చిరునామా మరియు మెమో ఆఫ్ అప్పియరెన్స్ దాఖలు చేయాలి.
5. ఇందులో పైన తెలిపిన తేదీన మీరు హాజరగుట లో విఫలమైనచో మీ పరోక్షంలో ప్రొసీడింగ్స్ విచారించబడతాయి మరియు నిర్ణయించబడతాయని గమనించగలరు.

29 అక్టోబర్ 2025న విశాఖపట్నం వద్ద ఈ ట్రిబ్యునల్ సీలుతో స్వయంగా నాచే ఇవ్వబడినది.
సమన్సు జారీ చేయుటకు అధికారంగల అధికారి సంతకం
రిజిస్ట్రార్,
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

ఆలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

తాడేపల్లి రూరల్ : కుంచనపల్లిలో శ్రీగంగ, శ్రీ అన్నపూర్ణాదేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వార్ల ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన మహోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి నారా లోకేష్ విచ్చేశారు. ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న లోకేష్

పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

తాడికొండ: తుళ్ళూరు మండలం పెదపరిమి, వడ్డమాను గ్రామాలలో శుక్రవారం లాం వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు అధిక వర్షాల వలన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ పత్తి పంటలో వర్షపు నీటిని తొలగించడంతో పాటు తగిన మందులు పిచికారీ చేయాలన్నారు.

సంక్షిప్తం

■ మురుగునీటిని తొలగించాలని వినతి

మంగళగిరి టౌన్: మంగళగిరి మండల పరిధిలోని ఎర్రబాలెంలో స్పెన్సర్, శర్మ డాబా ఎదురుగా ఉన్న ఇళ్ల మధ్యలో నిల్వ ఉన్న మురుగునీటిని తొలగించాలని ఆ ప్రాంత ప్రజలు శుక్రవారం కమిషనర్ అలీమ్‌బాషాకు వినతి పత్రాన్ని సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో అందజేశారు.

■ ఆర్యవైశ్యులు శక్తిగా ఎదగాలి

మంగళగిరి టౌన్: ఆర్యవైశ్యులు ఒక శక్తిగా ఎదగాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ అంతర్జాతీయ అధ్యక్షుడు టంగుటూరి రామకృష్ణ అన్నారు. మంగళగిరి నగర పరిధిలోని యర్రబాలెం డీబీఎన్ కల్యాణమండపంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ ప్రమాణ స్వీకార విజయోత్సవాలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. నేడు అన్ని రంగాల్లో ఆర్యవైశ్యుల పాత్ర కీలకంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

■ సరుకులు అందజేత

తాడేపల్లి రూరల్: తుపాను బాధితులకు తాడేపల్లి పట్టణ పరిధిలోని రామకృష్ణ మిషన్ హైస్కూల్‌లో తాడేపల్లి తహశీల్దార్ సీతారామయ్య, కూటమి నాయకులతో కలసి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 271 సాధారణ కుటుంబాలకు, 250 మత్స్యకార కుటుంబాలకు సరుకులు అందజేశామని తెలిపారు.

■ భూ సేకరణ బాధితులతో సమావేశం

మేడికొండూరు: నడికుడి – గుంటూరు రైల్వే నూతన లైను భూ సేకరణలో నివాసాలు కోల్పోతున్న బాధితుల సమావేశం శుక్రవారం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగింది. ఒక్క సిరిపురం గ్రామంలోనే నూతన రైల్వే మార్గం వేసేందుకు స్థానికంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలలో 30 మంది బాధితులు ఉన్నారని కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బొట్ల రామకృష్ణ తెలిపారు. నిబంధనలు పాటించకుండానే గ్రామాలలో భూ సేకరణకు సిద్ధం కావడాన్ని ఆయన తప్పుపట్టారు.

వైఎస్సార్‌సీపీ మంగళగిరి టౌన్ వార్డు కమిటీల నియామకం

మంగళగిరి టౌన్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి టౌన్ వార్డు కమిటీలలో వివిధ హోదాలకు నాయకులను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసింది.



మంగళగిరి టౌన్ 1 వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటుగా కోదాడ శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీలుగా షేక్ బాజీ, షేక్ బాబు, గుండపు శంకర్, గాలి దేవసహాయం , సెక్రటరీలుగా రోక శ్రీను, మందుల జేమ్స్, అందె సుజాత, కారుముట్ల శ్రీనివాసరావులు నియమితులయ్యారు.

2వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – వెంకట సుబ్బారావు, జనరల్ సెక్రటరీలు – సాయి, దామర్ల షారోన్ కుమార్, పసుపులేటి దుర్గా ప్రసాద్, మస్తాన్ వలి, సెక్రటరీలు – దండే రవి, మస్తాన్, తోట సాయి.

3వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – వల్లంశెట్టి గురుప్రసాద్, జనరల్ సెక్రటరీలు – గోపి, దుర్గారావు, బాలకృష్ణ, వెంకట నరసింహారావు, సెక్రటరీలు – పవన్‌కల్యాణ్, వెంకటేష్, ప్రసాద్.

4వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – సురేష్ యాదవ్, జనరల్ సెక్రటరీలు – శోభన్‌బాబు, ప్రసాద్ రెడ్డి, వెంకటేష్, మాధవి, సెక్రటరీలు – జోష్, చింతాల రామకృష్ణ, సాయిరాఘవ, శేషు.

5వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – మన్నూరి లక్ష్మణ్, జనరల్ సెక్రటరీలు – వెంకటేశ్వరరావు, సాంబయ్య, ఏడుకొండలు, రాజు, సెక్రటరీలు – అజయ్, అక్కేశ్వరరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు.

6వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – దామర్ల సుధాకర్, జనరల్ సెక్రటరీలు – శ్రీనివాసులు, కుమార్, శ్రీను, పవన్‌కుమార్, సెక్రటరీలు – సందీప్, వాసు కుమార్, ఆంజనేయులు, శ్యామ్‌బాబు.

7వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – సునీల, జనరల్ సెక్రటరీలు – గౌస్ బాషా, రమేష్‌బాబు, ప్రేమ్ కుమార్, శ్రీను, సెక్రటరీలు – సత్యం, సి. శ్రీను, భార్గవ్, శివరామకృష్ణ.

8వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – గుంటి వెంకట పూర్ణచంద్రరావు, జనరల్ సెక్రటరీలు – కొండా విజయ్, గంగాధరరావు, భాగ్యరాజు, వెంకట కృష్ణారావు, సెక్రటరీలు – త్రిమూర్తులు, జ్ఞానేశ్వరరావు, పవన్‌కుమార్, మురళి.

9వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – కృష్ణ, జనరల్ సెక్రటరీలు – సుబ్రహ్మణ్యం, ఉద్దంటి కృష్ణ, గణేష్, ఆది, సెక్రటరీలు – తులసి నవీన్, బిట్ర జగన్, సూరిబాబు, మనోహర్.

10వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – శివభాస్కర్, జనరల్ సెక్రటరీలు – టి. శ్రీనివాసరావు, బి. శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, సెక్రటరీలు – నాగమల్లేశ్వరి, శంకర్, హరి, దావూద్ బేగ్.

11వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – జంజనం హనుమంతరావు, జనరల్ సెక్రటరీలు – వంశీ, శోభన్, దుర్గారావు, మధుశేషు, సెక్రటరీలు – శ్రీనివాసరావు, రాకేష్, సత్యవతి.

12వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు – రాచకొండ వెంకటేశ్వరరావు, జనరల్ సెక్రటరీలు – మొహమ్మద్ షఫీ, నాగేశ్వరరావు, నరేంద్రకుమార్, శ్రీను, సెక్రటరీలు వాసు, శ్రీనివాస్, ఈశ్వరి, సాయికుమార్.

13వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు షేక్ హజరత్ అలి, జనరల్ సెక్రటరీలు షేక్ కరిముల్లా, షేక్ అన్వర్, షబ్బార్, పఠాన్ అమీరా, సెక్రటరీలు మునాఫ్ ఖాన్, ఖాజా అలి, సుభాని,సంధాని.

15వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు నందిగం వసంతరావు, జనరల్ సెక్రటరీలు పెద్దరాజు, చక్రి, సందీప్, దీప్తి, సెక్రటరీలు మయం, మహేష్, రాబర్ట్, శామ్యేలు

16వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు నాగమల్లేశ్వరరావు, జనరల్ సెక్రటరీలు పూర్ణచంద్రరావు, గోవర్ధనరావు, జయరామ్, తులసి, సెక్రటరీలు వీరాంజేయులు, బుచ్చిరామయ్య, దీపాల ఫణి, కోటేశ్వరరావు

17వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు వేణుకుమార్, జనరల్ సెక్రటరీలు షేక్ రావూఫ్, మల్లిఖార్జునరావు, చిత్రం కుమార్, వీర రాఘవులు, సెక్రటరీలు కోటయ్య, ఎం. శ్రీనివాసరావు, కె. శ్రీనివాసరావు, దుర్గారావు.

18వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు మురుగుడు సాంబశివరావు, జనరల్ సెక్రటరీలు తులసి కుమార్, గోలి శ్రీనివాసరావు, చంద్రశేఖర్, హనుమంతు, సెక్రటరీలు జగ్గారావు, శ్యామ్, సత్యనారాయణ, వెంకట రమణ

19 వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు పి. ప్రసాద్, జనరల్ సెక్రటరీలు మల్లేశ్వరరావు, వెంకటేశ్వరరావు, షేక్ బాషా, వెంకటరత్నం, సెక్రటరీలు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, రాంబాబు, పావని

20వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీలు నాగేశ్వరరావు, త్రిమూర్తులు, బాలాజీ, నాగేంద్రబాబు, సెక్రటరీలు అరుణ్‌కుమార్, మహేష్, వేణు, కోటేశ్వరరావు.

21వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు బియ్యం శ్రీను, జనరల్ సెక్రటరీలు రామాంజనేయులు, కోటేశ్వరరావు, చాన్ బాషా, రాజేష్, సెక్రటరీలు నందం శ్రీను, వాసు, ప్రభాకర్, అహమ్మద్ అలి.

22వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు షేక్ బాబు, జనరల్ సెక్రటరీలు మునుస్వామి, క్రాంతికుమార్, అరవింద్, వితేష్, సెక్రటరీలు సునీత, సురేష్, అనీష్ కుమార్, గోపి.

23వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు దేశమాల ప్రభాకరరావు, జనరల్ సెక్రటరీలు కూరపాటి ఇసాక్, రవి, కొండవీటి దావీదు, యాట్ల బాబు, సెక్రటరీలు మల్లేశ్వరరావు, జగదీష్, మాతంగి నాగరాజు, షేక్ నాగులు.

24వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు బాల మురళి, జనరల్ సెక్రటరీలు సాయిరామ్, కృష్ణారెడ్డి, సారధి, పార్వతి, మస్తాన్, సెక్రటరీలు స్రవంతి, రఘు, జగన్, నాగపూర్ణ.

25వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు గుంటి లవీన్, జనరల్ సెక్రటరీలు కొల్లి కోటి, రాజమణికంఠ, రత్నాకర్, భిక్షారావు, సెక్రటరీలు నరసింహారావు, దుర్గారావు, శ్రీనివాసరావు, వీరాంజనేయులు.

26వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు పఠాన్ బాజీ, జనరల్ సెక్రటరీలు నాగుల్ మీరా, సాయి సందీప్, మస్తాన్ వలి, తాజుద్దీన్, సెక్రటరీలు మస్తాన్, ఇబ్రహీం, నాగుల్ మీరా, బషీద్.

27వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు అవ్వారు శ్రీనివాసరావు, జనరల్ సెక్రటరీలు రవిచంద్ర, జానీ, జోగేశ్వరరావు, వెంకటరావు, సెక్రటరీలు సరళ, రవి, లక్ష్మయ్య, జె. శ్రీనివాసరావు.

28వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు కురగంటి ఆదాము, జనరల్ సెక్రటరీలు వి. శ్రీనివాసరావు, విజయకుమారి, షేక్ అమీద్, టి. జయపాల్, సెక్రటరీలు దివ్య, నహేమియా, సతీష్, సైదులు.

29వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు షేక్ అక్బర్ అలీ, జనరల్ సెక్రటరీలు షేక్ ఆదామ్ షఫీ, ఖాదర్ వలి, ముంతాజ్ బేగం, ఆసిఫ్ అహమ్మద్, సెక్రటరీలు నజియా, ఇర్షాద్, బాజీ, ఖాజా.

30వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు కుర్రా శ్రీను, జనరల్ సెక్రటరీలు రామేశ్వరరావు, వాసు, నరసింహారావు, దుర్గారావు, సెక్రటరీలు చిన్న మస్తాన్, నాగరాజు, నాని, వెంకయ్య.

31వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు పగిడి లక్ష్మణ్ కుమార్, జనరల్ సెక్రటరీలు అప్పారావు, సద్గుణ, నక్షత్ర, బషీర్, సెక్రటరీలు నవీన్, జోసఫ్, జిలాని, ఏసు మరియమ్మ.

32వ వార్డు పార్టీ కమిటీ: ప్రెసిడెంటు కర్రి జయపాల్, జనరల్ సెక్రటరీలు కె. రవికుమార్, షరీఫ్, బషీర్, ఎస్. రవి కుమార్, సెక్రటరీలు రత్నకుమార్, ఉమ, ప్రవీణ్, విజయ్.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
SME బ్రాంచ్-63655, గ్రౌండ్ ఫ్లోర్, ... తెనాలి, గుంటూరు జిల్లా-522201
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు
NPA: LB-MSME-CC A/c No: 41258004369
(II) ... తేది.28.10.2025 నాటికి మొత్తం రూ.1,33,70,096/- ...
(III) డిమాండ్ నోటీసు తేది: 28.10.2025 NPA తేది: 27.10.2025
తేది: 28.10.2025, ప్రదేశం: తెనాలి సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

క్లుప్తంగా...

నకిలీ మద్యం అన్నందుకు 27 మందిపై అక్రమ కేసులు

కర్నూలు (టౌన్): కర్నూలులోని చిన్నటేకూరు వద్ద నకిలీ మద్యం వల్లే ఘోర బస్సు ప్రమాదం జరిగిందని సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన 27 మందిపై కర్నూలు తాలూకా పోలీసు స్టేషన్‌లో శుక్రవారం అక్రమ కేసులు నమోదు చేశారు. కర్నూలు మండలం బి.తాండ్రపాడు ఎస్సీ కాలనీకి చెందిన పేరుపోగు వేనుములయ్య ఫిర్యాదు మేరకు సోషల్ మీడియా, ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్ట్రాగామ్, యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన వారిపై 352, 353 (1)(బి) 196 (1) 61 (2) బీఎన్ఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తేజోమూర్తి తెలిపారు.

బస్సు ప్రమాద బాధితుడికి కలెక్టర్ పరామర్శ

సాక్షి ఎఫెక్ట్..

కర్నూలు (హాస్పిటల్): కర్నూలు నగర శివారులోని చిన్నటేకూరు వద్ద గత శుక్రవారం తెల్లవారు జామున జరిగిన బస్సు ప్రమాదంలో తీవ్ర అస్వస్థతకు గురై ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు గుణసాయిని శుక్రవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి పరామర్శించారు. ''ప్రమాదం నాటి హడావుడి... తర్వాత ఏదీ?'' అనే శీర్షికతో 'సాక్షి'లో గుణసాయి ఇబ్బందుల గురించి కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఉదయం ఆస్పత్రికి వెళ్లి ఆర్ఐ సీయూలో చికిత్స పొందుతున్న గుణసాయిని పరామర్శించారు. అతని ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఓఎంసీలో సర్వే ప్రారంభం

వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

డి హీరేహాళ్(రాయదుర్గం): అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండల పరిధిలోని ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఓఎంసీ) వద్ద ఆరు ఇనుప ఖనిజం లీజు హద్దుల గుర్తింపుపై శుక్రవారం సర్వే ప్రక్రియ మొదలైందని మైన్స్ అండ్ జియాలజీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసచౌదరి తెలిపారు. మైనింగ్, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్, అటవీ శాఖ, రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో సర్వే ప్రారంభమైనట్టు చెప్పారు. ఓఎంసీలో పర్యటన అనంతరం ఆయా శాఖల అధికారులతో కలిసి డిప్యూటీ డైరెక్టర్ మీడియాతో మాట్లాడారు. 2009 నుంచి ఈ ఆరు మైనింగ్ లీజులకు సంబంధించి న్యాయపరమైన సమస్యలు తలెత్తాయన్నారు. వీటికి సంబంధించి 2010లో సుప్రీంకోర్టులో పిటిషన్లు నమోదయ్యాయన్నారు. దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల పరిధిలోని మైనింగ్ లీజుల హద్దులు తేల్చేందుకు సర్వే మొదలుపెట్టినట్టు చెప్పారు. మూడు నెలల్లో సర్వే పూర్తి చేస్తామన్నారు. నాలుగైదు రోజుల్లో డ్రోన్ల ద్వారా సర్వే పూర్తి చేస్తామన్నారు. ఆ తర్వాత లీజుల హద్దులు కొలిక్కి తెస్తామన్నారు. సుప్రీంకోర్టు కమిటీ చైర్మన్ జస్టిస్ సుధాంశు దులియా వచ్చే నెలలో ఈ ప్రాంతంలో పర్యటిస్తారన్నారు. అనంతరం అధికారులు సిద్ధం చేసిన వివరాలను సుప్రీంకోర్టుకు నివేదిస్తారని తెలిపారు. ఎంత మేరకు అక్రమ తవ్వకాలు జరిపారు? ఎంత ఖనిజం అక్రమంగా తరలించారనే అంశాలను సుప్రీంకోర్టు తేలుస్తుందన్నారు.

ఏపీ పోలీసులకు 'కేంద్రీయ గృహమంత్రి పదక్' అవార్డులు

దేశవ్యాప్తంగా 1,466 మందికి పురస్కారాలు

సాక్షి, న్యూఢిల్లీ: ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ఈ ఏడాది 'కేంద్రీయ గృహమంత్రి పదక్' అవార్డులను కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ప్రకటించింది. ప్రత్యేక ఆపరేషన్లు, దర్యాప్తు, ఫోరెన్సిక్ సైన్స్ తదితర విభాగాల్లో అసాధారణ ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బందికి కేంద్రం ఈ అవార్డులను ప్రదానం చేయనుంది. దాదాపు 1,466 మంది పోలీసు సిబ్బందికి అవార్డులను ప్రదానం చేస్తున్నట్లు హోంశాఖ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి అద్నన్ నయిం అస్మీ(ఎస్పీ), వి.భీమారావు(అడిషనల్ ఎస్పీ), ఆర్.జి.జయసూర్య(డీఎస్పీ), ఎండీ నజీరుల్లా(ఎస్సై), ఫణి భూషణ్ (ఫోరెన్సిక్ విభాగానికి చెందిన అసిస్టెంట్ డైరెక్టర్)ను కేంద్రం ఎంపిక చేసింది.

తెలంగాణ మంత్రిగా అజహరుద్దీన్ ప్రమాణ స్వీకారం

సాక్షి, హైదరాబాద్: మాజీ క్రికెటర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ అజహరుద్దీన్ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆయన చేత ప్రమాణం చేయించారు. ఇంగ్లిష్‌లో అల్లా సాక్షిగా అజహరుద్దీన్ ప్రమాణం చేశారు. కాగా, అజహరుద్దీన్‌కు ఏ శాఖ ఇస్తారన్నది రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ హయాంలో మైనారిటీలకు ఉప ముఖ్యమంత్రి హోదాలో హోం మంత్రిత్వ శాఖను కేటాయించిన నేపథ్యంలో అజహరుద్దీన్‌కూ హోంశాఖ కేటాయిస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే, మైనారిటీ సంక్షేమంతోపాటు క్రీడాశాఖ అజహరుద్దీన్‌కు కేటాయిస్తారని తెలుస్తోంది.

అందని సాయంపై ఆగ్రహజ్వాల

కూటమి ప్రభుత్వ తీరుపై తుపాను బాధితుల నిరసనగళం

- ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల నిలదీత
- విశాఖ మాధవధార వాంబేకాలనీలో జవాబివ్వలేక జారుకున్న బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు
- నెల్లిమర్లలో జనసేన ఎమ్మెల్యే నాగమాధవికి చేదు అనుభవం
- కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీకి నిరసన సెగ

కాకినాడ రూరల్ నేమాంలో ఎమ్మెల్యే పంతం నానాజీని నిలదీస్తున్న మత్స్యకారులు

మర్రిపాలెం(విశాఖ జిల్లా)పూసపాటిరేగ(విజయనగరం జిల్లా)/కాకినాడ రూరల్: మోంథా తుపాను బాధితులకు నష్టపరిహారం అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైంది. దొడ్డిదారిన పచ్చచొక్కాలకు పరిహారాన్ని పరిమితం చేసింది. అసలైన బాధితులను మోసగించింది. పునరావాస కేంద్రాల్లో నిద్రించిన వారికే పరిహారం అంటూ సాకులు వెతికింది. వాస్తవానికి తుపాను సమయంలో బంధువుల ఇళ్లలో తలదాచుకోవాలని అధికారులు, సిబ్బందే సూచించి.. ఇప్పుడు పరిహారానికి ఎగనామం పెట్టడంపై బాధితులు భగ్గుమంటున్నారు. ప్రభుత్వ తీరుపై దుమ్మెత్తిపోస్తున్నారు. కూటమి ఎమ్మెల్యేలను నిలదీస్తున్నారు. దీంతో బాధితులకు సమాధానం చెప్పలేక ఎమ్మెల్యేలు మెల్లిగా జారుకుంటున్నారు.

వాంబేకాలనీవాసుల ఆగ్రహం

మోంథా తుపాను ప్రభావంతో విశాఖపట్నం 51వ వార్డు మాధవధార వాంబే కాలనీలో ఇళ్లు పెచ్చులూడిపోయాయి. తుపాను సమయంలో కలెక్టర్ హరేందిర ప్రసాద్, విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు కాలనీలో ఇళ్లను పరిశీలించి బాధితులను మాధవధార మాధవస్వామి కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి వెళ్లాలని సూచించారు. అయితే సిబ్బంది మాత్రం అవకాశం ఉన్నవారు బంధువుల ఇళ్లకు వెళ్లాలని చెప్పారు. ఆ సమయంలో అందరి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు తీసుకుని వారి పేర్లు కూడా నమోదు చేసుకున్నారు. పునరావాస కేంద్రానికి 60 కుటుంబాలు వెళ్లగా, మరికొందరు బంధువుల ఇళ్ల వద్ద తలదాచుకున్నారు. తీరా నష్టపరిహారం విషయానికి వచ్చేసరికి అధికారులు చాలామందికి ఎగనామం పెట్టారు. వాంబేకాలనీలో 80 కుటుంబాలు ఉండగా, శుక్రవారం మాధవధార ఆర్టీవో కార్యాలయం సమీపంలోని కార్యాచరణ ప్రణాళిక కార్యాలయం (పీ–4)లో జరిగిన పరిహారం పంపిణీ కార్యక్రమంలో 30 కుటుంబాలకు మాత్రమే నిత్యావసరాలతో పాటు రూ.3వేల నగదు అందించారు. దీంతో బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజును నిలదీశారు. ఎమ్మెల్యే వారికి నచ్చజెప్పే యత్నం చేయగా.. వారు వినలేదు. దీంతో ఎమ్మెల్యే అక్కడి నుంచి చల్లగా జారుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు లక్ష్మి, పైడిపల్లి సత్యవతి, నాగమణి తదితరులు మాట్లాడుతూ తమకు తక్షణం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

విశాఖ 51వ వార్డులోని పీ-4 కార్యాలయంలో వాంబేకాలనీ బాధితుల ఆందోళన

జనసేన ఎమ్మెల్యే లోకం మాధవికి నిరసన తెలిపి బాధితులు ఆందోళన చేస్తున్న వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

జనసేన ఎమ్మెల్యే నాగమాధవిపై బాధితుల ఆగ్రహం

విజయనగరం జిల్లా నెల్లిమర్ల నియోజకవర్గ జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవికి శుక్రవారం చేదు అనుభవం ఎదురయింది. మోంథా తుపాను ప్రభావంతో నష్టపోయిన మత్స్యకార కుటుంబాలకు బియ్యం పంపిణీకి వచ్చిన ఆమెను కోనాడ గ్రామ బాధితులు నిలదీశారు. గ్రామంలో 590 మత్స్యకార కుటుంబాలు ఉంటే కేవలం మత్స్యకార భరోసా అందిన 27 కుటుంబాలకే బియ్యం ఇవ్వడంపై ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేను నిలదీశారు. అందరికీ బియ్యం అందించాలని డిమాండ్ చేశారు. దీంతో ఎమ్మెల్యే బియ్యం పంపిణీ చేయకుండానే పోలీసుల సాయంతో గ్రామం నుంచి వెళ్లిపోయారు. అనంతరం కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డిని కలిసిన మత్స్యకార నాయకులు అందరికీ బియ్యం అందించాలని వినతి పత్రం అందించారు. గత ప్రభుత్వంలో వివక్ష లేకుండా సాయం పంపిణీ చేశారని వివరించారు.

కాకినాడ రూరల్ జనసేన ఎమ్మెల్యేకూ నిరసన సెగ

కాకినాడ రూరల్ మండలం పోలవరం, సూర్యారావు పేట గ్రామాలలోని మత్స్యకారులకు శుక్రవారం బియ్యం పంపిణీ చేయడానికి వచ్చిన జనసేన ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీని తుపాను బాధితులు నిలదీశారు. నేమాం గ్రామ పరిధిలోని సూర్యారావుపేటలో సుమారు 245 మత్స్యకార కుటుంబాలు ఉంటే కేవలం 48 కుటుంబాలనే నష్టపరిహారానికి ఎంపిక చేయడం తగదని నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనకారుల్లో ఎక్కువ మంది టీడీపీ సానుభూతిపరులు ఉండడం గమనార్హం. దీంతో ఎమ్మెల్యే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అనంతరం తమ్మవరం గ్రామ పరిధిలోని పోలవరంలోనూ ఎమ్మెల్యేకు నిరసన సెగ తగిలింది. గ్రామంలో 250 కుటుంబాలు ఉంటే 77 కుటుంబాలను ఎంపిక చేయడమేమిటని ప్రశ్నించారు. అందరికీ ఇస్తేనే తీసుకుంటామని సరుకులు తీసుకునేందుకు నిరాకరించారు. అలాగే సూర్యారావుపేటలో సులభ్ కాంప్లెక్స్ నిర్మించకపోవడంతో స్థానికులు ఎమ్మెల్యేను నిలదీశారు.

బాలికపై జనసేన నేత లైంగిక దాడి

ఐ.పోలవరం: రాష్ట్రంలో కూటమి నేతల ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అక్రమాలు, దౌర్జన్యాలు, మహిళలు, బాలికలపై అఘాయిత్యాల్లో కూటమి నేతలు ముందుంటున్నారు. కాకినాడ జిల్లా తునిలో ఇటీవల గురుకుల పాఠశాల విద్యార్థినిపై టీడీపీ నాయకుడు నారాయణరావు అఘాయిత్యానికి పాల్పడటం, ఆనక అతడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం తెలిసిందే. ఇప్పుడు అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో ఓ జనసేన నాయకుడు ఆరో తరగతి చదువుతున్న బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు. తండ్రి లేని 11 ఏళ్ల బాలికకు చాక్లెట్లు ఇచ్చి, మాయమాటలతో లోబరుచుకుని పలు పర్యాయాలు లైంగిక దాడి జరిపాడు. ఈ బాగోతం బయటపడితే పరువు పోతుందని కొందరు కూటమి నేతలు ఆ బాలిక తల్లితో పాటు బంధువులతో కేసు లేకుండా రాజీ చేసేందుకు యత్నించారు. రాజకీయంగా తీవ్ర ఒత్తిళ్లు కూడా తెచ్చారు. అయినప్పటికీ బాలిక తల్లి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

సత్యవెంకటకృష్ణపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న బాలిక తల్లి వీడియో కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

జనసేన నాయకుడు సత్యవెంకటకృష్ణ (బాబీ)

బాలిక తల్లి నిలదీయడంతో..

అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం సమీప గ్రామానికి చెందిన బాలికపై బాణాపురానికి చెందిన జనసేన యువజన నాయకుడు రాయపురెడ్డి సత్య వెంకటకృష్ణ (బాబీ) ఈ దారుణానికి పాల్పడ్డాడు. బాలిక తండ్రి రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ బాలిక తన తల్లితో కలసి పూరి గుడిసెలో నివసిస్తోంది. ఆ బాలికకు బాబీ మాయమాటలు చెప్పి పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్టు కుటుంబ సభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ సమీపంలోని ఒక భవనం నుంచి ఆ బాలికతో కలసి బాబీ గురువారం బయటకు వస్తుండగా ఆమె తల్లి అనుమానంతో నిలదీసింది. దీంతో తనపై బాబీ అనేక పర్యాయాలు అఘాయిత్యానికి పాల్పడ్డాడని ఆ బాలిక చెప్పింది. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయగా.. వారు గురువారం రాత్రి జిల్లా ఎస్పీ రాహుల్ మీనాను కలిసి ఫిర్యాదు చేశారు. వెంకట కృష్ణపై పోక్సో, బీఎన్ఎస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేశారు.

రాజీకి తీవ్ర యత్నాలు

బాబీని కేసు నుంచి తప్పించేందుకు, రాజీ చేసేందుకు జనసేన, టీడీపీ నేతలు తెరవెనుక తీవ్రంగా యత్నించారు. అయితే, బాలిక తల్లి సహా కుటుంబ సభ్యులు ససేమిరా అనడంతో చివరకు అమలాపురం డీఎస్పీ ప్రసాద్ శుక్రవారం కేసు నమోదు చేసి, విచారణ జరిపారు. డీఎస్పీ కథనం ప్రకారం.. నిందితుడు బాబీ ఐ.పోలవరం జెడ్పీ హైస్కూల్‌లో విద్యాకమిటీ సభ్యుడు. క్రీడాకారుడు కావడంతో విద్యార్థులకు క్రీడా శిక్షణ ఇస్తుంటాడు. బాధితురాలు నిందితుడికి సమీప బంధువు. ఆమె తండ్రి రెండేళ్ల క్రితం మృతి చెందారు. తల్లి ఆక్వా కార్మికురాలు. నిందితుడు ఆ బాలికకు తరచూ చాక్లెట్లు కొని పెడుతూ తన బంధువుకు చెందిన ఖాళీగా ఉన్న ఇంట్లో అఘాయిత్యానికి బరితెగిస్తున్నట్టు విచారణలో తేలిందని డీఎస్పీ చెప్పారు. నిందితుడి బారిన పడిన వారిలో ఇంకొందరు బాలికలూ ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. పరారీలో ఉన్న నిందితుడు బాబీని త్వరలోనే అరెస్టు చేస్తామని చెప్పారు.

వైఎస్సార్‌సీపీ నేతల పరామర్శ

బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ ముమ్మిడివరం నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పొన్నాడ వెంకటసతీష్ కుమార్, పార్టీ సీఈసీ సభ్యుడు పితాని బాలకృష్ణ, కాశి మునిబాలకుమారి తదితరులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

చిన్నారిపై లైంగిక దాడికి యత్నం

చిల్లకూరు: తిరుపతి జిల్లా గూడూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారి కోసం సాయంగా వచ్చిన 8 ఏళ్ల చిన్నారిపై 45 ఏళ్ల వ్యక్తి లైంగిక దాడికి యత్నించడం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడూరులోని పెద్ద మసీదు వీధికి చెందిన జమీర్ బాషా అనే వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి సహాయకుడిగా వచ్చాడు. అదే సమయంలో పట్టణంలోని రాణిపేట ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు అతడిని ఆస్పత్రికి తీసుకుని వచ్చి చికిత్స అందిస్తున్నారు. వారితో పాటు 8 ఏళ్ల చిన్నారి కూడా ఆస్పత్రికి వచ్చింది. గురువారం అర్ధరాత్రి దాటిన తరువాత చిన్నారికి నిద్ర వస్తుండటంతో కుటుంబ సభ్యులు పక్కనే ఉన్న గదిలోని బెడ్‌పై పడుకోబెట్టారు. చిన్నారి ఒంటరిగా నిద్రిస్తున్న విషయం గుర్తించిన జమీర్‌బాషా చిన్నారిపై లైంగిక దాడికి యత్నించాడు. చిన్నారి కేకలు వేయడంతో ఆస్పత్రి భద్రతా సిబ్బంది అక్కడకు చేరుకుని జమీర్‌బాషాకు దేహశుద్ధి చేసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనపై గూడూరు డీఎస్పీ గీతాకుమారి, అడిషనల్ ఎస్పీ రవిమనోహరాచారి విచారణ చేపట్టారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్టేషన్‌కు చేరుకుని వివరాలు తెలుసుకున్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ అనంతరం కేసు నమోదు చేస్తామని చెప్పారు.

టీటీడీ బోర్డు నుంచి ఎంఎస్ రాజును తొలగించాలి

- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు డిమాండ్
- న్యాయస్థానాల్లోనూ ప్రమాణం చేసే అతి పవిత్ర గ్రంథం భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలా?
- నైతికత లేని వ్యక్తిని టీటీడీ బోర్డులో ఎలా నియమించారు?



సాక్షి, అమరావతి: కోట్లాది మంది హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా టీడీపీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు అత్యంత పవిత్రమైన భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే టీడీపీ కూటమి సర్కారు ఎందుకు స్పందించలేదని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. అలాంటి వ్యక్తిని టీటీడీ బోర్డు సభ్యుడిగా కొనసాగించడం అనుచితమని, వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఆలయాల్లో పవిత్రత కొరవడిందన్నారు. చివరకు గోశాలల నిర్వహణ కూడా సక్రమంగా లేదన్నారు. శుక్రవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడారు.

దారుణ వ్యాఖ్యలపై పవన్ స్పందించరా?

'నిజాయితీ, త్రికరణ శుద్ధికి ప్రతీకగా.. చివరకు న్యాయస్థానాల్లో కూడా ప్రమాణం చేసే అతి పవిత్ర గ్రంథం భగవద్గీత. అలాంటి భగవద్గీతపై అనుచిత వ్యాఖ్యలు చేసిన టీడీపీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజును ఇంకా టీటీడీ బోర్డు సభ్యుడిగా ఎలా కొనసాగిస్తున్నారు? నైతికత లేని అలాంటి వ్యక్తిని ఆ పదవిలో నియమించిన ప్రభుత్వాన్ని ఏమనాలి? మత గ్రంథాల గురించి ఇంత తేలిగ్గా మాట్లాడిన వ్యక్తులు టీటీడీ చరిత్రలో ఎవరూ లేరు. ఎంఎస్ రాజు గతంలో పలుసార్లు దురుసుగా ప్రవర్తించారు. అనుచిత వ్యాఖ్యలు చేసి తన మాటలను వక్రీకరించారని ఆరోపిస్తున్నారు. ఆయన నిజంగానే పవిత్ర భగవద్గీత గురించి తప్పుగా మాట్లాడి ఉండకపోయి ఉంటే క్షమాపణ ఎందుకు చెప్పారు? ఇంత జరుగుతున్నా సనాతన హిందూవాదినని చెప్పుకునే పవన్ కళ్యాణ్ ఎందుకు స్పందించడం లేదు? టీటీడీ బోర్డు సభ్యుడు అంత దారుణంగా మాట్లాడితే కనీసం ఎందుకు ఖండించడం లేదు?' అని నిలదీశారు.

ఇదేనా మీ ధార్మికత..? గో సంరక్షణ?

'టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి టీటీడీ గోశాలలో జరుగుతున్న దారుణాల గురించి మాట్లాడితే అక్రమ కేసు బనాయించారు. మరి మొన్నటి బోర్డు సమావేశంలో టీటీడీ నిర్వహించాల్సిన గోశాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడంపై సబ్ కమిటీని నియమించారు. ఇదేనా మీ ధార్మికత? గో సంరక్షణ? రాష్ట్రంలో గో రక్షణకు ఎక్కడా స్థానం కనిపించడం లేదు. దానికి ఉదాహరణే నిన్న చిన్నతిరుపతిలో ఆవు, దూడ మరణించడం. ఈ ప్రభుత్వం హిందువుల వ్యతిరేకి. హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా ఈ 16 నెలల్లో జరిగిన ఘటనలు మనకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. భగవద్గీతను కించపరిచేలా మాట్లాడటంతో అది పరాకాష్టకు చేరింది.' అని మల్లాది విష్ణు చెప్పారు.

సీబీఐ విచారణకు ఎందుకు వెనకడుగు బాబు?

- ఇప్పటికే బెజవాడ దుర్గమ్మ సన్నిధిలో ప్రమాణం చేశా..
- కావాలంటే తిరుమల శ్రీవారి సన్నిధిలో కుటుంబంతో కూడా చేస్తా
- నా నిర్దోషిత్వం నిరూపణకు లైడిటెక్టర్, నార్కో అనాలసిస్ వంటి ఏ పరీక్షలకైనా సిద్ధం
- నా సవాల్‌కు ప్రభుత్వం సిద్ధంగా ఉందా?
- వాస్తవాలు తేలాలంటే సీబీఐ విచారణ జరపాలి
- మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో నకిలీ మద్యం తయారీ బాగోతంపై సీబీఐ విచారణకు సీఎం చంద్రబాబునాయుడు ఎందుకు వెనకడుగు వేస్తున్నారని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ ప్రశ్నించారు. ఈ విషయంలో తన నిర్దోషిత్వాన్ని నిరూపించడం కోసం సీబీఐ దర్యాప్తు, లై డిటెక్టర్ టెస్ట్, నార్కో అనాలసిస్ టెస్టుల్లో దేనికైనా తాను సిద్ధమని.. ఇప్పటికే విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో ప్రమాణం చేశానని.. కావాలంటే తన కుటుంబంతో సహా తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద కూడా ప్రమాణం చేస్తానని, తన సవాల్ స్వీకరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా? అని ఆయన సవాల్ చేశారు. ఈ కేసులో వాస్తవాలు తేలాలంటే సీబీఐ విచారణ జరపాలన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జోగి రమేష్ మీడియాతో మాట్లాడుతూ ఏమన్నారంటే.. నేను నివాసం ఉండే ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీని లోకానికి చూపడం నేరమా? ఇందుకు సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు మంత్రి లోకేశ్.. ఇద్దరూ నాపై కక్షగట్టి నా జీవితంతోపాటు, వ్యక్తిత్వాన్ని కూడా హననం చేస్తున్నారు. ఇది అత్యంత దారుణం. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ కేంద్రానికి నేను వెళ్లి అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి ఆ దృశ్యాలను ప్రజల ముందుకు తెచ్చి నేను నిలదీయడాన్ని ప్రభుత్వ పెద్దలు జీర్ణించుకోలేకపోతున్నారు. అందుకే నన్ను ఈ కేసులో ఇరికించాలని చూస్తున్నారు. జనార్ధనరావు అనే వ్యక్తి రిమాండ్‌లో ఉన్న సమయంలో.. వీడియోలు, ఫేక్ చాట్స్, ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ కేసు రిమాండ్ రిపోర్టులో నా పేరు లేదు. అయినాసరే మీడియా ద్వారా నాపై తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారు. ఇది ప్రభుత్వ వ్యవస్థల దుర్వినియోగం. దేవుడు, ప్రజల సాక్షిగా నా నిజాయితీని నిరూపిస్తాను. చంద్రబాబు శాశ్వతంగా పదవిలో ఉండరు. కానీ, మీరు (సిట్ అధికారులు) మీ సర్వీసు ఉన్నంత కాలం ఉంటారు. కాబట్టి దయచేసి తప్పు చెయ్యొద్దు. నిజాయితీగా విచారణ జరపండి.

మా రాయితీలు ఇవ్వకుంటే తిరుగుబాటే!

సచివాలయాన్ని ముట్టడించిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు

పార్టీతో సంబంధం అంటగట్టి...

ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు గత ఎన్నికల్లో ఏ పార్టీ తరపున ప్రచారం చేశారో విచారణ జరిపి మరీ కూటమి సర్కారు రాయితీలను విడుదల చేస్తోంది. సీఎంవో నుంచి పశ్చిమ గోదావరి జిల్లా టీడీపీ అధ్యక్షుడికి ఫోన్ చేసి ఫలానా వ్యక్తి ఏ పార్టీ వాడు అని ఆరా తీశారు. వారు మా గ్రామ టీడీపీ అధ్యక్షుడిని అడిగితే... అతడు నన్ను సంప్రదించకుండానే వైసీపీ సానుభూతిపరుడు అని చెప్పాడు. దీంతో నా రాయితీలను ఆపేశారు. దీనిపై నిలదీస్తే నువ్వు ఆ పార్టీ వాళ్లతో తిరుగుతున్నావ్... అందుకే రాలేదు అని పరిహాసం ఆడుతున్నారు. – ఓ దళిత పారిశ్రామికవేత్త ఆక్రందన

సాక్షి, అమరావతి: కూటమి సర్కారు దగాపై ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు కదంతొక్కారు. అధికారంలోకి రాగానే తమ బకాయిలు చెల్లించడమే కాక ఏ సంవత్సరం డబ్బులు ఆ సంవత్సరమే చెల్లిస్తామంటూ ఇచ్చిన వాగ్దానాన్ని విస్మరించడంపై మండిపడ్డారు. తమను విస్మరించి ప్రభుత్వంలోని కావాల్సినవారికి రాయితీలు విడుదల చేస్తుడడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజులుగా మంగళగిరి ఏపీఐఐసీ భవనం దగ్గర ధర్నాలు చేస్తున్నా ప్రభుత్వం దిగిరాకపోవడంతో శుక్రవారం అమరావతిలోని సచివాలయాన్ని ముట్టడించారు. తక్షణం బకాయిలు చెల్లించకుంటే ఈ నెలలో విశాఖపట్నంలో జరిగే పారిశ్రామిక సదస్సును బహిష్కరిస్తామని అల్టిమేటం జారీచేశారు. ప్రభుత్వ మోసాన్ని అంతర్జాతీయంగా తెలియజేస్తామని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల ఐక్య కార్యాచరణ కమిటీ ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

మాకు ఇవ్వకుండా టీడీపీ నేతలు చెప్పినవారికా?

ఫస్ట్ ఇన్ ఫస్ట్ ఔట్ విధానాన్ని పక్కకుపెట్టి ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో)లోని టీడీపీ నేతలు సూచించినవారికి మాత్రమే రాయితీలు మంజూరు చేస్తుండడాన్ని ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలు తీవ్రంగా తప్పుబట్టారు. తమ బకాయిలు ఇవ్వకుండా అగ్రవర్ణాలకు చెందినవారికి 2025 సంవత్సర రాయితీలు ఏవిధంగా విడుదల చేస్తున్నారని ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనిపై ప్రశ్నిస్తే సీఎంవో నుంచి వచ్చిన జాబితా ప్రకారమే ఇవ్వాలనే స్పష్టమైన ఆదేశాలున్నాయని అధికారులు చెబుతున్నారని వాపోయారు. పారిశ్రామికవేత్తలకు రాజకీయ రంగు పులమడమే కాక, కొందరికే ప్రోత్సాహకాలు ఇస్తుండడాన్ని ప్రస్తావించారు. 3 నెలలుగా నిరసనలు చేపడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, సీఎం చంద్రబాబు కావాలనే తాత్సారం చేస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం కరోనా సమయంలో పార్టీ, కులం చూడకుండా అన్ని చిన్న, మధ్య, సూక్ష్మ తరహా పరిశ్రమలకు రాయితీలను ఇచ్చిందని గుర్తుచేశారు. చరిత్రలో తొలిసారిగా పర్సంటేజీ ప్రకారం విడుదల చేయడం తీవ్ర అన్యాయమని విమర్శించారు. సీనియార్టీని పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏపీ సచివాలయాన్ని ముట్టడించిన ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు

- సచివాలయ ముట్టడి అనంతరం ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తల జేఏసీ నేతలు మంగళగిరి ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ధర్నా చేసి పరిశ్రమల శాఖ డైరెక్టర్ శుభమ్ బన్సాల్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు ఈదుపుగంటి అనార్ బాబు, ఈరా రాజశేఖర్, పినమాల నాగకుమార్, కనపర్తి విజయరాజు, అన్నవరపు అవినాష్, తానేటి సత్యానందం, స్వరూపారాణి, ప్రియాంక పాల్గొన్నారు. వీరికి మద్దతుగా కేవీపీఎస్ కార్యదర్శి, పలు కుల సంఘాల నాయకులు హాజరయ్యారు.

సినీ ఫక్కీలో రూ.25 లక్షల దోపిడీ

నరసరావుపేట రూరల్: తక్కువ ధరకు బంగారం ఇస్తామని మాయ చేశారు. నమ్మి వచ్చిన వారిని పోలీసులమని తుపాకీతో బెదిరించి రూ.25 లక్షలతో ఉడాయించారు. ఈ ఘరానా దోపిడీకి కోటప్పకొండను నేరస్తులు కేంద్రంగా చేసుకున్నారు. పల్నాడు జిల్లా రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. గోవాకు చెందిన శ్రీ గణేష్, హైదరాబాద్‌కు చెందిన నరేష్ ఇద్దరు స్నేహితులు. నాగేశ్వరరావు అనే వ్యక్తి తక్కువ ధరకు బంగారం వస్తుందని చెప్పి నరేష్‌కు ఒక ఫోన్ నంబర్ ఇచ్చాడు. ఆ నంబర్‌ను నరేష్ అతని స్నేహితుడైన శ్రీగణేష్‌కు ఇచ్చి మాట్లాడమన్నాడు. బంగారం కొనుగోలుకు గురువారం కోటప్పకొండ వద్దకు రమ్మని ఆగంతకులు కోరగా, గణేష్ అతని స్నేహితులతో వచ్చాడు. అయితే ఆ ముఠా రాలేదు. మళ్లీ శుక్రవారం కూడా కోటప్పకొండ వద్దకు రావాలని వారు సూచించారు. దీంతో గణేష్ అతని స్నేహితుడు నరేష్ మరో ఇద్దరు కలిసి మధ్యాహ్నం వారు చెప్పిన ప్రదేశానికి వెళ్లారు. ఆ సమయంలో పోలీస్ యూనిఫాంలో వెర్టిగా కారులో వచ్చిన ఆరుగురు తామంతా పోలీసులమని తుపాకీతో బెదిరించారు. శ్రీ గణేష్ దగ్గర ఉన్న సుమారు రూ.25 లక్షల బ్యాగ్‌ను బలవంతంగా లాక్కున్నారు. దాంతోపాటు నలుగురి దగ్గర ఉన్న సెల్‌ఫోన్‌లు, కారు తాళం లాక్కొని చిలకలూరిపేట వైపునకు కారులో పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిశోర్ తెలిపారు. ఇదే ప్రాంతంలో గతంలో ఇదే తరహా దోపిడీకి పాల్పడిన కేసు ఉండటంతో పాత నేరస్తుల గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు.

ఇదేం 'టెట్'రా బాబు!

2012లో టెట్ పాసైన టీచర్లు సైతం మళ్లీ పరీక్ష రాయాలట
గందరగోళంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు
పరీక్షలు పెట్టే టీచర్లకే పెద్ద పరీక్షలా టెట్-2025

అర్థంకాని రీతిలో సిలబస్, పరీక్షా విధానం

సాక్షి, అమరావతి: పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్షలు పెట్టి, వారి ప్రతిభా పాటవాలు అంచనా వేసే ఉపాధ్యాయులకు కూటమి ప్రభుత్వం పెద్ద పరీక్ష పెట్టింది. ఇటీవల డీఎస్సీ పరీక్షలను ఎంత గందరగోళంగా మార్చిందో.. అంతకంటే గందరగోళంగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు అర్హత పరీక్ష ఏపీ టెట్-2025(అక్టోబర్)ను సైతం మార్చినట్టు కనిపిస్తోంది. పరీక్ష తీరుతెన్నులు, మార్కుల విధానం, నిబంధనలు అన్నీ సర్వీసులో ఉన్న టీచర్లను నోరెళ్లబెట్టేలా చేస్తున్నాయి. డీఎస్సీ-2025 సక్రమంగా జరగలేదని అభ్యర్థులు ఆందోళనకు దిగుతున్న నేపథ్యంలో వారిని చల్లబరిచేందుకే అన్నట్టుగా మళ్లీ డీఎస్సీ ఉంటుందని ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు ఈ నెల 24న జీవో 36తో మార్గదర్శకాలను విడుదల చేశారు. శనివారం టెట్ షెడ్యూల్ ప్రకటించారు. ఇందులో సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోని నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం తీసుకుని ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్‌ని తప్పనిసరి చేసింది. ఇతర రాష్ట్రాలు సుప్రీం తీర్పుపై అప్పీల్‌కు వెళుతుంటే.. మన రాష్ట్రంలో మాత్రం పరీక్షలకు వెళ్లడం ఒక ఎత్తయితే, టెట్ పరీక్ష విధానం, మార్కుల విభజన ఉపాధ్యాయులను గందరగోళానికి గురిచేస్తున్నాయి.

టెట్ పాసైనా మళ్లీ పరీక్ష రాయాల్సిందే

ఎన్‌సీటీఈ నిబంధనలకు అనుగుణంగా 16 ఏప్రిల్ 2011న నాటి రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.51 విడుదల చేసింది. దీని ప్రకారం ఎన్‌సీటీఈ నోటిఫికేషన్ ఇచ్చిన తేదీ (23.08.2010) నాటికి డీఎస్సీ లేదా అప్పటి నిబంధనల ప్రకారం ప్రభుత్వ ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి 'టెట్' నుంచి మినహాయింపు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. కానీ.. తాజా ఉత్తర్వుల్లో ఈ అంశాన్ని తొలగించారు. అలాగే, 2012లో టెట్ పాసై డీఎస్సీలో ఉపాధ్యాయులుగా చేరిన వారు సైతం తాజా నోటిఫికేషన్ ప్రకారం తిరిగి టెట్ రాసి ఉత్తీర్ణులు కావాల్సిందేనని పేర్కొనడం విమర్శలకు దారితీస్తోంది. 2017కు ముందు టెట్‌లో లాంగ్వేజెస్, సాంఘికశాస్త్ర అభ్యర్థులకు ఒకే పేపర్ ఉండేది. ఇందులో ఉత్తీర్ణులై ఉద్యోగంలో కొనసాగుతున్నారు. 2017 తర్వాత ఈ రెండు విభాగాలకు వేర్వేరుగా టెట్ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే, గతంలో కామన్ పేపర్‌లో ఉత్తీర్ణులైన వారు సైతం ఇప్పుడు టెట్ ఉత్తీర్ణత సాధించాలని పేర్కొనడంతో ఉపాధ్యాయులు కంగుతింటున్నారు.

అర్థంకాని రీతిలో సిలబస్, పరీక్ష విధానం

ఇన్ సర్వీస్ స్కూల్ అసిస్టెంట్లకు సంబంధించిన టెట్ సిలబస్ చూస్తే ఎన్నిసార్లు పరీక్ష రాసినా ఉత్తీర్ణత సాధించలేని విధంగా ఉందని విమర్శలు వస్తున్నాయి. ఎవరికీ అర్థంకాని విధంగా సిలబస్ నిర్ణయించడంతో ఆంతర్యం ఏమిటో తెలియడం లేదు. పరీక్ష పేపర్ 150 మార్కులకు అయితే.. సబ్జెక్టుకు మాత్రం అతి తక్కువ మార్కులు కేటాయించడం గమనార్హం. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు టెట్ పేపర్-2ఏ రాయాల్సి ఉంటుంది. ఇందులో సైకాలజీ అండ్ పెడగాజీ (బోధన, అభ్యాసన శాస్త్రం), తెలుగు వ్యాకరణ అంశాలు, ఇంగ్లిష్ వ్యాకరణం అందరికీ కామన్. కంటెంట్‌ను పరిశీలిస్తే.. తెలుగు ఉపాధ్యాయులకు టెట్‌లో తెలుగు కంటెంట్, మెథడాలజీ కలిపి 60 మార్కులు కేటాయించారు. సోషల్ స్టడీస్ వారికి సోషల్ స్టడీస్ కంటెంట్, మెథడాలజీ 60 మార్కులకు ఉంటుంది. ఇక స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్/ఫిజికల్ సైన్స్/బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు ఆయా సబ్జెక్టుల కంటెంట్, మెథడాలజీ కేవలం 20 మార్కులకు మాత్రమే ఇవ్వడం విస్తుగొల్పుతోంది.

పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందనే ఆందోళన

గతంలో సోషల్ స్టడీస్, తెలుగు అభ్యర్థులు కామన్ టెట్ రాసి సర్వీసులోకి వచ్చారు. ఇప్పుడు వారు విడిగా సోషల్ స్టడీస్/తెలుగు మెథడాలజీతో టెట్ పాసవ్వాలని ప్రకటించారు. ఇదే క్రమంలో భవిష్యత్‌లో మ్యాథ్స్ లేదా ఫిజికల్ సైన్స్ లేదా బయోలాజికల్ సైన్స్ అభ్యర్థుల కోసం కూడా విడివిడిగా టెట్ పరీక్షలు నిర్వహించే అవకాశం ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే జరిగితే మళ్లీ పరిస్థితి మొదటికొస్తుందని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలో సైన్స్, మ్యాథ్స్ ఉపాధ్యాయులకు ఇప్పుడే సిలబస్‌లో మార్పులు చేయాలంటున్నారు.

చీమకుర్తి-మర్రిచెట్లపాలెం కర్నూల్‌రోడ్డుపై నిరసన వ్యక్తం చేస్తున్న లారీలు, టిప్పర్‌లు, ట్రాక్టర్‌ల యజమానులు

రాయల్టీ పేరుతో వేధించొద్దు

ఏఎంఆర్‌కు వ్యతిరేకంగా చీమకుర్తిలో రోడ్డెక్కిన వాహన యజమానులు
కర్నూలు రోడ్డుపై కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు

చీమకుర్తి: గ్రానైట్ ఫ్యాక్టరీలు, క్వారీల వద్ద ఎందుకూ పనికిరాని రాళ్లు, మట్టి, కంకర డస్ట్‌ను తీసుకెళ్లే తమను రాయల్టీ పేరుతో వేధించొద్దంటూ లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్ల యజమానులు శుక్రవారం ప్రకాశం జిల్లా చీమకుర్తిలో రోడ్డెక్కారు. దీంతో కర్నూలు రహదారిపై కిలోమీటర్ల మేర వందలాది వాహనాలు నిలిచిపోయాయి. వివరాలు.. సీనరేజ్ వసూలు కాంట్రాక్టు దక్కించుకున్న ఏఎంఆర్ సంస్థ సిబ్బంది శుక్రవారం రోడ్డుపై బొలెరో కారును అడ్డం పెట్టి స్థానిక వాహనాలను అడ్డుకున్నారు. దీంతో చీమకుర్తి, రామతీర్థం, మర్రిచెట్లపాలెం పరిసర ప్రాంతాల్లోని వాహనాల యజమానులంతా యల్లయ్యనగర్ సమీపంలోని కర్నూలు రహదారిపై ఏఎంఆర్ సంస్థకు వ్యతిరేకంగా ధర్నా చేశారు. వేస్ట్ మెటీరియల్‌పై ఆధారపడి జీవిస్తున్న తమనెందుకు వేధిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లాలోని గ్రానైట్, అనుబంధ పరిశ్రమల ఉత్పత్తులు, ముడి సరుకుపై రాయల్టీ వసూలు చేసుకునే అధికారాన్ని ఏఎంఆర్ అనే ప్రైవేటు సంస్థకు ప్రభుత్వం కట్టబెట్టిందని వారు చెప్పారు. కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం కాకుండా.. అదనంగా డబ్బులు కావాలంటూ గ్రానైట్ ఫ్యాక్టరీల యజమానులను ఏఎంఆర్ సంస్థ వేధిస్తోందని మండిపడ్డారు. ఒకసారి రాయల్టీ కట్టిన వేస్ట్ మెటీరియల్‌పై మళ్లీ రాయల్టీ ఏంటంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమాచారం తెలుసుకున్న చీమకుర్తి ఎస్సై ఘటనాస్థలికి చేరుకొని.. ఏఎంఆర్ సంస్థ వాహనాన్ని రోడ్డుపై నుంచి తొలగించారు. అలాగే వాహనాల యజమానులకు సర్దిచెప్పి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

క్లుప్తంగా...

పీఎం కుసుమ్ టారిఫ్‌పై బహిరంగ విచారణ

26న నిర్వహించనున్న ఏపీఈఆర్‌సీ

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం కుసుమ్ పథకంలో భాగంగా రాష్ట్రంలో వ్యవసాయ అవసరాలకు ఫీడర్ స్థాయిలో 3,725 మెగావాట్ల సౌర విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. అయితే ఈ ఫీడర్లకు సంబంధించి టారిఫ్ (విద్యుత్ ధర)ను నిర్ణయించాల్సిందిగా విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలిని కోరాయి. ఈ నేపథ్యంలో డిస్కంల ప్రతిపాదనలపై అభ్యంతరాలు, సూచనలు తెలపాల్సిందిగా ఏపీఈఆర్‌సీ ప్రజలను కోరింది. నవంబర్ 10లోగా కమిషన్ సెక్రటరీ ఈ మెయిల్‌కు పంపాలని సూచించింది. వచ్చిన అభ్యంతరాలపై డిస్కంలు నవంబర్ 20లోగా సమాధానమివ్వాలని ఆదేశించింది. అనంతరం 26న కర్నూలులోని కోర్టు హాలులో ఉదయం 11 గంటల నుంచి ఫీడర్ సోలరైజేషన్ టారిఫ్‌పై బహిరంగ విచారణ చేపట్టనున్నట్లు ఏపీఈఆర్‌సీ శుక్రవారం వెల్లడించింది. అదే రోజు హిందూజా నేషనల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్ఎన్‌పీసీఎల్) విశాఖలోని 1040 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం అదనపు పెట్టుబడి ఖర్చుల ఏఆర్ఆర్ (అగ్రిగేట్ రెవెన్యూ రిక్వైర్‌మెంట్) విషయంపై వేసిన పిటిషన్‌పైనా బహిరంగ విచారణ నిర్వహిస్తామని కమిషన్ చెప్పింది.

కుటుంబీకుడికే విజిలెన్స్ బాధ్యతలు

- శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ ఎస్పీగా కింజరాపు ప్రభాకర్‌కు పూర్తి అదనపు బాధ్యతలు
- కేంద్ర, రాష్ట్రమంత్రుల ఇలాకాలో ఇదీ సంగతి!

శ్రీకాకుళం క్రైమ్: కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా అధికారం చెలాయిస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు శ్రీకాకుళం జిల్లాలో తమ ఉనికి నిలబెట్టుకునేలా మరో పావు కదిపారు. తమ కుటుంబానికి చెందిన కింజరాపు ప్రభాకర్‌కు శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా పూర్తి అదనపు బాధ్యతలు ప్రభుత్వం అప్పగించేలా చూశారు. శుక్రవారం రాత్రి ఉద్యోగ విరమణ చేసిన విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాదరావు స్థానంలో కింజరాపు ప్రభాకర్‌ను నియమిస్తూ డీజీపీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రభాకర్.. అచ్చెన్నాయుడుకి, రామ్మోహన్‌నాయుడు తండ్రి ఎర్రన్నాయుడికి సోదరుడు. కూటమి ప్రభుత్వం వచ్చీ రావడంతోనే కింజరాపు కుటుంబానికి అటు రాజకీయంగా, ఇటు పోలీస్‌శాఖ పరంగా వరుస బోనస్‌లు దక్కాయి. అచ్చెన్నాయుడుకి రాష్ట్ర కేబినెట్‌లో, రామ్మోహన్‌నాయుడుకి కేంద్ర కేబినెట్‌లో చోటు దక్కింది. తరువాత రెండునెలలైనా కాకుండానే విశాఖపట్నం అసిస్టెంట్ కమిషనర్‌గా (డీఎస్పీ క్యాడర్‌లో) ఉన్న కింజరాపు ప్రభాకర్ ఒక్కరోజులో రిటైరవుతారన్న తరుణంలో విశాఖపట్నం అదనపు ఎస్పీగా ఉద్యోగోన్నతి లభించింది. తర్వాత ఒక సంవత్సరానికిగాను విశాఖపట్నం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీగా మళ్లీ విధుల్లోకి తెచ్చారు. ఇప్పుడు ఏకంగా శ్రీకాకుళం జిల్లా పూర్తి అదనపు బాధ్యతలు కూడా అప్పగించేశారు.

80 శాతం ఎమ్మెల్యేలు కబ్జాకోరులే: సీపీఐ

అనంతపురం అర్బన్: 'కూటమి ప్రభుత్వంలో 80 శాతం మంది ఎమ్మెల్యే కబ్జాకోరులు. అన్నీ కంప్యూటర్‌లో చూసే చంద్రబాబుకు ఇలాంటివి కనపడవా. రెడ్‌బుక్‌లో రాసుకునేందుకు లోకేశ్‌కు వైఎస్సార్‌సీపీ వాళ్లే కనిపిస్తారు. వాళ్ల పార్టీ వాళ్లు చేసేవి కనిపించవు. బియ్యం అక్రమ వ్యాపారం యథేచ్ఛగా జరుగుతోంది. ప్రశ్నిస్తానన్న పవన్‌కళ్యాణ్‌కు ఇదేమి కనిపించదు. సత్యసాయి జయంతి నిర్వహణకు ఆరుగురు మంత్రులను నియమించడం ఏమిటి? దీన్ని బట్టి చూస్తే చంద్రబాబుకు పబ్లిసిటీ పిచ్చి పరాకాష్టకు చేరిందనేది స్పష్టమవుతోంది. ఈ ప్రభుత్వంలో రైతులు అథోగతి పాలవుతున్నారు' అని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. శుక్రవారం అనంతపురంలోని పార్టీ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడారు. బియ్యం అక్రమ వ్యాపారం జరుగుతోందని, గతంలో సీజ్ ద షిప్ అంటూ హడావుడి చేసిన పవన్ కళ్యాణ్‌కు ఇవేవీ కనిపించడం లేదని విమర్శించారు. కూటమి పాలనలో రైతులు శాపగ్రస్తులయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

'సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించండి'

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్నా వాటిల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తగిన వేతనాలు, శాశ్వత నియామకాలు, పదోన్నతులు లేకుండా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. నెలల తరబడి జీతాలు ఆలస్యం కావడం, పెన్షన్ హక్కులు లేకపోవడం, పదవీ విరమణ నిధులు నిలిచిపోవడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ సంస్థల ఉద్యోగుల మాదిరిగా వీరికి పీఎఫ్, గ్రాట్యుటీ, మెడికల్ సదుపాయాలు కల్పించాలని కోరారు.

కఠారి దంపతుల హత్య కేసులో...

ఐదుగురికి ఉరిశిక్ష

చిత్తూరు 6వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు సంచలన తీర్పు

- 23 మంది నిందితులు... వారిలో గతంలోనే ఒకరు మృతి
- మరొకరిని కేసు నుంచి ఇప్పటికే డిశ్చార్జి చేసిన కోర్టు
- తాజాగా 16 మందికి విముక్తి
- కడప సెంట్రల్ జైలుకు దోషుల తరలింపు

ఉరిశిక్ష పడిన ఐదుగురు దోషులు

చిత్తూరు అర్బన్: చిత్తూరు నగర మాజీ మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్ హత్య కేసులో న్యాయస్థానం శుక్రవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో దోషులుగా తేలిన ప్రధాన నిందితుడైన మోహన్ మేనల్లుడు శ్రీరామ్ చంద్రశేఖర్ అలియాస్ చింటూ(54), వెంకటాచలపతి(59), జయప్రకాష్‌రెడ్డి(32), మంజునాథ్(36), వెంకటేష్(48)కు ఉరిశిక్ష విధిస్తూ చిత్తూరు 6వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు- ప్రత్యేక మహిళా కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి డాక్టర్ ఎన్.శ్రీనివాసరావు శుక్రవారం తీర్పునిచ్చారు. ఒక కేసులో ఐదుగురికి మరణశిక్ష విధించడం రాష్ట్ర చరిత్రలో ఇదే తొలిసారి అని న్యాయనిపుణులు చెబుతున్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శైలజ తెలిపిన వివరాల ప్రకారం... 2015 నవంబరు 17వ తేదీన చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నాటి మేయర్ కఠారి అనురాధ(టీడీపీ) తన కుర్చీలో కూర్చుని ఉన్నారు. పక్కనే ఆమె భర్త, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కఠారి మోహన్ కూడా కూర్చున్నారు. బుర్ఖా(ముసుగు) ధరించిన కొందరు తుపాకులు, కత్తులతో మేయర్ చాంబర్‌లోకి చొరబడి అనురాధను తుపాకీతో కాల్చగా, ఆమె అక్కడికక్కడే మృతిచెందారు. కఠారి మోహన్‌ను కూడా కార్యాలయంలోనే కత్తులతో క్రూరంగా నరికి చంపారు. మోహన్ అనుచరుడు సతీష్‌పై కూడా కత్తులతో దాడి చేయగా, అతను తీవ్రంగా గాయపడినా ప్రాణాలతో బయటపడ్డాడు. నాడు టీడీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆర్థిక లావాదేవీలు, టీడీపీలో ఆధిపత్య పోరే ఈ జంట హత్యలకు కారణమని పోలీసుల విచారణలో తేలింది. మోహన్ మేనల్లుడు (అక్క కొడుకు) చింటూ అలియాస్ శ్రీరామ్ చంద్రశేఖర్‌ను ప్రధాన నిందితుడిగా గుర్తించిన పోలీసులు, మొత్తం 23 మందిని అరెస్టు చేశారు. 132 మందిని సాక్షులుగా పేర్కొన్నారు.

తుదిగా మరణ తీర్పు

కఠారి అనూరాధను హత్య చేసినందుకు దోషులకు ఐపీసీ సెక్షన్లు 302, 120 (బి) కింద మరణశిక్ష, కఠారి మోహన్‌ను చంపినందుకు ఐపీసీ 302, 120(బి) కింద మరణశిక్ష, సతీష్ అనే వ్యక్తిపై హత్యాయత్నానికి పాల్పడినందుకు ఐపీసీ 307 కింద జీవిత ఖైదు విధిస్తున్నట్లు, ఇందులో తుదిగా మరణశిక్ష విధిస్తున్నట్లు తీర్పునిచ్చారు. తీర్పు కాపీని హైకోర్టుకు పంపి, రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశాలతో మరణశిక్ష అమలు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. దోషులు ఈ తీర్పుపై హైకోర్టులో అప్పీల్ చేసుకోవచ్చని న్యాయమూర్తి పేర్కొన్నారు. కాగా, మృతుల కుటుంబానికి రూ.50లక్షలు, గాయపడిన సతీష్‌కుమార్‌కు రూ.20 లక్షల పరిహారాన్ని ప్రధాన నిందితుడు చెల్లించాలని తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో కొందరు ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి మొత్తం 14 మంది తప్పుడు సాక్ష్యం చెప్పడానికి ప్రయత్నించడంతోపాటు తెలిసిన విషయం తెలియదని చెప్పినందుకు షోకాజ్ నోటీసులు జారీచేసి, వివరణను కోర్టు ముందు ఉంచాలని న్యాయమూర్తి ఆదేశించారు. అనంతరం దోషులను కడపలోని సెంట్రల్ జైలుకు తరలించారు.

'ఉపాధి'లో భారీ కోత..

పేదలకు వాత

▶ మొదటి పేజీ తరువాయి

నష్టపోయారని తేల్చింది.

- 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో ఉపాధి హామీ పథకంలో పని చేసే కూలీలకు ఒక్కొక్కరికీ రోజు వారీ చెల్లించే మొత్తం రూ.300 చొప్పున ఉండగా.. 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య రాష్ట్ర వ్యాప్తంగా పేదలు రూ.4,581 కోట్లు మేర లబ్ధి పొందారు. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తాన్ని రూ.307కు పెంచింది. అయినా పనుల కల్పన తగ్గడంతో పేదలు రూ.4,146.60 కోట్ల మేర మాత్రమే లబ్ధి పొందగలిగారు.
- 2023-24 ఆర్థిక సంవత్సరం (జగన్ సీఎంగా ఉన్నప్పుడు)లో రోజు వారీ కూలీ గరిష్టంగా రూ.272 మాత్రమే ఉన్నప్పటికీ ఆ ఏడాది రాష్ట్రంలో పేదలు రూ.6,277 కోట్ల మేర లబ్ధి పొందారు. ఆ తర్వాత 2024-25 ఆర్థిక సంవత్సరంలో రోజు వారీ కూలీ రేటు రూ.300 అయినా ఏడాది మొత్తంలో పేదలు రూ.6,183 కోట్ల మేర మాత్రమే లబ్ధి పొందారు.

ఎక్కువగా నష్టపోయింది ఎస్సీ, ఎస్టీలే

- ఎస్సీ, ఎస్టీలు సహా అన్ని వర్గాల ప్రజలు ఈ ఏడాది పనుల కల్పన తక్కువైనందున ఆ మేరకు నష్టపోయారు. ఎస్సీలు గత ఆర్థిక సంవత్సరం ఈ ఆరు నెలల కాలానికి నాలుగు కోట్ల పని దినాలు ఉపాధిని పొందగా, ఈ ఏడాది 3.23 కోట్ల పని దినాలు మాత్రమే పొందారు. ఈ లెక్కన వారు 18.7 శాతం మేర ఉపాధి కోల్పోయారు. ఎస్టీలు 17.6 శాతం, ఇతరులు 11.3 శాతం మేర ఉపాధిని కోల్పోవాల్సి వచ్చింది.
- నెల్లూరు, విశాఖ జిల్లాలు మినహా మిగిలిన 24 జిల్లాల్లోనూ పేదలకు ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన తగ్గిపోవడం గమనార్హం.

4.8 శాతం మేర కుటుంబాలకు తగ్గిన పనుల కల్పన

- 2024 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య రాష్ట్రంలో ఉపాధి హామీ పథకం కింద 42.79 లక్షల కుటుంబాలు లబ్ధి పొందాయి. ప్రస్తుత 2025 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య 40.74 లక్షల కుటుంబాలు మాత్రమే పనులు పొందాయి. ఈ లెక్కన గత ఆర్థిక ఏడాది కన్నా ఈ ఏడాదిలోని ఆరు నెలల కాలంలో 4.8 శాతం మేర కుటుంబాలకు పనుల కల్పన తగ్గిపోయింది.
- గ్రామాల్లో వ్యవసాయ పనులు దొరకని ఏప్రిల్, మే నెలల్లో గత ఏడాది కన్నా ఈ ఏడాది పనుల కల్పన తగ్గిపోవడం గమనార్హం. మొత్తం ఆరు నెలల్లో ఒక్క జూన్ నెలలో మాత్రమే ఈ ఏడాది ఎక్కువగా పనుల కల్పన జరిగింది.
- గత ఆర్థిక సంవత్సరంలో ఈ ఆరు నెలల కాలంలో ఉపాధి హామీ పథకం ద్వారా పేదలకు 17.95 కోట్ల పని దినాలు లభించగా, ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో అదే ఆరు నెలల కాలానికి 15.51 కోట్ల పని దినాలు మాత్రమే లభించాయి.
- దేశ వ్యాప్తంగా ఈ ఆరు నెలల కాలంలో సగటున ఈ ఏడాది 10.4 శాతం పనుల కల్పన తగ్గిపోగా, మన రాష్ట్రంలో మాత్రం 13.6 శాతం పనుల కల్పన తగ్గిపోయింది.

డైవర్షన్‌కే మళ్లీ తెరపైకి 'లడ్డూ'

సుప్రీం ప్రశ్నలకు సమాధానమేది బాబూ?: అంబటి

- చిన్నప్పన్న గతంలో వేమిరెడ్డి దంపతుల వద్ద కూడా పనిచేశారు
- తుపాను బాధితులను ఆదుకోవడంలో బాబు సర్కారు విఫలం
- పీపీపీ పేరుతో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ

సాక్షి, అమరావతి: తుపాన్‌తో తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలను ఆదుకోవడంలో దారుణంగా విఫలమైన చంద్రబాబు ప్రభుత్వం తిరుమల కల్తీ లడ్డూ పేరుతో మరోసారి డైవర్షన్ రాజకీయాలకు తెర తీసిందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపు చర్యలను దేవుడు, ప్రజలు క్షమించరని హెచ్చరించారు. లడ్డూ వ్యవహారంలో అసత్య ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తే... సుప్రీం కోర్టు అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు బదులివ్వలేదని అంబటి స్పష్టం చేశారు. కేవలం వైఎస్సార్ సీపీ నేతలపై కక్ష సాధింపు కోసం దేవుడిని కూడా వాడుకోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. వైవీ సుబ్బారెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్నప్పుడు...పర్చేజింగ్ కమిటీలో కొలుసు పార్థసారథి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి సభ్యులుగా ఉన్నా ఎల్లో మీడియా వారి పేర్లు ఎందుకు ప్రస్తావించడం లేదని నిలదీశారు. అంబటి శుక్రవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

సుప్రీం ప్రశ్నలకు సమాధానమేది బాబూ?

పీపీపీ పేరుతో ప్రభుత్వ నూతన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ, తుపాన్‌తో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో వైఫల్యాల నుంచి దృష్టి మళ్లించేందుకు చంద్రబాబు డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. అందులో భాగమే చిన్నప్పన్న అరెస్టు. జంతు కొవ్వు కలిసిన నెయ్యితో తిరుపతి లడ్డూ తయారు చేశారని, అది కోట్లాది మంది భక్తులు తిన్నారని చంద్రబాబు గతంలో నిరాధార ఆరోపణలు చేశారు. తిరుమల లడ్డూపై ఈవో ఒకమాట, చంద్రబాబు మరోమాట చెప్పారు. దీనిపై వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి సుప్రీం కోర్టును ఆశ్రయించగా కీలక వ్యాఖ్యలు చేసింది. ఆధారాలు లేకుండా లడ్డూ ప్రసాదం కల్తీ అయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎలా చెబుతారు? అని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. చంద్రబాబు ప్రభుత్వం బురద చల్లడంలో భాగంగానే సుబ్బారెడ్డి దగ్గర 8 ఏళ్ల క్రితం పీఏగా పనిచేసిన చిన్నప్పన్నకు ఈ ఏడాది మే 31న విచారణకు రావాలని నోటీసులు ఇచ్చింది. జూన్ 6న సిట్ ఎదుట చిన్నప్పన్న హాజరు కాగా అనంతరం ఆయన ఒక వీడియో విడుదల చేశారు. విచారణ పేరుతో సుబ్బారెడ్డి, ధర్మారెడ్డిల పేరు చెప్పమని సిట్ అధికారులు తనను బలవంతం చేశారని, అందుకు తాను అంగీకరించలేదని ఆయన వెల్లడించారు. 8 ఏళ్ల క్రితం పనిచేసిన చిన్నప్పన్నను ఆ రోజు అరెస్టు చేయకుండా నాలుగు నెలల తర్వాత అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచారు. సుబ్బారెడ్డి మీద బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు. చిన్నప్పన్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, ఆయన సతీమణి ప్రశాంతిరెడ్డి దగ్గర కూడా పీఏగా పనిచేశారు. మరి దీని గురించి సిట్, ఎల్లో మీడియా ఎందుకు మాట్లాడటం లేదు? అధికార టీడీపీలో చేరి పదవుల్లో ఉన్నారు కాబట్టి వాళ్ల గురించి రాయడం లేదా? చంద్రబాబుకు సన్నిహితులైన ప్రైవేట్ వ్యాపారులే నకిలీ మద్యం వ్యాపారం చేస్తున్నారు. తంబళ్లపల్లె టీడీపీ నేత జయచంద్రారెడ్డి, ఆయన బావమరిది గిరిచంద్రారెడ్డి, పీఏ రాజేష్ మాత్రం పోలీసులకు దొరకరు. నకిలీ మద్యం కేసును వైఎస్సార్ సీపీ నేతలపై కక్ష సాధింపు చర్యలకు వాడుకుంటున్నారు. గతంలో చంద్రబాబు ఇంటి వద్దకు ప్రశ్నించడానికి వెళ్లాడని జోగి రమేష్‌పై కక్ష కట్టి జైల్లో పెట్టాలని ప్రయత్నిస్తున్నారు. మీ కక్షపూరిత రాజకీయాలను ఎదుర్కోవడానికి మేం సిద్ధం.

కళాశాల విద్యార్థి ఆత్మహత్య

వేధింపులే కారణమంటూ సహచర విద్యార్థులు ఆరోపణ

కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న సాయితేజ స్నేహితులు, సహచర విద్యార్థులు (ఇన్‌సెట్‌లో) సాయితేజ (ఫైల్)

ఎంవీపీకాలనీ: విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని సమత డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థి కోన సాయితేజ శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్న అతడి బలవన్మరణం కలకలం రేపింది. ఇద్దరు మహిళా అధ్యాపకుల వేధింపులతోనే సాయితేజ ఆత్మహత్య చేసుకున్నాడని విద్యార్థులు, అతడి తల్లిదండ్రులు ఆరోపించారు. కళాశాల విద్యార్థులు ప్రాంగణంలో ఆందోళనకు దిగారు. సహచర విద్యార్థులు, తల్లిదండ్రులు పోలీసులకు తెలిపిన మేరకు.. తోటి విద్యార్థులతో సరదాగా ఉండే సాయితేజ కొంతకాలంగా తరగతులకు హాజరుకావడంలేదు. ఈ క్రమంలో ఇద్దరు మహిళా అధ్యాపకులు వేధిస్తున్నట్లు తల్లిదండ్రులు, తమ్ముడి వద్ద పలుమార్లు వాపోయాడు. ఐదో సెమిస్టర్‌లో భాగంగా స్టాటిస్టిక్స్ రికార్డ్ పూర్తిచేసి ఇటీవల అధ్యాపకురాలికి సబ్మిట్ చేశాడు. అందులో కరెక్షన్స్ ఉన్నాయంటూ ఆమె రికార్డ్‌ను రిజెక్ట్ చేస్తూ వచ్చారు. దీంతో కొన్ని రోజులుగా సాయితేజ మరింత మనస్తాపానికి గురయ్యాడు. చాలాసార్లు కరెక్షన్లు చేసినా అధ్యాపకురాలు రికార్డ్ తీసుకోలేదు. దీంతో మరోసారి కరెక్షన్స్ చేసి సబ్మిట్ చేసేందుకు గురువారం తల్లిదండ్రులతో కలిసి కాలేజీకి వెళ్లాడు. సాయంత్రం వరకు ఆ అధ్యాపకురాలు కళాశాలకు రాకపోవడంతో తిరిగి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం కళాశాలకు వెళదామని తల్లిదండ్రులు చెప్పారు. ముందు మీరు వెళ్లండి, నేను తరువాత వస్తా.. అని సాయితేజ తల్లిదండ్రులకు, తమ్ముడికి చెప్పాడు. వారు కళాశాలకు వెళ్లి ఎంతసేపు చూసినా.. సాయితేజ రాలేదు. ఫోన్ కూడా తీయలేదు. దీంతో ఇసుకతోటలోని ఇంటికి వెళ్లిన వారికి సాయితేజ ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించాడు. పోలీసులకు సమాచారం అందించి, అతడిని మెడికవర్ హాస్పటల్‌కు తరలించారు. అప్పటికే సాయితేజ మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అనంతరం ఎంవీపీ పోలీసులు అక్కడికు చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కేజీహెచ్‌కి తరలించారు.

ఏడాదిగా లైంగిక వేధింపులు

ఏడాది కాలంగా సాయితేజ ఇద్దరు మహిళా అధ్యాపకుల వేధింపులకు గురవుతున్నట్లు సహచర విద్యార్థులు, కుటుంబసభ్యులు ఆరోపించారు. సహచర విద్యార్థులతో పాటు తమ్ముడికి కూడా సాయితేజ చాలాసార్లు ఈ విషయాన్ని చెప్పినట్లు వెల్లడించారు. ఒక అధ్యాపకురాలు 'ఉదయాన్నే నన్ను ఎందుకు విష్ చేయడంలేదు.. నిన్ను కలవాలని ఉంది.. శివాజీ పార్క్‌కి వస్తావా?.. నాగురించి ఒకసారైనా ఆలోచించవా..' వంటి మెసేజ్‌లు పంపటంతోపాటు తరచు వాట్సాప్ కాల్స్ చేస్తూ లైంగికంగా వేధిస్తున్నట్లు సాయితేజ చెప్పాడని స్నేహితులు తెలిపారు. మరో అధ్యాపకురాలు సబ్జెక్ట్ పరంగా వేధిస్తున్నట్లు ఆరోపించారు. సాయితేజ ఆత్మహత్యకు కారణమైన ఆ ఇద్దరు మహిళా అధ్యాపకులపై చర్యలు తీసుకోవాలంటూ కళాశాల ప్రాంగణంలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. అనంతరం లైంగిక వేధింపులకు సంబంధించిన వాట్సాప్ సందేశాల జిరాక్స్‌లను ఏబీవీపీ ప్రతినిధి నితిన్‌తో కలిసి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుకు అందజేశారు.

తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు

సాయితేజ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎంవీపీ పోలీసులు తెలిపారు. ఫిర్యాదుతో పాటు వాట్సాప్ సందేశాల ప్రతులను కూడా పోలీసులకు అందించారు. దీనిపై సమగ్రంగా దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై నగర పోలీసు కమిషనర్ ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించాలని ఏబీవీపీ ప్రతినిధి నితిన్ డిమాండ్ చేశారు. సాయితేజ మరణానికి కారకులైన మహిళా అధ్యాపకులపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

• ఫిట్‌నెస్

ఈ రోజుల్లో మహిళల బాధ్యతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇంట్లో గృహిణిగా, ఆఫీసుల్లో ఉద్యోగినిగా మల్టీ టాస్కింగ్‌గా పనులను చక్కబెట్టాల్సి వస్తోంది. ఇలాంటప్పుడు మైండ్ అండ్ బాడీ బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలి. అందుకు రోజువారీ వ్యాయామాలు చేయాలి. జిమ్‌కు వెళ్లలేం అనుకునేవారు ఇంట్లోనే పాటించదగిన ఫిట్‌నెస్ కేర్ గురించి తెలుసుకుని ఆచరిస్తే ఎంతో మేలు జరుగుతుంది. బాలీవుడ్ సెలబ్రిటీ జిమ్ ట్రైనర్ యాస్మిన్ చెబుతున్న జిమ్ ఫిట్‌నెస్ పాఠాలు ఇవి...

జిమ్ లేకున్నా హోమ్ చాలు



దీపికా పదుకొనే, అలియాభట్ ఫిట్‌నెస్ ట్రైనర్ యాస్మిన్ మహిళల దినచర్యలకు తగిన విధంగా ఇంట్లోనే చేసుకోదగిన ఫిట్‌నెస్‌కు మార్గనిర్దేశం చేస్తుంది. పోషకాహారంపైనా దృష్టి పెడుతుంది. మహిళల ఫిట్‌నెస్ కోసం కోర్ స్ట్రెంత్, ఫ్లెక్సిబిలిటీ, స్ట్రెంగ్త్ ట్రైనింగ్‌తో కూడిన బ్యాలెన్స్‌ను గట్టిగా చెబుతుంది. అంతేకాదు, మెనోపాజ్ వంటి దశలలో మహిళలు ఆరోగ్యంగా ఉండటానికి సరైన సూచనలనూ అందిస్తుంది.

• స్థిరత్వం ముఖ్యం

చాలా మందిలో ఫిట్‌నెస్ విషయంలో తీవ్రమైన నిర్ణయాలు ఉంటాయి. ఎక్కువ సమయం, వేగంగా వ్యాయామాలు చేయడం కంటే సరైన సమయంలో సరైన వ్యాయామాలు చేస్తూ ఫిట్‌నెస్ సాధించడం ముఖ్యం.

• సమతుల ఆహారం

ప్రాసెస్ చేసి, చక్కెర ఉన్న ఆహారాలను నివారించి ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం ఫిట్‌నెస్ లక్ష్యాలలో చాలా ముఖ్యమైనది.

• అనుకూలమైన వ్యాయామాలు

ఇంట్లో, జిమ్‌లో ఎక్కడైనా చేయడానికి ఎన్నో రకాల వ్యాయామాలు ఉన్నాయి. నిత్యం బిజీగా ఉండే వ్యక్తులు కూడా అనుకూలమైనవి ఎంచుకొని చేయవచ్చు.

ఇంట్లోనే చేయదగిన కొన్ని వ్యాయామాలు

• ట్రైసెప్ డిప్స్

మీ ట్రైసెప్స్ కోసం డిప్స్ చేయడానికి బలమైన కుర్చీని ఉపయోగించవచ్చు.

• అప్పర్‌కట్, పంచ్

చేతులను బలోపేతం చేసేలా బాక్సింగ్ విధానంలో కదలికలు ఉండాలి.

• డబుల్ లెగ్ స్ట్రెచ్

నేలపైన పడుకొని, మోకాళ్ళను ఛాతీ వద్దకు తీసుకురావడం, తిరిగి చేతులు, కాళ్లను యధాస్థానానికి తీసుకువెళ్లడం.. ఇలా పదే పదే చేయడం ద్వారా ఉదర కండరాలలో మార్పులు తీసుకురావచ్చు.

• స్ట్రెయిట్ లెగ్ లిఫ్టులు

నేలమీద వీపుపై పడుకుని, కాళ్లను సమాంతరంగా చాపుతూ పైకి ఎత్తాలి. తర్వాత తిరిగి కిందకు చేర్చాలి.

• మడమ స్పర్శ

నేలమీద పడుకొని, మోకాళ్ల దగ్గర కాళ్లను వంచి, చేతులతో మడమలను తాకడానికి ప్రయత్నం చేయాలి.

• వ్యాయామం చేసేటప్పుడు శ్వాస లయను కూడా ఒక రిథమ్‌గా నిర్వహించడం ముఖ్యం. ఎటువంటి గాయం కాకుండా మరొకరి పర్యవేక్షణలో సాధన చేయడం ఉత్తమం.

• నిటారుగా నిల్చొని, ఒక చేతిని తలకిందుగా పట్టుకుని, నెమ్మదిగా వంగి పాదాన్ని మరొక చేతితో తాకండి. అలాగే రెండో చేతితో చేయాలి.

తక్కువ పరికరాలతో వ్యాయామాలు

• హాలో డంబెల్

పాదాలను, భుజాలను వెడల్పుగా ఉంచి భుజాలు, ట్రైసెప్స్, వీపును లక్ష్యంగా చేసుకోవడానికి రెండు చేతులతో డంబెల్‌ను పట్టుకొని, దానిని తల చుట్టూ తిప్పాలి.

• బ్యాండ్ ట్విస్ట్

మార్కెట్లో జిమ్ బ్యాండ్స్ లభిస్తాయి. కాళ్లు, చేతులతో ఈ బ్యాండ్ పట్టుకుంటూ ఎగువ, దిగువ వీపు కండరాలపై నిమగ్నం చేయాలి.

• కెటిల్‌బెల్

ఇది సైడ్ బెండ్ చేయడానికి బాగా ఉపయోగపడే మరొక పరికరం. ఈ కెటిల్‌బెల్ తో మోచేయి నుండి మోకాలికి ఒక డైనమిక్ కదలిక ఉంటుంది. దీనివల్ల నడుము టోన్ అవ్వడమే కాకుండా, కోర్ కో ఆర్డినేషన్ కూడా మెరుగుపడుతుంది. చేతితో కెటిల్‌బెల్ తీసుకొని, బరువు ఉన్న వైపు పక్కకు వంగి, రెండో మోకాలిని మోచేయి కలిసే విధంగా పైకి ఎత్తాలి. ఇలా పది నుంచి పన్నెండు సార్లు చేయాలి.

• మెడిసిన్ బాల్ ట్విస్ట్

దీనితో వ్యాయామం చేస్తే పక్కలు బలోపేతం అవుతాయి. ఇందులో ఛాతీ స్థాయిలో మెడిసిన్ బాల్ పట్టుకుని, తల కింద నుంచి ఒక వైపు నుండి మరొక వైపుకు కదలించాల్సి ఉంటుంది.

రోజులో ఖాళీ కడుపుతో కొంత సమయం ఈ వ్యాయామాలు చేస్తే మైండ్‌కు–బాడీకీ మధ్య సమతుల్యత ఏర్పడుతుంది. పనులకు తగినట్టు శక్తిని పుంజుకోవడానికి, శారీరక చురుకుదనం పెంపొందించుకోవడానికి, పోషకాహారంపై దృష్టి పెట్టడానికి ఈ పై వ్యాయమాలు పనిచేస్తాయి.

తొక్కే కదా... అని తీసి వాడకండి

మార్కెట్ నుంచి మన ఇంటికి ఉల్లిపాయలను తీసుకువచ్చినప్పుడు, చాలా సార్లు ఉల్లిపాయలో నల్లటి పొర కనిపిస్తుంది. సాధారణంగా ఈ పొర తొక్క లోపల కనిపిస్తుంది. మనం దీనిని ఏదో దుమ్ముగా భావించి, కడిగి వాడుకుంటాం. కానీ ఇది నల్లటి ఫంగస్. దీని కారణంగా అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలాంటి ఉల్లిపాయలు తినడం వల్ల కలిగే నష్టాలేంటో తెలుసుకుందాం.

బ్లాక్ ఫంగస్ ఉన్న ఉల్లిపాయలు తినడం వల్ల అది మన రోగనిరోధక శక్తిపై ప్రభావం చూపిస్తుంది. దీంతో, అనేక వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉంది. ఇప్పటికే తక్కువ రోగనిరోధక శక్తి ఉన్నవారు ఈ ఉల్లిపాయల జోలికి పోకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఉల్లిపాయలపై నల్లటి మచ్చలు ఒక రకమైన ఫంగల్ ఇన్ఫెక్షన్. ఇలాంటి వాటిని తినడం వల్ల మ్యూకోర్మైకోసిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఈ ఇన్ఫెక్షన్ చాలా హాని కలిగిస్తుంది. వివిధ అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉంది. అందుకే ఇలాంటి ఉల్లిపాయల్ని తినకపోవడమే మేలు.

ఉల్లిపాయ నుంచి ఆ భాగాన్ని తీసివేసి తింటే అది ప్రాణాపాయం కలిగించదు. కానీ, ఇది కొంతమందిలో అలెర్జీని కలిగిస్తుంది. ముఖ్యంగా ఇప్పటికే అలెర్జీలు ఉన్నవారు ఇలాంటి ఉల్లిపాయల్ని తినకూడదు. అదేవిధంగా, ఉబ్బసం ఉన్న వారికి ఇది హానికరం. ఈ ఫంగస్ గాలిలో వ్యాపించి, ఉబ్బసం ఉన్న వ్యక్తి దానిని పీల్చినప్పుడు, అది హాని కలిగిస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉల్లిపాయను ఒకటి లేదా రెండు పొరలను తీసివేసిన తర్వాత మాత్రమే వాడండి లేదా ఉల్లిపాయలు కొనేటప్పుడు, తొక్క నల్లగా ఉండకుండా చూసుకోండి.

మరో ముఖ్య విషయం... ఉల్లిపాయలను ఫ్రిజ్‌లో ఉంచకూడదు. ఒకవేళ మీరు ఉల్లిపాయలను ఫ్రిజ్‌లో ఉంచాలనుకుంటే దానిపై ఎటువంటి నల్లటి ఫంగస్ ఉండకూడదు. అలా ఉంటే అది ఇతర ఆహార పదార్థాలతో కలిసిపోయి విషంగా మారుతుంది. అందుకే ఇలాంటి తప్పులు చేయకండి.

లివర్ సమస్యలకు హెన్నాతో చెక్?

జుట్టు, చర్మం రంగును మార్చే గుణం హెన్నాకు ఉంది. అయితే ఇది అందాన్ని పెంచడమే కాదు.. ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని చెప్తున్నారు నిపుణులు. తాజాగా జరిగిన అధ్యయనం ప్రకారం సహజమైన హెన్నా లివర్ సమస్యలను దూరం చేస్తుందని గుర్తించారు. ఇంతకీ ఇది ఎంతవరకు నిజం. హెన్నా ప్రభావం కాలేయంపై ఎలా ఉంటుందో చూద్దాం.

ఒసాకా మెట్రోపాలిటన్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల ప్రకారం.. హెన్నాలోని లాసోనియా ఇనర్మిస్ అనే రంగు.. లివర్ ఫైబ్రోసిస్‌కు చికిత్స చేయగలదని గుర్తించారు. అధిక మద్యపానం వల్ల, జీవనశైలి వల్ల వచ్చే దీర్ఘకాలిక కాలేయ సమస్యలను తగ్గించడంలో హెన్నా మంచి ఫలితాలు ఇస్తుందని అంటున్నారు శాస్త్రవేత్తలు.

అధ్యయన ఫలితాలు ఇవే..

ఒసాకా మెట్రోపాలిటన్ విశ్వవిద్యాలయం ఒక రసాయన స్క్రీనింగ్ వ్యవస్థను అభివృద్ధి చేసింది. కాలేయ సమతుల్యతను కాపాడే యాక్టివేటెడ్ హెపాటిక్ స్టెలేట్ కణాలపై నేరుగా పని చేసే పదార్థాలను గుర్తించడంలో ఇది సహాయపడుతుంది. ఈ వ్యవస్థను ఉపయోగించి.. లాసోన్‌ను హెపాటిక్ స్టెలేట్ కణాల యాక్టివేషన్‌ను ఇది నిరోధిస్తున్నట్లు గుర్తించారు. ఎలుకలపై చేసిన అధ్యయనంలో లివర్ ఫైబ్రోసిస్ తగ్గినట్లు తెలుసుకున్నారు.

అధ్యయనంలో హెపాటిక్ స్టెలేట్ కణాల్లోని యాంటీ ఆక్సిడెంట్ ఫంక్షన్లతో సంబంధం ఉన్న అప్ రెగ్యులేటెడ్ సైటోగ్లోబిన్‌ను గుర్తించారు. అంటే ఈ కణాలు సాధారణ కణాలుగా మారుతున్నాయన్నమాట.హెన్నాలోని లాసోన్ ద్వారా ఔషధాలు తయారు చేస్తే.. లివర్ ఫైబ్రోసిస్‌ను నియంత్రించవచ్చని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. హెపాటిక్ స్టెలేట్ కణాలను యాక్టివేట్ చేసి.. ఔషధాలను రవాణా చేయగల డ్రగ్ డెలివరీ సిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు శాస్త్రవేత్తలు చెప్తున్నారు. దానిని లివర్ ఫైబ్రోసిస్ ఉన్న రోగులకు అందుబాటులో ఉంచేలా ప్లాన్ చేస్తున్నామని ఒసాకా మెట్రోపాలిటన్ విశ్వవిద్యాలయంలో గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ మెడిసన్ డాక్టర్ అట్సుకో డైకోకు తెలిపారు.

న్యూ ప్రొడక్ట్: రోబో షూస్

మార్నింగ్ వాక్ మజాగా....

‘మార్నింగ్ వాక్ మంచిది’ అనే విషయం తెలిసినా... ‘మార్నింగ్ వాక్ చేయాలంటే బద్ధకంగా ఉంది’ అని మీకు అనిపిస్తుందా? ‘కొంచెం దూరం కూడా పరుగెత్తలేను బాబోయ్’ అనేవారిలో మీరూ ఉన్నారా? అయితే ‘ప్రాజెక్ట్ యాంప్లిఫై’ గురించి మీరు తెలుసుకోవాల్సిందే...

ప్రాజెక్ట్ యాంప్లీఫై అనే రోబోటిక్ షూస్‌ను మార్కెట్‌లోకి తీసుకువచ్చింది నైక్ కంపెనీ. తక్కువ శ్రమతో, ఎక్కువ దూరం వేగంగా నడవడానికి ఈ సరికొత్త ఫుట్‌వేర్ ఉపయోగపడుతుంది. ‘నడక, పరుగు, జాగింగ్‌కు సంబంధించి ఇది సౌకర్యవంతమైన ఆవిష్కరణ’గా ప్రాజెక్ట్ యాంప్లీఫై గురించి తెలియజేసింది నైక్. తేలికైన మోటర్, డ్రైవ్‌బెల్ట్, రీచార్జబుల్ బ్యాటరీ ఈ రోబోటిక్ షూస్‌లో ఉంటాయి. నడక, రన్నింగ్, జాగింగ్‌ను సులభతరం చేయడమే కాదు... మైలుదూరాన్ని పది నుంచి పన్నెండు నిమిషాల వేగంతో అధిగమించే అథ్లెట్లకు ఈ ప్రాజెక్ట్ యాంప్లీఫై సౌకర్యంగా ఉంటుందని, ఎలక్ట్రిక్ బైక్‌లు సైక్లిస్ట్‌లకు ఎలా సహాయపడతాయో అదే విధంగా రోజువారీ కదలికలకు అదనపు శక్తిని అందించడానికి ప్రాజెక్ట్ యాంప్లీఫై సహాయపడుతుందని తెలియజేసింది నైక్.

సాక్షి సినిమా

కలనొదిలి కనుపాపే ఉంటుందా...

• కామాక్షి, ‘అల్లరి’ నరేశ్

‘అల్లరి’ నరేశ్ హీరోగా నటించిన తాజా చిత్రం ‘12ఏ రైల్వే కాలనీ’. ‘పొలిమేర, పొలిమేర 2’ చిత్రాల ఫేమ్ డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ ఈ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్స్ అందించడంతో పాటు షో రన్నర్‌గా వ్యవహరించారు. ఈ సినిమాలో కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించారు. ఈ చిత్రం ద్వారా నాని కాసరగడ్డ దర్శకునిగా పరిచయమవుతున్నారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 21న విడుదల కానుంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ సినిమా నుంచి ‘కన్నొదిలి... కలనొదిలి...’ అంటూ సాగే తొలి లిరికల్ వీడియో సాంగ్‌ని శుక్రవారం విడుదల చేశారు మేకర్స్. దేవ్ పవార్ సాహిత్యం అందించిన ఈ పాటని హేషమ్ అబ్దుల్ వాహబ్ పాడారు. భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ‘హే.. కన్నొదిలి... కలనొదిలి కనుపాపే ఉంటుందా.., నిన్నొదిలి... నే కదిలి కాసేపైనా ఉంటానా..., నువు పిలిచే పిలుపొదిలి ఎవరేమన్నా వింటానా.., నిను గెలిచే దారొదిలి అడుగైనా వేస్తానా...., చిన్ని నవ్వుతోటి చిట్టి గుండె కొయ్యకే.., గల్లా పట్టి తొయ్యకే... బెట్టు నువ్వు సెయ్యకే...’ అంటూ ఈ పాట సాగుతుంది.

చిన్ని గుండెలో...

• రామ్, భాగ్యశ్రీ భోర్సే

‘‘రంగు రంగు తారలన్ని తొంగి తొంగి ఒక్కసారి చూస్తున్నాయ్ ఏంటిలా... పైన లేని వెన్నెలంతా నేల మీదకొచ్చినట్లు నువ్వంటే చూడవా...’ అంటూ మొదలవుతుంది ‘ఆంధ్ర కింగ్ తాలూకా’ సినిమాలోని ‘చిన్ని గుండెలో..’ పాట. రామ్, భాగ్యశ్రీ భోర్సే హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ఇది. పి. మహేశ్‌బాబు దర్శకత్వంలో గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ–సిరీస్ ఫిలిమ్స్‌ల సమర్పణలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా నవంబరు 28న విడుదల కానుంది. శుక్రవారం ఈ సినిమాలోని ‘చిన్ని గుండెలో..’ పాట లిరికల్ వీడియోను రిలీజ్ చేశారు. ‘చిన్ని గుండెలో అన్ని ఆశలా... ఇంకా ఎన్ని దాచినావో దాని లోపల... నా ఊహలో ఇలా తేలవే అలా... వింతలెన్నో చూపుతాను...’’ అంటూ సాగుతుందీ పాట. కృష్ణకాంత్ సాహిత్యం అందించిన ఈ పాటను మెర్విన్ సాలోమన్, సత్య యామినీ పాడారు. వివేక్ – మెర్విన్‌ల ద్వయం ఈ సినిమాకు సంగీతం అందించారు. ఉపేంద్ర, రావు రమేశ్, మురళీ శర్మ, సత్య, రాహుల్ రామకృష్ణ, వీటీవీ గణశ్ ఈ చిత్రంలోని కీలక పాత్రలు పోషించారు.

మహేశ్‌తో సందీప్ సినిమా?

• మహేశ్‌బాబు

మహేశ్‌బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో అంతర్జాతీయ స్థాయిలో ‘ఎస్ఎస్ఎమ్‌బీ 29’ (వర్కింగ్ టైటిల్) సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం 2027లో విడుదల కావొచ్చనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రం తర్వాత మహేశ్‌బాబు ఏ దర్శకుడితో సినిమా చేయనున్నారనే చర్చ కొంత కాలంగా తెలుగు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే కొంతమంది దర్శకుల పేర్లు తెరపైకి వచ్చాయి. తాజాగా ‘అర్జున్ రెడ్డి, యానిమల్’ సినిమాలతో ప్రేక్షకులను మెప్పించిన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా పేరు మరోసారి తెరపైకి వచ్చింది. ‘అర్జున్ రెడ్డి’ తర్వాత మహేశ్‌బాబుతో ఓ సినిమా చేయాలని సందీప్ రెడ్డి ప్రయత్నాలు చేశారనే వార్త అప్పట్లో ప్రచారమైంది. ఇప్పుడు ఆ సమయం వచ్చిందని, మహేశ్‌బాబు–సందీప్ రెడ్డిల కాంబినేషన్‌లో ఓ సినిమా రూపొందేందుకు సన్నాహాలు మొదలయ్యాయని భోగట్టా. ఇక ప్రస్తుతం ‘ఎస్ఎస్ఎమ్‌బీ 29’తో మహేశ్‌బాబు బిజీగా ఉన్నారు. మరోవైపు ప్రభాస్‌తో ‘స్పిరిట్’ సినిమా చేయనున్నారు సందీప్ రెడ్డి. ఇలా మహేశ్, సందీప్ తమ ప్రస్తుత ప్రాజెక్ట్‌లను పూర్తి చేసిన తర్వాత వీరి కాంబినేషన్‌లోని సినిమా పై ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

• సందీప్ రెడ్డి

ఘనంగా అల్లు శిరీష్ నిశ్చితార్థం

ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ తనయుడు, హీరో అల్లు అర్జున్ సోదరుడు, హీరో శిరీష్ నిశ్చితార్థం హైదరాబాద్‌కి చెందిన నయనికతో జరిగింది. శుక్రవారం హైదరాబాద్‌లో ఇరు కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, స్నేహితులు, బంధువులు హాజరై, శిరీష్–నయనికలకు శుభాకాంక్షలు తెలిపారు. నిశ్చితార్థ వేడుకకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారాయి.

బాపుతో సినిమా మిస్సయ్యాననే లోటు తీరింది

- సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్

• ఆర్పీ పట్నాయక్, సాహితి, త్రినాథ్, బళ్లారి శంకర్

‘‘బాపుగారి సినిమాకి పని చేసే అవకాశం నాకు లేకుండా పోయింది. ‘ఇట్లు మీ ఎదవ’ కథ విన్నాక... ఈ సినిమాకి పని చేస్తే బాపుగారి చిత్రం మిస్ అయ్యాననే లోటు తీరుతుందనే అనుభూతి కలిగింది. ఈ చిత్రానికి టైటిల్ సూచించింది నేనే. కథ విన్నప్పుడే హిట్ వైబ్ వచ్చింది. ఈ మూవీ చూసిన తర్వాత ఇంతకంటే మంచి టైటిల్ మరొకటి లేదనిపించింది. యువత తమ తల్లిదండ్రులతో కలసి చూసేలా ఈ సినిమా ఉంటుంది’’ అని సంగీత దర్శకుడు ఆర్పీ పట్నాయక్ తెలిపారు. త్రినాథ్ కఠారి హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం ‘ఇట్లు మీ ఎదవ’. సాహితీ ఆవంచ హీరోయిన్‌గా నటించారు. సంజీవని ప్రొడక్షన్స్‌పై బళ్లారి శంకర్ నిర్మించిన ఈ సినిమా త్వరలో విడుదల కానుంది. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో, దర్శకుడు త్రినాథ్ కఠారి మాట్లాడుతూ– ‘‘మా సినిమాకి కథే హీరో. ఇది ఒక తండ్రీ కొడుకుల కథ, తండ్రీ కూతుళ్ల కథ, ఒక అమ్మాయి, అబ్బాయి కథ. ఈ సినిమా 100 శాతం ప్రేక్షకులను నవ్విస్తుంది’’ అని చెప్పారు. ‘‘నిర్మాతగా ఇది నా తొలి చిత్రం. అందరూ సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను’’ అన్నారు బళ్లారి శంకర్. కెమెరామేన్ జగదీష్, డైరెక్టర్ తేజ మార్ని, నటీనటులు మధుమణి, రిషి, గోపరాజు రమణ, దేవీప్రసాద్, తాగుబోతు రమేశ్ తదితరులు మాట్లాడారు.

నేను రెడీ అంటున్న మిక్కీ జే మేయర్

• త్రినాథరావు, మిక్కీ జే మేయర్

‘నువ్విలా, జీనియస్, రామ్ లీలా, సెవెన్’ వంటి చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న హవీష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం ‘నేను రెడీ’. ‘సినిమా చూపిస్త మావ, నేను లోకల్, ధమాకా, మజాకా’ చిత్రాల ఫేమ్ త్రినాథరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో కావ్యా థాపర్ హీరోయిన్. హార్నిక్స్ ఇండియా ఎల్ఎల్‌పీ బ్యానర్‌పై నిఖిల కోనేరు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి మిక్కీ జే మేయర్ సంగీతం అందిస్తున్నట్లు ప్రకటించారు మేకర్స్. త్రినాథరావు, మిక్కీ కలిసి ఉన్న ఫొటోని రిలీజ్ చేశారు. ‘‘పూర్తి స్థాయి వినోదాత్మకంగా రూపొందుతోన్న చిత్రం ‘నేను రెడీ’. త్రినాథరావు నక్కిన, మెలోడీ కంపోజర్ మిక్కీ జే మేయర్ కాంబినేషన్‌లో ఈ సినిమాలో మాస్, మెలోడియస్ ట్యూన్స్ అద్భుతంగా ఉంటాయని ఆశించవచ్చు’’ అని చిత్రబృందం పేర్కొంది. ఈ సినిమాకి కెమెరా: నిజార్ షఫీ.

క్రైమ్... థ్రిల్

• సంధ్య, అశోక్ కుమార్, పార్థసారథి

నిహాల్, ప్రియా దేశ్‌పాగ్, అర్జున్ దేవ్, కాజల్ తివారి, జీవ కోచెర్ల, నవీన్ రాజ్, చిట్టిబాబు, ఆనంద్ భారతి, రైజింగ్ రాజు, అప్పారావు, నాగి ముఖ్య తారలుగా నటించిన చిత్రం ‘సందిగ్ధం’. పార్థసారధి కొమ్మోజు దర్శకత్వంలో సంధ్య తిరువీధుల నిర్మించారు. ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌కి నటుడు, నిర్మాత అశోక్ కుమార్ అతిథిగా హాజరయ్యారు. టీజర్‌ని రిలీజ్ చేసిన అనంతరం అశోక్ కుమార్ మాట్లాడుతూ– ‘‘ప్రస్తుత పరిస్థితుల్లో పది, పదిహేను కోట్ల రూపాయలు లేకపోతే సినిమా తీయలేక పోతున్నారు. అలాగే కరోనా తర్వాత పరిస్థితులు మారిపోయాయి. మంచి టాక్ వస్తేనే జనాలు థియేటర్లకు వస్తున్నారు. ‘సందిగ్ధం’ టీజర్ గ్రిప్పింగ్‌గా ఉంది. ఈ చిత్రం సక్సెస్ అవ్వాలి’’ అన్నారు. పార్థసారధి కొమ్మోజు మాట్లాడుతూ – ‘‘సస్పెన్స్, క్రైమ్, థ్రిల్ నేపథ్యంలో రూపొందిన చిత్రం ‘సందిగ్ధం’. ఇలాంటి కథ ఇంతవరకు రాలేదని చెప్పొచ్చు. నన్ను దర్శకుణ్ణి చేయాలని ఎంతో కష్టపడి ఈ సినిమాను నిర్మించారు నా భార్య సంధ్య’’ అని చెప్పారు. ‘‘మా ‘సందిగ్ధం’ చిత్రాన్ని అందరూ ఆదరించాలి’’ అని నిహాల్, అర్జున్ దేవ్, ప్రియా దేశ్‌పాగ్, సంగీత దర్శకుడు గౌతమ్, నటులు నవీన్ రాజు, నరసింహ రాజు కోరారు.

స్టాక్ మార్కెట్లు (తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు	
సెన్సెక్స్ ▽ 466	నిఫ్టీ ▽ 156
83,939	25,722

విదేశీ సూచీలు			
నాస్‌డాక్	23,651	△	68
డోజోన్స్	47,407	▽	115
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,720	▽	40
డాక్స్	23,949	▽	170
పాంఘై	3,955	▽	32
నికాయ్	52,411	△	1,086

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	88.00	89.02
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	114.04	118.38
€	యూరో	ఎస్‌బీఐ	101.36	104.10
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	57.11	58.54
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	55.82	59.71
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	65.83	69.53
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	22.64	24.13
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.12	24.38
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.55	13.37

సెన్సెక్స్ 466 పాయింట్లు మైనస్

- ప్రపంచ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు
- ప్రైవేటు బ్యాంకులు, మెటల్ షేర్లలో లాభాల స్వీకరణ

ముంబై: ప్రైవేటు బ్యాంకులు, మెటల్, విద్యుత్ షేర్లలో లాభాల స్వీకరణతో స్టాక్ సూచీలు రెండో రోజూ నష్టపోయాయి. విదేశీ ఇన్వెస్టర్ల విక్రయాలు, ఆర్థిక కార్పొరేట్ ఫలితాలు మెప్పించకపోవడం, వడ్డీరేట్ల పెంపు ఉండవన్న ఫెడ్ రిజర్వ్ సంకేతాలు ఇన్వెస్టర్లను నిరాశపరిచాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూలతలు సెంటిమెంట్‌ను బలహీనపరిచాయి. ఫలితంగా శుక్రవారం సెన్సెక్స్ 466 పాయింట్లు నష్టపోయి 83,939 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 156 పాయింట్లు పతనమై 25,722 వద్ద నిలిచింది. ఉదయమే బలహీనంగా మొదలైన సూచీలు రోజంతా నష్టాల్లో ట్రేడయ్యాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 498 పాయింట్లు కోల్పోయి 83,906 వద్ద, నిఫ్టీ 167 పాయింట్లు కుప్పకూలి 25,711 వద్ద కనిష్టాన్ని తాకాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా ప్రెసిడెంట్ జిన్‌పింగ్ భేటీ నేపథ్యంలో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. ఆసియాలో జపాన్ (2%), కొరియా (0.50%) మార్కెట్లు మాత్రమే లాభపడ్డాయి. చైనా, హాంగ్‌కాంగ్, సింగపూర్ సూచీలు 1% నష్టపోయాయి. యూరప్ మార్కెట్లు అరశాతం నష్టపోయాయి.

- బ్యాంకింగ్ రంగ ఇండెక్సులకు సంబంధించి డెరివేటివ్స్ కాంట్రాక్టుల పునర్వ్యవస్థీకరణకు సెబీ ప్రతిపాదనలతో బ్యాంకుల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఫలితంగా కొటక్ మహీంద్రా బ్యాంకు 1.50%, ఐసీఐసీఐ బ్యాంకు 1.28%, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు 1%, యాక్సిస్ బ్యాంకు అరశాతం చొప్పున నష్టపోయాయి. సెన్సెక్స్ కోల్పోయిన మొత్తం పాయింట్లలో ఈ షేర్ల వాటాయే 300 పాయింట్లు కావడం గమనార్హం.
- బీఎస్‌ఈలో రంగాల వారీ ఇండెక్సుల్లో యుటిలిటీ 1.28%, మెటల్ 1.15%, విద్యుత్ 1.08%, సర్వీసెస్, కమోడిటీస్ 1%, కన్సూమర్ డ్యూరబుల్స్, ఫైనాన్సియల్ సర్వీసెస్ అరశాతానికి పైగా నష్టపోయాయి. మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు 0.55%, 0.40% చొప్పున పతనమయ్యాయి. నష్టాల మార్కెట్లోనూ ఐటీ, ఇండస్ట్రియల్స్, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది.

బంగారం అప్..వెండి డౌన్

- రూ.2,200 జంప్
- ఢిల్లీలో ధర రూ.1,25,600
- రూ.2,000 నష్టపోయిన వెండి

న్యూఢిల్లీ: పసిడి ధర మరోసారి పుంజుకుంది. ఢిల్లీ మార్కెట్లో శుక్రవారం 99.9 శాతం స్వచ్ఛత బంగారం 10 గ్రాములకు రూ.2,200 లాభపడి రూ.1,25,600కు చేరుకుంది. మరోవైపు వెండి కిలోకి రూ.2,000 నష్టపోయి రూ.1,53,000కు చేరింది. అంతర్జాతీయంగా స్పాట్ మార్కెట్లో పసిడి ఔన్స్‌కు అర డాలర్ నష్టంతో 4,003 డాలర్ల స్థాయిలో ట్రేడవుతోంది. కామెక్స్ ఫ్యూచర్స్‌లో 18 డాలర్లు లాభపడి 4,034 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఔన్స్ వెండి ధర 49 డాలర్లకు పుంజుకుంది. ''అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం సానుకూలంగా ముగిసినప్పటికీ.. ఇరు దేశాల మధ్య దీర్ఘకాల పోటీపై నెలకొన్న ఆందోళనలు సమసిపోలేదు. దీంతో పెట్టుబడుల సాధనంగా పసిడికి తిరిగి డిమాండ్ ఏర్పడింది'' అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీ విభాగం అనలిస్ట్ సామిల్ గాంధీ వివరించారు.

హోండా నుంచి 10 కొత్త మోడల్స్

2030 నాటికి భారత్ మార్కెట్లో

న్యూఢిల్లీ: భారత్‌లో అమ్మకాలు, మార్కెట్ వాటాను మరింతగా పెంచుకోవడంపై జపాన్ ఆటో దిగ్గజం హోండా దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా 2030 నాటికి దేశ మార్కెట్లో 10 కొత్త మోడల్స్‌ను ప్రవేశపెట్టనుంది. వీటిలో ఏడు ఎస్‌యూవీలు ఉండనున్నాయి. తమ వ్యాపార వృద్ధికి అమెరికా, జపాన్ తర్వాత భారత అత్యంత కీలకమైన మార్కెట్ అని హోండా మోటార్స్ డైరెక్టర్ తోషిహిరో మిబె తెలిపారు. ప్రస్తుతం ఏటా 43 లక్షల యూనిట్లుగా ఉన్న మార్కెట్ 2030 నాటికి 60 లక్షల యూనిట్ల స్థాయికి చేరుతుందని అంచనాలు ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మరిన్ని ప్రీమియం అంతర్జాతీయ వాహనాలు, స్థానికంగా తయారీ చేసిన మోడల్స్‌ను ప్రవేశపెట్టనున్నామని చెప్పారు. టూ-వీలర్ల తరహాలోనే కార్ల తయారీకి సంబంధించి కూడా భారతీయ సరఫరా కేంద్రంగా పని చేసే వ్యూహంపై కసరత్తు చేస్తున్నట్లు మిబె చెప్పారు.

మారుతీ లాభం అప్

- క్యూ2లో రూ. 3,349 కోట్లు
- నికర అమ్మకాల్లో కొత్త రికార్డ్

న్యూఢిల్లీ: కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ ఇండియా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదిన జులై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 8 శాతం ఎగసి రూ. 3,349 కోట్లను తాకింది. ఎగుమతులు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 3,103 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మరింత అధికంగా రూ. 37,449 కోట్ల నుంచి రూ. 42,344 కోట్లకు బలపడింది. మొత్తం వ్యయాలు సైతం రూ. 33,879 కోట్ల నుంచి రూ. 39,018 కోట్లకు పెరిగాయి. ఈ కాలంలో మొత్తం వాహన విక్రయాలు 2 శాతం వృద్ధితో 5,50,874 యూనిట్లకు పరిమితమయ్యాయి. దీంతో కంపెనీ చరిత్రలోనే అత్యధికంగా రూ. 40,136 కోట్ల నికర అమ్మకాలు సాధించింది. గత క్యూ2లో రూ. 35,589 కోట్ల అమ్మకాలు నమోదయ్యాయి. అయితే జీఎస్‌టీ సవరణ నేపథ్యంలో దేశీ విక్రయాలు 5 శాతం క్షీణించి 4,40,387 యూనిట్లకు పరిమితంకాగా.. ఎగుమతులు మాత్రం 42 శాతం జంప్‌చేసి 1,10,487 యూనిట్లను తాకాయి.

చిన్న కార్లకు డిమాండ్

వస్తు, సేవల పన్ను(జీఎస్‌టీ) తగ్గింపు ప్రభావంతో చిన్న కార్లకు డిమాండ్ పుంజుకున్నట్లు మారుతీ సుజుకీ ఇండియా చైర్మన్ ఆర్‌సీ భార్గవ పేర్కొన్నారు. తద్వారా దేశీ వినియోగదారులు పెద్ద కార్లవైపు మళ్లుతున్నారన్న అభిప్రాయాలు తప్పని నిరూపితమైనట్లు వ్యాఖ్యానించారు. వెరసి కొన్ని కార్ల కంపెనీలు ప్రొడక్ట్ మిక్స్‌లో సవరణలు చేపట్టవచ్చని అభిప్రాయపడ్డారు. కాగా.. ఏదో తయారీ ప్లాంటుపై కంపెనీ త్వరలోనే నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. జీఎస్‌టీ రేట్ల తగ్గింపుతో చిన్న కార్ల విక్రయాలు ఊపందుకున్నట్లు తెలియజేశారు. దీంతో రిటైల్ అమ్మకాలలో రికార్డ్ సాధించినట్లు పేర్కొన్నారు.

బీఎస్‌ఈలో షేరు నామమాత్ర నష్టంతో రూ. 16,192 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో రూ. 15,958 వద్ద కనిష్టాన్ని తాకింది.

ద్రవ్యలోటు నియంత్రణలోనే

- లక్ష్యంలో 36.5 శాతానికి చేరిక
- సెప్టెంబర్ చివరికి రూ.5,73,123 కోట్లు

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వ ద్రవ్యలోటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలలకు (ఏప్రిల్–సెప్టెంబర్) రూ.5,73,123 కోట్లుగా నమోదైంది. పూర్తి ఆర్థిక సంవత్సరానికి (2025–26) జీడీపీలో ద్రవ్యలోటు 4.4 శాతంగా (రూ.15.69 లక్షల కోట్లు) ఉంటుందని ప్రభుత్వం బడ్జెట్ అంచనాల్లో పేర్కొనడం గమనార్హం. ఈ ప్రకారం చూస్తే మొత్తం లక్ష్యంలో ద్రవ్యలోటు 36.5 శాతానికి చేరినట్టు తెలుస్తోంది. సరిగ్గా క్రితం ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో ద్రవ్యలోటు పూర్తి ఆర్థిక సంవత్సరం లక్ష్యంలో 29 శాతంగానే ఉండడం గమనించొచ్చు. ఏప్రిల్–సెప్టెంబర్ మధ్య రూ.12.29 లక్షల కోట్ల ఆదాయం పన్ను రూపంలో ప్రభుత్వానికి వచ్చింది. రూ.4.66 లక్షల కోట్లు పన్నేతర ఆదాయం కాగా, రూ.34,770 కోట్లు రుణేతర మూలధనం రూపంలో సమకూరింది. ఇందులో రూ.6.31 లక్షల కోట్లను రాష్ట్రాలకు (పన్నుల వాటా కింద) కేంద్రం బదిలీ చేసింది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చితే రూ.86,948 కోట్లు అధికంగా బదిలీ అయింది. మొత్తం వ్యయం రూ.23 లక్షల కోట్లుగా ఉంది. రెవెన్యూ వ్యయాల్లో రూ.5.78 లక్షల కోట్లు వడ్డీ చెల్లింపులకు ఖర్చు కాగా, రూ.2.02 లక్షల కోట్లు సబ్సిడీలపై వెచ్చించింది. ప్రభుత్వ మూలధన వ్యయం 40% పెరగడాన్ని (రూ.5.7 లక్షల కోట్లు) ఇక్రా ముఖ్య ఆర్థికవేత్త అదితినాయర్ స్వాగతించారు.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..	
యాపిల్ ఆదాయం రికార్డు	పట్టాలు కాదు పనిలో నైపుణ్యం కావాలి

నారాయణ హృదయాలయ చేతికి ప్రాక్టీస్ ప్లస్ గ్రూప్

డీల్ విలువ రూ. 2,200 కోట్లు

న్యూఢిల్లీ: హెల్త్‌కేర్ చెయిన్ నారాయణ హృదయాలయ తాజాగా బ్రిటన్‌కి చెందిన ప్రాక్టీస్ ప్లస్ గ్రూప్ హాస్పిటల్స్‌ను కొనుగోలు చేయనుంది. ఇందుకోసం 188.78 మిలియన్ పౌండ్లు (సుమారు రూ. 2,200 కోట్లు) వెచ్చించనుంది. అనుబంధ సంస్థ నారాయణ హృదయాలయ ద్వారా ప్రాక్టీస్ ప్లస్‌లో 100 శాతం షేర్లు కొనుగోలు చేయనుంది. షేరు ఒక్కింటికి 3,146.29 పౌండ్ల ధర చొప్పున 60,001 షేర్లను కొనుగోలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. ప్రాక్టీస్ ప్లస్ గ్రూప్‌నకు 12 ఆస్పత్రులు, సర్జికల్ సెంటర్స్ ఉన్నాయి. ప్రధానంగా ఆర్థోపెడిక్స్, ఆప్థాల్మాలజీ, జనరల్ సర్జరీకి సంబంధించి వైద్య సేవలు అందిస్తోంది. ఒప్పందం కుదుర్చుకున్న ఆరు పనిదినాల్లో లేదా ఇరుపక్షాలకు ఆమోదయోగ్యమైన తేదీనాటికి లావాదేవీ పూర్తవుతుందని కంపెనీ వివరించింది. దీనితో బ్రిటన్ హెల్త్‌కేర్ మార్కెట్లోకి ప్రవేశించినట్లవుతుందని నారాయణ హెల్త్ వ్యవస్థాపకుడు దేవీ ప్రసాద్ శెట్టి తెలిపారు.

బీపీసీఎల్ లాభం హైజంప్

న్యూఢిల్లీ: ఇంధన రంగ పీఎస్‌యూ దిగ్గజం భారత్ పెట్రోలియం కార్పొరేషన్(బీపీసీఎల్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) రెండో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జూలై–సెప్టెంబర్(క్యూ2)లో స్టాండెలోన్ నికర లాభం 169 శాతం దూసుకెళ్లి రూ. 6,443 కోట్లకు చేరింది. చమురు శుద్ధి(రిఫైనింగ్) మార్జిన్లు మెరుగుపడటం ఇందుకు దోహదపడింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 2,398 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు కంపెనీ బోర్డు షేరుకి రూ. 7.5 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. కాగా.. మొత్తం ఆదాయం 3 శాతం వృద్ధితో రూ. 1.21 లక్షల కోట్లను తాకింది. ఈ కాలంలో ఒక్కో బ్యారల్‌పై 10.78 డాలర్ల రిఫైనింగ్ మార్జిన్లు సాధించింది. గత క్యూ2లో 4.41 డాలర్ల మార్జిన్లు ఆర్జించింది. కంపెనీ రిఫైనరీలు 9.82 మిలియన్ టన్నుల(ఎంటీ) చమురును ప్రాసెస్ చేశాయి.

బీఎస్‌ఈలో షేరు నామమాత్ర నష్టంతో రూ. 357 వద్ద ముగిసింది.

సాక్షి స్పోర్ట్స్

భారత హాకీ మాజీ గోల్ కీపర్ మాన్యుయెల్ ఫ్రెడరిక్ కన్నుమూత

అంతర్జాతీయ హాకీలో భారత జట్టుకు ఏడేళ్ల పాటు ప్రాతినిధ్యం వహించడంతో పాటు ఒలింపిక్ కాంస్యం నెగ్గిన జట్టులో సభ్యుడైన మాజీ గోల్ కీపర్ మాన్యుయెల్ ఫ్రెడరిక్ శుక్రవారం అనారోగ్యంతో కన్నుమూశారు. 78 ఏళ్ల ఫ్రెడరిక్ 1972 మ్యూనిక్ ఒలింపిక్స్‌లో కాంస్యం నెగ్గిన టీమ్‌లో గోల్ కీపర్‌గా కీలక పాత్ర పోషించారు. కేరళకు చెందిన ఫ్రెడరిక్ ఆ రాష్ట్రం నుంచి ఒలింపిక్ పతకం నెగ్గిన తొలి ఆటగాడు కాగా...ఆ తర్వాత పీఆర్ శ్రీజేశ్ కూడా గోల్‌కీపర్‌గానే రెండు కాంస్యాలు నెగ్గిన టీమ్‌లో సభ్యుడిగా ఉన్నాడు. 1973 (భారత్ రన్నరప్), 1978 హాకీ ప్రపంచ కప్‌లలో కూడా ఆయన భారత్ తరఫున ఆడారు. జాతీయ స్థాయిలో ఏఎస్‌సీ, హెచ్‌ఏఎల్, సర్వీసెస్, ఉత్తరప్రదేశ్ జట్లతో పాటు క్లబ్ స్థాయి హాకీలో ప్రఖ్యాత మోహన్ బగాన్‌కు ఫ్రెడరిక్ ప్రాతినిధ్యం వహించారు. 2019లో జీవితసాఫల్య పురస్కారం 'మేజర్ ధ్యాన్‌చంద్ అవార్డు'తో కేంద్ర ప్రభుత్వం ఆయనను సత్కరించింది.

దబంగ్ ధమాకా

ప్రొ కబడ్డీ లీగ్ చాంపియన్ ఢిల్లీ

- రెండో సారి టైటిల్ సాధించిన జట్టు
- హోరాహోరీ ఫైనల్లో 31–28తో పుణేరి పల్టన్‌పై గెలుపు

న్యూఢిల్లీ: ప్రొ కబడ్డీ లీగ్‌లో దబంగ్ ఢిల్లీ మరోసారి విజేతగా నిలిచింది. 12వ సీజన్‌లో ఆఖరి నిమిషం వరకు హోరాహోరీగా జరిగిన ఫైనల్లో 2 పాయింట్ల తేడాతో దబంగ్ ఢిల్లీ రెండోసారి టైటిల్ సాధించింది. శుక్రవారం ఇక్కడి త్యాగరాజ ఇండోర్ స్టేడియంలో జరిగిన తుది పోరులో ఢిల్లీ జట్టు 31–28తో పుణేరి పల్టన్‌పై నెగ్గింది. 2021–22లో ఎనిమిదో సీజన్‌లో తొలి సారి దబంగ్ ఢిల్లీ చాంపియన్‌గా నిలిచింది. ప్రస్తుత హెడ్ కోచ్ జోగిందర్ నర్వాల్ అప్పుడు కెప్టెన్. అతని సారథ్యంలో కూడా పాయింట్ తేడాతోనే (37–36) పట్నా పైరేట్స్‌ను ఓడించి టైటిల్ సాధించింది. తాజా ఫైనల్లో దబంగ్ రెయిడర్లు నీరజ్ నర్వాల్ (9), అజింక్యా పవార్ (6) అదరగొట్టారు. 12 సార్లు కూతకెళ్లిన నీరజ్ 2 బోనస్ సహా 8 పాయింట్లు తెచ్చాడు. ప్రత్యర్థి రెయిడర్‌ను విజయవంతంగా టాకిల్ చేసి మరో పాయింట్ సాధించాడు. అజింక్యా కూడా 12 సార్లు కూతకెళ్లి 6 సార్లు పాయింట్లతో వచ్చాడు. డిఫెండర్లలో ఎవరూ చెప్పుకోదగ్గ టాకిలింగ్‌తో చేయలేకపోయినా రెయిడింగ్‌తోనే ఢిల్లీ టైటిల్‌ను మళ్లీ సాకారం చేసుకుంది. డిఫెండర్లలో సౌరభ్, సుర్జీత్ సింగ్ చెరో 2 పాయింట్లే చేయగలిగారు. ప్రత్యర్థి పుణేరి జట్టులో రెయిడర్ ఆదిత్య షిండే (10) జట్టును గెలిపించేందుకు చక్కని పోరాటం చేశాడు. 15 సార్లు కూతకెళ్లిన ఆదిత్య 10 సార్లు పాయింట్లు తెచ్చిపెట్టాడు. మరో రెయిడర్ పంకజ్ మోహిత్ 4 పాయింట్లతో ఫర్వాలేదనిపించాడు. డిఫెండర్లలో అభినేశ్ నటరాజన్ (4), గౌరవ్ ఖత్రి (3) మెరుగ్గా ఆడారు. 2023–24 చాంపియన్ పుణేరి రెండోసారి విజేతగా నిలవాలని భావించగా, ఫైనల్ ఓటమితో రెండోసారి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. 2022 ఫైనల్లో పుణేరి పల్టన్‌పై గెలుపొందడం ద్వారానే జైపూర్ పింక్‌పాంథర్స్ పీకేఎల్‌లో రెండో సారి చాంపియన్‌షిప్ సాధించింది. జైపూర్‌లానే ఇప్పుడు ఢిల్లీ కూడా పల్టన్‌ను పల్టీ కొట్టించి రెండో టైటిల్‌తో పండగ చేసుకుంది.

ఆస్ట్రేలియా అలవోకగా...

రెండో టి20లో 4 వికెట్లతో ఓడిన భారత్

- అభిషేక్ శర్మ అర్ధ సెంచరీ
- ఆదివారం మూడో టి20

అభిషేక్

హేజల్‌వుడ్, ఇన్‌గ్లిస్

మెల్‌బోర్న్: ఆస్ట్రేలియాతో టి20 సిరీస్‌ను కూడా భారత జట్టు ఓటమితో మొదలు పెట్టింది. తొలి పోరు వర్షార్పణం కాగా మలి మ్యాచ్‌లో నెగ్గిన ఆసీస్ సిరీస్‌లో 1–0తో ముందంజ వేసింది. శుక్రవారం ఎంసీజీ మైదానంలో జరిగిన రెండో టి20 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 4 వికెట్లతో భారత్‌పై విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకే కుప్పకూలింది. అభిషేక్ శర్మ (37 బంతుల్లో 68; 8 ఫోర్లు, 2 సిక్స్‌లు) తనదైన శైలిలో దూకుడుగా ఆడి అర్ధ సెంచరీ సాధించగా, హర్షిత్ రాణా (33 బంతుల్లో 35; 3 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. వీరిద్దరు ఆరో వికెట్‌కు 47 బంతుల్లో 56 పరుగులు జోడించారు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' జోష్ హేజల్‌వుడ్ (3/13) మూడు కీలక వికెట్లతో భారత్‌ను దెబ్బ తీశాడు. అనంతరం ఆస్ట్రేలియా 13.2 ఓవర్లలో 6 వికెట్లకు 126 పరుగులు చేసి విజయాన్నందుకుంది. ఓపెనర్లు మిచెల్ మార్ష్ (26 బంతుల్లో 46; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), ట్రవిస్ హెడ్ (15 బంతుల్లో 28; 3 ఫోర్లు, 1 సిక్స్) తొలి వికెట్‌కు 28 బంతుల్లోనే 51 పరుగులు జోడించి ఆసీస్ గెలుపునకు పునాది వేశారు. ఇరు జట్ల మధ్య మూడో టి20 ఆదివారం హోబర్ట్‌లో జరుగుతుంది.

తిలక్ వర్మ విఫలం..

హేజల్‌వుడ్ వేసిన ఇన్నింగ్స్ తొలి బంతికే శుబ్‌మన్ గిల్ (5)ను అంపైర్ ఎల్బీగా ప్రకటించగా, రివ్యూలో అతను బతికిపోయాడు. అయితే అతని తర్వాతి ఓవర్లోనే గిల్ వెనుదిరిగాడు. మరో ఓపెనర్ అభిషేక్ మాత్రం తగ్గకుండా జోరు ప్రదర్శించాడు. బార్ట్‌లెట్ ఓవర్లో ఫోర్, సిక్స్ కొట్టిన అతను, ఎలిస్ ఓవర్లో వరుసగా రెండు ఫోర్లు బాదాడు. అయితే మరో వైపు భారత్ వరుస వికెట్లు కోల్పోయింది. సామ్సన్ (2)ను ఎలిస్ వెనక్కి పంపగా...హేజల్‌వుడ్ తన మూడో ఓవర్లో సూర్యకుమార్ (1), తిలక్ వర్మ (0)లను అవుట్ చేశాడు. పవర్‌ప్లే ముగిసే సరికే భారత్ 40/4 వద్ద నిలిచింది. ఆ తర్వాత మూడో పరుగు తీసే ప్రయత్నంలో అక్షర్ పటేల్ (7) రనౌటయ్యాడు. ఈ దశలో అభిషేక్, హర్షిత్ కలిసి కీలక భాగస్వామ్యం నెలకొల్పారు. 23 బంతుల్లో అభిషేక్ అర్ధ సెంచరీ పూర్తయింది. అయితే ఈ పార్ట్‌నర్‌షిప్‌లో అభిషేక్ (14 బంతులు)కంటే హర్షిత్ (33 బంతులు) ఎక్కువ బంతులు ఎదుర్కోవడం భారత్‌కు మేలు చేయలేదు! బార్ట్‌లెట్ ఒకే ఓవర్లో రాణా, శివమ్ దూబే (4)లను అవుట్ చేయగా...తర్వాతి ఓవర్లో కుల్దీప్ (0) వికెట్ పడింది. 19 ఓవర్లోనే అభిషేక్, బుమ్రా (0) వెనుదిరగడంతో మరో 8 బంతుల ముందే జట్టు ఇన్నింగ్స్ ముగిసింది.

మార్ష్ జోరు...

ఆసీస్ స్కోరును చూస్తే 6 వికెట్లు కోల్పోయి మ్యాచ్ హోరాహోరీగా సాగినట్లు అనిపిస్తోంది. కానీ ఆరంభంనుంచి ఛేదన వారి నియంత్రణలోనే ఉంది. హర్షిత్ ఓవర్లో హెడ్ 2 సిక్స్‌లు, ఫోర్ బాదడంతో మొత్తం 20 పరుగులు వచ్చాయి. హెడ్ వెనుదిరిగాక మార్ష్ దూకుడు ప్రదర్శించాడు. కుల్దీప్ ఓవర్లో 2 సిక్స్‌లు, 2 ఫోర్లు బాది 20 పరుగులు రాబట్టిన అతను అదే ఓవర్ చివరి బంతికి అవుటయ్యాడు. అయితే అప్పటికే మ్యాచ్ ఆసీస్ చేతుల్లోకి వెళ్లిపోయింది. డేవిడ్ (1), ఇన్‌గ్లిస్ (20) తక్కువ వ్యవధిలోనే అవుటైనా...విజయానికి మరో 2 పరుగుల దూరంలో వరుస బంతుల్లో ఓవెన్ (14), షార్ట్ (0)లను బుమ్రా అవుట్ చేసినా ఫలితంలో తేడా రాలేదు. గురువారం ప్రాక్టీస్‌లో బంతి తగిలి మరణించిన 17 ఏళ్ల ఆసీస్ క్రికెటర్ బెన్ అస్టిన్‌కు నివాళిగా ఆటగాళ్లు తమ భుజాలకు నల్ల బ్యాండ్‌లను ధరించి బరిలోకి దిగారు.

స్కోరు వివరాలు

భారత్ ఇన్నింగ్స్: గిల్ (సి) మార్ష్ (బి) హేజల్‌వుడ్ 5; అభిషేక్ (ఎల్బీ) (బి) ఎలిస్ 68; సామ్సన్ (ఎల్బీ) (బి) ఎలిస్ 2; సూర్యకుమార్ (సి) ఇన్‌గ్లిస్ (బి) హేజల్‌వుడ్ 1; తిలక్ (సి) ఇన్‌గ్లిస్ (బి) హేజల్‌వుడ్ 0; అక్షర్ (రనౌట్) 7; హర్షిత్ (సి) డేవిడ్ (బి) బార్ట్‌లెట్ 35; దూబే (సి) ఇన్‌గ్లిస్ (బి) బార్ట్‌లెట్ 4; కుల్దీప్ (సి) (సబ్) అబాట్ (బి) స్టొయినిస్ 0; వరుణ్ (నాటౌట్) 0; బుమ్రా (రనౌట్) 0; ఎక్స్‌ట్రాలు 3; **మొత్తం (18.4 ఓవర్లలో ఆలౌట్) 125. వికెట్ల పతనం:** 1–20, 2–23, 3–32, 4–32, 5–49, 6–105, 7–109, 8–110, 9–125, 10–125. **బౌలింగ్:** హేజల్‌వుడ్ 4–0–13–3, బార్ట్‌లెట్ 4–0–39–2, ఎలిస్ 3.4–0–21–2, స్టొయినిస్ 4–0–24–1, ఓవెన్ 1–0–13–0, కునెమన్ 2–0–14–0.

ఆస్ట్రేలియా ఇన్నింగ్స్: మార్ష్ (సి) అభిషేక్ (బి) కుల్దీప్ 46; హెడ్ (సి) తిలక్ (బి) వరుణ్ 28; ఇన్‌గ్లిస్ (ఎల్బీ) (బి) కుల్దీప్ 20; డేవిడ్ (సి) అండ్ (బి) వరుణ్ 1; ఓవెన్ (సి) సామ్సన్ (బి) బుమ్రా 14; స్టొయినిస్ (నాటౌట్) 6; షార్ట్ (బి) బుమ్రా 0; బార్ట్‌లెట్ (నాటౌట్) 0; ఎక్స్‌ట్రాలు 11; **మొత్తం (13.2 ఓవర్లలో 6 వికెట్లకు) 126. వికెట్ల పతనం:** 1–51, 2–87, 3–90, 4–112, 5–124, 6–124. **బౌలింగ్:** బుమ్రా 4–0–26–2, హర్షిత్ 2–0–27–0, వరుణ్ 4–0–23–2, కుల్దీప్ 3.2–0–45–2.

'ఆస్ట్రేలియా స్కోరు చూసి భయపడలేదు'

● జెమీమా రోడ్రిగ్స్ వ్యాఖ్య

ముంబై: ప్రపంచ కప్ సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా నిర్దేశించిన లక్ష్యాన్ని చూసి తాము ఏ దశలోనూ భయపడలేదని, సాధించగలమనే నమ్మకంతోనే బరిలోకి దిగామని భారత బ్యాటర్ జెమీమా రోడ్రిగ్స్ వెల్లడించింది. ఈ పోరులో 134 బంతుల్లో 127 పరుగుల అసాధారణ ఇన్నింగ్స్‌తో జెమీమా మన జట్టును గెలిపించింది. 'ఆస్ట్రేలియా జట్టు ఇన్నింగ్స్ ప్రారంభమైన తీరు, చివరకు వారు సాధించిన స్కోరును చూస్తే కనీసం 30 పరుగులు తక్కువగా చేశారని చెప్పగలను. డీవై పాటిల్ స్టేడియం పిచ్‌పై ఎలాంటి లక్ష్యమైనా ఛేదించవచ్చని మాకు బాగా తెలుసు. కొద్ది సేపు క్రీజ్‌లో ఉండి నిలదొక్కుకుంటే పరుగులు వాటంతట అవే వస్తాయని కూడా మాకు ఇక్కడ ఉన్న అనుభవం చెబుతుంది. అందుకే ముందు పట్టుదలగా నిలబడటంపైనే దృష్టి పెట్టాను' అని జెమీమా వ్యాఖ్యానించింది. తాను, హర్మన్ కలిసి మ్యాచ్‌ను ముగించాలని గట్టిగా అనుకున్నామని...అయితే హర్మన్ అవుట్‌తో తన బాధ్యత మరింత పెరిగిందని ఆమె పేర్కొంది. 'ఒక దశలో నేను బాగా అలసిపోయి ఏకాగ్రత కోల్పోతూ వచ్చాను. అయితే హర్మన్ అవుట్ కావడంతో మళ్లీ పరిస్థితి మారిపోయింది. ఇది ఒక రకంగా నాకు మేలు చేసింది. ఆమె పరుగులు కూడా నేను చేయాల్సి ఉందని అనిపించింది. దాంతో మళ్లీ సరైన స్థితికి వచ్చి జాగ్రత్తగా బ్యాటింగ్ చేశాను' అని జెమీమా చెప్పింది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

Reliance
Growth is Life

SMART BAZAAR

ఉంది కదా, మరెక్కడికో ఎందుకు వెళ్ళడం?

బిస్కెట్స్ ప్యాక్ 253 g మొదలుకుని (సెలెక్ట్ వేరియంట్స్)
BUY ANY 1 GET ANY 1 FREE
ఎమ్ఆర్‌పి ₹160 మొదలుకుని

ప్యారిస్‌లారియల్ ప్యారిస్ షాంపు 650 ml + డాబర్ రెడ్ టూత్‌పేస్ట్ 300 g + లక్స్ సోప్ 150 g x 4 + 1 (సెలెక్ట్ వేరియంట్స్)
Combo @ ₹699
కంబైన్డ్ ఎమ్ఆర్‌పి ₹1630 మొదలుకుని । ఆదా చేసుకోండి ₹931 మొదలుకుని

సంతూర్ సోప్ 125 g x 4 యూనిట్స్
ఆదా చేసుకోండి ₹55
ఎమ్ఆర్‌పి ₹199 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹144 మొదలుకుని

మీరా షాంపు 340 ml (సెలెక్ట్ వేరియంట్స్)
ఫ్లాట్ 50% తగ్గింపు
ఎమ్ఆర్‌పి ₹373 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹187 మొదలుకుని

లూజ్ చక్కెర స్మాల్ 1 kg
₹44
మార్కెట్ ధర ₹50

లూజ్ ఉరద్ వాష్ గోటా 1 kg
₹99
మార్కెట్ ధర ₹164

₹42.11 /kg

గుడ్ లైఫ్ డైలీ రైస్ 26 kg ఎమ్ఆర్‌పి ₹1800
₹1095
ఆదా చేసుకోండి ₹705

విస్పర్ చాయిస్ అల్ట్రా సానిటరీ నేప్కిన్స్ విత్ వింగ్స్ (XL) 40 ప్యాడ్స్
ఫ్లాట్ 50% తగ్గింపు
ఎమ్ఆర్‌పి ₹320 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹160 మొదలుకుని

ఫార్చ్యూన్ రైస్ బ్రాన్ ఆయిల్ 2.5 kg + కోహినూర్ ఫీస్ట్ రోజానా బాస్మతి రైస్ 5 kg
₹699
కంబైన్డ్ ఎమ్ఆర్‌పి ₹1244
ఆదా చేసుకోండి ₹545

విమ్ పుదీనా డిష్వాష్ బార్ 190 g x 4 + 1 (కిడెడ్ ప్యాక్)
ఆదా చేసుకోండి ₹36
ఎమ్ఆర్‌పి ₹130 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹94 మొదలుకుని

హీరా మోతీ హోల్ వీట్ ఆటా 5 kg
₹189
ఎమ్ఆర్‌పి ₹290 । ఆదా చేసుకోండి ₹101

ఏరియల్ / సర్ఫ్ ఎక్సెల్ మ్యాటిక్ లిక్విడ్ 2 L (టాప్ / ఫ్రంట్ లోడ్) (సెలెక్ట్ వేరియంట్స్)
ఆదా చేసుకోండి ₹60
ఎమ్ఆర్‌పి ₹319 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹259 మొదలుకుని

ఆధార్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ 800 g
₹135
ఎమ్ఆర్‌పి ₹168 । ఆదా చేసుకోండి ₹33

హెరిటేజ్ ఆగ్‌మార్క్ గ్రేడ్ స్పెషల్ ఘీ 1 L
₹579
ఎమ్ఆర్‌పి ₹699 । ఆదా చేసుకోండి ₹120

టాటా టీ చక్ర గోల్డ్ డస్ట్ 500 g
ఆదా చేసుకోండి ₹65
ఎమ్ఆర్‌పి ₹430 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹365 మొదలుకుని

SINGER LYF PHILIPS HAVELLS
3 జార్ మిక్సర్ గ్రైండర్
₹1399 మొదలుకుని
ఎమ్ఆర్‌పి ₹3199 మొదలుకుని

ఆశీర్వాద్ / ఆచి / ఈస్టర్న్ స్పైసెస్ (ఎంపిక చేసిన)
BUY ANY 2 GET ANY 1 FREE*
*ఎం ఎమ్ఆర్‌పి

బూస్ట్ / హార్లిక్స్ 1 kg
ఆదా చేసుకోండి ₹135
ఎమ్ఆర్‌పి ₹534 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹399 మొదలుకుని

నిసిన్ జెకె కొరియన్ నూడుల్స్ 400 g (సెలెక్ట్ వేరియంట్స్)
ఆదా చేసుకోండి ₹90
ఎమ్ఆర్‌పి ₹270 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹180 మొదలుకుని

Pigeon నాన్ స్టిక్ కుక్వేర్ సెట్ (6 యూనిట్స్)
₹999
ఎమ్ఆర్‌పి ₹3395 మొదలుకుని

గుడ్ లైఫ్ బాదం 500 g
₹405
ఎమ్ఆర్‌పి ₹620 । ఆదా చేసుకోండి ₹215

బ్రూ ఇన్‌స్టంట్ కాఫీ 100 g
ఆదా చేసుకోండి ₹90
ఎమ్ఆర్‌పి ₹370 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹280 మొదలుకుని

డాబర్ హనీ 1.2 kg
ఆదా చేసుకోండి ₹250
ఎమ్ఆర్‌పి ₹590 మొదలుకుని
స్మార్ట్ ప్రైస్ ₹340 మొదలుకుని

యూనినాక్స్ 4 పీసెస్ స్టెయిన్ లెస్ కంటెయినర్ సెట్
₹299
ఎమ్ఆర్‌పి ₹899

కనీసం 5% తక్కువ ఎమ్ఆర్‌పి పై ప్రతిరోజూ

చక్కెర 1kg ₹9* ప్రతిరోజూ
*₹1499 మరియు అంతకుమించి కొనుగోలుపై

ఇక్కడ కూడా లభ్యం
SMART SUPERSTORE

ఇప్పుడు తెరవబడింది : శ్రీనివాస థియేటర్ ప్రక్కన, ఆర్ టి సి బస్ స్టాండ ఎదురుగా. : జె పి సెంటర్, క్రొత్త మ్యునిసిపల్

మణికంఠ కాంప్లెక్స్, వరమూరు రోడ్డు, పోస్ట్ ఆఫీసు దగ్గర, ఇంకొల్లు. పద్మశ్రీ కాంప్లెక్స్, మెయిన్ రోడ్. PSR మాల్, బస్టాండ దగ్గర. ■ ఐటీసీ ఎదురుగా, చుట్టుగుంట దగ్గర, శ్రీనివాసరావు పేట ■ KKR ఫంక్షన్ ప్లాజా, నగరంపాలెం ■ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, మెయిన్ రోడ్ లక్ష్మీపురం ■ ఫీవర్ హాస్పిటల్ ఎదురుగా, అమరావతి రోడ్ ■ సిమ్స్ కళాశాల పక్కన, మంగళదాస్ నగర్. సీతారామపురం ఎస్‌బీఐ బ్యాంక్ దగ్గర. రాజ్ థియేటర్ ప్రాపర్టీ. పాత వినాయక థియేటర్, రేవతి సెంటర్. భారత్ టాకీస్ రోడ్. రిలయన్స్ ట్రెండ్స్ పక్కన, పల్నాడు రోడ్డు. MGB ఫెలిసిటీ మాల్, GNT రోడ్ ■ KVR పెట్రోల్ బంక్ దగ్గర, దర్గామిట్ట ■ ఐకాన్ నర్తకి ప్లాజా, RR వీధి, ఎన్టీఆర్ విగ్రహం దగ్గర. బస్ స్టాండ ఎదురుగా, మెయిన్ రోడ్. పాత బై-పాస్ రోడ్డు, అంజనేయ స్వామి విగ్రహం దగ్గర. GBC రోడ్ విజయ్ డిజిటల్స్ పక్కన. ఆర్టీసీ బస్ డిపో దగ్గర. టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఎదురుగా, నరేంద్ర సెంటర్ ■ గోపాలరెడ్డి రోడ్డు, వి.వి.కాంప్లెక్స్ ■ శుభం కళ్యాణ వేదిక, ఇండియన్ పెట్రోల్ బంక్ పక్కన, రామవరప్పాడు రింగ్ ■ మొగల్రాజపురం, విశాలాంధ్ర రోడ్డు. పాత లక్ష్మి థియేటర్, అద్దంకి రోడ్డు. దీపక్ మహల్ థియేటర్ ఎదురుగా, కాటూరు రోడ్. అయ్యప్పస్వామి గుడి సర్కిల్, వెంకటరెడ్డి నగర్, వేదయపాలెం. గంగమ్మ గుడి ఎదురుగా, మెయిన్ రోడ్. ఆర్టీసీ బస్టాండ సమీపంలో గిద్దలూరు ప్రధాన రహదారి. విజయలక్ష్మి టాకీస్, బస్టాండ ఎదురుగా. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర, బూర్గమ్మ స్ట్రీట్, గుళ్ళపల్లి. కా/శి నాయన కుంట రోడ్, రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పక్కన, కోరా కాంప్లెక్స్, మెయిన్ రోడ్. బంటుమిల్లి రోడ్ గణేష్ నగర్, కోతమిషన్స్ సెంటర్. వెంకట్రామ థియేటర్, బోసు బొమ్మ సెంటర్. బందర్ రోడ్. పాత శివాదుర్గ థియేటర్, రిల్వే స్టేషన్ దగ్గర, పిఠాపురం. ఎం వి ఆర్ కాంప్లెక్, ఎస్ బి ఐ ఎదురుగా, కైకలూరు రోడ్. ఎల్ ఐ సి ఆఫీస్ దగ్గర, ఎల్ ఐ సి ఆఫీస్ రోడ్. శ్రీనివాస థియేటర్ పక్కన, RTC బస్ స్టాండ్ కు ఎదురుగా

SMART BAZAAR

నియమ నిబంధనలు వర్తిస్తాయి. #ఎంపికైన ఉత్పాదనల ఎమ్ఆర్‌పి పై మాత్రమే, వంట నూనె, లూస్ స్టేపల్స్, తాజా పాలు, పసిబిడ్డలకు ఆహారం, పతంజలి ఉత్పాదనలు, సాధారణ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, దుస్తులు మరియు పాదరక్షలు మినహా. స్టాక్స్ ఉన్నంతవరకు ఆఫర్లు చెల్లుతాయి. ఆఫర్లన్నీ నోటీస్ చేయకుండానే మార్పు చేయబడగలవు. చూపించబడిన ఉత్పాదనల బొమ్మలు/ఫోటోగ్రాఫ్‌లు కేవలం ప్రదర్శన కోసం మాత్రమే. హోమ్‌వేర్ ఆఫర్లు ఎంపిక చేయబడిన స్మార్ట్ బజార్ మరియు స్మార్ట్ సూపర్ స్టోరులలో మాత్రమే వర్తిస్తాయి. ఉత్పాదనలన్నిటి యొక్క ఎమ్ఆర్‌పి అన్ని పన్నులతో కూడి ఉంటుంది. డిస్కౌంట్ పర్సెంటేజ్‌ను ఆఫర్ ధర యొక్క సమీప పర్సెంటేజ్‌కు రౌండ్ ఆఫ్ చేయబడింది. ఇతర ఆఫర్లన్నీ 2 నవంబరు 2025 వరకు చెల్లుతాయి. ఆక్షేపణలన్నీ ముంబయిలోని కోర్టుల ప్రత్యేక అధికారానికి మాత్రమే లోబడి ఉంటాయి.

పాఠశాలకు బీటలు.. రచ్చబండపై చదువులు

బీటలు వారిన గోళ్లవలస ఎంపీపీ స్కూల్ భవనం

రచ్చబండపై విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయులు

పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం మండలం గుమ్మిడిగూడ పంచాయతీ పరిధిలోని గోళ్లవలస గ్రామ ప్రాథమిక పాఠశాల భవనం తుఫాన్ వర్షాలకు పూర్తిగా కారిపోతోంది. పైకప్పు పెచ్చులూడి రాలిపోతోంది. మరోవైపు గోడలు బీటలు వారాయి. కూలిపోయే ప్రమాదం ఉండడంతో పాఠశాల హెచ్‌ఎం సర్పంచ్ శెట్టి సురేష్ సహకారంతో గ్రామంలో ఉన్న రచ్చబండపై విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యాశాఖ అధికారులు స్పందించి పాఠశాలకు నూతన భవనం మంజూరు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. - కురుపాం

అధ్యాపకులకు హెచ్‌ఆర్‌ఏ పెంచాలి

సాక్షి, అమరావతి: పాలిటెక్నిక్ కళాశాలల్లో ఏఐసీటీఈ స్కేల్ పరిధిలోని అధ్యాపకులకు, యుజీసీ పరిధిలోని డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు గృహభత్యం (హెచ్‌ఆర్‌ఏ) పెంచాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల ప్రభుత్వం ఉద్యోగులకు డీఏ ప్రకటించిన తరుణంలో 9 శాతం ఉన్న హెచ్‌ఆర్‌ఏను 10 శాతానికి పెంచాలని కోరారు.

ఆయేషా మీరా కేసు విచారణ 21కి వాయిదా

విజయవాడ లీగల్: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఆయేషా మీరా హత్య కేసులో సీబీఐ పునర్విచారణ కమిటీ నివేదిక కాపీలను తమకు అందించాలని ఆయేషా తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్‌పై శుక్రవారం విజయవాడ సీబీఐ కోర్టులో విచారణ జరిగింది. వాదనల అనంతరం.. న్యాయస్థానం ఆదేశాల మేరకు నివేదిక కాపీలను పిటిషనర్లకు అందచేస్తామని సీబీఐ తరపు న్యాయవాదులు తెలిపారు. కాపీలను పరిశీలించి, తమ అభ్యంతరాలు కోర్టుకు తెలుపుతామని ఆయేషా తల్లిదండ్రుల తరపు న్యాయవాదులు పేర్కొన్నారు. దీంతో కేసు తదుపరి విచారణను నవంబర్ 21కి వాయిదా వేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

వరికపుడిశెల ఆయకట్టు 84,500 ఎకరాలకు పెంపు

సాక్షి, అమరావతి: వరికపుడిశెల ఎత్తిపోతల పథకం ఆయకట్టును 84,500 ఎకరాలకు పెంచడానికి అనుమతి ఇస్తూ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాగార్జునసాగర్ జల విస్తరణ ప్రాంతంలో వెల్దుర్తి మండలం గంగులకుంట వద్ద కృష్ణా నదిలో వరికపుడిశెల వాగు కలుస్తుంది. అక్కడి నుంచి నీటిని ఎత్తిపోసి తొలి దశలో 24,900 ఎకరాలు, రెండో దశలో 59,600 ఎకరాలకు నీళ్లందించే పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. వైఎస్ జగన్ ప్రభుత్వంలోనే వాటికి అటవీ అనుమతులు రాగా, ఇప్పటికే మొదటి దశ పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పుడు మళ్లీ మొదటి, రెండో దశ పనులు చేపట్టడానికి పర్యావరణ అనుమతులకు దరఖాస్తు చేసేందుకు అవసరమైన నివేదిక రూపకల్పనకు కూటమి ప్రభుత్వం రూ.1.02 కోట్లు మంజూరు చేసింది.

లండన్ వెళ్లనున్న మంత్రి దుర్గేష్

సాక్షి, అమరావతి: పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మూడు రోజుల పాటు లండన్‌లో పర్యటించనున్నారు. వరల్డ్ ట్రావెల్ మార్కెట్–2025 సమావేశంలో పాల్గొంటారు. ఏపీలో పర్యాటక రంగం అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు, విప్లవాత్మక నిర్ణయాలను అక్కడి పెట్టుబడిదారులకు వివరించి పెట్టుబడులు ఆకర్షించే లక్ష్యంతో ఈ పర్యటన చేపట్టినట్టు శుక్రవారం మంత్రి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. మంత్రి వెంట ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్‌జైన్ కూడా వెళ్లనున్నారు.

రూ.72 వేల చోరీ కేసులో రాజీ ఉత్తర్వులపై విచారణ

ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు

సాక్షి, అమరావతి: తిరుమల శ్రీవారి పరకామణిలో రూ.72వేల చోరీ కేసును రాజీ చేస్తూ లోక్ అదాలత్ జారీ చేసిన ఉత్తర్వుల చట్టబద్ధతపై హైకోర్టు ధర్మాసనం విచారణ ప్రారంభించింది. సుమోటోగా తీసుకున్న ఈ వ్యాజ్యంలో ప్రతివాదులుగా ఉన్న నిందితుడు రవికుమార్, అప్పటి పరకామణి ఏవీఎస్వో సతీష్ కుమార్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, ఏపీ న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి, సీఐడీ డీజీ, టీటీడీ ఈవో, టీటీడీ చీఫ్ విజిలెన్స్ సెక్యూరిటీ ఆఫీసర్ తదితరులకు సైతం నోటీసులు ఇచ్చింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని వీరిని ఆదేశించింది. తదుపరి విచారణను నవంబర్ 17కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ సుభేందు సమంతో ధర్మాసనం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

‘ప్రారంభ’ శూరత్వం!

ప్రభుత్వ తీరుతోనే నష్టపోతున్నాం

ఈ ఏడాది అధిక వర్షాలతో పత్తిలో దిగుబడులు పడిపోయాయి. ఖరీఫ్‌లో 13 ఎకరాల్లో పత్తి సాగు చేశాం. ఎకరాకు పెట్టుబడి రూ.36 వేల వరకు వచ్చింది. అధిక వర్షాలతో కాయలన్నీ కుళ్లిపోతున్నాయి. దిగుబడి ఎకరాకు సగటున 5 క్వింటాళ్ల వరకు వస్తోంది. ప్రస్తుతం వ్యాపారులు రూ.6,500 నుంచి రూ.7వేల ధరతో కొంటున్నారు. మద్దతు ధర రూ.8,110 ఉంది. వ్యాపారులు కొంటున్న ధరతో పోలిస్తే క్వింటాపై రూ.1000 పైనే నష్టపోతున్నాం.

– ఇప్పల శేషారెడ్డి, లక్ష్మీపురం గ్రామం, కల్లూరు మండలం

ఆదోని మార్కెట్‌కు వచ్చిన పత్తి దిగుబడులు

నామమాత్రంగా పత్తి కొనుగోలు కేంద్రాలు

- దిగుబడులు మొదలైన మూడు నెలలకు ఏర్పాటు
- ఇప్పటికే 10 లక్షల క్వింటాళ్ల పత్తి అమ్మకాలు
- క్వింటాకు రూ.1000 నుంచి రూ.1500 వరకు నష్టం
- పత్తి మద్దతు ధర రూ.8,110.. మార్కెట్ ధర రూ.7వేల లోపే
- నాలుగు కేంద్రాల్లో 10 జిన్నింగ్ మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలు
- ఇప్పటి వరకు మొదలుకాని కొనుగోళ్లు

కర్నూలు(అగ్రికల్చర్): రాష్ట్రంలోనే అత్యధికంగా పత్తి సాగయింది కర్నూలు జిల్లాలోనే. ఈ ఖరీఫ్ సీజన్‌లో 5.62 లక్షల ఎకరాల్లో పంట సాగు చేశారు. అధిక వర్షాలు.. గులాబీరంగు పురుగుతో పాటు చీడపీడల బెడద తీవ్రం కావడంతో దిగుబడులు తగ్గిపోయాయి. సాధారణంగా ఎకరాకు 8–9 క్వింటాళ్ల దిగుబడులు వస్తాయి. ఈ సారి నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా దిగుబడులు 4–5 క్వాంటాళ్లకే పరిమితం అవుతున్నాయి. పెట్టుబడి వ్యయానికి అనుగుణంగా క్వింటాకు ధర రూ.9వేల వరకు ఉంటే గిట్టుబాటు అవుతుంది. ఇంతవరకు అమ్ముకున్న రైతుల్లో ఏ ఒక్కరికీ రూ.7వేలలకు మించి ధర లభించలేదు. రూ.6వేల–రూ.6,500 ధరతో అమ్ముకొని రైతులు నష్టపోతున్నారు. ధరలు పడిపోయినప్పుడు ప్రభుత్వం వెంటనే మద్దతు ధరతో కొనుగోలు చేసే ప్రక్రియను చేపట్టి రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాల్సి ఉంది. అయితే సీఎం చంద్రబాబు ఇప్పటి వరకు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడం రైతుల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి అద్దం పడుతోంది. పత్తి క్రయవిక్రయాలకు ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు మాత్రమే ఏకైక ఆధారం. మార్కెట్‌లో వ్యాపారులు సిండికేట్ అవుతుండటంతో ధరల్లో పురోగతి లోపిస్తోంది.

వెల్దుర్తి మండలంలో అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పత్తిని దున్నేసిన దృశ్యం

మద్దతు ధర రూ.8,110.. మార్కెట్‌లో రూ.7వేల లోపే!

వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారమే ఎకరా పత్తి సాగుకు పెట్టుబడి వ్యయం రూ.36,500 వరకు వస్తోంది. పత్తికి మద్దతు ధర రూ.8110 ఉంది. అయితే మార్కెట్‌లో ప్రస్తుతం రూ.6వేల–రూ.7వేల ధర మాత్రమే లభిస్తోంది. రెక్కల కష్టాన్ని తక్కువ ధరకు అమ్ముకొని రైతులు నష్టపోతున్నారు. ఈ ఖరీఫ్‌లో సాగు చేసిన పత్తిలో దిగుబడులు ఆగస్టు మూడవ వారం నుంచే మొదలయ్యాయి. రైతులు ఆదోని మార్కెట్‌కు, పత్తి జిన్నింగ్ మిల్లులకు తీసుకెళ్లి అమ్ముకుంటున్నారు. ఇప్పటికే దాదాపు 10 లక్షల క్వింటాళ్ల పత్తి క్రయవిక్రయాలు జరిగాయి.

- కర్నూలు సమీపంలోని గూడూరు మండలంలో పంటల నమోదు అస్తవ్యస్తంగా తయారైంది. రైతుభరోసా కేంద్రం ఇన్‌చార్జీలు స్పందించడం లేదని తెలుస్తోంది. మండల వ్యవసాయ అధికారి పట్టించుకోవడం లేదనే చర్చ జరుగుతోంది. దీంతో రైతులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఫిర్యాదు చేద్దామంటే ఏఓకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫలితం లేకపోతోందని రైతులు వాపోతున్నారు.

మూడు నెలలు ఆలస్యంగా కొనుగోలు కేంద్రాలు

పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు మార్కెటింగ్ శాఖ 20 రోజుల నుంచి చెబుతోంది. ఈ సారి ముందస్తు వర్షాలు పడటంతో ఆగస్టు నుంచే పత్తి దిగుబడులు మొదలయ్యాయి. ఎట్టకేలకు మూడు నెలల తర్వాత కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పటికే 10 లక్షల క్వింటాళ్ల పత్తిని అమ్ముకొని వేలాది మంది రైతులు నష్టపోయిన తర్వాత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం పట్ల సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఆదోనిలో 4, ఎమ్మిగనూరులో 4, మంత్రాలయంలో 1, పెంచికలపాడులో ఒకటి ప్రకారం మొత్తం 10 జిన్నింగ్ మిల్లుల్లో మద్దతు ధరతో పత్తి కొనుగోలుకు సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. అయితే ఇప్పటి వరకు కొనుగోళ్లు చేపట్టకపోవడం గమనార్హం.

ఈ–క్రాప్ పూర్తి కాదు.. యాప్ పనిచేయదు..

- ➤ పత్తిని మద్దతు ధరతో అమ్ముకోవాలంటే పంట సాగు చేసినట్లు ఈ–క్రాప్‌లో నమోదు కావాల్సి ఉంది.
- ➤ ఈ సారి పంటల నమోదు ఎప్పటికి పూర్తవుతుందో తెలియని పరిస్థితి.
- ➤ మేము పత్తి సాగు చేశాం.. పంటను ఈ–క్రాప్‌లో నమోదు చేయాలని కోరుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.
- ➤ పత్తి పంటను మద్దతు ధరతో అమ్ముకోవడానికి యాప్ ఇచ్చారు.
- ➤ ఈ యాప్‌పై అవగాహన లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు.
- ➤ అవగాహన కల్పించాల్సిన వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.

కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం



కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జిల్లాలో 10 జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసింది. ఇప్పటికే జిల్లాలోని ఆదోని, మంత్రాలయం, ఎమ్మిగనూరు, పెంచికలపాడుల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాం. వీటిని జాయింట్ కలెక్టర్ కూడా పరిశీలించారు. రైతులు సీఎం యాప్‌లో పేర్లు నమోదు చేసుకొని మద్దతు ధరతో అమ్ముకోవచ్చు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

– నారాయణమూర్తి, సహాయ సంచాలకులు, మార్కెటింగ్ శాఖ

కొత్త పీఆర్సీ ఏర్పాటుకు డిమాండ్

సాక్షి, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం పీఆర్సీ నియమించకుండా ఉద్యోగులను తీవ్ర ఆర్థిక నష్టాల్లోకి నెడుతోందని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కరణం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాసరావు శుక్రవారం ఓ ప్రకటనలో మండిపడ్డారు. పదేళ్లకు ఒకసారి పీఆర్సీ ఇచ్చే కేంద్ర ప్రభుత్వం ఏడాది ముందుగానే కమిషన్‌ను వేస్తుందన్నారు. ఏపీలో రెండేళ్ల కిందటే అమలు కావాల్సి ఉండగా.. ఇంతవరకు ప్రభుత్వం కమిషన్‌ను నియమించలేదని ఆగ్రహంవ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పీఆర్సీ కమిషన్‌ను ఏర్పాటు చేస్తే దాన్ని ఈ ప్రభుత్వం రద్దుచేసి.. కొత్త కమిషన్ వేయకుండా తాత్సారం చేస్తోందన్నారు. కేంద్రం తరహాలోనే రాష్ట్రంలోనూ కాలానుగుణంగా పీఆర్సీని అమలు చేయాలని, ఈలోగా 27శాతానికి తగ్గకుండా ఐఆర్, ప్రతి 6 నెలలకు ఒక డీఏ కచ్చితంగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు ఇవ్వాల్సిన నిధులపై నిర్లక్ష్యం వహించడంతో బకాయిలు రూ.12 వేల కోట్లకు చేరాయన్నారు.

విద్యార్థులకు నైపుణ్య పోటీలు

సాక్షి, అమరావతి: విద్యార్థుల్లో నైపుణ్యాలను గుర్తించి, ప్రోత్సహించడానికి సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ఎస్ఏ) నైపుణ్య పోటీలను నిర్వహిస్తోంది. పాఠశాల స్థాయిలో నవంబర్ 3న, జిల్లాస్థాయిలో నవంబర్ 7న, రాష్ట్రస్థాయిలో నవంబర్ 14న పోటీలు ఏర్పాటు చేసింది. 1,378 పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతుల వరకు చదువుతూ, ప్రత్యేక వృత్తి విద్యలో చేరిన విద్యార్థులు నైపుణ్య పోటీల్లో పాల్గొనేందుకు అర్హులుగా ప్రకటించింది. ఈ మేరకు ఎస్ఎస్ఏ మార్గదర్శకాలను విడుదల చేసింది.

ల్యాబ్‌లు అభివృద్ధి చేయాలి..: సమగ్ర శిక్ష అభియాన్ నైపుణ్య పోటీలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ప్రతి పాఠశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ ల్యాబ్‌లను అభివృద్ధి చేయాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ విద్యా శాఖను ఓ ప్రకటనలో కోరారు. డివిజనల్ స్థాయిలోనూ పోటీలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.

48గంటల్లో విద్యుత్ స్తంభాలు పునరుద్ధరిస్తాం

మంత్రి గొట్టిపాటి రవికుమార్

సాక్షి, అమరావతి: మోంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఆక్వా, అగ్రి కనెక్షన్లతో పాటు మిగిలిన అందరికీ 48 గంటల్లో విద్యుత్ సరఫరా అందిస్తామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఇప్పటికే 98 శాతానికి పైగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించామని, ఇళ్లకు పూర్తి స్థాయిలో సరఫరా ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. సముద్ర తీర ప్రాంతాలకు దగ్గరగా ఉన్న గ్రామాలు, పట్టణాల్లో 80 కిలోమీటర్లకు పైగా వేగంతో గాలులు వీచి చాలా స్తంభాలు విరిగిపోయాయని, కండక్టర్లు డ్యామేజ్ అయ్యాయని, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయాయని వెల్లడించారు. 12,500 కరెంట్ పోల్స్‌ను, 2,900 కిలోమీటర్ల మేర కండక్టర్లను, 3 వేల వరకు ట్రాన్స్‌ఫార్మర్లను కొత్తవి మార్చామని వివరించారు. ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించిన విద్యుత్ సిబ్బందిని మంత్రి అభినందించారు.

వర్షానికి తడిసి ముద్దయి కుళ్లిపోయిన ఎండు చేపలు

30 టన్నుల ఎండు చేపలు వర్షార్పణం

లక్షల్లో నష్టం వాటిల్లిందని మత్స్యకారుల ఆవేదన

ఇచ్ఛాపురం రూరల్: బంగాళాఖాతంలో ఏర్పడిన మోంథా తుఫాన్ ప్రభావం తీర ప్రాంత మత్స్యకారులపై పడింది. ఈ తుఫాన్‌తో కురిసిన వర్షాలకు, గాలివానలతో శ్రీకాకుళం జిల్లా డొంకూరు సాగర తీర ప్రాంతంలో ఎండబెట్టిన కవ్వళ్లు, నెత్తళ్లు పూర్తిగా తడిసి ముద్దయ్యాయి. గ్రామంలో 60 మంది మత్స్యకారులకు చెందిన 30 టన్నుల ఎండు చేపలు పాడవడంతో మత్స్యకారులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొంటున్నారు. వారం రోజుల కష్టంతో ఎండబెట్టిన చేపలు కేవలం గంటల వర్షంతో పాడైపోవడంతో బాధితులు నిరాశకు గురయ్యారు. తుఫాన్ హెచ్చరికలు వచ్చినప్పటికీ చేపలను సురక్షిత ప్రదేశాలకు తరలించే సమయం దొరకలేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎండు చేపలకు గిరాకీ

ఏటా అక్టోబర్ నుంచి జనవరి వరకు సముద్రంలో లభించే కవ్వళ్లు, నెత్తళ్ల చేపలను మత్స్యకారులు కొందరు ఎండబెట్టి అమ్మకాలు చేస్తే, మరికొంత మంది ఉప్పు జాడీలో ఉంచి వాటిని మళ్లీ ఎండలో ఆరబెట్టి అమ్మకాలు చేస్తుంటారు. వీటి ధర కిలో రూ.40 నుంచి రూ.50 వరకు పలుకుతుంది. వీటిని కోల్‌కతా, ముంబై, మద్రాస్, భువనేశ్వర్, కటక్, హైదరాబాద్, విజయవాడ, గోదావరి, బెంగళూరు వంటి ప్రాంతాలకు తరలిస్తుంటారు. ఈ ఎండు చేపల్ని దాణాగా మార్చి కోళ్లు, చేపలకు మేతగా మార్చేందుకు వ్యాపారులు కొనుగోలు చేస్తుంటారు. ఈ ఏడాది మోంథా తుఫాన్ తమ బతులకును ముంచేసిందని బాధిత మత్స్యకారులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

సముద్రం వేటనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నాం. తుఫాన్లు, గాలి వానలు వచ్చిన సమయంలో వారం, పది రోజులపాటు ఎలాంటి భృతిలేకుండా కుటుంబా లతో పస్తులు ఉండాల్సిన పరిస్థితి మాది. ఎన్నో ఆశలతో ఎండలో ఆరబెట్టిన ఎండు చేపలు పూర్తిగా తడిసిపోయాయి. అవి అమ్మకానికి పనికిరాకుండా పోయాయి. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

– కోడ కృపారావు, బాధిత మత్స్యకారుడు, డొంకూరు

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం

తుఫాన్‌కు కురిసిన వర్షాలకు ఎండు చేపలు తడిసిపోయినట్లు గుర్తించాం. ఇప్పటికే బాధిత కుటుంబాల నుంచి వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదించాం. సుమారు రూ.3లక్షలకు పైగా నష్టం జరిగినట్లు ప్రాథమిక అంచనా వేశాం. – సలాడి ముసలనాయుడు, ఎఫ్‌డీఓ, ఇచ్ఛాపురం మండలం

చిన్ని, కొలికపూడి మధ్య రాజీ కుదర్చండి

పార్టీ క్రమశిక్షణా సంఘం నేతలకు సీఎం చంద్రబాబు సూచన

సాక్షి, అమరావతి : విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య రాజీ కుదర్చాలని సీఎం చంద్రబాబు పార్టీ సీనియర్ నేతలకు సూచించారు. పార్టీలో అంతర్గతంగా జరిగిన విషయాలపై బహిరంగంగా విమర్శలు చేసుకుంటే ఎలాగని ఆయనన్నట్లు తెలిసింది. మంగళగిరి పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముఖ్యమంత్రి పార్టీ సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తిరువూరు సీటు కోసం కేశినేని చిన్నికి తాను డబ్బు ఇచ్చినట్లు కొలికపూడి బయటపెట్టిన అంశం ప్రస్తావనకు వచ్చింది. వాళ్లిద్దరూ గొడవపడి పార్టీని బజారుపాల్జేస్తున్నారని వ్యాఖ్యానించి వారి మధ్య రాజీ కుదిర్చే బాధ్యతను పార్టీ క్రమశిక్షణా సంఘం నేతలకు అప్పగించారు. ఇద్దరినీ పిలిపించి మాట్లాడాలని.. ఇద్దరి వాదనలు విని పరిష్కారం చూపాలని ఆదేశించారు. విదేశీ పర్యటన తర్వాత తాను కూడా వారిద్దరితో మాట్లాడతానని చంద్రబాబు అన్నట్లు పార్టీ నాయకులు చెప్పారు. ఇంకా పలుచోట్ల నేతల మధ్య నెలకొన్న విభేదాలపై మాట్లాడిన చంద్రబాబు.. ఇన్‌చార్జి మంత్రులు, క్రమశిక్షణా సంఘం నేతలు వివాదాలను పరిష్కరించేందుకు పనిచేయాలని సూచించారు. ఇకపై వారంలో ఒకరోజు పార్టీ పనులకు కేటాయిస్తానని ఆయన తెలిపారు. అంతకుముందు సీఎం చంద్రబాబు ప్రజల వినతులు స్వీకరించారు.

సమ్మె రోజులను పనిదినాలుగా పరిగణించాలి

ప్రాథమిక వైద్యుల సంఘం

సాక్షి, అమరావతి: సమస్యల పరిష్కారం కోసం తాము చేసిన సమ్మె రోజులను పనిదినాలుగా పరిగణించాలని కోరుతూ వైద్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు ప్రాథమిక వైద్యుల సంఘం శుక్రవారం లేఖ రాసింది. అపరిష్కృత డిమాండ్ల సాధన కోసం 23 రోజుల పాటు సమ్మె చేసినట్లు తెలిపింది. అలాగే విదేశాలు, పొరుగు రాష్ట్రాల్లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఏపీ విద్యార్థులను.. పీజీ మెడికల్ ప్రవేశాల్లో స్థానికులుగా పరిగణించాలని కోరింది. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు మల్టీపర్పస్ హెల్త్ అసిస్టెంట్లకు పోస్టింగ్‌లు ఇవ్వాలని ఏపీ పారా మెడికల్ సర్వీసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

మైనార్టీలకు టెట్ ఉచిత కోచింగ్ : మంత్రి ఫరూక్

సాక్షి, అమరావతి : విద్యాశాఖ డిసెంబర్ 10న నిర్వహించనున్న టెట్‌కు హాజరయ్యే మైనార్టీ యువతకు ఉచితంగా శిక్షణనిచ్చేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మైనార్టీ శాఖ మంత్రి ఎండీ ఫరూక్ తెలిపారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనార్టీస్ ద్వారా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానాల్లో ఈ నెల మొదటి వారం నుంచి శిక్షణ ఇవ్వనున్నట్టు శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు.

● పెట్ ఫ్యాషన్ షో

ర్యాంప్‌పై భౌభౌ... మ్యావ్ మ్యావ్

ఫ్యాషన్‌షోలలో మేల్ మోడల్స్, ఫీమేల్ మోడల్స్ స్టయిల్‌గా నడవడం మనకు తెలుసు. కాని ఇక్కడ చూడండి. శునకాలు, పిల్లులు స్టయిల్‌గా ర్యాంప్‌వాక్ చేస్తున్నాయి. అవి చేయకపోతే వాటి యజమానులు వాటితో చేస్తున్నారు. ఎక్కడ ఈ వింత అనుకుంటున్నారా? చైనాలోని షాంఘైలో. అక్కడ నిన్న (అక్టోబర్ 31) భారీగా పెట్ ఫ్యాషన్ షో జరిగింది. యజమానులు తమ పిలుల్ని, శునకాలని స్టయిలుగా తయారు చేసి తీసుకొచ్చారు. స్టయిలు స్టయిలు లే సూపర్ స్టయిలులే అని అవన్నీ సందడి సృష్టించాయి. మనకు పెట్స్ అంటే ఇష్టం కదా. కాలనీల్లో అపార్ట్‌మెంట్స్‌లో తగిన జాగ్రత్తలు తీసుకుని ఇలాంటి షోలు చేసుకోవచ్చు సరదాగా.

● వండర్ కిడ్

8 ఏళ్లకే పియానో పట్టి... స్వరాలు కట్టాడు

ఎనిమిదేళ్ల పిల్లాడు ఏం చేస్తాడు? భుజానికి బ్యాగ్ తగిలించుకొని స్కూల్‌కి వెళ్తాడు. కానీ అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌కు చెందిన కిట్ ఆర్మ్‌స్ట్రాంగ్ మాత్రం పియానో వాయించడంలో నిష్ణాతుడిగా మారాడు. సొంతంగా స్వరాలు కట్టడమే కాకుండా ప్రదర్శనలు ఇవ్వడం మొదలుపెట్టాడు. కళను సాధన చేస్తూ పెద్దయ్యాక అందరి చేత ప్రశంసలు పొందుతున్నాడు. ఆర్మ్‌స్ట్రాంగ్ కుటుంబంలో ఎవరికీ సంగీతం తెలియదు. కానీ అతనికి మాత్రం సంగీతం పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తి. బాల్యంలో పియానో చూసి నేర్చుకుందామంటే వారింట్లో పియానో లేదు. దీంతో పియానో వాయించకపోయినా పియానో గురించి సమాచారం తెలుసుకున్నాడు. దాన్ని ఎలా వాయించాలో, స్వరస్థానాలు ఏమిటో చదవడం ద్వారా నేర్చుకున్నాడు. ఆ తర్వాత పియానో ఎలాగో దొరికింది. దాని మీద సాధన చేశాడు. గొప్ప పియానో ప్లేయర్ అయ్యాడు. 2008లో రాయల్ అకాడమీ ఆఫ్ మ్యూజిక్ నుండి ఫస్ట్ క్లాస్ ఆనర్స్‌తో బ్యాచిలర్ ఆఫ్ మ్యూజిక్ డిగ్రీ పొందాడు. అమెరికాలోని అనేక నగరాల్లో అతని ప్రదర్శనలు సాగాయి. ఒక సింఫనీ, పలు కాన్సర్ట్‌లను రూపొందించాడు. అనేక ఆల్బమ్స్‌కు రూపకల్పన చేశాడు. ప్రస్తుతం మూడు పదుల వయసులో సంగీతాన్ని మరింతగా సాధన చేసే పనిలో ఉన్నాడు ఆర్మ్‌స్ట్రాంగ్.

● మన పుస్తకాలు

చిన్నారులను అలరించే నాటికలు



చిన్నారులకు వినోదాన్ని, వివేకాన్ని అందించి వారిని అలరించే నాటికలు 'రెండు చేతులు' అనే ఈ పుస్తకంలో ఉన్నాయి. ప్రముఖ రచయిత వల్లూరు శివప్రసాద్ వీటిని రాశారు. 'గడియారం', 'రెండు చేతులు', 'క్షమ', 'నీతిబోధ', 'చదువు నొప్పులు', 'స్నేహమాధురి' నాటికలు సరదాగా సాగుతూనే నీతిని బోధిస్తాయి. స్కూల్ కార్యక్రమాలు, ఇతర పోటీల్లో పిల్లల ప్రదర్శనకు ఉపయుక్తంగా ఉండే నాటికలివి.



బాలుడు, ఎలుక కలిసి చేసిన అల్లరేమిటి?

ఫ్రాంక్ అనే బాలుడు ఓ ఎలుకకు బిస్కెట్ ఇచ్చాడు. ఆ తరువాత ఎలుక ఒక గ్లాసు పాలు అడిగింది. ఒక స్ట్రా, ఒక రుమాలు, ఓ అద్దం వంటివన్నీ అడుగుతుంది. ఆ తర్వాత వాటితో ఆ ఎలుక ఏం చేసింది? చివరికి వారిద్దరూ కలిసి ఏం చేశారు? ఈ అంశాన్ని 'ఇఫ్ యు గివ్ ఏ మౌస్ ఏ కుకీ' పేరుతో రచయిత్రి లారా న్యూమెరాఫ్ 1985లో పుస్తకంగా రాశారు. ఫెలిసియా బాండ్ ఈ పుస్తకానికి వేసిన బొమ్మలు ఎంతో ప్రఖ్యాతి పొందాయి.

● కథ

ఆకలికి విరుగుడు

అనగనగా ఓ రాజుకు ఉన్నట్లుండి ఓ వింత ఆలోచన పుట్టింది. మనుషులంతా కష్టపడేది తమ పొట్ట నింపుకోవడం కోసం. అందుకు ఆకలే మూలకారణం. వారికి ఆ ఆకలి లేకుండా చేస్తే అందరికీ సమస్యలనేవే ఉండవు కదా అని భావించారు. వెంటనే రాజవైద్యుల్ని పిలిపించి తన ఆలోచన చెప్పాడు. ఆకలి వేయకుండా మందు ఏమిటని అడిగాడు.

ఆ ప్రశ్నతో రాజవైద్యులు ఖంగుతిన్నారు. జబ్బులకు, వ్యాధులకు మందులున్నాయి కానీ, ఆకలికి మందు అనేది లేదు. ఆకలి వేసినప్పుడు ఆహారం తీసుకోవడమే దానికి ఔషధం. కానీ ఆ విషయం రాజుకి ఎలా చెప్పాలో వారికి తెలియలేదు. ఆకలికి మందు తమ వద్ద లేదని చెప్పారు. దీంతో రాజు తన రాజ్యమంతా దండోరా వేయించాడు. ఎవరైతే ఆకలికి మందు తయారు చేసి తీసుకొస్తారో వారు కోరింది ఇస్తానని ప్రకటించాడు.

జనమంతా రాజు చేసిన ఈ ప్రకటన చూసి ఆశ్చర్యపోయారు. మూడు నెలలు గడిచినా ఎవరూ ఆకలికి మందు కనుక్కోలేదు. తన ఆలోచన ఫలించనందుకు రాజు చాలా దిగులు చెందాడు. కొద్దిరోజులకు మణిసిద్ధుడనే యువకుడు తాను ఆకలికి మందు కనిపెట్టానని రాజమందిరానికి వచ్చాడు. ఇన్నాళ్లకు ఓ వ్యక్తి ఆకలి మందు తీసుకొచ్చాడన్న ఉత్సాహంతో రాజు అతణ్ని సాదరంగా ఆహ్వానించాడు. ఒక మట్టిపాత్రని తీసి రాజుకు చూపించాడు మణిసిద్ధుడు. అందులో ఆకలికి మందు ఉందని వివరించాడు. వెంటనే ఆ మందు తనకు ఇమ్మని అడిగాడు రాజు.



'రాజా! ఈ మందు ఇప్పటిదాకా ఎవరి మీదా ప్రయోగించలేదు. కాబట్టి ముందుగా మీకు ఇవ్వడం శ్రేయస్కరం కాదు. మీరు సరే అంటే మీ సైనికులందరికీ ఈ మందు ఇస్తాను. కొంతకాలం వారి శారీరక స్థితి గమనిస్తాను. వారికి ఏమీ కాకపోతే ఆ తర్వాత ఆ మందు మీకు ఇస్తాను' అన్నాడు. అందుకు రాజు అంగీకరించాడు.

మణిసిద్ధుడు సైనికులందరికీ ఆ మందు ఇచ్చాడు. అది తాగిన వారికి ఒక రోజు మొత్తం ఆకలి వేయలేదు. ఆ తర్వాత రెండ్రోజులు గడిచినా వారు ఆకలి అని అనడం లేదు. ఇదంతా మణిసిద్ధుడు గమనిస్తున్నాడు. వారం గడిచాక కూడా వారెవరూ ఆకలి అని అనకపోవడంతో ఆ మందు పనిచేసిందని రాజ్యమంతా తెలిసింది. దీంతో ఆ మందు తీసుకోవాలని అందరూ ఎదురుచూస్తున్నారు.

ఇంతలో పక్క రాజ్యం రాజు ఆ రాజ్యం మీద దండెత్తి వస్తున్నారనే వార్త వచ్చింది. వెంటనే సైన్యాన్ని సిద్ధం చేయమని రాజు ఆదేశించాడు. కానీ సైనికులు ఎవరూ రాలేదు. అందరూ వారి వారి ఇళ్లల్లో ఉన్నారు. దీంతో రాజు ఆగ్రహించాడు. వారెందుకు రాలేదో కనుక్కోమని సేవకులను పంపాడు. 'మాకు ఇక ఆకలి బాధ లేదు. పనిచేయాల్సిన అగత్యం లేదు. అలాంటప్పుడు యుద్ధరంగానికి వచ్చి మా ప్రాణాలను మేమెందుకు పణంగా పెట్టాలి? మేము రాము' అన్నారు వాళ్లు. ఆ మాట విని రాజు ఆవేశంతో రగిలిపోయాడు. వెంటనే వారిని శిక్షించాలని ఆదేశించాడు. వారిని శిక్షించాలన్నా సైనికులెవరూ లేకపోవడంతో ఏం చేయాలో పాలుపోలేదు. మరోపక్క పక్కదేశం రాజు దండెత్తి వస్తున్నాడు.

ఈ పరిస్థితిలో మణిసిద్ధుడు రాజు వద్దకు వచ్చి 'రాజా! ప్రకృతికి ఎదురు వెళితే జరిగే అనర్థం ఇదే. ఆకలికి మందు కనిపెడితే సమస్యలన్నీ తీరుతాయని అనుకున్నారు. కానీ దాని వెనుకే వచ్చే మరిన్ని సమస్యల గురించి మీరు ఆలోచించలేదు' అన్నాడు. రాజు తలదించుకున్నాడు.

'రాజా! మీరు చింతించకండి. ఇప్పటికైనా మీరు నిజం గ్రహిస్తే చాలు. నేను ఇచ్చిన ఆకలి మందంటూ ఏమీ లేదు. ఇదంతా మీ మహామంత్రి, సేనాని, సైనికులు కలిసి ఆడిన నాటకం. మీలో పరివర్తన వచ్చి, ముందులాగా రాజ్యాపాలన చేపట్టాలనే ఇదంతా చేశాం. శత్రుదేశం దండయాత్ర కూడా అబద్ధమే' అన్నాడు. ఆ మాటలతో రాజు తన తప్పు తెలుసుకున్నాడు. ఆకలికి మందు అని, అది అందరికీ అందేలా చేయడమే రాజు కర్తవ్యమని అర్థం చేసుకున్నాడు.

● ఉక్కు సంకల్పం

మంచును ఓడించిన బాలుడు

పిల్లలూ పెద్ద వాన పడితే మీరు స్కూలుకు వెళతారా? వెళ్లరు. మరి గడ్డ కట్టించే మంచు కురుస్తుంటేనో? రగ్గు కప్పుకొని కుంపటి దగ్గర కూర్చుంటారు. కాని లిటిల్ వాంగ్ అలా కాదు. గడ్డ కట్టించే మంచులో ఆ పిల్లాడు స్కూలుకు వెళతాడు. ఎడతెరిపిలేకుండా కురిసే మంచుని లెక్కచేయకుండా, నాలుగున్నర కిలోమీటర్లు ఆవల ఉన్న స్కూల్‌ని ప్రతిరోజూ కాలినడకతో చేరుకుంటాడు చైనాలోని లుడియన్ అనే పల్లెటూరికి చెందిన ఎనిమిదేళ్ళ 'లిటిల్ వాంగ్'.

అలాంటి ఒకానొక రోజు, జుట్టంతా మంచుతో కప్పబడి, చేతులంతా వాపుతో స్కూల్‌కి వచ్చిన వాంగ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. కోట్లలో వ్యూస్, లక్ష్యల్లో లైక్స్, వేలల్లో షేర్స్‌తో అందరూ వాంగ్ గురించి మాట్లాడుకోవడం మొదలుపెట్టారు. అంతే, లిటిల్ వాంగ్ సోషల్ మీడియా సెన్సేషన్ అయిపోయాడు. అంతటితో ఆగకుండా నెటిజెన్స్ అతన్ని 'ఐస్ బాయ్' (మంచు బాలుడు)గా పిలవడం మొదలుపెట్టారు. అసలేం జరిగింది?

చైనాలో యున్నాన్ ప్రావిన్స్‌లోని లుడియన్ అనే కుగ్రామనికి చెందిన వాంగ్, పుట్టిన కొన్నేళ్లకే తల్లిని కోల్పోయాడు. కుటుంబ బాధ్యతను భుజానికెత్తుకుని తండ్రి వలస కార్మికుడిగా జీవనం సాగిస్తున్నాడు. ఏడాదికి ఒకటి లేదా రెండుసార్లు మాత్రమే ఇంటికి వచ్చి తన పిల్లల అవసరాలు తీర్చిపోతుంటాడు.

మట్టి, ఇటుకలతో కట్టి, కూలడానికి సిద్ధంగా ఉన్న తమ అమ్మమ్మ ఇంట్లోనే ఉంటూ వాంగ్ అతని చెల్లి చదువుకుంటున్నారు. తాము ఉండే గ్రామంలో స్కూల్ లేకపోవడం వల్ల ప్రతిరోజూ నాలుగున్నర కిలోమీటర్లు నడిచి పొరుగూరికి వెళతాడు లిటిల్ వాంగ్.

ఒకరోజు స్కూల్ ఎగ్జామ్ ఉండటంతో మైనస్ 9 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగతను సైతం లక్ష్య పెట్టకుండా, కనుబొమ్మలు మంచుతో కప్పబడినా అవేమీ పట్టించుకోకుండా ఎగ్జామ్ రాశాడు. విపరీతమైన చలి కారణంగా చేతులు, కాళ్ళలో ఏర్పడిన వాపు అతని సంకల్ప బలాన్ని ఆపలేకపోయింది. అదంతా గమనించిన స్కూల్ టీచర్ ఫోటోలు తీసి మీడియాకు పంపడం వల్ల, అవి కాస్త వైరల్ అయ్యి వాంగ్ కథ ప్రపంచానికి తెలిసింది.

కొన్ని స్థానిక సంస్థలు వెంటనే స్పందించాయి. స్కూల్ పిల్లలకు తక్షణమే మెరుగైన సదుపాయాలు అందిచమని ఎంతోమంది స్వచ్ఛందంగా విరాళాలు ఇచ్చారు. వేడి దుస్తులు, హీటింగ్ సదుపాయాలు సమకూర్చారు. వాంగ్ పట్టుదల అతనికే కాదు మొత్తం స్కూల్ కే మంచి చేసింది. ప్రభుత్వం దష్టిని సైతం తమ వైపు తిప్పుకుంది.

లిటిల్ వాంగ్ కథ చైనాకే కాదు, ప్రపంచంలోని ప్రతి పిల్లవాడికి, ప్రతి మనిషికి ఒక స్ఫూర్తి. పరిస్థితులు కాదు, చదువే మన జీవితానికి దారి చూపుతుందని నమ్మిన ఎనిమిదేళ్ళ వాంగ్ జీవితాన్ని ప్రతిఒక్క విధ్యార్థి ఆదర్శంగా తీసుకోవాలి.

● మీకు తెలుసా

గాజులండోయ్ గాజులు... తయారు చేసేదిలా!

పిల్లలూ! ఆడవాళ్లు చేతులకు గాజులు వేసుకుంటారని తెలుసు కదా? మరి వాటిని ఎలా తయారు చేస్తారో తెలుసా? గాజుల తయారీకి క్వార్ట్జ్, ఇసుక, సోడా యాష్ వాడతారు. వీటిని గాజు స్వభావాన్ని బట్టి మిశ్రమంగా కలిపి యంత్రాల సాయంతో మెత్తని పొడిగా చేస్తారు. ఈ పొడిని ఒక గాజు బట్టీలో నింపి దాదాపు 1400 డిగ్రీల సెంటిగ్రేడ్ నుంచి 1600 డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత వరకు వేడి చేస్తారు. ఈ ఉష్ణోగ్రత వల్ల రసాయనిక చర్య జరిగి ఆ మిశ్రమం బుడగలతో కూడిన జిగురులా మారుతుంది. అంటుకునేలా ఉండే ఆ పదార్థాన్ని 1000 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు చల్లారుస్తారు. ఆ సమయంలో 'మాంగనీస్ డై ఆక్సైడ్' కలుపుతారు. దీని వల్ల ఆ మిశ్రమంలో ఏమైనా మలినాలు ఉంటే తొలగిపోతాయి. మిశ్రమానికి స్వచ్ఛత వస్తుంది. ఇందులోనే కలరింగ్ ఏజెంట్స్‌ను కలపడం ద్వారా కావాల్సిన రంగులు వస్తాయి. చల్లార్చిన ఆ పదార్థాన్ని అచ్చుయంత్రాల సాయంతో కావాల్సిన మందం కలిగిన గాజులుగా తయారు చేస్తారు. ఆ తర్వాత వాటికి మెరుగు పెట్టి, చమ్కీలు అద్దుతారు.

● మహనీయులు

బుర్రకథల పితామహుడు షేక్ నాజర్



పిల్లలూ! నేడు మనకు వినోదం అందించడానికి, విజ్ఞానం పెంపొందించడానికి అనేక సాధనాలున్నాయి. కానీ ఒకప్పుడు మనకు కళారూపాలు ఉండేవి. వాటి ద్వారా జనాలకు వినోదాన్ని, చైతన్యాన్ని అందించేవారు. అందులో ఒక కళారూపం బుర్రకథ. షేక్ నాజర్ 'బుర్రకథ పితామహుడి'గా పేరు పొందారు. ఆయన గురించి తెలుసుకుందాం.

గుంటూరు జిల్లా పొన్నెకల్లు గ్రామంలో ఓ పేద కుటుంబంలో 1920 ఫిబ్రవరి 5న నాజర్ జన్మించారు. ఆయన తల్లిదండ్రులు షేక్ మస్తాన్, బీబాబీ. నాజర్ పూర్తి పేరు షేక్ నాజరు వలీ. చిన్ననాటి నుంచే నాటకాలపై ఆసక్తి ఉన్న ఆయన కృష్ణలీలలో దేవకి, శ్రీకృష్ణ తులాభారంలో రుక్మిణి, భక్త రామదాసులో చాందిని వంటి వేషాలు వేసి అందర్నీ మెప్పించారు. పాఠశాలలో 'ద్రోణ' పాత్ర వేసి ప్రశంసలు అందుకున్నారు. అనంతరం దర్జీగా మారి జీవనం సాగిస్తూ మరో పక్క నాటకాలు వేసేవారు. కొందరి మిత్రుల ద్వారా గుంటూరు వచ్చి బుర్రకథ నేర్చుకున్నారు. బుర్రకథకు కొత్త జీవం పోసి, మెరుగులు దిద్దారు. తగిన హావభావాలతో ఎన్నో ప్రదర్శనలిచ్చారు. బుర్రకథ ప్రక్రియకు విస్తృత ప్రచారం కల్పించారు.

అనంతరం కమ్యూనిస్టు పార్టీలో చేరి ప్రజానాట్యమండలి వేదిక ద్వారా పార్టీ సిద్ధాంతాలను, కార్యక్రమాలను బుర్రకథల ద్వారా ప్రచారం చేశారు. పల్నాటి యుద్ధం, వీరాభిమన్యు, బొబ్బిలి యుద్ధం, అల్లూరి సీతారామరాజు, భక్త ప్రహ్లాద, క్రీస్తు జననం, బెంగాల్ కరువు మొదలైన ఇతివృతాలకు సమకాలీన రాజకీయాలు జోడించి బుర్రకథలు రూపొందించారు. వాటికి ఎంతో పేరు వచ్చింది. అగ్గిరాముడు, భలే బావ, నిలువు దోపిడీ, పెత్తందార్లు, మనుషులంతా ఒక్కటే తదితర సినిమాల్లో బుర్రకథలు చెప్తూ కనిపించారు. సినీరంగంలో స్థిరపడమని కొందరు కోరినా ఆయన తిరస్కరించారు. నాజర్ జీవిత చరిత్రను అంగడాల వెంకట రమణమూర్తి 'పింజారీ' పేరిట పుస్తకంగా రాశారు. 1986లో భారత ప్రభుత్వం ఆయన్ను 'పద్మశ్రీ'తో సత్కరించింది. 1997 ఫిబ్రవరి 22 న అంగలూరులో నాజర్ మరణించారు.

సాక్షి ప్లస్
శనివారం । 1-11-2025

బిజినెస్ రీల్

బెంగళూరులో జియో–బీపీ భారీ మొబిలిటీ హబ్

బెంగళూరు: జియో–బీపీ తాజాగా వివిధ రకాల ఇంధనాలతో పాటు చార్జింగ్ పాయింట్లు కూడా ఒకే చోట అందుబాటులో ఉండేలా బెంగళూరులో భారీ స్థాయి సమగ్ర మొబిలిటీ హబ్‌ను తీర్చిదిద్దింది. ఇందులో పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ విక్రయిస్తుండగా, ఈవీ చార్జింగ్ హబ్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ ఔట్‌లెట్‌లో 28 చార్జింగ్ పాయింట్లు, కేఫ్ ఉంటాయని సంస్థ చైర్మన్ సార్థక్ బెహూరియా తెలిపారు. 360 కిలోవాట్ల సూపర్‌ఫాస్ట్ చార్జర్లతో వేగవంతంగా వాహనాన్ని చార్జ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. భారత్‌లో ఈ తరహా భారీ సమగ్ర హబ్ ఏర్పాటు చేయడం ఇదే ప్రథమమని సంస్థ తెలిపింది. జియో–బీపీకి దేశవ్యాప్తంగా 1,000 ప్రాంతాల్లో 7000 చార్జింగ్ పాయింట్లు ఉన్నాయి.

గోల్డి సోలార్ నిధుల సమీకరణ

రూ. 1,422 కోట్ల పెట్టుబడులు లభ్యం

న్యూఢిల్లీ: దేశీ సోలార్ మాడ్యూల్ తయారీ సామర్థ్య విస్తరణకు చూస్తున్న గోల్డి సోలార్ తాజాగా రూ. 1,422 కోట్లు సమీకరించింది. కన్జూమర్ ఎలక్ట్రికల్ గూడ్స్ దిగ్గజం హావెల్స్ ఇండియాసహా.. పలు సంస్థలు, సంపన్న వర్గాలతోకూడిన కన్సార్షియం ఇన్వెస్ట్ చేసినట్లు కంపెనీ వ్యవస్థాపకుడు, ఎండీ ఐశ్వర్ ఢోలకియా పేర్కొన్నారు. పెట్టుబడులు చేపట్టిన జాబితాలో బ్రోకరేజీ సంస్థ జిరోధా సహ వ్యవస్థాపకుడు కామత్, యాంబిట్ గ్లోబల్ ప్రయివేట్ క్లయింట్, షాహి ఎక్స్‌పోర్ట్స్, ఎస్ఆర్ఎఫ్ ట్రాన్స్‌నేషనల్ హోల్డింగ్స్, గాడ్విట్ కన్‌స్ట్రక్షన్స్, కర్మవ్ రియల్టీ హోల్డింగ్స్ తదితరాలున్నట్లు గోల్డి సోలార్ వెల్లడించింది. హావెల్స్ ఇండియా రూ. 600 కోట్లు అందించగా.. కామత్ రూ. 140 కోట్లు ఇన్వెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. తయారీ సామర్థ్య విస్తరణతోపాటు.. సోలార్ సెల్ ఉత్పత్తిలో బ్యాక్‌వార్డ్ ఇంటిగ్రేషన్ తదితరాలకు నిధులు వినియోగించనున్నట్లు కంపెనీ తెలియజేసింది. కంపెనీ పీవీ మాడ్యూల్ తయారీ సామర్థ్యాన్ని దాదాపు ఐదు రెట్లు పెంచుకోనుంది. 3 గిగావాట్ల నుంచి 14.7 గిగావాట్లకు విస్తరిస్తోంది. గుజరాత్‌లో 1.2 గిగావాట్ల సోలార్ సెల్ తయారీ ప్లాంటును అభివృద్ధి చేస్తోంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

1-11-2025

విశాఖ	570–00
చిత్తూరు	593–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	580–00
విజయవాడ	575–00
రిటైల్ ధర (డజను)	78.00
హైదరాబాద్	570–00
వరంగల్	572–00
రిటైల్ ధర	6.30

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
BEL	426.2	3.98
EICHERMOT	7,014.00	1.81
SHRIRAMFIN	751.4	1.78
LT	4,028.00	1.02
TCS	3,060.00	0.81

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
ETERNAL	318	-3.45
NTPC	336.45	-2.52
CIPLA	1,501.50	-2.51
MAXHEALTH	1,149.00	-2.5
HDFCLIFE	731	-2.09

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	7,540
ఎన్ఎస్ఈ	1,10,387
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,78,258
ఎఫ్ఐఐ	- 6,769
డీఐఐ	+ 7,068

ముడిచమురు... (బ్యారెల్)

	రాత్రి 11.30కు		క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	60.91	$	60.57
బ్రెంట్	64.97	$	64.37

పట్టాలు కాదు.. పనిలో నైపుణ్యం కావాలి

- కొత్త టెక్నాలజీతో మారుతున్న ప్రాధాన్యతలు
- టాగ్డ్ సీఈవో దేవాశిష్ శర్మ

న్యూఢిల్లీ: టెక్నాలజీ పరంగా వేగవంతమైన పరివర్తన నేపథ్యంలో రాణించేందుకు కావాల్సిన నైపుణ్యాలు, పోటీతత్వంలోనూ మార్పులు చోటుచేసుకుంటున్నట్టు టాగ్డ్ సీఈవో దేవాశిష్ శర్మ తెలిపారు. సంప్రదాయ డిగ్రీలకు బదులు సంభాషణ నైపుణ్యాలు, క్రిటికల్ థింకింగ్ వంటి సాఫ్ట్ స్కిల్స్‌కు ప్రాధాన్యం పెరుగుతున్నట్టు చెప్పారు. మారుతున్న వాతావరణం నేపథ్యంలో యాజమాన్యాలు ప్రత్యక్ష నైపుణ్యాలు, అప్పగించిన పనిని వేగంగా చేయగలిగే సామర్థ్యాలను అభ్యర్థుల్లో చూస్తున్నట్టు తెలిపారు. సంభాషణ, క్రిటికల్ థింకింగ్, సమస్యల పరిష్కారం, సృజనాత్మకత, ఉద్యోగం చేయడానికి సన్నద్ధతపై ఉద్యోగార్థులు దృష్టి సారిస్తున్నట్టు చెప్పారు. డేటా ఆధారిత సామర్థ్యాల గుర్తింపు, ఇంటర్న్‌షిప్‌లు, చేపట్టిన ప్రాజెక్టుల ఆధారంగా వారి సన్నద్ధతను యాజమాన్యాలు పరిశీలిస్తున్నట్టు పేర్కొన్నారు. విద్యా సంస్థలతో కలసి కరిక్యులమ్ రూపొందించడం, నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలపై యాజమాన్యాలు దృష్టి సారిస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా నైపుణ్యాల కొరత నేపథ్యంలో విద్యా సంస్థలు, పరిశ్రమల మధ్య సహకారం, సమన్వయంతో గ్రాడ్యుయేట్లు పని ప్రదేశాల్లో రాణించేందుకు కావాల్సిన నైపుణ్యాలను అభివృద్ధి చేయడం సాధ్యపడుతుందన్నారు. ఐఐటీ ఢిల్లీలో ఐఎన్ఏఈ–ఇన్ఫోసిస్ ఫౌండేషన్ సెంటర్ ఫర్ ఇంజనీరింగ్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఏర్పాటు.. పరిశోధన, ఆవిష్కరణలపై ఐఐటీ హైదరాబాద్–రెనెసెస్ మధ్య భాగస్వామ్యాలను శర్మ ప్రస్తావించారు. ప్రభుత్వం సైతం ఉద్యోగ అర్హతలను మెరుగుపరచడంపై దృష్టి సారించిందని.. నేషనల్ అప్రెంటిస్‌షిప్ ప్రమోషన్ స్కీమ్‌ను ప్రవేశపెట్టిందని చెప్పారు. దీని కింద 2023–24లో 9.3 లక్షల అభ్యర్థులను చేరుకున్నట్టు తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరికి 46 లక్షల మంది అప్రెంటిస్‌షిప్‌ల లక్ష్యాన్ని పెట్టుకున్నట్టు చెప్పారు.

యాపిల్ ఆదాయం రికార్డ్

క్యూ4లో 102.5 బిలియన్ డాలర్లు

వాషింగ్టన్: ఐఫోన్ల దిగ్గజం యాపిల్ ఇంక్ గత ఆర్థిక సంవత్సరం(2024–25) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జూలై–సెప్టెంబర్(క్యూ4)లో 102.5 బిలియన్ డాలర్ల ఆదాయం అందుకుంది. వార్షిక ప్రాతిపదికన ఇది 8 శాతం అధికంకాగా.. తద్వారా కంపెనీ చరిత్రలో తొలిసారి ఒక క్వార్టర్‌లో 100 బిలియన్ డాలర్ల టర్నోవర్‌ను అధిగమించింది. ప్రధానంగా ఇటీవల విడుదల చేసిన ఐఫోన్ అమ్మకాలు దన్నుగా నిలిచినట్లు కంపెనీ సీఈవో టిమ్ కుక్ తెలియజేశారు. ప్రపంచంలోనే రెండో పెద్ద స్మార్ట్‌ఫోర్ మార్కెట్‌గా నిలుస్తున్న భారత్‌లోనూ రికార్డ్ అమ్మకాలు సాధించినట్లు కుక్ పేర్కొన్నారు. యూఎస్, కెనరా, లాటిన్ అమెరికా, పశ్చిమ యూరప్, మధ్యప్రాచ్యం, జపాన్ తదితర పలు ప్రాంతాలలో అమ్మకాలు జోరందుకున్నట్లు వెల్లడించారు. గత కొద్ది నెలలుగా భారత్, యూఏఈ తదితర వర్ధమాన మార్కెట్లలో కొత్త స్టోర్లను ఏర్పాటు చేసినట్లు తెలియజేశారు. ఆదాయంలో ఐఫోన్ల విక్రయాల ద్వారా 49 బిలియన్ డాలర్లు అందుకున్నట్లు కంపెనీ సీఎఫ్‌వో కెవన్ పరేఖ్ పేర్కొన్నారు. ఇది 6 శాతం వృద్ధి కాగా.. పూర్తి ఏడాదికి మొత్తం ఆదాయం 416 బిలియన్ డాలర్లను తాకినట్లు వెల్లడించారు. కంపెనీ అక్టోబర్–సెప్టెంబర్ కాలాన్ని ఆర్థిక సంవత్సరంగా పరిగణిస్తుంది.

పన్నుల సరళీకరణ, క్రమబద్ధీకరణ

- కొత్త యూనిట్లకు రాయితీ రేటు
- కేంద్రానికి అసోచామ్ సూచనలు

న్యూఢిల్లీ: పన్నుల సరళీకరణ, క్రమబద్ధీకరణతో పాటు కొత్తగా ఏర్పాటు చేసే తయారీ యూనిట్లకు రాయితీ పన్ను రేటుతో కూడిన పథకాన్ని పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని అసోచామ్ కోరింది. బడ్జెట్‌కు ముందు తమ సూచనలతో కూడిన వినతి పత్రాన్ని కేంద్ర రెవెన్యూ కార్యదర్శి అరవింద్ శ్రీవాస్తవకు సమర్పించింది. సెక్షన్ 115బీఏబీ కింద కొత్తగా ఏర్పాటు చేసే తయారీ యూనిట్లకు రాయితీతో కూడిన 15 శాతం పన్నును తిరిగి పునరుద్ధరించాలని అసోచామ్ కోరింది. దీనివల్ల తాజా పెట్టుబడులను ఆకర్షించొచ్చని, ఇది దేశ ఆర్థిక వృద్ధికి, ఎగుమతులకు సాయం చేస్తుందని అభిప్రాయపడింది. దివాలా అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ (ఐబీసీ) కింద రుణ మాఫీని ప్రతిపాదించింది. టీడీఎస్‌కు సంబంధించి అసోసియేటెడ్ ఎంటర్‌ప్రైజెస్ నిర్వచనం ఇవ్వాలని, డీమెర్జర్లు (వ్యాపారాల విభజన) వేగవంతానికి వీలుగా ట్యాక్స్ న్యూట్రాలిటీ వర్తింపజేయాలని కోరింది. కస్టమ్స్ విధానం కింద సమగ్రమైన పన్ను మాఫీ పథకాన్ని తీసుకురావాలని కోరింది. తద్వారా వివాదాల భారం తగ్గుతుందని అభిప్రాయపడింది. జీఎస్‌టీలోని సెక్షన్ 74ఏకు మాదిరే కస్టమ్స్ చట్టం కింద నిర్ణీత గడువుల క్రమబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని కోరింది. బడ్జెట్ 2025లో ప్రవేశపెట్టిన స్వచ్ఛంద వెల్లడి నిబంధన ఇంకా అమల్లోకి రాలేదని ప్రభుత్వం దృష్టికి అసోచామ్ తీసుకెళ్లింది.

ఐపీవోకి ఫిన్‌బడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్

ధర శ్రేణి రూ. 140-142

FINBUD FINANCIAL SERVICES

న్యూఢిల్లీ: క్రికెట్ దిగ్గజం ఎంఎస్ ధోనీ ఇన్వెస్ట్ చేసిన ఫిన్‌బడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ పబ్లిక్ ఇష్యూకి (ఐపీవో) వస్తోంది. దీని ద్వారా రూ. 71.6 కోట్లు సమీకరించనుంది. ఇష్యూ నవంబర్ 6న ప్రారంభమై 10న ముగుస్తుంది. ఐపీవోకి సంబంధించి షేరు ధర శ్రేణిని రూ. 140–142గా నిర్ణయించినట్లు సంస్థ తెలిపింది. ఇందులో రూ. 71.68 కోట్ల విలువ చేసే 50.48 లక్షల షేర్లను తాజాగా జారీ చేయనున్నట్లు పేర్కొంది. షేర్లను నవంబర్ 13న ఎన్ఎస్ఈ ఎమర్జ్ ప్లాట్‌ఫాంలో లిస్ట్ చేసే అవకాశం ఉంది. సమీకరించిన నిధులను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు, అనుబంధ సంస్థ ఎల్‌టీసీవీ క్రెడిట్‌లో పెట్టుబడులకు, వ్యాపార అభివృద్ధి, రుణాల చెల్లింపు, ఇతరత్రా అవసరాలకు వినియోగించుకోనున్నట్లు సంస్థ సహ–వ్యవస్థాపకుడు పరాగ్ అగర్వాల్ తెలిపారు. 2012లో వివేక్ భాటియా, పార్థ్ పాండే, పరాగ్ అగర్వాల్ కలిసి ఫిన్‌బడ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ మాతృ సంస్థ ఫైనాన్స్ బుద్ధను ప్రారంభించారు. 2025 ఆర్థిక సంవత్సరంలో సంస్థ రూ. 223 కోట్ల ఆదాయాన్ని రూ. 8.5 కోట్ల లాభాన్ని ప్రకటించింది.

ఫారెక్స్ నిల్వలు 7 బిలియన్ డాలర్లు డౌన్

ముంబై: భారత విదేశీ మారక (ఫారెక్స్) నిల్వలు అక్టోబర్ 24తో ముగిసిన వారంలో 6.925 బిలియన్ డాలర్ల మేర తగ్గాయి. 695.355 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అంతక్రితం వారంలో నిల్వలు 4.496 బిలియన్ డాలర్లు పెరిగి 702.28 బిలియన్ డాలర్లకు చేరాయి. తాజాగా అక్టోబర్ 24తో ముగిసిన వారంలో రిజర్వ్‌లలో కీలకమైన ఫారిన్ కరెన్సీ అసెట్స్ 3.862 బిలియన్ డాలర్లు తగ్గి 566.548 బిలియన్ డాలర్లకు దిగి వచ్చాయి. పసిడి నిల్వల విలువ 3.01 బిలియన్ డాలర్లు క్షీణించి 105.536 బిలియన్ డాలర్లకు, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్) 58 మిలియన్ డాలర్లు తగ్గి 18.664 బిలియన్ డాలర్లకు నెమ్మదించాయి.

మహీంద్రా ఈఎస్‌యూవీకి శాంసంగ్ డిజిటల్ కీ

న్యూఢిల్లీ: ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలో డిజిటల్ కీ ఫీచర్‌ను అందించేలా మహీంద్రా అండ్ మహీంద్రా, శాంసంగ్ జట్టు కట్టాయి. ఈ భాగస్వామ్యం కింద శాంసంగ్ వాలెట్‌తో మహీంద్రా ఈఎస్‌యూవీలను అనుసంధానం చేస్తారు. దీనితో ఫిజికల్ కీ అవసరం లేకుండా డిజిటల్‌గానే కారును లాక్, అన్‌లాక్ చేసేందుకు వీలవుతుంది. నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్ (ఎన్ఎఫ్‌సీ) టెక్నాలజీ వల్ల ఒకవేళ ఫోన్ బ్యాటరీ చార్జింగ్ మొత్తం అయిపోయినా కూడా డిజిటల్ కీ పని చేస్తుందని శాంసంగ్ ఇండియా సీనియర్ డైరెక్టర్ మధుర్ చతుర్వేది తెలిపారు. ఈ ఫీచర్ అంతర్గతంగా పొందుపర్చిన మహీంద్రా ఈఎస్‌యూవీ అమ్మకాలు నవంబర్ నుంచి ప్రారంభమవుతాయని, దశలవారీగా ప్రస్తుతమున్న ఇతర కార్లకు కూడా దీన్ని విస్తరిస్తామని ఆయన పేర్కొన్నారు. 2020 తర్వాత ప్రవేశపెట్టిన గెలాక్సీ జెడ్, ఎస్ సిరీస్ డివైజ్‌ల్లో శాంసంగ్ వాలెట్ యూజర్లకు ఇది అందుబాటులో ఉంటుంది. ఎ సిరీస్ డివైజ్‌లలో కూడా ఈ ఫీచర్‌ను ప్రవేశపెట్టే ప్రయత్నాల్లో కంపెనీ ఉంది. ప్రస్తుత కార్ ఓనర్లు.. మహీంద్రా సర్వీస్ సెంటర్లలో సాఫ్ట్‌వేర్‌ను అప్‌డేట్ చేయించుకోవాల్సి ఉంటుంది.

భారత్‌లో విక్రయించే బీఎండబ్ల్యూ, బీవైడీ, మెర్సిడెస్ బెంజ్ లాంటి విదేశీ కార్లలో ఇప్పటికే డిజిటల్ కీస్ సదుపాయం ఉండగా, ఈ ఫీచరును అందించే తొలి భారతీయ ఆటోమొబైల్ కంపెనీగా మహీంద్రా నిలుస్తుంది. డిజిటల్ కార్ కీ కోసం శాంసంగ్‌తో జట్టు కట్టడంపై మహీంద్రా అండ్ మహీంద్రా సీఈవో (ఆటోమోటివ్ డివిజన్) నళినికాంత్ గొల్లగుంట హర్షం వ్యక్తం చేశారు.

టెక్స్‌టైల్స్, రత్నాభరణాల ఎగుమతుల్లో వైవిధ్యం

- యూఎస్ కాకుండా ఇతర మార్కెట్లకు అధికం
- ఆసియా, యూరప్ దేశాల నుంచి డిమాండ్

న్యూఢిల్లీ: టెక్స్‌టైల్స్, రత్నాభరణాలు, సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు అమెరికా కాకుండా ఇతర మార్కెట్లకు మెరుగుపడినట్టు వాణిజ్య శాఖ డేటా తెలియజేస్తోంది. యూఏఈ, వియత్నాం, బెల్జియం, సౌదీ అరేబియాకు ఈ రంగాల నుంచి ఎగుమతులు పెరిగాయి. ఆసియా, యూరప్, పశ్చిమాసియా దేశాల్లో డిమాండ్ భారత ఎగుమతులకు కలిసొస్తోంది. ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ మధ్య సముద్ర ఉత్పత్తుల (రొయ్యలు, చేపలు తదితర) ఎగుమతులు 15.6 శాతం పెరిగి 4.83 బిలియన్ డాలర్లకు చేరాయి. 1.44 బిలియన్ డాలర్లతో అమెరికా భారత సముద్ర ఉత్పత్తులకు ఈ కాలంలో అతిపెద్ద కేంద్రంగా ఉంది. ఈ కాలంలో వియత్నాంకు 100 శాతం, బెల్జియంకు 73 శాతం, థాయిలాండ్‌కు 54 శాతం చొప్పున క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే ఎగుమతులు పెరిగాయి. చైనాకు 10 శాతం, మలేసియాకు 64 శాతం, జపాన్‌కు 11 శాతం వరకు ఎగుమతులు అధికంగా నమోదయ్యాయి. ఇలా ఇతర దేశాలకు ఎగుమతులు పెరగడం వల్ల అమెరికా తదిర కొన్ని దేశాలపై ఎక్కువగా ఆధారపడాల్సిన అవసరం తప్పుతుందని వాణిజ్య శాఖ సీనియర్ అధికారి ఒకరు పేర్కొన్నారు. ఆగస్ట్ నుంచి భారత ఉత్పత్తులపై అమెరికా 50 శాతం టారిఫ్‌లు అమలు చేస్తుండడం తెలిసిందే. ఈ పరిస్థితుల్లో ఇతర దేశాలకు ఎగుమతులు విస్తృతం కావడం వల్ల టారిఫ్‌ల ప్రభావాన్ని అధిగమించే వెసులుబాటు లభిస్తుంది.

టెక్స్‌టైల్స్ ఎగుమతుల్లో స్వల్ప వృద్ధి

ఈ ఏడాది జనవరి నుంచి సెప్టెంబర్ కాలంలో టెక్స్‌టైల్స్ ఎగుమతులు క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 1.23 శాతం పెరిగి 28 బిలియన్ డాలర్లకు చేరాయి. యూఏఈకి ఎగుమతులు అత్యధికంగా 8.6 శాతం పెరిగి 136.5 మిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. నెదర్లాండ్స్‌కు 12 శాతం, పోలండ్‌కు 24 శాతం, స్పెయిన్‌కు 9 శాతం, ఈజిప్ట్‌కు 25 శాతం చొప్పున టెక్స్‌టైల్స్ ఎగుమతులు అధికంగా నమోదయ్యాయి. ఇక రత్నాభరణాల ఎగుమతులు సైతం 1.24 శాతం పెరిగి 22.73 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. యూఏఈకి 38 శాతం అధికంగా 1.93 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. దక్షిణ కొరియాకు 134 శాతం, సౌదీ అరేబియాకు 68 శాతం, కెనడాకు 41 శాతం చొప్పున రత్నాభరణాల ఎగుమతులు పెరిగినట్టు వాణిజ్య శాఖ డేటా తెలియజేస్తోంది.

కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు

గెయిల్ మిశ్రమ పనితీరు

18 శాతం తగ్గిన లాభం

న్యూఢిల్లీ: ప్రభుత్వరంగ సంస్థ గెయిల్ (ఇండియా) లిమిటెడ్ సెప్టెంబర్ త్రైమాసికంలో మిశ్రమ ధోరణి నమోదు చేసింది. రూ.2,823 కోట్ల కన్సాలిడేటెడ్ లాభాన్ని ప్రకటించింది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.3,453 కోట్లతో పోల్చి చూస్తే 18 శాతం తగ్గింది. ఆదాయం మాత్రం క్రితం ఏడాది ఇదే కాలంలో ఉన్న రూ.32,930 కోట్ల నుంచి రూ.35,031 కోట్లకు వృద్ధి చెందింది. సహజ వాయివు సరఫరా, మార్కెటింగ్ వ్యాపారం ఫ్లాట్ పనితీరు చూపించగా, పెట్రో కెమికల్ వ్యాపారం రూ.300 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ఇక ఏప్రిల్–సెప్టెంబర్ వరకు ఆరు నెలల కాలంలో గెయిల్ లాభం క్రితం ఆర్థిక సంవత్సరం ఇదే కాలంతో పోల్చి చూస్తే 24 శాతం తగ్గి రూ.4,103 కోట్లకు పరిమితమైంది. ఈ కాలంలో 122 ఎంఎంఎస్‌సీఎండీ గ్యాస్‌ను తన నెట్‌వర్క్ ద్వారా సరఫరా చేసింది. పెట్రో కెమికల్స్ అమ్మకాలు 8,45,000 టన్నుల నుంచి 3,86,000 టన్నులకు తగ్గాయి.

బీఎస్ఈలో కంపెనీ షేరు శుక్రవారం ఎలాంటి మార్పు లేకుండా రూ.183 వద్ద ముగిసింది.

బీవోబీ లాభం నేలచూపు

క్యూ2లో రూ. 4,809 కోట్లు

న్యూఢిల్లీ: ప్రభుత్వ రంగ దిగ్గజం బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) రెండో త్రైమాసికంలో నిరుత్సాహకర ఫలితాలు ప్రకటించింది. జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 8 శాతం క్షీణించి రూ. 4,809 కోట్లకు పరిమితమైంది. నిర్వహణ లాభం తగ్గడం ప్రభావం చూపింది. గతేడాది(2024–25) క్యూ2లో రూ. 5,238 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 35,445 కోట్ల నుంచి రూ. 35,026 కోట్లకు నీరసించింది. వడ్డీ ఆదాయం రూ. 30,278 కోట్ల నుంచి రూ. 31,511 కోట్లకు బలపడగా.. నికర వడ్డీ ఆదాయం రూ. 11,637 కోట్ల నుంచి రూ. 11,954 కోట్లకు పుంజుకుంది. అయితే నిర్వహణ లాభం 20 శాతం క్షీణించి రూ. 7,576 కోట్లకు పరిమితమైంది. గత క్యూ2లో రూ. 9,477 కోట్లు అందుకుంది. నికర వడ్డీ మార్జిన్లు 3.11 శాతం నుంచి 2.96 శాతానికి బలహీనపడ్డాయి. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 2.5 శాతం నుంచి 2.16 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.6 శాతం నుంచి 0.57 శాతానికి తగ్గాయి. ప్రొవిజన్లు, కంటింజెన్సీలు రూ. 2,336 కోట్ల నుంచి రూ. 1,232 కోట్లకు భారీగా దిగివచ్చాయి. కనీస మూలధన నిష్పత్తి(సీఏఆర్) 16.54 శాతంగా నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో బీవోబీ షేరు బీఎస్ఈలో 2 శాతం ఎగసి రూ. 278 వద్ద ముగిసింది

బంధన్ బ్యాంక్ లాభాలకు గండి

సెప్టెంబర్ క్వార్టర్‌లో 88 శాతం డౌన్

కోల్‌కతా: బంధన బ్యాంక్ లాభం సెప్టెంబర్ క్వార్టర్‌లో 88 శాతం పడిపోయి రూ.112 కోట్లకు పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.937 కోట్లుగా ఉంది. నిర్వహణ లాభం సైతం రూ.1,855 కోట్ల నుంచి రూ.1,310 కోట్లకు తగ్గింది. వడ్డీ ఆదాయం సైతం క్రితం ఏడాది ఇదే కాలంలో ఉన్న రూ.2,934 కోట్ల నుంచి రూ.2,589 కోట్లకు పరిమితమైంది. ముఖ్యంగా ప్రొవిజన్లు, కంటింజెన్సీలకు రూ.1,153 కోట్లు కేటాయించాల్సి వచ్చింది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఇవి రూ.606 కోట్లుగానే ఉన్నాయి. ప్రొవిజన్ కవరేజీ రేషియో 73.7 శాతానికి చేరింది. రానున్న నెలల్లో బ్యాంక్ లాభదాయకత స్థిరంగా మెరుగుపడుతుందని బంధన్ బ్యాంక్ ఎండీ, సీఈవో పార్థా ప్రతిమ్‌సేన్ గుప్తా ప్రకటించారు.

ఫలితాల నేపథ్యంలో బంధన్ బ్యాంక్ షేరు బీఎస్ఈలో 8 శాతం క్షీణించి రూ. 156 వద్ద ముగిసింది

వేదాంతా లాభం క్షీణత

క్యూ2లో రూ. 3,479 కోట్లు

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ దిగ్గజం వేదాంతా లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 38 శాతం క్షీణించి రూ. 3,479 కోట్లకు పరిమితమైంది. రూ. 2,067 కోట్లమేర నమోదు చేసిన అనుకోని పద్దు లాభాలను దెబ్బతీసింది. దీనిలో టీఎస్‌పీఎల్ సంబంధిత రైటాఫ్ రూ. 1,407 కోట్లు, సెప్కోకు చెల్లించిన రూ. 660 కోట్లు కలసి ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 5,603 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 38,934 కోట్ల నుంచి రూ. 40,464 కోట్లకు బలపడింది. 2025 సెప్టెంబర్30కల్లా కంపెనీ స్థూల రుణ భారం రూ. 83,544 కోట్లకు చేరగా.. నికర రుణ భారం రూ. 62,063 కోట్లుగా నమోదైంది. బాల్కో స్మెల్టర్ నుంచి తొలి మెటల్ ఉత్పత్తి, లాంజీగఢ్ రిఫైనరీ నుంచి తొలి అల్యూమినా తయారీ, 1.3 గిగావాట్ల కొత్త ప్లాంటులో విద్యుదుత్పత్తి తదితర కొత్త ప్రాజెక్టులలో పురోభివృద్ధి సాధించినట్లు కంపెనీ వివరించింది.

ఫలితాల నేపథ్యంలో వేదాంతా షేరు బీఎస్ఈలో 2.6 శాతం క్షీణించి రూ. 494 వద్ద ముగిసింది.

ఏసీసీ లాభం హైజంప్

క్యూ2లో రూ. 1,119 కోట్లు



న్యూఢిల్లీ: సిమెంట్ రంగ దిగ్గజం ఏసీసీ లిమిటెడ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 6 శాతం ఐదు రెట్లు ఎగసి రూ. 1,119 కోట్లను దాటింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 200 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 4,542 కోట్ల నుంచి రూ. 5,896 కోట్లకు జంప్‌చేసింది. అయితే మొత్తం వ్యయాలు రూ. 4,474 కోట్ల నుంచి రూ. 5,393 కోట్లకు పెరిగాయి. సిమెంట్, అనుబంధ సర్వీసుల విభాగం ఆదాయం రూ. 4,373 కోట్ల నుంచి రూ. 5,519 కోట్లకు ఎగసింది. రెడీమిక్స్ కాంక్రీట్ బిజినెస్ రూ. 289 కోట్ల నుంచి రూ. 454 కోట్లకు బలపడింది.

ఫలితాల నేపథ్యంలో ఏసీసీ షేరు బీఎస్ఈలో 1.2 శాతం పుంజుకుని రూ. 1,881 వద్ద ముగిసింది.

రాణించిన శ్రీరామ్ ఫైనాన్స్

షేరుకు రూ.4.80 డివిడెండ్

SHRIRAM Finance

న్యూఢిల్లీ: బ్యాంకింగేతర ఆర్థిక సేవల సంస్థ (ఎన్‌బీఎఫ్‌సీ) శ్రీరామ్ ఫైనాన్స్ సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో (2025–26 క్యూ2) పనితీరు పరంగా రాణించింది. రూ.2,314 కోట్ల కన్సాలిడేటెడ్ లాభాన్ని ప్రకటించింది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.2,153 కోట్లతో పోల్చి చూస్తే 7 శాతం పుంజుకుంది. మొత్తం ఆదాయం ఇదే కాలంలో రూ.10,097 కోట్ల నుంచి రూ.11,921 కోట్లకు పెరిగింది. వడ్డీ ఆదాయం రూ.9,815 కోట్ల నుంచి రూ.11,551 కోట్లకు చేరింది. వసూలు కాని స్థూల మొండి రుణాలు (ఎన్‌పీఏలు) మొత్తం రుణాల్లో క్రితం ఏడాది ఇదే కాలానికి ఉన్న 5.32 శాతం నుంచి 4.57 శాతానికి తగ్గాయి. నికర ఎన్‌పీఏలు (కేటాయింపుల అనంతరం) 2.64 శాతం నుంచి 2.49 శాతానికి పరిమితమయ్యాయి. ప్రతి షేరుకు రూ.4.80 చొప్పున మధ్యంతర డివిడెండ్ పంపిణీకి కంపెనీ బోర్డు నిర్ణయించింది. కంపెనీ నిర్వహణలోని ఆస్తుల విలువ 15.74 శాతం పుంజుకుని రూ.2,81,309 కోట్లకు చేరింది. ప్రస్తుతం సీఎఫ్‌వోగా ఉన్న పరాగ్ శర్మను ఎండీ, సీఈవోగా డిసెంబర్ 5 నుంచి నియమించడానికి బోర్డు నిర్ణయించింది.

ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో కంపెనీ షేరు ధర ఒక శాతానికి పైగా పెరిగి రూ.749 వద్ద ముగిసింది.

నేటి నుంచి చెస్ ప్రపంచకప్

సవాళ్లకు సిద్ధమైన అర్జున్, ప్రజ్ఞానంద • బరిలో ప్రపంచ చాంపియన్ గుకేశ్

పన్‌జిమ్ (గోవా): సొంతగడ్డపై జరిగే చెస్ ప్రపంచకప్‌లో హేమాహేమీలతో పావులు కదిపేందుకు భారత గ్రాండ్‌మాస్టర్లు సిద్ధమయ్యారు. తెలంగాణ స్టార్ అర్జున్ ఇరిగేశి, తమిళనాడు మేటి ఆటగాడు ఆర్.ప్రజ్ఞానంద సహా పలువురు ఆతిథ్య ఆటగాళ్లు ప్రపంచ దిగ్గజాలను ఢీకొట్టేందుకు సై అంటున్నారు. ప్రస్తుత ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్ కూడా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగాడు. అయితే దశాబ్దంపైగా ప్రపంచ చెస్‌ను ఏలిన చదరంగ రారాజు మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే), అమెరికన్ స్టార్లు హికరు నకమురు, ఫాబియానో కరువానా ఈ టోర్నీకి గైర్హాజరు అవుతున్నారు. ఇక టోర్నీ విషయానికొస్తే ఇది ఆషామాషీ ప్రపంచకప్ కాదు. తదుపరి ప్రపంచ చాంపియన్‌కు క్వాలిఫయింగ్ టోర్నీగా పేర్కొనవచ్చు. వచ్చే ఏడాది జరగబోయే ఫిడే క్యాండిడేట్స్ టోర్నమెంట్‌కు ఈ టోర్నీ ద్వారా ముగ్గురు అర్హత సాధిస్తారు. ఈ ముగ్గురిలో ఒకరు ప్రస్తుత చాంపియన్ గుకేశ్‌తో టైటిల్ కోసం ఢీ కొంటాడు. సుమారు 80 దేశాలకు చెందిన 206 మంది టాప్ చెస్ ప్లేయర్లు పోటీపడేందుకు గోవా చేరుకున్నారు. నాలుగు వారాల పాటు జరిగే ఈ టోర్నీలో భారత ఆటగాళ్లంతా ప్రపంచ చాంపియన్లు గుకేశ్ (పురుషులు), దివ్య దేశ్‌ముఖ్ (మహిళలు)లే స్ఫూర్తిగా బరిలోకి దిగుతున్నారు. వెటరన్ స్టార్ పెంటేల హరికృష్ణ, అనుభవజ్ఞుడైన విదిత్ గుజరాతీలతో పాటు యువ సంచలనాలు నిహాల్ సరీన్, అరవింద్ చిదంబరంలు సైతం ప్రపంచ దిగ్గజాలకు సవాళ్లు విసరనున్నారు. సొంతగడ్డపై జరుగుతున్న ఈ టోర్నీలో కొత్తగా 24 మంది భారత ఆటగాళ్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు, సంచలన ఫలితాలు సాధించేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. గుకేశ్ ప్రపంచ చాంపియన్ కావడంతో గెలిచినా పెద్దగా ఒరిగేదేమీ లేదు. అతను ఎలో రేటింగ్‌ను మెరుగు పర్చుకునేందుకే బరిలోకి దిగుతున్నాడు. అర్జున్, ప్రజ్ఞానందలు మాత్రం క్యాండిడేట్స్ టోర్నీపై గంపెడాశలతో ఉన్నారు. ఇంకా ఈ టోర్నీలో డచ్ సూపర్‌స్టార్ అనిశ్ గిరి, జర్మనీ టాప్ ప్లేయర్ విన్సెంట్ కీమర్, ఉజ్బెకిస్తాన్ గ్రాండ్‌మాస్టర్ నొదిర్బెక్ అబ్దుసతొరొవ్‌లు సైతం క్యాండిడేట్స్ టోర్నీ లక్ష్యంగా పైఎత్తులు వేసేందుకు సిద్ధమయ్యారు.

టోర్నీ కథా కమామీషు...

టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ రూ. 17.75 కోట్లు (2 మిలియన్ డాలర్లు). ఇందులో విజేతగా నిలిచిన చాంపియన్‌కు భారత దిగ్గజం, ప్రపంచ మాజీ చాంపియన్ ఆనంద్ పేరిట 'విశ్వనాథన్ ఆనంద్ కప్' అందజేస్తారు. ఎనిమిది రౌండ్ల పాటు మ్యాచ్‌లు జరుగుతాయి. ఒక్కో మ్యాచ్‌లో రెండు క్లాసికల్ గేమ్‌లు నిర్వహిస్తారు. ఇందులో స్కోరు సమమైతే మూడో రోజు ర్యాపిడ్, బ్లిట్జ్‌లలో జరిగే టైబ్రేకర్‌లతో విజేతను ఖరారు చేస్తారు. మొత్తం 206 మంది ప్లేయర్లలో ప్రపంచ ర్యాంకింగ్స్ ఆధారంగా టాప్–50లో ఉన్న గ్రాండ్‌మాస్టర్లంతా నేరుగా రెండో రౌండ్‌లోకి ప్రవేశిస్తారు. మిగిలిన 156 మంది తొలిరౌండ్ నుంచి ఆడాల్సివుంటుంది. వీరి నుంచి 78 మంది రెండో రౌండ్‌కు అర్హత సాధించడం ద్వారా మొత్తం 128 మంది ఆటగాళ్లతో రెండో రౌండ్ నుంచి రసవత్తర సమరం జరుగుతుంది.

విజేతకు అందించే విశ్వనాథన్ ఆనంద్ కప్

సెమీస్‌లో ఉన్నతీ హూడా

ముగిసిన లక్ష్యసేన్, ఆయుశ్ శెట్టి పోరాటం

హైలో ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్

సార్‌బ్రుకెన్ (జర్మనీ): హైలో ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్–500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత యువ షట్లర్ ఉన్నతీ హూడా అదరగొట్టింది. మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో శుక్రవారం ఉన్నతి 22–20, 21–13తో నాలుగో సీడ్ సియాంగ్ టి లిన్ (చైనీస్ తైపీ)పై విజయం సాధించి సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది. 47 నిమిషాల్లో ముగిసిన పోరులో ప్రపంచ 34వ ర్యాంకర్ ఉన్నతి తనకంటే ఎంతో మెరుగైన ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. తొలి గేమ్‌లో ప్రతిఘటించిన తైపీ షట్లర్... రెండో గేమ్‌లో ఉన్నతి దూకుడు ముందు నిలవలేకపోయింది. పురుషుల సింగిల్స్‌లో భారత షట్లర్లకు నిరాశ ఎదురైంది. క్వార్టర్ ఫైనల్లో భారత నంబర్‌వన్ లక్ష్యసేన్ 17–21, 21–14, 15–21తో నాలుగో సీడ్ అలెక్స్ లానియర్ (ఫ్రాన్స్) చేతిలో ఓడాడు. ఈ ఏడాది లానియర్ చేతిలో లక్ష్యసేన్‌కు ఇది రెండో పరాజయం. డెన్మార్క్ ఓపెన్ క్వార్టర్ ఫైనల్లోనూ లానియర్ చేతిలో సేన్ ఓటమి పాలయ్యాడు. మరో క్వార్టర్ ఫైనల్లో ఆయుశ్ శెట్టి 21–19, 12–21, 20–22తో కల్లె కొల్జోనెన్ (ఫిన్లాండ్) చేతిలో ఓడాడు. గంటకు పైగా సాగిన పోరులో తొలి గేమ్ గెలిచిన భారత షట్లర్ ఆ తర్వాత మిగిలిన రెండు గేమ్‌ల్లో రాణించలేకపోయాడు.

తిప్పేసిన రషీద్ ఖాన్

- సిరీస్ కైవసం చేసుకున్న అఫ్గానిస్తాన్
- రెండో టి20లోనూ జింబాబ్వే ఓటమి

హరారే: స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ బంతితో విజృంభించడంతో జింబాబ్వేతో జరిగిన రెండో టి20లో అఫ్గానిస్తాన్ ఘనవిజయం సాధించింది. శుక్రవారం జరిగిన పోరులో అఫ్గానిస్తాన్ 7 వికెట్ల తేడాతో ఆతిథ్య జింబాబ్వేను మట్టికరిపించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2–0తో చేజిక్కించుకుంది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే జట్టు 19.3 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ సికందర్ రజా (32 బంతుల్లో 37; 4 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా... మిగిలినవాళ్లంతా విఫలమయ్యారు. బ్రెండన్ టేలర్ (3), మయెర్స్ (6), బెనెట్ (16), ర్యాన్ బర్ల్ (10), మున్‌యోంగా (19), ముసెకివా (13), ఇవాన్స్ (12) విఫలమయ్యారు. అఫ్గానిస్తాన్ బౌలర్లలో రషీద్ ఖాన్ 9 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టగా... ముజీబ్, అబ్దుల్లా అహ్మద్‌జాయ్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం స్వల్ప లక్ష్యఛేదనలో అఫ్గానిస్తాన్ 18 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 129 పరుగులు చేసింది. ఇబ్రహీం జద్రాన్ (51 బంతుల్లో 57 నాటౌట్; 7 ఫోర్లు) అజేయ అర్ధ శతకంతో రాణించగా... అజ్మతుల్లా ఓమర్‌జాయ్ (13 బంతుల్లో 25 నాటౌట్; 5 ఫోర్లు) ధాటిగా ఆడాడు. వికెట్ కీపర్ రహ్మానుల్లా గుర్బాజ్ (16; 2 ఫోర్లు, 1 సిక్స్), దార్విస్ రసూలి (17) తలా కొన్ని పరుగులు చేశారు. జింబాబ్వే బౌలర్లలో బ్రాడ్ ఇవాన్స్ 2 వికెట్లు పడగొట్టాడు. రషీద్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ఇరు జట్ల మధ్య ఆదివారం నామమాత్రమైన చివరి టి20 జరగనుంది.

భారత్ 'ఎ' 234 ఆలౌట్

- ఆయుశ్ మాత్రే అర్ధశతకం
- రిషభ్ పంత్ విఫలం
- దక్షిణాఫ్రికా 'ఎ'రెండో ఇన్నింగ్స్ 30/0
- ఓవరాల్‌గా 105 పరుగుల ముందంజ
- తొలి అనధికారిక టెస్టు మ్యాచ్

బెంగళూరు: సొంతగడ్డపై దక్షిణాఫ్రికా 'ఎ' జట్టుతో జరుగుతున్న తొలి అనధికారిక టెస్టులో భారత 'ఎ' జట్టు స్వల్ప స్కోరుకే పరిమితమైంది. టీమిండియా ఆటగాళ్లతో నిండిన భారత 'ఎ'జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 58 ఓవర్లలో 234 పరుగులకు ఆలౌటైంది. ఆయుశ్ మాత్రే (76 బంతుల్లో 65; 10 ఫోర్లు) అర్ధ శతకంతో టాప్ స్కోరర్‌గా నిలవగా... ఆయుశ్ బదోనీ (47 బంతుల్లో 38; 5 ఫోర్లు), సాయి సుదర్శన్ (94 బంతుల్లో 32; 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించారు. ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా నాలుగో టెస్టులో గాయపడి ఆటకు దూరమైన వికెట్ కీపర్ రిషబ్ పంత్ చాన్నాళ్ల తర్వాత మైదానంలో అడుగు పెట్టగా... 17 పరుగులు మాత్రమే చేయగలిగాడు. రజత్ పాటీదార్ (19), దేవదత్ పడిక్కల్ (6), తనుశ్ కొటియాన్ (13), మానవ్ సుతార్ (4) విఫలమయ్యారు. దక్షిణాఫ్రికా 'ఎ'బౌలర్లలో ప్రేనెలన్ సుబ్రాయన్ 61 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టాడు. సిపామ్లా రెండు వికెట్లు దక్కించుకున్నాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన దక్షిణాఫ్రికా రెండో రోజు శుక్రవారం ఆట ముగిసే సమయానికి 12 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 30 పరుగులు చేసింది. జోర్డాన్ హెర్మాన్ (12 బ్యాటింగ్), సెనోక్‌వానె (9 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 75 పరుగులతో కలుపుకొని ఓవరాల్‌గా దక్షిణాఫ్రికా 'ఎ'జట్టు 105 పరుగులు ముందంజలో ఉంది.

ఓపెనర్లు రాణించినా...

సాయి సుదర్శన్, ఆయుశ్ మాత్రే సాధికారికంగా ఇన్నింగ్స్‌ను ఆరంభించారు. తొలి వికెట్‌కు ఈ జంట 90 పరుగులు జోడించడంతో భారత జట్టుకు మెరుగైన ఆరంభం లభించినట్లయింది. అయితే ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు దాన్ని కొనసాగించడంలో విఫలమయ్యారు. ఆయుశ్ మాత్రే తొలి వికెట్ రూపంలో వెనుదిరగగా... దేవదత్ పడిక్కల్ ఇలా వచ్చి అలా వెళ్లాడు. క్రీజులో పాతుకు పోయేందుకు ప్రయత్నించిన సాయి సుదర్శన్‌ను కూడా అవుట్ కాగా... ఈ మ్యాచ్‌తోనే పునరాగమనం చేసిన పంత్ వికెట్ కీపింగ్‌లో ఆకట్టుకున్నా... బ్యాటింగ్‌లో మాత్రం రాణించలేకపోయాడు. అరగంట పాటు క్రీజులో గడిపిన అతడు అన్యమనస్కమైన షాట్ ఆడి గల్లీలో ఫీల్డర్ చేతికి చిక్కాడు. రజత్ పాటీదార్, తనుశ్ కొటియాన్, మానవ్ సుతార్ పెవిలియన్‌కు వరుస కట్టగా... ఆయుశ్ బదోనీ కాస్త పోరాడటంతో భారత 'ఎ'జట్టు రెండొందల మార్క్ దాటగలిగింది. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 299/9తో రెండో రోజు తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన దక్షిణాఫ్రికా 'ఎ'జట్టు చివరకు 91.2 ఓవర్లలో 309 పరుగులకు ఆలౌటైంది. భారత 'ఎ'జట్టు బౌలర్లలో తనుశ్ కొటియాన్ 4 వికెట్లు పడగొట్టగా... గుర్‌నూర్ బ్రార్, మానవ్ సుతార్ చెరో రెండు వికెట్లు ఖాతాలో వేసుకున్నారు.

ఆయుశ్ మాత్రే

రిషభ్ పంత్

సుబ్రాయన్

స్కోరు వివరాలు

దక్షిణాఫ్రికా 'ఎ'ఇన్నింగ్స్: 309; **భారత్ తొలి ఇన్నింగ్స్:** సాయి సుదర్శన్ (సి) మూన్‌సామీ (మొరెకీ) 32; ఆయుశ్ మాత్రే (సి) హెర్మాన్ (బి) సుబ్రాయన్ 65; దేవదత్ పడిక్కల్ (సి) సెలె (బి) సుబ్రాయన్ 6; రజత్ పాటీదార్ (బి) సుబ్రాయన్ 19; రిషబ్ పంత్ (సి) జుబేర్ హమ్జ (బి) సెలె 17; ఆయుశ్ బదోనీ (సి) హెర్మాన్ (బి) సిపామ్లా 38; తనుశ్ కొటియాన్ (సి) సెనోక్‌వాన్ (బి) సుబ్రాయన్ 13; మానవ్ సుతార్ (సి) మూన్‌స్వామి (బి) వన్ వురెన్ 4; అన్షుల్ కంబోజ్ (సి) సెలె (బి) సిపామ్లా 5; గుర్‌నూర్ బ్రార్ (నాటౌట్) 1; ఖలీల్ అహ్మద్ (సి) సిపామ్లా (బి) సుబ్రాయన్ 4; ఎక్స్‌ట్రాలు 30; **మొత్తం (58 ఓవర్లలో ఆలౌట్) 234. వికెట్ల పతనం** : 1–90, 2–104, 3–124, 4–157, 5–159, 6–183, 7–188, 8–224, 9–229, 10–234. **బౌలింగ్:** మొరెకీ 10–0–42–1; ఒకులె సెలె 9–1–42–1; టియాన్ వాన్ వురెన్ 7–0–35–1; లుథో సిపామ్లా 10–2–35–2; ప్రెనెలన్ సుబ్రాయన్ 22–2–61–5.

దక్షిణాఫ్రికా 'ఎ'రెండో ఇన్నింగ్స్: జోర్డాన్ హర్మెన్ (బ్యాటింగ్) 12; సెనోక్‌వవానె (బ్యాటింగ్) 9; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (12 ఓవర్లలో వికెట్ నష్టో పోకుండా) 30/0. బౌలింగ్:** ఖలీల్ అహ్మద్ 4–0–11–0; అన్షుల్ కంబోజ్ 3–0–5–0; మానవ్ సుతార్ 1–0–4–0; గుర్‌నూర్ బ్రార్ 2–2–0–0; తనుశ్ కొటియాన్ 2–1–2–0.

వెస్టిండీస్ క్లీన్‌స్వీప్

- 3-0తో సిరీస్ కైవసం
- మూడో టి20లోనూ బంగ్లాదేశ్ ఓటమి

చట్టోగ్రామ్: బంగ్లాదేశ్ పర్యటనలో భాగంగా వన్డే సిరీస్ కోల్పోయిన వెస్టిండీస్ జట్టు... టి20 సిరీస్‌లో అదరగొట్టింది. ఇప్పటికే సిరీస్ గెలిచిన వెస్టిండీస్ జట్టు చివరి మ్యాచ్‌లోనూ ఆతిథ్య బంగ్లాదేశ్‌ను చిత్తు చేసింది. ఫలితంగా మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 3–0తో 'క్లీన్ స్వీప్' చేసింది. శుక్రవారం జరిగిన నామమాత్రమైన పోరులో విండీస్ 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 151 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ తన్జీద్ హసన్ (62 బంతుల్లో 89; 9 ఫోర్లు, 4 సిక్స్‌లు) ఒంటరి పోరాటం చేశాడు. జట్టు మొత్తంలో తన్జీద్‌తో పాటు సైఫ్ హసన్ (22 బంతుల్లో 23; 2 సిక్స్‌లు) మాత్రమే రెండంకెల స్కోరు చేశాడు. తక్కినవాళ్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. కెప్టెన్ లిటన్ దాస్ (6), పర్వేజ్ హుసేన్ (9), రిషాద్ హుసేన్ (3), నూరుల్ హసన్ (1), నసుమ్ అహ్మద్ (1), జాకీర్ అలీ (5) ఒకరి వెంట ఒకరు పెవిలియన్‌కు చేరుకున్నారు. ఒక ఎండ్‌లో తన్జీద్ పాతుకుపోయినా... మరో ఎండ్‌లో వికెట్ల పతనం ఆగలేదు. ఒక్క బ్యాటర్ కూడా ప్రతిఘటించే ప్రయత్నం చేయకుడానే పెవిలియన్ బాట పట్టారు. అయినా పట్టుదలతో ఆడిన తన్జీద్ జట్టుకు పోరాడే స్కోరు సాధించి పెట్టాడు. వెస్టిండీస్ బౌలర్లలో రొమారియో షెఫర్డ్ హ్యాట్రిక్ పడగొట్టగా... జాసెన్ హోల్డర్, ఖారీ పియర్ చెరో 2 వికెట్లు తీశారు. అనంతరం లక్ష్యఛేదనలో వెస్టిండీస్ జట్టు 16.5 ఓవర్లలో 5 వికెట్లు మాత్రమే కోల్పోయి 152 పరుగులు చేసింది. కెప్టెన్ రోస్టన్ చేజ్ (29 బంతుల్లో 50; 5 ఫోర్లు, 1 సిక్స్), అకీమ్ అగస్టె (25 బంతుల్లో 50; ఒక ఫోర్, 5 సిక్స్‌లు) అర్ధశతకాలతో అలరించారు. వికెట్ కీపర్ అమీర్ జాంగో (34; 5 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. బ్రాండన్ కింగ్ (8), అలిక్ అథనాజె (1) విఫలమయ్యారు. బంగ్లాదేశ్ బౌలర్లలో రిషాద్‌హుసేన్ 3 వికెట్లు పడగొట్టాడు. రోస్టన్ చేజ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్', రొమారియో షెఫర్డ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డులు దక్కాయి.

ఆంధ్ర X ఒడిశా

- హిమాచల్ ప్రదేశ్‌తో హైదరాబాద్ ఢీ
- నేటి నుంచి రంజీ ట్రోఫీ మూడో దశ మ్యాచ్‌లు

న్యూఢిల్లీ: దేశవాళీ ప్రతిష్టాత్మక టోర్నీ రంజీ ట్రోఫీ క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా నేటి నుంచి మూడో దశ మ్యాచ్‌లు ప్రారంభం కానున్నాయి. ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా జరగనున్న మ్యాచ్‌లో హైదరాబాద్‌తో హిమాచల్ ప్రదేశ్ తలపడనుంది. గ్రూప్ దశలో ఆడిన రెండు మ్యాచ్‌లను 'డ్రా' చేసుకున్న హైదరాబాద్ 4 పాయింట్లు ఖాతాలో వేసుకొని పట్టికలో ఐదో స్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచ్‌లో హిమాచల్ ప్రదేశ్‌పై విజయంతో పాయింట్లు పెంచుకోవాలని హైదరాబాద్ భావిస్తోంది. హైదరాబాద్ రెగ్యులర్ కెప్టెన్ తిలక్ వర్మ ఆస్ట్రేలియా పర్యటనలో ఉండటంతో... రాహుల్ సింగ్ జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. మరోవైపు ఎలైట్ గ్రూప్ 'ఎ'లో భాగంగా కటక్ వేదికగా జరగనున్న మ్యాచ్‌లో ఒడిశాతో ఆంధ్ర జట్టు తలపడుతోంది. ఆడిన రెండు మ్యాచ్‌లనూ 'డ్రా' చేసుకున్న ఆంధ్ర జట్టు 2 పాయింట్లతో గ్రూప్‌లో ఆరో స్థానంలో ఉంది.

14 నుంచి రైజింగ్ స్టార్స్ టోర్నీ

నవంబర్ 16న పాకిస్తాన్‌తో భారత్ ఢీ

దుబాయ్: ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) రైజింగ్ స్టార్స్ టి20 టోర్నమెంట్ ఈ నెల 14 నుంచి ప్రారంభం కానుంది. దోహా, ఖతర్ వేదికగా జరగనున్న ఈ టోర్నీలో మొత్తం 8 జట్లు రెండు గ్రూప్‌లుగా పాల్గొననున్నాయి. ఒమన్, పాకిస్తాన్, యూఏఈతో కలిసి భారత్ గ్రూప్ 'బి'లో పోటీ పడుతుండగా... అఫ్గానిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్, శ్రీలంక గ్రూప్ 'ఎ' నుంచి బరిలోకి దిగనున్నాయి. గతంలో ఏసీసీ 'ఎమర్జింగ్ టీమ్స్ ఆసియా కప్' పేరుతో నిర్వహించిన ఈ టోర్నీని ఈ సారి 'రైజింగ్ స్టార్స్ టి20 టోర్నమెంట్' పేరుతో నిర్వహించనున్నారు. ఇందులో భారత్, పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గానిస్తాన్ దేశాలకు చెందిన 'ఎ' జట్లు పాల్గొననుండగా... మిగిలిన మూడు అసోసియేట్ దేశాలైన హాంకాంగ్, ఒమాన్, యూఏఈ ప్రధాన జట్లు బరిలోకి దిగనున్నాయి. ఈ నెల 14 నుంచి 19 వరకు రోజుకు రెండు మ్యాచ్‌ల చొప్పున నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా నవంబర్ 16న దాయాది పాకిస్తాన్‌తో భారత్ మ్యాచ్ ఆడనుంది. నవంబర్ 21న సెమీఫైనల్స్ నిర్వహించనుండగా... నవంబర్ 23న ఫైనల్ జరగనుంది. 2013 నుంచి ఎమర్జింగ్ టీమ్స్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఈ టోర్నీ ఆరంభంలో అండర్–23 జట్లు పోటీపడగా... ఆ తర్వాత 'ఎ' జట్లకు మార్చారు. ఇప్పటి వరకు పాకిస్తాన్, శ్రీలంక జట్లు రెండేసి సార్లు విజేతగా నిలవగా... భారత్, అఫ్గానిస్తాన్ ఒక్కోసారి ట్రోఫీ చేజిక్కించుకున్నాయి. చివరి సారిగా 2024లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో అఫ్గానిస్తాన్ విజేతగా నిలిచింది. ఒమన్‌లో జరిగిన టోర్నీ ఫైనల్లో శ్రీలంకపై అఫ్గాన్ విజయం సాధించింది.

మ్యూజియంలో దొంగలు పడ్డారు

ఈసారి అమెరికాలో
- కాలిఫోర్నియా చరిత్రను చెప్పే వెయ్యి వస్తువులు అపహరణ

కాలిఫోర్నియాలోని ఓక్లాండ్ మ్యూజియమ్

ఓక్లాండ్ (కాలిఫోర్నియా): అమెరికాలో చారిత్రక ప్రాధాన్యమున్న దాదాపు 1000 వస్తువులను దుండగులు అపహరించారు. కాలిఫోర్నియాలోని ఓక్లాండ్ మ్యూజియం నుంచి ఈ నెల 15న ఈ వస్తువులను అపహరణకు గురైనట్లు పోలీసులు తెలిపారు. చోరీకి గురైన వస్తువులు కాలిఫోర్నియా చరిత్రకు సాక్ష్యాలుగా భద్రపరుబడ్డవి అని పేర్కొన్నారు. ఈ చోరీపై దర్యాప్తు జరుగుతోందని మ్యూజియం డైరెక్టర్ లోరీ ఫోగర్టీ తెలిపారు. దొంగలు ఆ వస్తువులను ఎక్కడైనా విక్రయించటానికి ప్రయత్నిస్తే తమకు సమాచారం అందించాలని పురాతన వస్తువులను విక్రయించే మార్కెట్లు, దుకాణాదారులకు విజ్ఞప్తి చేశారు. 'వారు కొల్లగొట్టింది మ్యూజియాన్ని మాత్రమే కాదు. ప్రజల సంపదను కొల్లగొట్టారు. మన సమాజాన్ని కొల్లగొట్టారు. వాటిని తిరిగి తెచ్చేందుకు ప్రజలు సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని లోరీ గురువారం ఆశాభావం వ్యక్తంచేశారు. చోరీకి గురైన వస్తువుల్లో మెటల్ వర్క్ ఆభరణాలు, అమెరికా మూలవాసులు ఉపయోగించిన బుట్టలు, గతంలో కాలిఫోర్నియా వాసులు నిత్యజీవితంలో వినియోగించిన వస్తువులు, అథ్లెటిక్స్ ట్రోఫీలు తదితర విలువైన వస్తువులు ఉన్నాయి. 'దుండగులు భవనంలోకి ప్రవేశించి కనిపించిన వస్తువునల్లా తీసుకొని వచ్చిన దారినే వెళ్లినట్లు కనిపిస్తోంది'అని లోరీ తెలిపారు. చోరీకి గురైనవాటిలో ప్రముఖ లోహవస్తువుల కళాకారుడు ఫ్లోరెన్స్ రెస్నికోఫ్ రూపొందించిన అందమైన ఆభరణాలతోపాటు నగిషీలు చెక్కిన వాలరస్ (సముద్ర జంతువు) దంతాలు ఉన్నాయి. చాలా వస్తువులు కాలిఫోర్నియా 20వ శతాబ్దపు చరిత్రను తెలియజేసేవని లోరీ తెలిపారు.

వాటిని ఇప్పటికే అమ్మేసి ఉంటారు

చోరీ జరిగి ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయినందున దొంగలు వాటిని ఎక్కడో ఓ చోట అమ్మేసి ఉంటారని లాస్ఏంజెల్స్ పోలీస్ విభాగంలో కెప్టెన్‌గా పనిచేసి రిటైరైన జాన్ రోమెరో అభిప్రాయపడ్డారు. దర్యాప్తు అధికారులు వాటికోసం వస్తువుల రీసేల్ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లైన ఈబే, క్రెయిగ్స్‌లిస్ట్‌తోపాటు చారిత్రక ప్రాధాన్యమున్న వస్తువులను సేకరించే దుకాణాల్లో వెదకాలని సూచించారు. 'దోపిడీ చేసినవారు వాటిని అమ్మేసి వెంటనే డబ్బు సంపాదించాలనే ఆలోచనలో ఉన్నారు. వాటి విలువ తెలిసినవారు కాదు'అని పేర్కొన్నారు.

చోరీకి గురైన స్క్రిమ్‌షా దంతాలు

టిటానియమ్ నెక్‌పీస్

క్వార్ట్జ్ డోమ్ నెక్‌పీస్

మెరైన్ నెక్లెస్

తిమింగలం దంతం

బిహార్ బాతాఖాని

26 సెకన్ల ప్రెస్ మీట్..
పెదవి విప్పని సీఎం నితీశ్
ఎన్డీయే మేనిఫెస్టో విడుదల కార్యక్రమంపై కాంగ్రెస్ ఎద్దేవా

పట్నా/న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీయే చేపట్టిన మేనిఫెస్టో విడుదల కార్యక్రమంపై కాంగ్రెస్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేవలం 26 సెకన్లపాటే జరిగిన ఈ కార్యక్రమం సీఎం నితీశ్ ఒక్క మాట కూడా మాట్లాడకుండానే ముగించారంటూ ఎద్దేవా చేసింది. అధికారంలోకి మళ్లీ వచ్చే ఆశలు లేవని వారికి తెలిసిపోయిందని పేర్కొంది. అందుకే మేనిఫెస్టోపై చర్చ, ప్రజల ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం సమయం వృథా అనుకుని ఇలా ఎన్డీయే నేతలు చాపచుట్టేశారని వ్యాఖ్యానించింది. అదేవిధంగా, సీఎం నితీశ్ కుమార్ మేనిఫెస్టోను చదవడం కూడా అనుమానమేనని పేర్కొంది. ఆయన కేవలం నామమాత్రంగానే కనిపించి, వెళ్లిపోయారు. వాస్తవానికి గత 20 ఏళ్లలో ఎన్డీయే నేతలు చేసింది కూడా ఏమీ లేదని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ ఎక్స్‌లో విమర్శించారు. ఎన్డీయే మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో నితీశ్‌కు కనీసం మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం బిహార్‌ను అవమానించడమేనని కాంగ్రెస్ సీనియర్ నేత అశోక్ గహ్లోత్ ఆరోపించారు. ఎన్డీయే మేనిఫెస్టో ఒక అబద్ధాల పుట్టగా అభివర్ణించారు.

రాజేంద్ర ప్రసాద్‌ను
నెహ్రూ అవమానించారు: సీఎం యోగి

సివాన్: మన దేశ మొట్టమొదటి రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌ను, కాంగ్రెస్‌కు చెందిన మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అవమానించారని యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆరోపించారు. పునరుద్ధరించిన ప్రఖ్యాత సోమనాథ్ ఆలయం ప్రారంభోత్సవానికి ఆయన్ను రావద్దని కోరారని చెప్పారు. వాస్తవానికి ఆ కార్యక్రమానికి రాజేంద్ర ప్రసాద్ వెళ్లాలనుకున్నారని తెలిపారు. అయితే, పదవిని సైతం వదులుకునేందుకు సిద్ధపడ్డ ఆయన ఆ కార్యక్రమానికి హాజరయ్యారని పేర్కొన్నారు. బిహార్‌లో శుక్రవారం జరిగిన ఎన్నికల ర్యాలీల్లో యోగి మాట్లాడారు. రాజేంద్ర ప్రసాద్ సొంతూరైన సివాన్‌లో ఆయన ప్రసంగిస్తూ.. సర్దార్ పటేల్, అంబేడ్కర్, రాజేంద్ర ప్రసాద్, కర్పూరీ ఠాకూర్ వంటి అతిరథులైన నేతలను కాంగ్రెస్ అవమానించింది కాబట్టే...ఆ పార్టీని బిహారీలు తిరస్కరిస్తున్నారని యోగి విమర్శించారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు సీతారాం కేసరిని కూడా కాంగ్రెస్ అగౌరవపర్చిందన్నారు. బ్రిటిష్ వలస పాలకుల వారసత్వాన్ని కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీ భారతీయ పరిశ్రమలను, చేతి వృత్తులను నాశనం చేసిందన్నారు.

ఆర్జేడీ చీకటి పాలన..
ఎన్డీయే కాంతి రేఖ మధ్య పోరు: నడ్డా

పట్నా: ఆర్జేడీ హయాంలోని జంగిల్ రాజ్ చీకటి పాలన, ఎన్డీయే పాలనలోని అభివృద్ధి కాంతి రేఖ మధ్య పోరే బిహార్ అసెంబ్లీ ఎన్నికలని బీజేపీ చీఫ్ జేపీ నడ్డా అభివర్ణించారు. పూర్ణియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోదీ, సీఎం నితీశ్ కుమార్ నాయకత్వంలో బిహార్ ఇప్పుడు అభివృద్ధి బాటన పయనిస్తోందని ఆయన తెలిపారు. ఈ పయనాన్ని సుస్థిరంగానూ మరింత వేగవంతంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. శుక్రవారం విడుదల చేసిన ఎన్డీయే మేనిఫెస్టోలోని కోటి మందికి ప్రభుత్వ ఉద్యోగాలు తదితర అంశాలపై ఆయన ప్రశంసలు కురిపించారు. గతంలో గ్రామాలు, పట్టణాల్లో కరెంటు సౌకర్యం లేక జనరేటర్లపైనే ఆధారపడే వారన్నారు. నేడు రాష్ట్రంలోని ప్రతి గ్రామానికీ విద్యుత్, ఇంటర్నెట్ అందుబాటులోకి వచ్చాయన్నారు. ఆర్జేడీ అంటే వసూళ్లు, ఆటవిక రాజ్యానికి పర్యాయపదాలన్నారు.

విమానంలో ప్రయాణికుడి ప్రాణాలు కాపాడిన కేరళ నర్సులు

దుబాయ్: కేరళలోని కొచ్చి నుంచి అబుదాబీ వెళ్తున్న ఇద్దరు పురుష నర్సులు తమతోపాటు విమానంలో ప్రయాణించే ఓ వ్యక్తి ప్రాణాలను సకాలంలో స్పందించి కాపాడారు. వయనాడ్ వాసి అభిజిత్ జీస్(26), చెంగన్నూర్‌కు చెందిన అజీశ్ నెల్సన్(29)లు ఎయిర్ అరేబియా విమానంలో దుబాయ్‌కి వెళ్తున్నారు. విమానం టేకాఫ్ తీసుకున్న 20 నిమిషాలకే ఓ ప్రయాణికుడు శ్వాసపీల్చుకునేందుకు తీవ్ర ఇబ్బంది పడుతున్నట్లు గుర్తించారు. వారిద్దరూ ఆయనకు సాయం చేసేందుకు ముందుకువచ్చారు. రెండు రౌండ్ల సీపీఆర్ చేపట్టారు. దీంతో, ఆయన శ్వాస కుదుటపడింది. విమానంలోనే ఉన్న ఆరిఫ్ అబ్దుల్ ఖాదిర్ అనే వైద్యుడు వారికి సాయంగా వచ్చారు. బాధిత ప్రయాణికుడికి ఐవీ ఫ్లూయిడ్స్ అందించారు. దీంతో, ఆయన నాడి తిరిగి సవ్యంగా కొట్టుకోవడంతోపాటు పరిస్థితి మెరుగైంది. ఈ విషయాలను ఓ ప్రయాణికుడి ద్వారా తెల్సుకున్నట్లు ఖలీజ్ టైమ్స్ పేర్కొంది. విమానం దిగిన అభిజిత్, అజీశ్ మామూలుగానే తమ విధుల్లో చేరిపోగా, మీడియా ద్వారా విషయం తెలిసిన బాధిత ప్రయాణికుడి కుటుంబీకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. దీనిపై అభిజిత్, అజీశ్ స్పందించి, ఆరోజు జరిగిన ఘటనను వివరించారు. ఆ ప్రయాణికుడు శ్వాస పీల్చుకునేందుకు ఇబ్బంది పడుతుండటం గమనించాం. దగ్గరికెళ్లి పరీక్షించగా, నాడి కొట్టుకుంటున్న జాడలే లేవు. గుండెపోటుకు గురయ్యారనే విషయం అర్థమయింది. అటువంటి సమయాల్లో చేపట్టాల్సిన సీపీఆర్‌కు వెంటనే ఉపక్రమించాం. దీంతో, పరిస్థితి మెరుగైంది. దీంతో ఊపిరి పీల్చుకున్నాం'అంటూ వివరించారు. ఇదంతా తమ వృత్తి ధర్మమని చెప్పారు. కాగా, బాధిత ప్రయాణికుడిని ఎయిర్‌పోర్టులో దిగిన వెంటనే సిబ్బంది వైద్య సాయం అందించారు. ప్రస్తుతం కోలుకుంటున్నట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు.

యుద్ధ రీతుల్లో పెనుమార్పులు

సవాళ్లకు తగ్గట్టుగా సంసిద్ధం కావాలి • ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది వెల్లడి

న్యూఢిల్లీ: ఆధునిక యుగంలో యుద్ధరీతుల్లో పెనుమార్పులు వస్తున్నాయని భారత సైన్యాధిపతి జనరల్ ఉపేంద్ర ద్వివేది చెప్పారు. బాంబులు, తూటాలు లాంటి భౌతికమైన బలంతో సంబంధం లేని యుద్ధాలు మొదలయ్యాయని అన్నారు. శత్రువును కంటితో చూడకుండానే అంతం చేసే సాంకేతికత వచ్చిందని తెలిపారు. ఇప్పటియుద్ధాలకు సైనిక బలంతోపాటు మేధస్సు, టెక్నాలజీ, నైతిక సంసిద్ధత అవసరమవుతున్నాయని వివరించారు. సర్దార్ వల్లభ్‌భాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా శుక్రవారం ఢిల్లీలోని మానెక్‌షా సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఉపేంద్ర ద్వివేది ప్రసంగించారు. ఇతర దేశాలకు లేని సానుకూలతలు మనకు ఉన్నాయని తెలిపారు. యువ జనాభా అధికంగా ఉండడం మన బలమని పేర్కొన్నారు. మారుతున్న యుద్ధ రీతులకు అనుగుణంగా మన సంసిద్ధం కావాలని స్పష్టంచేశారు. నూతన టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, యుద్ధ వ్యూహాలు మార్చుకోవాలని వెల్లడించారు. సంప్రదాయ శత్రువులు మనకు ఉన్నారని గుర్తుచేశారు. ఉగ్రవాదం, అంతర్గత సమస్యలు సవాళ్లు విసురుతున్నాయని ఉద్ఘాటించారు. దేశంలో సామాజిక నిర్మాణాన్ని దెబ్బతీస్తున్న తప్పుడు సమాచారం వ్యాప్తిని కచ్చితంగా అరికట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దేశంలో ఘర్షణలు సృష్టించాలన్న లక్ష్యంతో తప్పుడు ప్రచారం సాగుతోందని వెల్లడించారు. ఇప్పుడు యుద్ధం అనేది క్షేత్రస్థాయిలో కాకుండా.. ఫైబర్ కేబుళ్ల ద్వారా జరుగుతోందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జాతీయ భద్రతతోపాటు దేశ నిర్మాణానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఉపేంద్ర ద్వివేది స్పష్టంచేశారు. దేశ భద్రతలో ప్రభుత్వం, పౌర సమాజం పాలుపంచుకోవాలని సూచించారు. దేశ భద్రత అనేది కేవలం సైన్యం, సరిహద్దులకు సంబంధించిన అంశం కాదని.. అది ప్రజలకు సంబంధించిన అంశమని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, కల్నల్ సోఫియా ఖురేషీ తదితరులు పాల్గొన్నారు.

ఎత్తు తగ్గి కుదుపులకు లోనైన విమానం..

20 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలు

టాంపా: విమానం ఎత్తులో ఆకస్మిక తగ్గుదల కారణంగా ఒక్కసారిగా కుదుపులకు లోనై కనీసం 20మంది ప్రయాణికులు గాయపడ్డారు. గురువారం మెక్సికోలోని కాంకున్ నుంచి టేకాఫ్ తీసుకున్న జెట్‌బ్లూ సంస్థ ఎయిర్ బస్ విమానం న్యూజెర్సీలోని నెవార్క్ విమానాశ్రయానికి చేరుకోవాల్సి ఉంది. అయితే, అమెరికాలోకి ప్రవేశించిన తర్వాత అకస్మాత్తుగా విమానం దిగువకు వచ్చింది. కుదుపులకు లోనవడంతో ప్రయాణికులు సీట్లలో నుంచి ఎగిరిపడ్డారు. ప్రమాదాన్ని శంకించిన పైలట్ విమానాన్ని టాంపా అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. గాయపడిన కనీసం 20 మంది ప్రయాణికులను వెంటనే ఆస్పత్రులకు తరలించారు. వీరెవరికీ ప్రాణాపాయం లేదని అధికారులు తెలిపారు. కాగా, విమానంలో మొత్తం 162 సీట్లుండగా ప్రయాణికులెందరనే విషయంలో స్పష్టత లేదు.

ఉషా వాన్స్ క్రైస్తవ మతం స్వీకరించాలని నా కోరిక

అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ వెల్లడి

వాషింగ్టన్: అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి. వాన్స్ క్రైస్తవ మతస్థుడు. ఆయన భార్య ఉషా వాన్స్ హిందూ మతం ఆచరిస్తున్నారు. అయితే, తన భార్య ఉషా వాన్స్ క్రైస్తవ మతం స్వీకరించాలని తాను కోరుకుంటున్నట్లు జె.డి. వాన్స్ వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది. ఆమె క్రైస్తవురాలిగా మారాలన్నదే తన కోరిక అని వ్యాఖ్యానించారు. యూనివర్సిటీ ఆఫ్ మిసిసిపీలో తాజాగా టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. తన భార్య ఉషా తనతోపాటు చర్చికి హాజరవుతోందని చెప్పారు. కచ్చితంగా ఏదో ఒకరోజు ఆమె పూర్తిస్థాయిలో క్రైస్తవ మతం స్వీకరిస్తుందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. తాను క్రైస్తవ నమ్ముతానని వెల్లడించారు. తన మతం, భార్య మతం వేర్వేరు అయినప్పటికీ తమ మధ్య ఎనాడూ ఎలాంటి విభేదాలు తలెత్తలేదని స్పష్టంచేశారు. ఆమె క్రైస్తవ మతంలోకి మారకపోయినా తనకు వచ్చిన ఇబ్బందేమీ లేదన్నారు. ఎప్పటికీ కలిసే ఉంటామన్నారు. మరోవైపు జె.డి.వాన్స్ తీరు పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయన హిందూ మత వ్యతిరేకి అంటూ కొందరు సోషల్ మీడియాలో మండిపడుతున్నారు. భార్యపై బలవంతంగా క్రైస్తవ మత విశ్వాసాలను రుద్దే ప్రయత్నాలు మానుకోవాలని సూచిస్తున్నారు. ఉషా వాన్స్ తెలుగు మూలాలున్న అమెరికన్ మహిళ. జె.డి.వాన్స్, ఉషా వాన్స్ దంపతులకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. వారు క్రైస్తవ మతం పాటిస్తున్నారు. మరో విషయం ఏమిటంటే జె.డి.వాన్స్, ఉషా వాన్స్‌ల వివాహం హిందూ సంప్రదాయం ప్రకారం జరిగింది.

శబరిమలకు నేటి నుంచి వర్చువల్ బుకింగ్

పత్తనంతిట్ట: కేరళలోని ప్రఖ్యాత శబరిమల అయ్యప్ప ఆలయంలో మండల–మకరవిలక్కు పూజలకు సమయం సమీపిస్తున్న వేళ ట్రావెన్‌కోర్ దేవస్వోమ్ బోర్డ్(టీడీబీ) దర్శనానికి ఆన్‌లైన్ బుకింగ్‌ను అందుబాటులోకి తెచ్చింది. నవంబర్ ఒకటో తేదీ సాయంత్రం 5 గంటల నుంచి ఇది మొదలవుతుంది. sabarimalaonline.org ద్వారా రోజుకు గరిష్టంగా 70 వేల మంది దర్శనం స్లాట్ బుక్ చేసుకునే అవకాశం ఉందని టీడీబీ తెలిపింది. ఇది కాకుండా, స్పాట్ రిజిస్ట్రేషన్ల కోసం వండిపెరియార్, ఎరుమెలి, నిలక్కల్, పంబలోనూ బుకింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామంది. ఇక్కడ రోజుకు 20వేల మంది వరకు బుక్ చేసుకుని, దర్శనానికి వెళ్లవచ్చని తెలిపింది.

ఆర్ఎస్ఎస్‌ను నిషేధించాలి: ఖర్గే

సాక్షి, న్యూఢిల్లీ: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించాలని తాను కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. 'ఆర్ఎస్‌ఎస్‌పై నిషేధం విధించాలి. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం. ఎందుకంటే వల్లభ్ భాయ్ పటేల్ కు ప్రధాని, అమిత్ షా గౌరవం ఇవ్వాలనుకుంటే ఇది జరగాలి. దేశంలో జరుగుతున్న ఘర్షణలకు, శాంతి భద్రతల సమస్యలకు బీజేపీ, ఆర్ఎస్ఎస్ లే కారణం' అని అన్నారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని ఢిల్లీలో ఖర్గే విలేకరులతో మాట్లాడారు. 'గాంధీజీని హత్య చేసిన వారే.. పటేల్‌ను కాంగ్రెస్ స్మరించదంటున్నారు. మహాత్ముని హత్య తర్వాత అప్పటి హోం మంత్రి వల్లభాయ్ పటేల్ ఆర్ఎస్ఎస్‌పై నిషేధం విధించారు. అయితే.. 9 జూలై 2024న 81ఏళ్ల తర్వాత ఆర్ఎస్ఎస్‌పై ఉన్న నిషేధాన్ని మోదీ ప్రభుత్వం తొలగించింది. దీంతో ప్రభుత్వ ఉద్యోగులు ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో పాల్గొనేందుకు అనుమతి లభించింది. దీనిని రద్దు చేయాలని మేము ఇప్పటికీ కోరుతున్నాం''అని ఖర్గే స్పష్టం చేశారు.

ఆర్య సమాజ్ సేవలు ప్రశంసనీయం

- వేద సంస్కృతిని కాపాడడంలో క్రియాశీలక పాత్ర పోషిస్తోంది
- ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి చొరవ చూపాలి
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వినతి

న్యూఢిల్లీ: సామాజిక సంస్కర్త దయానంద సరస్వతి స్థాపించిన ఆర్య సమాజ్ సేవల పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. దేశంలో వేద సంస్కృతిని, వారసత్వాన్ని కాపాడడంలో ఆర్య సమాజ్ క్రియాశీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. ప్రాచీన గ్రంథాల పఠనంతోపాటు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి చొరవ చూపాలని కోరారు. దయానంద సరస్వతి 200వ జయంతితోపాటు ఆర్య సమాజ్‌ను స్థాపించి 150 ఏళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో శుక్రవారం ఢిల్లీలో నిర్వహించిన అంతర్జాతీయ ఆర్య మహాసమ్మేళనంలో ప్రధానమంత్రి మోదీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవవ్రత్, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా సైతం హాజరయ్యారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఆర్య సమాజ్ చురుకైన పాత్ర పోషించిందని ఈ సందర్భంగా మోదీ గుర్తుచేశారు. అయినప్పటికీ కొన్ని రాజకీయ కారణాల వల్ల ఆర్య సమాజ్‌కు సరైన గుర్తింపు రాలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ సంస్థకు 150 ఏళ్లు పూర్తి కావడం అనేది వేద సంస్కృతి, భారతీయ గుర్తింపునకు సంబంధించిన విషయమని ఉద్ఘాటించారు.



స్వదేశీ వస్తువులే వాడుకోవాలి

దయానంద సరస్వతి గొప్ప సంస్కర్త అని ప్రధాని మోదీ కొనియాడారు. అభివృద్ధికి అడ్డుగోడగా నిలిచిన అంధవిశ్వాసాలను, సంప్రదాయాలను ఆయన తీవ్రంగా వ్యతిరేకించారని చెప్పారు. నూతన ఆలోచనలతో ముందుకెళ్లాలని బోధించారని తెలిపారు. దేశ నిర్మాణంలో ఆర్య సమాజ్ పాత్ర చిరస్మరణీయమని స్పష్టంచేశారు. స్వదేశీ ఉద్యమాన్ని హోరెత్తించిన ఘనత ఆ సంస్థకే దక్కుతుందన్నారు. మన దేశంలో తయారైన వస్తువులే కొనుగోలు చేసి వాడుకోవాలని ప్రజలకు మరోసారి పిలుపునిచ్చారు. వోకల్ ఫర్ లోకల్‌కు పెద్దపీట వేయాలన్నారు. తాళపత్ర గ్రంథాలు చదవడం అలవాటు చేసుకోవాలని యువతకు సూచించారు. నేటి అవసరాలకు తగ్గట్టుగా తృణ ధాన్యాల సాగును పెంచుకోవాలని అవసరం ఉందని తెలిపారు. ఈ విషయంలో ఆర్య సమాజ్ సహకారం కోరుతున్నాయని వెల్లడించారు.

కెనడాలో భారతీయుడికి 25 ఏళ్ల జైలు శిక్ష

ఒట్టావా: ఓ హత్య కేసులో భారత సంతతి వ్యక్తికి కెనడా న్యాయస్థానం 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. మూడేళ్ల క్రితం బాల్‌రాజ్ బస్రా(25)పై నమోదైన ఆరోపణలు రుజువు కావడంతో మంగళవారం బ్రిటిష్ కొలంబియా సుప్రీం కోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది. 2022 అక్టోబర్ 17వ తేదీన యూనివర్సిటీ ఆఫ్ బ్రిటిష్ కొలంబియాకు చెందిన గోల్ఫ్‌క్లబ్ ప్రాంతంలో చోటుచేసుకున్న విశాల్ వాలియా(38) హత్య ఘటనలో శిక్ష పడిన వారిలో బాల్‌రాజ్ మూడో వ్యక్తి. ఈ కేసులో ఇక్బాల్ కాంగ్(24), డియాండ్రె బాప్టిస్ట్(21)అనే వారికి ఇప్పటికే 17 ఏళ్ల చొప్పున జైలు శిక్షలు పడ్డాయి. ఈ ముగ్గురూ కలిసి వాలియాను కాల్చి చంపి, వాహనానంలో అతడిని అగ్నికి ఆహుతి చేశారు. మరో వాహనంలో పరారైన అనుమానితులను వెంటనే గుర్తించి, వెంటాడి పోలీసులు కొన్ని నిమిషాల వ్యవధిలోనే అదుపులోకి తీసుకున్నారు. అప్పట్లో ఈ ఘటన తీవ్ర సంచలనం రేపింది.

కొండచరియలు పడి.. 21 మంది మృతి

మెల్బోర్న్(ఆస్ట్రేలియా): పపువా న్యూ గినీలో కొండచరియలు విరిగి పడిన ఘటనల్లో కనీసం 21 మంది చనిపోయారు. ఎంగా ప్రావిన్స్‌లోని కుకాస్ గ్రామంలో శుక్రవారం వేకువజామున 2 గంటల సమయంలో ఈ విషాదం చోటుచేసుకుంది. గ్రామస్తులంతా నిద్రలో ఉండగా ఘటన చోటుచేసుకున్నట్లు ఆస్ట్రేలియా మీడియా తెలిపింది. అయితే, అక్కడ 30 మంది వరకు చనిపోయారని, 18వరకు మృతదేహాలను వెలికి తీసినట్లు ఎంగా ప్రావిన్స్ గవర్నర్ చెప్పారని అసోయేటెడ్ ప్రెస్ తెలిపింది. గతేడాది పపువా న్యూ గినీలో భారీగా కొండచరియలు విరిగిపడి కనీసం 2 వేల మంది సజీవ సమాధి అయ్యారు.

నాకు సంబంధమున్నట్లు ఆధారమే లేదు

సుప్రీంకు తెలిపిన ఢిల్లీ అల్లర్ల కేసు నిందితుడు ఉమర్ ఖలీద్

న్యూఢిల్లీ: 2020 ఫిబ్రవరిలో జరిగిన ఢిల్లీ అల్లర్ల కేసులో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం(ఉపా)కింద అరెస్టయి జైలులో ఉన్న ఉద్యమకారుడు ఉమర్ ఖలీద్ బెయిల్ కోసం విజ్ఞప్తి చేశాడు. అప్పటి హింసాత్మక ఘటనలకు కుట్ర పన్నినట్లు తనపై వచ్చిన ఆరోపణలను కొట్టిపారేశాడు. తనకు సంబంధమున్నట్లు ఎలాంటి ఆధారాలు లేవన్నాడు. 2020 అల్లర్లకు సంబంధించి విదేశీ నిధులు, ఆయుధాలు, ఇతరత్రా తనకు అందినట్లు ఎలాంటి రుజువులు లేవని పేర్కొన్నారు. మొత్తం నమోదైన 751 ఎఫ్ఐఆర్‌లలో ఒక్క దానిలో మాత్రమే తన పేరుందని తెలిపాడు. అల్లర్ల సమయంలో అసలు తాను ఢిల్లీలోనే లేనని చెప్పాడు. హింసాత్మక ఘటనకు పాల్పడినట్లు సాక్షి వాంగ్మూలం ఒక్కటీ లేదని పేర్కొన్నాడు. ఉమర్ తరఫున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ శుక్రవారం జస్టిస్ అరవింద్ కుమార్, జస్టిస్ ఎన్వీ అంజారియాల ధర్మాసనం ఎదుట వాదనలు వినిపించారు. ఈ కేసులో నటాషా నర్వాల్, దేవాంగన కలిట, ఆసిఫ్ ఇక్బాల్‌లకు 2021లోనే బెయిల్ వచ్చిందని ఆయన చెప్పారు. మిగతా నిందితులు గుల్ఫిషా ఫాతిమా, షర్జీల్ ఇమామ్‌ల తరఫున అభిషేక్ సింఘ్వి, సిద్ధార్థ దవే వాదనలు వినిపించారు.

గౌరవ్ గొగోయ్ అచ్చంగా పాక్ ఏజెంట్

అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ ధ్వజం

గౌహతి: అసోం కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎంపీ గౌరవ్ గొగోయ్‌పై సీఎం హిమంత బిశ్వ శర్మ మరోసారి విరుచుకుపడ్డారు. ఆయన్ను నూటికి నూరు శాతం పాకిస్తాన్ ఏజెంట్‌గా అభివర్ణించారు. విదేశీ సంస్థ ఆయన్ను మన దేశంలో ఉంచిందన్నారు. గాయకుడు జుబీన్ గర్గ్ మరణంపై దర్యాప్తు ముగిసిన తర్వాత గొగోయ్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆధారాలన్నిటినీ వెల్లడిస్తానన్నారు. అవి బయటపెడితే ఆయన ఈ రాష్ట్రంలో తిరుగలేరని చెప్పారు. ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న ఆ విషయాలను బయటకు చెప్పడం లేదన్నారు. సీఎం శర్మ వ్యాఖ్యలపై గొగోయ్ స్పందించారు. ఇటువంటి చర్యల ద్వారా సీఎం శర్మ తన పదవి ప్రతిష్టను దిగజార్చుతున్నారని విమర్శించారు. ఆయన మాటలకు విశ్వసనీయతలేదన్నారు.

వేలానికి మరో బంగారు టాయిలెట్

న్యూయార్క్: ప్రముఖ ఆర్టిస్ట్ మౌరిజియో క్యాటల్లాన్ రూపొందించిన కొత్త బంగారు టాయిలెట్ త్వరలో వేలానికి రానుంది. ఆయన గతంలో రూపొందించిన బంగారు టాయిలెట్‌ను దుండగులు అపహరించుకుపోయారు. అలాంటిదే మరో బంగారు టాయిలెట్‌ను క్యాటల్లాన్ రూపొందించటంతో దానిని ఈ నెల 18న ప్రముఖ వేలం సంస్థ సౌత్‌బే వేలం వేయనుంది. క్యాటల్లాన్ మొదట రూపొందించిన బంగారు టాయిలెట్ దాదాపు 100 కిలోల 18 క్యారెట్ల బంగారంతో తయారైంది. దాని పేరు అమెరికా. అది గొప్ప ఆర్ట్‌లలో ఒకటిగా గుర్తింపు పొందింది. దానిని మొదట 2016లో న్యూయార్క్‌లోని గుగ్గెన్‌హీమ్ మ్యూజియంలో ప్రదర్శనకు ఉంచినప్పుడు దాదాపు లక్ష మంది సందర్శించారు. దానిని కొనుగోలు చేసేందుకు నాటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా ఆసక్తి చూపించారు. అయితే, దానిని బ్రిటన్‌లోని బ్లెన్‌హీమ్ ప్యాలెస్‌లో ప్రదర్శనకు ఉంచగా, 2019లో దొంగలు నాలుగు నిమిషాల్లోనే దోచుకెళ్లారు. ఎంత గాలించినా అది మళ్లీ కనిపించలేదు. దానిని దొంగలు కరిగించి బంగారాన్ని అమ్మేసి ఉంటారని భావిస్తున్నారు. అలాంటిదే మరో టాయిలెట్‌ను క్యాటల్లాన్ తయారు చేయటంతో ఈ నెలలో వేలం వేస్తున్నారు. దీనికి భారీ ధర పలుకొచ్చని భావిస్తున్నారు. క్యాటల్లాన్ బనానా ఆర్టిస్ట్‌గా కూడా ప్రసిద్ధి చెందారు. ఓ గోడపై టేపుతో అరటి పండును అతికించి ప్రదర్శనకు ఉంచటం ప్రపంచ వ్యాప్తంగా వైరల్ అయ్యింది.

రాజ్యాంగానికి మూలకారకుడిగా ఎవరిని పేర్కొంటారు?

పౌరుల సమాజమే రాజ్యం, రాజ్యాన్ని నిర్వహించే పౌరవర్గమే ప్రభుత్వం అని అరిస్టాటిల్ పేర్కొన్నారు. ప్రతి రాజ్యానికి ఒక రాజ్యాంగం ఉంటుంది. ఇది రాజ్యానికి సంబంధించిన ఒక అత్యున్నత చట్టం. రాజకీయ కార్యకలాపాలను క్రమబద్ధం చేసే ముఖ్యమైన నియమావళి ఇందులోనే ఉంటుంది. రాజ్యం స్వరూపాన్ని నిర్ణయించే సూత్ర సముదాయాన్ని రాజ్యాంగంగా పేర్కొనవచ్చని గెటిల్ అన్నారు.

భారతీయులకు ఒక రాజ్యాంగం, ఒక రాజకీయ పరిషత్ అవసరమని తొలిసారిగా గాంధీజీ 1922లో పేర్కొన్నారు. 1928లో మోతీలాల్ నెహ్రూ రూపొందించిన నివేదిక రాజ్యాంగానికి మూలాధారమైంది. 75 శాతానికి పైగా పాలనాంశాలను 1935 చట్టం నుంచి స్వీకరించారు.

అమెరికా రాజ్యాంగం ప్రపంచంలో తొలి లిఖిత రాజ్యాంగం. ప్రపంచంలో అతి చిన్న రాజ్యాంగం కూడా ఇదే. ఫ్రాన్స్ 1789 విప్లవం అనంతరం రాజ్యాంగాన్ని లిఖిత రూపంలో పొందుపరిచింది.

భారత రాజ్యాంగం ప్రపంచంలో అతి పెద్దది. ఇది కూడా లిఖిత రూపంలోనే ఉంది. ఇది 1950 జనవరి 26న అమల్లోకి వచ్చింది. దీన్ని రాజ్యాంగ సభ రూపొందించింది.రాజ్యాంగ సభను 1946 నవంబర్‌లో కేబినెట్ మిషన్ ప్రణాళిక ప్రకారం ఏర్పాటు చేశారు. ఇందులో ఒక సభ్యుడు ఒక మిలియన్ జనాభాకు ప్రాతినిధ్యం వహించాడు.

రాజ్యాంగ పరిషత్‌కు 1946 జూలైలో ఎన్నికలు నిర్వహించారు. మైనారిటీలు, ఆంగ్లో ఇండియన్‌లు, మహిళలకు రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో పాల్గొని, ఓటుహక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. ప్రతి 10 లక్షల జనాభాకు ఒక నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు. 1946 డిసెంబర్ 11న డాక్టర్ రాజేంద్రప్రసాద్ రాజ్యాంగ సభకు పూర్తి కాలం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1952లో మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగే వరకు రాజ్యాంగ సభ పార్లమెంటు బాధ్యతలను నిర్వహించింది.

రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశాన్ని 1946 డిసెంబర్ 9న ఢిల్లీలో నిర్వహించారు. తొలి సమావేశానికి 211 మంది హాజరయ్యారు. ఫ్రెంచ్ సాంప్రదాయాన్ని ఆదర్శంగా తీసుకొని సభ్యులందరిలో పెద్దవారైన డాక్టర్ సచ్చిదానందా సిన్హాకు అధ్యక్షుడిగా పనిచేసే అవకాశం కల్పించారు. ఈయన 2 రోజుల పాటు తాత్కాలిక అధ్యక్షుడిగా పనిచేశారు. రాజ్యాంగ పరిషత్ రెండో సమావేశం 1947 జనవరి 22న జరిగింది. దీంట్లో 'లక్ష్యాలు–ఆశయాలు' తీర్మానాన్ని ఆమోదించారు.

రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ పరిషత్ 22 కమిటీలను నియమించింది. 10 విధాన, 10 నిర్ణయ కమిటీలతో పాటు అతిపెద్ద సలహా సంఘం, ముసాయిదా కమిటీలు దీని కోసం పనిచేశాయి. అతిపెద్ద సలహా సంఘంలో చైర్మన్, 54 మంది సభ్యులు ఉంటారు.

ముసాయిదా కమిటీని 1947 ఆగస్టు 29న ఏడుగురు సభ్యులతో ఏర్పాటు చేశారు. రాజ్యాంగ

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

భారత రాజ్యాంగం

ముసాయిదాను 1948 ఫిబ్రవరిలో రాజ్యాంగ పరిషత్‌కు సమర్పించారు. రాజ్యాంగ పరిషత్ దీన్ని 1946 నవంబర్ 26న ఆమోదించింది.

రాజ్యాంగం అమల్లోకి వచ్చినపుడు 395 నిబంధనలు, 8 షెడ్యూళ్లు, 22 భాగాలు, 3 అనుబంధాలు, 403 పుటలతో ఉంది. రాజ్యాంగాన్ని రూపొందించడానికి రాజ్యాంగ పరిషత్‌కు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. రాజ్యాంగాన్ని రూపొందించడానికి అయిన మొత్తం ఖర్చు రూ. 64 లక్షలు.

ప్రపంచంలో లిఖిత, అలిఖిత అనే రెండు రకాల రాజ్యాంగాలు అమల్లో ఉన్నాయి. పౌరుల ప్రాథమిక స్వేచ్ఛకు తగిన రక్షణ కల్పించడానికి, ప్రభుత్వ అధికారాలను పరిమితం చేయడానికి లిఖిత రాజ్యాంగం ఏర్పడిందని లార్డ్ బ్రైస్ అభిప్రాయపడ్డారు. అలిఖిత రాజ్యాంగంలో శాసన నిర్మాణం చేసే పార్లమెంటు సార్వభౌమ సంస్థగా గుర్తింపు పొందింది. అలిఖిత రాజ్యాంగ సవరణ చాలా సులభం. ఆచరణ యోగ్యమైన అంశాలకు చట్టాల్లో ప్రాధాన్యం ఉంటుంది.

మొదటి సాధారణ ఎన్నికల్లో (1952) స్త్రీ, పురుష విచక్షణ లేకుండా 21 ఏళ్లు నిండిన వారందరికీ వయోజన ఓటు హక్కు కల్పించారు. వయోజన ఓటుహక్కు పరిమితిని 1988లో యువ ప్రధాని రాజీవ్ గాంధీ 61వ సవరణ ద్వారా 21 సంవత్సరాల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. 18 సంవత్సరాలు నిండిన, పౌరులు వయోజన ఓటుహక్కును తొలిసారిగా 1989 ఎన్నికల్లో ఉపయోగించుకున్నారు.

పాలనాంశాలను 3 జాబితాలుగా విభజించారు. అవి:

1. కేంద్ర జాబితా: ఇందులో 100 అంశాలు ఉన్నాయి. కీలకమైన రక్షణ, విదేశాంగ విధానం, బీమా, రైల్వే తదితర అంశాలు దీంట్లోనే ఉన్నాయి.

2. రాష్ట్ర జాబితా: ఇందులో 61 అంశాలు ఉన్నాయి. వ్యవసాయం, శాంతి భద్రతలు లాంటివి ఈ జాబితాలోనే ఉన్నాయి.

3. ఉమ్మడి జాబితా: ఇందులో 52 అంశాలు ఉన్నాయి. విద్య, విద్యుత్, వివాహం, విడాకులు లాంటివి ఇందులో ఉన్నాయి.

మిగిలిపోయిన పాలనాంశాలను అవశిష్ట అధికారాలు అంటారు. ఇవి కేంద్రం పరిధిలోనే ఉంటాయి. **ఉదా:** అంతరిక్ష పరిశోధన, గ్రహాలు, గ్రహాంతర అధ్యయనం.

- అరిస్టాటిల్ రచించిన ప్రధాన గ్రంథం పాలిటిక్స్. ఈయన 158 గ్రీకు రాజ్యాలను తులనాత్మకంగా అధ్యయనం చేశారు. ఉత్తమ రాజ్యాంగానికి ఉండాల్సిన లక్షణాలను వివరించారు.
- ఐవర్‌జెన్నింగ్స్ భారత రాజ్యాంగాన్ని న్యాయవాదుల స్వర్గంగా అభివర్ణించారు. రాజ్యాంగ ముఖ్య లక్షణాల్లో సుదీర్ఘ, వివరణాత్మక లిఖిత రాజ్యాంగం ఒకటని ఈయన పేర్కొన్నారు.
- మన జాతీయ చిహ్నాన్ని సారనాథ్‌లోని అశోకుని స్తంభం నుంచి స్వీకరించారు.
- రాజ్యాంగ సభ జాతీయ జెండాను ఆమోదించిన తేది 1947 జూలై 22.
- న్యాయస్థానాలకు న్యాయ సమీక్ష చేసే అధికారం ఉండదు.
- స్టడీస్ ఇన్ హిస్టరీ అండ్ జురిస్ప్రూడెన్స్ అనే గ్రంథంలో లార్డ్ జేమ్స్ బ్రైస్ రాజ్యాంగాలను రెండు రకాలుగా వివరించారు.
- సాధారణ చట్టాలను రూపొందించే శాసనసభకు సామాన్య ప్రక్రియ ద్వారా రాజ్యాంగాన్ని సవరించడానికి వీలుంటే దాన్ని అదృఢ రాజ్యాంగంగా ఆర్.జి. గెటిల్ అభిప్రాయపడ్డారు.
- కాన్‌స్టిట్యూషనల్ లా అనే గ్రంథంలో ఎ.వి. డైసీ దృఢ రాజ్యాంగం గురించి వివరించారు. రాజ్యాంగ చట్టాలను ఇతర సాధారణ చట్టాల మాదిరిగా మార్చడానికి వీలులేని రాజ్యాంగమే దృఢ రాజ్యాంగం. **ఉదా:** అమెరికా రాజ్యాంగం.
- రాజ్యాంగ సవరణ విధానాన్ని దక్షిణాఫ్రికా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. రాజ్యాంగంలో మొదటి సవరణ (1951, జూన్) భూ సంస్కరణలకు సంబంధించింది.
- 86వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించారు. 2002, మార్చిలో ఈ రాజ్యాంగ సవరణ చట్టం చేశారు. దీని ద్వారా అధికరణం 21ఎ లో 6–14 సంవత్సరాల మధ్య ఉన్న బాలబాలికలకు తప్పనిసరిగా ఉచిత నిర్బంధ విద్యను రాజ్యం అందించాల్సి ఉంటుందనే అంశాన్ని చేర్చారు.
- 1978లో 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ఆస్తిహక్కును ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు.
- 113వ సవరణ ద్వారా ఒరిస్సా రాష్ట్రాన్ని ఒడిశాగా, ఒరియా భాషను ఒడియా భాషగా మార్చారు.
- భారతీయులు స్వతంత్రంగా రాజ్యాంగాన్ని రచించుకోవచ్చునని లార్డ్ లిన్‌లిత్ గో అనే గవర్నర్ జనరల్ 1940 ఆగస్టు 8న పేర్కొన్నారు.
- ప్రవేశికకు జరిగిన ఏకైక సవరణ 42వ రాజ్యాంగ సవరణ. ఇందిరాగాంధీ ప్రభుత్వ హయాంలో 1976లో ఈ సవరణ చేశారు. 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సామ్యవాద, లౌకిక అనే రెండు పదాలను చేర్చారు.
- రాజ్యాంగ పీఠిక 'భారత ప్రజలమైన మేము' అనే వాక్యంతో ప్రారంభమై, 'ఎంపిక చేసుకొని శాసనంగా రూపొందించుకొని ఈ రాజ్యాంగాన్ని మాకు మేమే ఇచ్చుకున్నాం' అనే పదాలతో ముగుస్తుంది.
- ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని బెరుబారి కేసులో సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది.
- బ్రిటిషర్ల పాలనా కాలంలోనే 1946 సెప్టెంబర్ 2న నెహ్రూ తాత్కాలిక పార్లమెంటరీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. నెహ్రూ తాత్కాలిక ప్రధానిగా వ్యవహరించారు.
- రాజ్యాంగం మొత్తం 22 భాషలను గుర్తించింది. 21వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా 1967లో సింధిని 15వ భాషగా చేర్చారు.
- భారత్‌లో అత్యధిక శాతం నివసించే గిరిజన తెగ సంతాల్. వీరు ఎక్కువగా మధ్యప్రదేశ్‌లో ఉన్నారు.

భారతదేశ పార్లమెంటరీ తరహా విధానం బ్రిటిష్ వెస్ట్ మినిస్టర్ నమూనాను పోలి ఉంది. పార్లమెంటరీ తరహా ప్రభుత్వాన్ని ప్రధాని తరహా ప్రభుత్వం, మంత్రిమండలి తరహా ప్రభుత్వం, సమష్టి బాధ్యతాయుత ప్రభుత్వంగా పేర్కొంటారు. పార్లమెంటరీ తరహా వ్యవస్థలో సమష్టి బాధ్యతాయుత సూత్రం లోక్‌సభకు వర్తిస్తుంది.

చట్టం ముందు అందరూ సమానులే అనే భావనను ఎ.వి. డైసీ రూపొందించారు. రాజ్యాంగంలో 14వ ఆర్టికల్ చట్ట సమానత్వం గురించి తెలియజేస్తుంది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, గవర్నర్‌లకు దీని నుంచి మినహాయింపు ఉంది. సివిల్, క్రిమినల్ చర్యలకు సంబంధించి పదవీకాలంలో వీరిని అరెస్ట్ చేయకూడదు.

మాదిరి ప్రశ్నలు

1. రాడికల్ డెమోక్రటిక్ పార్టీ స్థాపకుడెవరు?
   1) ఎం.ఎన్. రాయ్
   2) జయప్రకాశ్ నారాయణ్
   3) ఆచార్య వినోబాభావే 4) గాంధీజీ
2. ప్రజాస్వామ్య రాజ్యాంగ రాజ్యాధినేతగా ఎన్నికైన ప్రజాప్రతినిధి ఉంటే ఆ రాజ్యాన్ని ఏమంటారు?
   1) ప్రజాస్వామ్య రాజ్యం
   2) సామ్యవాద రాజ్యం
   3) గణతంత్ర రాజ్యం 4) లౌకిక రాజ్యం
3. రాజ్యాంగానికి మూలకారకుడిగా ఎవరిని పేర్కొంటారు?
   1) మనువు 2) ప్లేటో
   3) గార్నర్ 4) అరిస్టాటిల్
4. ప్రపంచంలో తొలి లిఖిత రాజ్యాంగం ఏ దేశానిది?
   1) భారత్ 2) అమెరికా
   3) కెనడా 4) బ్రిటన్
5. పూర్ణ స్వరాజ్ తీర్మానం కిందివాటిలో ఏ సమావేశానికి సంబంధించింది?
   1) ఢిల్లీ 2) పుణే
   3) లాహోర్ 4) నాగపూర్
6. జీవించే హక్కును ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
   1) జపాన్ 2) జర్మనీ
   3) అమెరికా 4) కెనడా
7. భారత రాజ్యాంగానికి సంబంధించి మూలాధారమైన చట్టం ఏది?
   1) 1935 2) 1919 3) 1947 4) 1909
8. కింద పేర్కొన్నవారిలో రాజ్యాంగ పరిషత్ తాత్కాలిక అధ్యక్షుడిగా పని చేసినవారు?
   1) డాక్టర్ సచ్చిదానంద సిన్హా
   2) సర్దార్ వల్లభాయ్ పటేల్
   3) కె.ఎం. మున్షీ 4) నెహ్రూ
9. భారత రాజ్యాంగ రచనకు సుమారుగా ఎన్నేళ్లు పట్టింది?
   1) 5 2) 4 3) 3 4) 2
10. ప్రపంచంలో అతిపెద్ద రాజ్యాంగం ఏ దేశానికి ఉంది?
    1) కెనడా 2) అమెరికా
    3) ఆస్ట్రేలియా 4) భారత్
11. రాజ్యాంగ పరిషత్ తొలి సమావేశాన్ని ఎప్పుడు నిర్వహించారు?
    1) 1946 డిసెంబర్ 8 2) 1946 డిసెంబర్ 9
    3) 1946 డిసెంబర్ 6
    4) 1947 జనవరి 26
12. రౌండ్ టేబుల్ సమావేశాలను ఏ నగరంలో నిర్వహించారు?
    1) వాషింగ్టన్ 2) ఢిల్లీ 3) బ్రస్సెల్స్ 4) లండన్
13. రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలను ఎప్పుడు నిర్వహించారు?
    1) 1946 ఆగస్టు 2) 1946 జనవరి
    3) 1947 సెప్టెంబర్ 4) 1946 జూలై
14. భారత రాజ్యాంగం అమల్లోకి రాకముందు అమల్లో ఉన్న చట్టం ఏది?
    1) 1935 చట్టం 2) 1909 చట్టం
    3) 1919 చట్టం 4) 1833 చట్టం
15. క్రిప్స్ కమిషన్‌ను ఎప్పుడు నియమించారు?
    1) 1943, 2) 1946, 3) 1942, 4) 1932
16. ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా లౌకిక రాజ్యం అనే పదాన్ని రాజ్యాంగ ప్రవేశికలో చేర్చారు?
    1) 44 2) 45 3) 43 4) 42
17. భారతదేశం ఏ ప్రభుత్వ విధానాన్ని స్వీకరించింది?
    1) పెట్టుబడిదారీ 2) అధ్యక్ష తరహా
    3) పార్లమెంటరీ 4) కమ్యూనిస్టు
18. దేశ రక్షణ, కరెన్సీ ఏ జాబితాలో ఉన్నాయి?
    1) కేంద్ర 2) రాష్ట్ర
    3) ఉమ్మడి 4) ఏదీకాదు
19. మనదేశంలో ఏ రకమైన పౌరసత్వం అమల్లో ఉంది?
    1) ద్వంద్వ, 2) ఏక, 3) 1, 2, 4) ఏదీకాదు
20. మత ప్రమేయం లేని (మత విషయాల్లో తటస్థంగా ఉండే)రాజ్యాన్ని ఏమంటారు?
    1) సోషలిస్టు రాజ్యం 2) లౌకిక రాజ్యం
    3) ఫ్యూడలిజం 4) థియోక్రటిక్ రాజ్యం
21. 'సామ్యవాదం' అనే పదాన్ని రాజ్యాంగ ప్రవేశికలో ఎన్నో రాజ్యాంగ సవరణ ద్వారా చేర్చారు?
    1) 44 2) 41 3) 42 4) 43
22. భారత రాజ్యాంగం మొదటి ప్రకరణ భారతదేశాన్ని ఏవిధమైన రాజ్యంగా ప్రకటిస్తుంది?
    1) ఏకకేంద్ర రాజ్యం
    2) అర్ధ సమాఖ్య రాజ్యం
    3) సమాఖ్య రాజ్యం
    4) రాష్ట్రాల యూనియన్

సమాధానాలు

1) 1; 2) 3; 3) 4; 4) 2;
5) 3; 6) 1; 7) 1; 8) 1;
9) 3; 10) 4; 11) 2; 12) 4;
13) 4; 14) 1; 15) 3; 16) 4;
17) 3; 18) 1; 19) 2; 20) 2;
21) 3; 22) 4.

అమెరికాలో 1803లో మార్బరీ వర్సెస్ మారిసన్ కేసులో సర్‌జాన్ మార్షల్ తీర్పు ఫలితంగా న్యాయ సమీక్ష అనే అంశం ప్రస్తావనకు వచ్చింది. ప్రజా ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న చట్టాలు చెల్లవని న్యాయస్థానాలు నిష్పక్షపాతంగా తీర్పు నిచ్చే ఒక అత్యున్నత అధికారమే న్యాయసమీక్ష.

అభినవ దండి బిరుదాంకితుడు ఎవరు?

బోధన పద్ధతులు

ఉపాధ్యాయ పోటీ పరీక్షలకు తెలుగు బోధన పద్ధతులు తప్పనిసరి అంశం. కాబట్టి అభ్యర్థులు తెలుగు మెథడాలజీపై ప్రత్యేక దృష్టిని సారించాలి. ఎందుకంటే డీఎస్సీలో ఏ విభాగాన్నీ అశ్రద్ధ చేయకూడదు. ఎస్‌జీటీ, లాంగ్వేజ్ పండిట్ తెలుగు అభ్యర్థులు డీఎడ్ తెలుగు అకాడమీ పుస్తకాన్ని చదవాలి. గత టెట్, డీఎస్సీ పరీక్షల్లో తెలుగు అకాడమీ పుస్తకాల నుంచే ఎక్కువ ప్రశ్నలు ఇచ్చారు. అందువల్ల గత ప్రశ్నపత్రాలను కూడా పరిశీలించాలి. ఇక్కడ డీఎడ్ తెలుగు అకాడమీ పుస్తకంలోని 'ఆంధ్ర సాహితీ సంగ్రహం' అధ్యాయంలో ప్రశ్నలను సమగ్రంగా తెలుసుకుందాం. ముఖ్యంగా ఈ చాప్టర్ తెలుగు కంటెంట్‌కు కూడా ఉపయోగపడుతుంది.

మాదిరి ప్రశ్నలు

1. తెలుగు ఏ భాషా జన్యం?
   1) సంస్కృత 2) ఆర్య
   3) ద్రావిడ 4) ఇండో – ఆర్యన్
2. తెలుగు భాషకు వ్యవహారంలో లేని పేరు?
   1) ఆంధ్రం 2) దేశం
   3) తెనుగు 4) తెలుగు
3. 'ఆంధ్ర' అనే పదం మొదట ఏ పదంగా కనిపిస్తుంది?
   1) దేశవాచకం 2) భాషావాచకం
   3) జాతివాచకం 4) అన్నీ
4. కొన్ని విశిష్టమైన, సమానమైన ధర్మాలు ఉన్న కాలాన్ని ఏమంటారు?
   1) దశాబ్దం 2) శతాబ్దం
   3) కాలక్రమం 4) యుగం
5. 'సమగ్రాంధ్ర సాహిత్యం' ఎవరి రచన?
   1) పింగళి లక్ష్మీకాంతం
   2) వీరేశలింగం
   3) దివాకర్ల వేంకటావధాని
   4) ఆరుద్ర
6. ఎక్కువ మందికి ఆమోదయోగ్యమైన తెలు గు సాహిత్య 'యుగ విభజన'ను ఎవరు చేశారు?
   1) కందుకూరి వీరేశలింగం
   2) గురజాడ శ్రీరామమూర్తి
   3) పింగళి లక్ష్మీకాంతం
   4) ఖండవల్లి లక్ష్మీరంజనం
7. తెలుగు సాహిత్యంలో 1500–1600 వరకు మధ్య కాలాన్ని ఏమంటారు?
   1) శ్రీనాథుని యుగం 2) ప్రబంధ యుగం
   3) సంధి యుగం 4) దక్షిణాంధ్ర యుగం
8. ఏ కావ్యం ఆధారంగా శాతవాహనుల కా లం నాటికే తెలుగు జన వ్యవహారంలో ఉం దని పరిశోధకులు పేర్కొంటున్నారు?
   1) రుగ్వేదం 2) గాథాసప్తశతి
   3) బృహత్కథ 4) ఆది పురాణం
9. ఏ కవి తన కాలంలో వ్యాప్తిలో ఉన్న 'నాగ గీతాలు' అనే గేయాలను భారతంలో పేర్కొన్నాడు?
   1) నన్నయ 2) తిక్కన
   3) ఎర్రన 4) అధర్వణుడు
10. తుమ్మెద పదాలు, గొబ్బి పదాలు, వెన్నెల పదాలు ఏ కవి కాలం నాటికి బహుళ ప్రచారంలో ఉన్నాయి?
    1) నన్నయ 2) తిక్కన
    3) నన్నెచోడుడు
    4) పాల్కురికి సోమనాథుడు
11. తెలుగు కవిత్వానికి మూల ఛందం?
    1) తరువోజ 2) ద్విపద
    3) కందం 4) మద్యాక్కర
12. కంద పద్యం ఎవరి కాలం నుంచి నేటిదాకా తెలుగునాట ప్రచారంలో ఉందని చెప్పొచ్చు?
    1) నన్నయ 2) హాలుడు
    3) తిక్కన 4) పాల్కురికి సోమనాథుడు
13. నన్నయకు పూర్వం ఆంధ్ర వాఙ్మయ స్వరూపం తెలుసుకోవడానికి ప్రధాన ఆధారాలు?
    1) శాసనాలు 2) తాళపత్ర గ్రంథాలు
    3) జైనమత గ్రంథాలు
    4) ప్రాకృత గ్రంథాలు
14. అభినవ దండి బిరుదాంకితుడు ఎవరు?
    1) తిక్కన 2) కేతన
    3) గౌరన 4) నాచన సోమన
15. తెలుగు కవిత ఎవరి ప్రేరణతో దేశీ రూపంగా ఆరంభమైంది?
    1) పల్లవుల 2) శాతవాహనుల
    3) రెడ్డిరాజుల 4) చాళుక్యుల
16. తొలి తెలుగు పద్యం అయిన 'తరువోజ' ఏ శాసనంలో లభిస్తుంది?
    1) కలమళ్ల శాసనం 2) అద్దంకి శాసనం
    3) బెజవాడ శాసనం
    4) అమరావతి స్థూపం
17. ఐదు మద్యాక్కర పద్యాలు లభిస్తున్న బెజవాడ శాసనాన్ని ఎవరు వేయించారు?
    1) ధనుంజయుడు
    2) గుణగ విజయాదిత్యుడు
    3) యుద్ధమల్లుడు 4) పండరంగడు
18. ప్రబంధ రత్నావళి ఎవరి సంకలన గ్రంథం?
    1) వేటూరి ప్రభాకర శాస్త్రి
    2) రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ
    3) మానవల్లి రామకృష్ణ కవి
    4) మడికి సింగన
19. సర్వదేవుడు రాసిన ప్రసిద్ధ జైన కావ్యం?
    1) పద్మ పురాణం 2) జినేంద్ర పురాణం
    3) ఆది పురాణం 4) అగ్ని పురాణం
20. నన్నయకు ముందున్న శాసన కవులు?
    1) పద్మకవి, సర్వదేవుడు
    2) నారాయణుడు, అధర్వణుడు
    3) గజాంకుశుడు, నన్నెచోడుడు
    4) శ్రీపతి పండితుడు, అయ్యనభట్టు
21. నన్నెచోడుడు నన్నయకు ముందువాడని ఎవరి అభిప్రాయం?
    1) నిడుదవోలు వెంకట్రావు
    2) మానవల్లి రామకృష్ణ కవి
    3) వేటూరి ప్రభాకర శాస్త్రి
    4) రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

తెలుగు

22. మహాభారతానికి గల నామాంతరం?
    1) జయ కావ్యం 2) సాత్వతసంహిత
    3) పంచమ వేదం 4) 1, 3
23. గాసటబీసటగా ఉన్న తెలుగు భాషకు ఒక స్థిరమైన రూపాన్ని ఏర్పర్చినవారు?
    1) నన్నయ 2) తిక్కన
    3) నన్నెచోడుడు 4) ఎర్రన
24. మత ప్రచారానికి కవిత్వాన్ని సాధనంగా వాడుకోవడం ఎవరి ప్రత్యేకత?
    1) కవిత్రయ కవులు 2) ప్రబంధ కవులు
    3) శతక కవులు 4) శివ కవులు
25. మార్గదేశి కవితల ప్రస్తావన చేసిన మొదటి కవి?
    1) నన్నయ 2) తిక్కన
    3) నన్నెచోడుడు
    4) పాల్కురికి సోమనాథుడు
26. జాను తెనుగు అంటే?
    1) శుద్ధ గ్రాంథికం 2) అచ్చ తెనుగు
    3) తత్సమ – తద్భవ తెనుగు
    4) మార్గ – దేశి తెనుగు
27. 'ప్రథమ ప్రబంధం' అని చరిత్రకారులు ఏ గ్రంథాన్ని పేర్కొన్నారు?
    1) మను చరిత్ర 2) హరి వంశం
    3) కుమార సంభవం
    4) శృంగార నైషధం
28. అచ్చమైన తెలుగు ఛందస్సు ద్విపదకు పట్టం కట్టినవారు?
    1) గోన బుద్ధారెడ్డి 2) తాళ్లపాక చిన్నన
    3) గౌరన
    4) పాల్కురికి సోమనాథుడు
29. తెలుగు, సంస్కృత భాషల్లో మొదటి ఉదాహరణ కావ్యాన్ని ఎవరు రాశారు?
    1) నన్నెచోడుడు 2) పాల్కురికి సోమన
    3) పండితారాధ్యుడు
    4) రావిపాటి త్రిపురాంతకుడు
30. 'సర్వేశ్వర శతకం' కర్త?
    1) యథావాక్కుల అన్నమయ్య
    2) చక్రపాణి రంగన
    3) తాళ్లపాక అన్నమయ్య
    4) పాల్కురికి సోమనాథుడు
31. శివలీలలను వర్ణించే 'శివతత్త్వసారం' ఎవరి రచన?
    1) శ్రీనాథుడు
    2) మల్లికార్జున పండితారాధ్యుడు
    3) పాల్కురికి సోమనాథుడు
    4) నన్నెచోడుడు
32. ఎవరు తన కవిత్వంలో లలిత పదాలుంటాయని పేర్కొన్నారు?
    1) నన్నెచోడుడు 2) శ్రీనాథుడు
    3) తిక్కన 4) పోతన
33. 'అమలోదాత్త మనీష నేనుభయ కావ్య ప్రౌఢి పాటించు శిల్పమునం బారగుడ కళావిదుడ' నని చెప్పుకున్న కవి?
    1) నన్నయ 2) తిక్కన
    3) శ్రీనాథుడు 4) భట్టుమూర్తి
34. ఎవరి రచనలు తెలుగు నుడికారంతో, సజీవ పాత్ర చిత్రణతో, రసాభ్యుచిత బంధంతో, అర్థ గాంభీర్యంతో ఉంటాయి?
    1) తిక్కన 2) ఎర్రన
    3) శ్రీనాథుడు
    4) రామరాజభూషణుడు
35. మార్కండేయ పురాణం కర్త?
    1) తిక్కన 2) కేతన
    3) మారన 4) గౌరన
36. మంచన ఏ గ్రంథం ఆధారంగా కేయూర బాహు చరిత్ర రచించాడు?
    1) మార్కండేయ పురాణం
    2) విద్దసాలభంజిక
    3) సింహాసన ద్వాత్రింశిక
    4) పంచపంత్రం
37. కృష్ణమాచార్యుడు రాసిన సింహగిరి నరహరి వచనాలు ఏ వచన భేదానికి చెందినవి?
    1) పదాలు 2) సంకీర్తనలు
    3) అష్టపదులు 4) చూర్ణికలు
38. గోన బుద్ధారెడ్డి రాసిన రంగనాథ రామాయణం ఏ కావ్యం?
    1) చంపూ కావ్యం 2) పద్య కావ్యం
    3) ద్విపద కావ్యం
    4) మంజరీ ద్విపద కావ్యం
39. ఎర్రన గారి ఏ రచన పేరుకు పురాణమైనా రచనా విధానాన్ని బట్టి రసవత్కావ్యం?
    1) హరివరణం 2) నృసింహపురాణం
    3) అరణ్య పర్వశేషం 4) గరుడ పురాణం
40. ప్రబంధ పరమేశ్వరుడు అని ఎవరినంటారు?
    1) ఎర్రన 2) నన్నెచోడుడు
    3) తిక్కన 4) అల్లసాని పెద్దన
41. 'శ్రీమత్సకలభాషాభూషణ, సాహిత్య రస పోషణ, సంవిధాన చక్రవర్తి, సంపూర్ణకీర్తి, నవీన గుణసనాథ' అని ఎవరు ఏ కావ్యం లో చెప్పుకున్నారు?
    1) తిక్కన–నిర్వచనోత్తర రామాయణంలో
    2) ఎర్రన–హరివంశం కావ్య అవతారికలో
    3) కేతన – దశకుమార చరిత్రలో
    4) నాచన సోమనాథుడు-హరివంశం గద్యలో
42. శ్రీనాథ యుగానికి గల నామాంతరం?
    1) ప్రబంధ యుగం 2) కావ్యయుగం
    3) స్వర్ణయుగం 4) పురాణేతిహాస యుగం
43. తెలుగులో కవిత్రయం తర్వాత అంతటి ప్రతిభావంతుడైన కవి?
    1) పోతన 2) వేములవాడ భీమకవి
    3) శ్రీనాథుడు 4) అల్లసాని పెద్దన
44. 'ఈక్షోణిన్ నినుబోలు సత్కవులు లేరు ఈనాటి కాలమ్మునన్' అని రాజులు, మంత్రులు కొనియాడిన కవీశ్వరుడు?
    1) చేమకూర వెంకటకవి
    2) శ్రీనాథుడు 3) అల్లసాని పెద్దన
    4) రామరాజభూషణుడు
45. తెలుగు సాహిత్యంలో కథా ప్రాధాన్యం తగ్గుతూ రస ప్రధానమైన రచనలు ఎవరితో ప్రారంభమయ్యాయని విమర్శకుల అభిప్రాయం?
    1) పాల్కురికి సోమనాథుడు 2) పోతన
    3) అల్లసాని పెద్దన 4) శ్రీనాథుడు
46. పిల్లలమర్రి పినవీరభద్రుడి జైమినీభారతం ఒక?
    1) వీరరస కావ్యం 2) శృంగార కావ్యం
    3) శాంతరస కావ్యం
    4) కరుణ రస కావ్యం

సమాధానాలు

1) 3; 2) 2; 3) 3; 4) 4;
5) 4; 6) 3; 7) 2; 8) 2;
9) 1; 10) 4; 11) 3; 12) 2;
13) 1; 14) 2; 15) 4; 16) 2;
17) 3; 18) 1; 19) 3; 20) 4;
21) 2; 22) 4; 23) 1; 24) 4;
25) 3; 26) 2; 27) 3; 28) 4;
29) 2; 30) 1; 31) 2; 32) 3;
33) 2; 34) 1; 35) 3; 36) 2;
37) 4; 38) 3; 39) 2; 40) 1.
41) 4; 42) 2; 43) 3; 44) 2;
45) 4; 46) 1.

గత డీఎస్సీ ప్రశ్నలు

1. సంస్కృతం, తెలుగు భాషల్లో మొదటి ఉదాహరణ రచన?
   1) రామరాజీయం 2) బసవోదాహరణం
   3) వెంకటేశ్వరోదాహరణం
   4) శివతత్త్వసారం
2. ఆంధ్ర సాహిత్యంలో ప్రబంధమనే పదాన్ని మొట్టమొదట ప్రయోగించినవారు?
   1) తిక్కన 2) అల్లసాని పెద్దన
   3) నన్నెచోడుడు
   4) చేమకూర వెంకటకవి
3. సింహగిరి నరహరి వచనాలు రచించిన వీరిని గద్య వాఙ్మయానికి ఆద్యుడిగా పేర్కొంటారు?
   1) కృష్ణమాచార్యులు
   2) కందుకూరి వీరేశలింగం
   3) పరవస్తు చిన్నయసూరి
   4) అయ్యగారి వీరభద్రరావు
4. మిరియాల కామసాని గూడూరు శాసనంలోని వృత్తాలు?
   1) మూడు చంపకమాలలు, రెండు ఉత్పలమాలలు
   2) మూడు ఉత్పలమాలలు, రెండు మత్తేభాలు
   3) మూడు శార్దూలాలు, రెండు చంపకమాలలు
   4) రెండు చంపకమాలలు, మూడు ఉత్పలమాలలు
5. శ్రీనాథుడి 'పల్నాటి వీర చరిత్ర' రచనలోని ఛందస్సు?
   1) వసంత తిలకం 2) కవిరాజ విరాజితం
   3) మంజరీ ద్విపద 4) సీసం

సమాధానాలు

1) 2; 2) 3; 3) 1;
4) 1; 5) 3..

ఉత్పత్తితో పాటు ఉత్పాదకతలోనూ పెరుగుదల

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాల్లో హరిత విప్లవం చెప్పుకోదగ్గ మార్పులకు కారణమైంది. బహుళ పంటలు, యాంత్రీకరణ, మేలు రకమైన వంగడాల వినియోగం, నిశ్చలమైన నీటిపారుదల వసతి, నాణ్యమైన ఎరువుల వినియోగం లాంటివి భారత్‌లో హరిత విప్లవానికి దోహదం చేశాయి. తద్వారా మన దేశం ఆహార, వాణిజ్య పంటల ఉత్పత్తుల్లో గణనీయమైన పెరుగుదల సాధించగలిగింది. దీంతో పాటు ఉత్పాదకత విషయంలోనూ మంచి ఫలితాలు సాధ్యమయ్యాయి. అంతిమంగా ఇవన్నీ భారత ఎగుమతులు, ఉద్యోగిత తదితర అంశాలపై ప్రభావం చూపి ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయి.

హరిత విప్లవం - ఆర్థిక వ్యవస్థపై ప్రభావం

మొదట్లో వ్యవసాయ కార్యకలాపాలు ఏదో ఒక ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఒకేవిధంగా ప్రారంభమయ్యాయి. 16వ, 17వ శతాబ్దాల మధ్యకాలంలో వ్యవసాయంలో పెద్దగా మార్పులు సంభవించలేదు. 17వ శతాబ్దంలో రెండో వ్యవసాయ విప్లవం ఉత్పత్తి సామర్థ్యం, పంపిణీలలో ప్రగతికి దోహదమైంది. ఈ కాలంలో పారిశ్రామిక విప్లవం కారణంగా ప్రజలు గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వలస వెళ్లడం ప్రారంభించారు. 18వ శతాబ్దంలో యూరప్‌నకు సంబంధించిన వలస ఆర్థిక వ్యవస్థలు పారిశ్రామిక దేశాలకు వ్యవసాయ ముడిసరకులు, ఖనిజ ఉత్పత్తులను ఎగుమతి చేసే దేశాలుగా అవతరించాయి. నాడు వలస ఆర్థిక వ్యవస్థలుగా ఉన్న మధ్య అమెరికాలోని అనేక దేశాలు ఇప్పటికీ ఒకే విధమైన వ్యవసాయ వస్తువులను ఉత్పత్తి చేసే దేశాలుగానే మిగిలిపోయాయి. 20వ శతాబ్దంలో అభివృద్ధి చెందిన దేశాల్లో వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం పెరిగింది. ప్రపంచ జనాభాలో 45 శాతం మంది జీవనాధారం కోసం వ్యవసాయ రంగంపైనే ఆధారపడి ఉన్నారు. వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్న జనాభా అమెరికాలో 2 శాతం మాత్రమే కాగా ఆసియా, ఆఫ్రికాలోని కొన్ని ప్రాంతాల్లో 80 శాతం వరకు ఉంది.

హరిత విప్లవ చరిత్ర, అభివృద్ధి

మెక్సికోలో 1940వ దశకంలో వ్యవసాయ రంగంలో పాత పద్ధతుల స్థానంలో నూతన విధానాలు ప్రవేశపెట్టారు. ఇవి వ్యవసాయ ఉత్పత్తుల్లో గణనీయమైన పెరుగుదలకు దోహదపడ్డాయి. నూతన పద్ధతులు విజయవంతమైన నేపథ్యంలో 1950, 1960వ దశకాల్లో హరిత విప్లవ సాంకేతిక విజ్ఞానం (Green Revolution Technologies) ప్రపంచవ్యాప్తంగా విస్తరించింది. మెక్సికోలోని రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్‌కు చెందిన ఆచార్యులు నార్మన్ బోర్లాగ్‌ను హరిత విప్లవ పితామహునిగా పేర్కొంటారు. 1940వ దశకంలో బోర్లాగ్ తన పరిశోధనల ద్వారా వ్యాధిని తట్టుకోగలిగే (Disease resistance) మేలు రకమైన అధిక దిగుబడినిచ్చే గోధుమ వంగడాలను అభివృద్ధి చేశారు. తద్వారా మెక్సికోలో దేశీయంగా ఉన్న డిమాండ్‌ను అధిగమించి గోధుమ ఉత్పత్తి జరిగింది. బోర్లాగ్ అభివృద్ధి చేసిన గోధుమ వంగడాలను వినియోగిస్తూ యాంత్రీకరణ ప్రవేశపెట్టడం ద్వారా మెక్సికో వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు సాధించింది. తద్వారా ఈ దేశం 1960వ దశకంలో గోధుమ ఎగుమతిదారుగా రూపొందింది. నూతన గోధుమ వంగడాలను వినియోగించడానికి ముందు మెక్సికో దేశీయ డిమాండ్‌కు తగినట్లుగా 50 శాతం గోధుమలు దిగుమతి చేసుకునేది. 1940వ దశకంలో అమెరికా దేశీయ అవసరాలకు సుమారు 50 శాతం గోధుమను దిగుమతి చేసుకునేది. హరిత విప్లవ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించుకోవడం వల్ల 1950వ దశకంలో అమెరికా గోధుమ ఉత్పత్తిలో స్వయం సమృద్ధిని సాధించడమే కాకుండా 1960వ దశకంలో ఎగుమతిదారుగా అవతరించింది.

1950, 1960 దశకాల్లో ప్రపంచ వ్యవసాయ చరిత్రకు సంబంధించి నూతన అధ్యాయం ప్రారంభమైంది. మెక్సికోకు చెందిన గోధుమ పంట; తైవాన్, సింహాళం (శ్రీలంక), మలేషియాలోని వరి పంట వ్యవసాయ రంగంలో దిగుబడుల చరిత్రను మార్చివేశాయి. ఈ విత్తనాల విప్లవం ఫోర్డ్ ఫౌండేషన్ వారి సూచన మేరకు భారతదేశానికి కూడా వ్యాపించింది. భారత్‌తో పాటు ఆసియాలోని అనేక దేశాలు ఈ నూతన వంగడాలను వినియోగించి వ్యవసాయ ఉత్పత్తిని పెంచుకోవడం ప్రారంభించాయి. భారత్‌లోని వ్యవసాయ పరిశోధనా కేంద్రాలు కూడా కొన్ని కొత్త రకం వంగడాలను, సంకర జాతి విత్తనాలను అభివృద్ధి చేశాయి. నూతన వ్యవసాయిక వ్యూహంలో భాగంగా ఈ అధిక దిగుబడినిచ్చే విత్తనాల వాడకం ద్వారా ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి కృషి చేశారు.

హరితవిప్లవం కారణంగా భారత్‌లో పరిష్కారమైన సమస్యలు

- 1951లో శాశ్వత నీటిపారుదల ఉన్న సాగు విస్తీర్ణం 15 శాతం మాత్రమే ఉండేది. సాగు విస్తీర్ణంలో అధిక భాగం వర్షపాతంపైనే ఆధారపడి ఉండటం వల్ల వ్యవసాయ రంగం అల్ప ఉత్పత్తి, ఉత్పాదకత సమస్యలను ఎదుర్కొంది. హరితవిప్లవ సాధనకు నీటిపారుదల సౌకర్యాలను మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. ఈ క్రమంలో ప్రభుత్వం అనేక చిన్న, మధ్య, భారీ తరహా ప్రాజెక్టులను నెలకొల్పడం ద్వారా ఎక్కువ విస్తీర్ణానికి సాగు నీటి వసతులను కల్పించడానికి సంకల్పించింది.
- 1960వ దశకంలో వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణకు ముందుకాలంలో రైతు లు వారి వ్యవసాయ పరపతి నిమిత్తం వడ్డీ వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు, భూస్వాములపై ఎక్కువగా ఆధారపడేవారు. ఇవన్నీ సంస్థాగతం కాని ఆధారాలు కావడం వల్ల గ్రామీణ రుణగ్రస్థత పెరిగింది. వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ తర్వాతి కాలంలో చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం తక్కువ వడ్డీ కింద పరపతిని సమకూర్చినందువల్ల వ్యవసాయ కార్యకలాపాలు మెరుగయ్యాయి. దీంతో వ్యవసాయ ఉత్పత్తి, ఉత్పాదకత పెరిగింది.
- 1940 నుంచి 1970వ దశకం వరకు భారత్‌లోని అనేక ప్రాంతాల్లో కరవు కాటకాలు తీవ్రమయ్యాయి. శ్రమకు తగిన ప్రతిఫలం రాకపోవడంతో రైతులు వ్యవసాయ కార్యకలాపాల్లో ఉత్సాహంగా పాల్గొనలేకపోయారు. దీంతో దేశంలో అధిక జనాభాకు సరిపోయేంత ఆహార ఉత్పత్తులను పొందలేకపోవడం వల్ల పౌష్టికాహార లోపంతో ఇబ్బందిపడే ప్రజల సంఖ్య పెరిగింది. వ్యవసాయంలో ప్రవేశపెట్టిన నూతన సాంకేతిక విజ్ఞానం క్రమంగా పౌష్టికాహార లోపంతో ఇబ్బందిపడే ప్రజల సంఖ్యను తగ్గించడానికి తోడ్పడింది.
- వ్యవసాయంలో పంటకాలం వృథా కాకుండా బహుళ పంటల పద్ధతికి వీలు కలిగించే విధంగా ఆధునిక యంత్ర పరికరాలను ప్రవేశపెట్టారు. పంటల రక్షణ కోసం క్రిమి సంహారక రసాయనాలను వినియోగించడం, విత్తనాలను శుద్ధి చేయడం లాంటి పద్ధతులను అనుసరించారు.
- గిట్టుబాటు ధరలు లభించకపోవడం వల్ల 1965కు ముందుకాలంలో రైతులు నష్ట భయాన్ని ఎదుర్కొన్నారు. ఆహార ధాన్యాల ధరల విషయంలో సలహాల కోసం వ్యవసాయేతర కమిషన్‌ను ఏర్పాటు చేశారు. రైతుల నుంచి ఆహార ధాన్యాలను సేకరించే ఉద్దేశంతో 1965లో 'భారత ఆహార సంస్థ (FCI)'ను స్థాపించారు.

ప్రధాన పంటల సాగు విస్తీర్ణంపై నూతన సాంకేతిక విజ్ఞాన ప్రభావం:

హరిత విప్లవ కాలంలో ముఖ్యమైన పంటల కింద ఉన్న సాగు విస్తీర్ణంలో పెరుగుదల ఏర్పడింది. 1966-67లో మేలురకమైన వంగడాలను వినియోగించిన భూ విస్తీర్ణం 1.89 మిలియన్ హెక్టార్లు కాగా, 1998-99 నాటికి ఇది 78.4 మిలియన్ హెక్టార్లకు పెరిగింది. 1970- 71లో మొత్తం ఆహారధాన్యాల కింద ఉన్న భూ విస్తీర్ణం 124.3 మిలియన్ హెక్టార్ల నుంచి 2013-14లో 126.2 మిలియన్ హెక్టార్లకు చేరింది. ఈ కాలానికి సంబంధించి ప్రధానంగా గోధుమ, వరి, మొక్కజొన్న పంటల కింద ఉన్న భూ విస్తీర్ణంలో పెరుగుదలను గమనించవచ్చు. 1970-71లో గోధుమ పంట కింద ఉన్న భూ విస్తీర్ణం 18.2 మి.హె. నుంచి 31.3 మి.హె. చేరింది. ఇదే కాలంలో వరి పంట కింద ఉన్న విస్తీర్ణం 37.6 మి.హె. నుంచి 43.9 మి.హె., మొక్కజొన్న కింద ఉన్న భూ విస్తీర్ణం 5.8 మి.హె. నుంచి 9.3 మి.హె. కు, నూనెగింజల కింద ఉన్న విస్తీర్ణం 16.6 మి.హె. నుంచి 28.2 మి.హె. కు పెరిగింది. వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానం ప్రధాన పంటల ఉత్పత్తి, ఉత్పాదకత పెరుగుదలకు దోహదమైంది.

ఆహార ధాన్యాలు, వాణిజ్య పంటల ఉత్పత్తి:

హరిత విప్లవ కాలంలో అధిక దిగుబడినిచ్చే వంగడాలను వినియోగించడంతో పాటు నిశ్చితమైన నీటిపారుదల సౌకర్యాలు, మేలురకమైన ఎరువులు, క్రిమిసంహారక రసాయనాలను వినియోగించడం వల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. 1960-61లో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 82 మిలియన్ టన్నులు కాగా, 2013-14 నాటికి ఇది 264.4 మిలియన్ టన్నులకు చేరింది. ప్రధాన పంటలను పరిశీలిస్తే.. గోధుమ ఉత్పత్తిలో అధిక పెరుగుదలను గమనించవచ్చు. 1960-61లో గోధుమ ఉత్పత్తి 11 మిలియన్ టన్నులు కాగా, 2013-14లో 95.8 మిలియన్ టన్నులకు పెరిగింది. ఇదేకాలంలో వరి ఉత్పత్తి 35 మిలియన్ టన్నుల నుంచి 106.3 మిలియన్ టన్నులకు పెరిగింది. గోధుమ పంటకు చెందిన భూ విస్తీర్ణం పెరగడం వల్ల కూడా గోధుమ ఉత్పత్తిలో అధిక పెరుగుదల సాధ్యమైంది. పప్పు ధాన్యాలపై హరిత విప్లవం ప్రభావం తక్కువేనని చెప్పవచ్చు. 1960-61లో పప్పు ధాన్యాల ఉత్పత్తి 13 మిలియన్ టన్నులు కాగా, 2013-14లో 19.6 మిలియన్ టన్నులకు పెరిగింది. మొత్తం ఆహార ధాన్యాల్లో తృణ ధాన్యాలు (Cereals) 2013-14లో 244.8 మిలియన్ టన్నులకు చేరుకున్నాయి.

నూతన వ్యవసాయిక వ్యూహం ప్రధాన లక్ష్యం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో పెరుగుదల సాధించడం. 1973-74 వరకు వాణిజ్య పంటలపై హరిత విప్లవ ప్రభావం పెద్దగా లేదని గమనించవచ్చు. తర్వాత కాలంలో వాణిజ్య పంటల ఉత్పత్తిలోనూ కొంత పెరుగుదల ఏర్పడింది. చెరకు, పత్తి, జనుము, నూనెగింజల ఉత్పత్తిలో పెరుగుదల అధికంగా ఉంది. 1970-71లో నూనెగింజల ఉత్పత్తి 9.6 మిలియన్ టన్నులు కాగా, 2013-14లో 32.4 మిలియన్ టన్నులకు చేరుకుంది.

ఉత్పాదకత పెరుగుదలపై నూతన సాంకేతిక విజ్ఞానం ప్రభావం:

నూతన వ్యవసాయిక వ్యూహం ఫలితంగా ముఖ్యమైన పంటల ఉత్పాదకతలో పెరుగుదల సాధ్యమైంది. మొత్తం ఆహార ధాన్యాల దిగుబడి 1960-61లో హెక్టారుకు 710 కిలోగ్రాముల నుంచి 1970-71లో 872 కిలోగ్రాములకు, 2013-14లో 2095 కిలోగ్రాములకు పెరిగింది. వరి దిగుబడి హెక్టారుకు 1960-61లో 1013 కిలోగ్రాముల నుంచి 1970-71లో 1123 కిలోగ్రాములకు, 2013-14లో 2419 కిలోగ్రాములకు పెరిగింది. గోధుమ దిగుబడి హెక్టారుకు 1960-61లో 851 కిలోగ్రాముల నుంచి 1970-71లో 1307 కిలోగ్రాములకు, 2013-14లో 3059 కిలోగ్రాములకు పెరిగింది. మొక్కజొన్న, నూనెగింజల ఉత్పాదకతపై హరిత విప్లవ ప్రభావం ధనాత్మకంగా ఉంది. 1970-71లో మొక్కజొన్న దిగుబడి హెక్టారుకు 1279 కిలోగ్రాముల నుంచి 2013-14లో 2602 కిలోగ్రాములకు, నూనెగింజల దిగుబడి ఇదేకాలానికి సంబంధించి 579 కిలోగ్రాముల నుంచి 1149 కిలోగ్రాములకు పెరిగింది.

కొన్ని రాష్ట్రాల్లో వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రీకరణ:

నీటిపారుదల సౌకర్యం సమృద్ధిగా ఉన్న కొన్ని పరిమిత ప్రాంతాలకు హరిత విప్లవం వల్ల ప్రయోజనం కలిగింది. 2013-14లో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ ప్రథమ స్థానం పొందగా.. పంజాబ్, మధ్యప్రదేశ్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. దేశంలోని మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ వాటా 19.09 శాతం. వరి ఉత్పత్తిలో 2013-14కు సంబంధించి పశ్చిమబెంగాల్ ప్రథమ స్థానం పొందగా తర్వాత స్థానాల్లో ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ నిలిచాయి. దేశంలోని మొత్తం వరి ఉత్పత్తిలో పశ్చిమబెంగాల్ వాటా 14.32 శాతం. గోధుమల ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా మొదటి మూడు స్థానాలను పొందాయి. 2013-14లో దేశంలోని మొత్తం గోధుమ ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ వాటా 30.85 శాతం. మొత్తం పప్పు ధాన్యాల ఉత్పత్తిలో మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ మొదటి మూడు స్థానాలను పొందాయి. 2013-14లో దేశంలోని మొత్తం పప్పుధాన్యాల ఉత్పత్తిలో మధ్యప్రదేశ్ వాటా 26.71 శాతం.

వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులపై ప్రభావం:

హరిత విప్లవం కారణంగా కొంతమేరకు వ్యవసాయ ఉత్పత్తులను ఎక్కువగా ఎగుమతి చేయగలిగే అవకాశం కలిగింది. 1960 ఫిబ్రవరిలో భారత మొత్తం ఎగుమతుల్లో వ్యవసాయ ఉత్పత్తుల వాటా 44 శాతం కాగా, 1980 నాటికి 31 శాతానికి, 2011-12 నాటికి 9.08 శాతానికి తగ్గింది. భారత్ ఎగుమతుల్లో శాతం పరంగా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతుల వాటా తగ్గినప్పటికీ విలువపరంగా వ్యవసాయ ఉత్పత్తులు ప్రగతి సాధించాయి. 1970-71లో 5 కోట్ల రూపాయలు విలువ చేసే వరి ధాన్యాన్ని ఎగుమతి చేయగలిగితే 2013-14లో ఈ విలువ 7742 మిలియన్ డాలర్లకు పెరిగింది. భారత్ మొత్తం వ్యవసాయ, అనుబంధ ఉత్పత్తుల ఎగుమతుల విలువ 1960-61లో రూ.284 కోట్లు కాగా, 2013-14లో 37.29 బిలియన్ డాలర్లకు పెరిగింది. హరిత విప్లవంతో పాటు పరిమాణాత్మక హద్దుల నియమాలను తొలగించడం, సరళీకరణ ఆర్థిక విధానాల అమలు, ఎగుమతి -దిగుమతుల విధానం, వ్యవసాయ అను బంధాలను ప్రోత్సాహించడానికి తీసుకున్న అనేక రకాల చర్యలు కూడా వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెరగడానికి దోహదపడ్డాయి.

ఉద్యోగితపై ప్రభావం: బహుళ పంటల విధానాన్ని అవలంబించడం, వ్యవసాయ ఉత్పాదకాల వినియోగం పెరగడం వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా మొత్తం ఆర్థిక వ్యవస్థలో ఉపాధి అవకాశాలు ఎక్కువగా పెరిగాయి. వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ కారణంగా ఉపాధి అవకాశాలు తగ్గినా.. ఎరువులు, క్రిమిసంహారక రసాయనాల పరిశ్రమల్లో, రవాణా, బ్యాంకింగ్ లాంటి సేవా రంగంలో ఉపాధి అవకాశాలు అధికమయ్యాయి. వ్యవసాయ, అనుబంధ రంగాల్లోని శ్రామిక శక్తి 2004-05తో పోల్చినప్పుడు 2011-12లో 36 మిలియన్లు తగ్గింది. 2011-12లో మొత్తం ఉపాధిలో వివిధ రంగాల వాటాను పరిశీలించినప్పుడు వ్యవసాయం, దాని అనుబంధ రంగాల వాటా 48.9 శాతం కాగా, పారిశ్రామిక రంగం 24.3, సేవా రంగం 26.9 శాతం వాటాలను కలిగి ఉన్నాయి.

Clients are judging you by your?

BANK EXAMS

GENERAL ENGLISH

Directions (Q. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake/ error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. Each time Hemanth turns on his computer, he has (1)/ to wait for it to load, enter the special code, and then enters a password (2)/ to get into his workspace before (3) / he can begin working (4)/ No Error (5)
2. Because there is (1)/ two sets of cutlery, a couple napkins, and plates on each table, students do not have (2) / to set(3) / their own place settings. (4)/ No Error (5)
3. The decision that has just been (1) / agreed with (2) / by the board members should serve as a basis for their (3) / other accomplishments in the years to come. (4)/ No Error(5)
4. People who dislike cats sometimes (1) /criticize them for being (2) /savvy and independent; whereas those who are fond of (3) / cats often admire them for the same qualities. (4) / No Error(5)
5. Even with (1) / a calculator, you must have a basic understanding of (2) / mathematics if one expects (3)/ to do decently on the Math section. (4) / No Error(5)

Directions: (Q. 6 -10): Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

6. Godavari <u>rises in a magnificent way above</u> its tributaries during rainy season.
   1) rises a magnificent way above
   2) rises in a magnificent way, way above
   3) rises magnificently above
   4) rises magnificently way above
   5) No correction required
7. During <u>colonial days, a school room looked</u> rather empty.
   1) colonial days, a school room looks
   2) colonial days, a schoolroom looked
   3) colonial days; a schoolroom looked
   4) colonial days; a school room looked
   5) No correction required
8. The helium-filled balloon <u>rose in the air</u>.
   1) rose on the air.
   2) was rising in the air.
   3) was in the air.
   4) rose into the air.
   5) No correction required
9. If I <u>had the address</u>, I would have delivered the package myself.
   1) had address,
   2) had seen the address
   3) had had the address
   4) had their address
   5) No correction required
10. Vasantha claims that cats <u>made the best pets</u>.
    1) will make the best pets
    2) could be the best pets
    3) are the best pets
    4) make the best pets
    5) No correction required

Directions (Q. 11-15): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Tsunamis generally consist of a series of waves with periods ranging from minutes to hours, arriving in a so-called "wave train".

B) Wave heights of tens of meters can be generated by large events.

C) Rather than appearing as a breaking wave, a tsunami may instead initially resemble a rapidly rising tide, and for this reason they are often referred to as tidal waves.

D) A Tsunami is a series of waves in a water body caused by the displacement of a large volume of water, generally in an ocean or a large lake.

E) Although the impact of tsunamis is limited to coastal areas, their destructive power can be enormous and they can affect entire ocean basins.

F) Tsunami waves do not resemble normal sea waves, because their wavelength is far longer.

11. What is the LAST sentence after rearrangement?
    1) C 2) B 3) D 4) E 5) F
12. What is the FIFTH sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) F 5) C
13. What is the THIRD sentence after rearrangement?
    1) A 2) C 3) B 4) E 5) F
14. What is the FIRST sentence after rearrangement?
    1) B 2) C 3) D 4) E 5) F
15. What is the FOURTH sentence after rearrangement?
    1) A 2) B 3) D 4) E 5) F

Directions (Q. 16 - 20): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

16. Japan's abundant rainfall and the ___ mild temperature throughout most of the country have produced a ______vegetation cover.
    1) Typically, lush
    2) Prominence, dry
    3) Importantly, scarce
    4) Average, green
    5) General, prominent
17. Nobody knows ____ how many languages there are in the world, partly because of the difficulty in distinguishing between a language and the sub-languages or dialects ____ it.
    1) Exclusively, from
    2) Extend, among
    3) Exactly, within
    4) Extensively, Between
    5) Precisely, with
18. The ______ of natural gas from Norway's Troil gas ________ is expected to increase annually.
    1) Yield, field
    2) Production, depot
    3) Manufacture, ground
    4) Assemble, bunk
    5) Making, drivel
19. The results of the company's cost-cutting ______ are evident in its profits.
    1) Events 2) Action
    3) Dealings 4) Procedure
    5) Measures
20. With cloning technology, scientists _______ what has long been the ultimate _____ of modern husbandry.
    1) are approaching, goal
    2) were approaching, aim
    3) had approached, target
    4) is approaching, mark
    5) was approaching, set

Directions (Q. 21 - 30): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

Businesses spend a lot of time and money on choosing just the ___ (21) name for their enterprise. But, all too often choosing the right domain name is left for the end of the business naming process instead of at the _____ (22) where it belongs. Your future customers have to be able to ______ (23) you on the web. Your domain name may be sending the wrong message and ______ (24) you business. When people are given a website and then told it's .net or .biz, the first thing they think is, "Oh, somebody else got the .com, huh?" Some will even purposefully go and see what company secured .com, maybe they are the one that they should really be dealing with.

Even more damaging is the fact that .com is everyone's ____ (25) when typing. You may know someone's site ends in .net, but by default you probably often start to type .com. People are busy. Everyone is multitasking and managing a staggering amount of information. The ____ (26) you make someone work to find you the more likely they won't put in the effort.

While there are only so many .com addresses available, it is unlikely that anything else will ever take the place of .com as the default website ending for _____ (27) users.

In an effort to get a website ending in .com some business owners get cute and make up their own word. Sometimes service providers have reasonably used their own name as their website URL, but their name is tough for most people to spell.

The problem with both scenarios is that once someone has to ask how to spell your domain name they have already convinced themselves it is too hard to remember. If someone has to write down your domain name you are one lost piece of paper away from losing him or her as a ___ (28) forever.

People are not willing to put too much effort into finding your site. There are just ______ (29) many options on the web to be bothered by difficult to spell websites. Don't get too cute when thinking up a company name or domain name. Make it easy. If you want to use your own name, but your name is tough to spell, get a simple domain that will point to your other site. For example if your name is Christopher Zvynski, get another domain called askchris.com that will redirect customers to your site.

One company that has built its entire business around a premium domain name that's the obvious choice for its category is Hotels.com. One of their recent marketing campaigns even featured the tagline, "Hotels.com, the obvious choice". While the space is fiercely competitive, Hotels.com will likely always be an industry leader because it's name coincides perfectly with what people are likely to search for or enter into their browsers. How much value does this kind of premium domain name generate?

Beyond being easy to find, domain names like Cars.com or Hotels.com send a message to customers that this company understands the web and that they have been around a while. How else would they have gotten such a perfect name? Typical consumers are not thinking that the domain name was probably purchased as a business cost.

Customers and clients are judging you by your ______ (30). It may have nothing to do with your quality and abilities, but it is the way of the marketplace. Make it easy for people to find you and you will always have eager customers.

21. 1) exactly 2) right 3) precise 4) correctly 5) truth
22. 1) beginning 2) start 3) proceeding 4) preceding 5) recede
23. 1) identical 2) find 3) come 4) hit 5) draw
24. 1) costing 2) estimate 3) find 4) figure 5) quotation

Key:

1) 2	2) 1	3) 2	4) 5
5) 3	6) 3	7) 2	8) 4
9) 4	10) 4	11) 4	12) 2
13) 2	14) 3	15) 1	16) 1
17) 3	18) 1	19) 5	20) 1
21) 2	22) 1	23) 2	24) 1